భక్తులు

జీవిత చరిత్ర

రామదాస చరిత్రము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు ఆరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050005849

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీః.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీ భాగవతశిరోమణి తిరుకడయూరి కృష్ణదాసుగారిచే రచింపఁబడి:

రామదాసచరిత్రము.

ఇదియే శ్రీరామభక్తశిరోమణి కంచర్లగోపన్నగారి
జీవనచరితముగ నున్నది.

ఇహపరసద్గతిసాధనయం దాసక్తిగల శ్రీరామభక్తులగు
సదాస్తికమహాజనులకు సత్కాలక్షేపయోగ్యంబగునట్లు
ప్రాచీనానేక ప్రతులసాహాయ్యముతోఁ బండితులచేఁ
బరిష్కరింపంబడినది.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1936

క. శ్రీభద్రాచలరామ, ప్రాభవముం దెలియఁగోరు ప్రాజ్ఞుల కిది చి
ద్వైభవము నిచ్చి ప్రోచెడు, శోభనచరితంబు సద్యశోభరితం బౌ

PREFACE.

I have great pleasure in announcing to the Telugu Public a new edition of Sri Rama Doss Charitram in a handy and well-executed form. The book is published under the auspices of the Bhadrachala Kalakshepa Sabah. In a previous publication on "Duty" the worth and significance of a life of Duty are brought out. But the best means of moral education is not merely enumerating moral precepts, but consists in studying the biographies of great and virtuous souls like Kabir and Rama Doss, in mentioning whose names, we seem to be lifted up into a moral atmosphere. With this object in view, this book is published.

My thanks are due to the old and enterprising firm of Messrs. V. Ramaswamy Sastrulu & Sons, for the neat execution of the book. In this connection, I deem it superfluous to speak about the valuable service this firm has been doing in the cause of Sanskrit and Telugu literatures for the past seventy years. It is a pity their silent work did not receive recognition in some quarters. A novelty of this edition is that in the frontispiece, there is a half-tone photo of Sree Rama Doss.

Presidency College,
MADRAS.
10—12—1911.

S. RADHAKRISHNAN, M. A., L. T.,
Professor of Philosophy.

పీ ఠి క.

శ్రీ రామచంద్రపరబ్రహ్మభక్తులగు లోకులకు విజ్ఞాపనము. ఈ పుస్తకమునందలి భక్తులకు గల్గుప్రయోజనంబులు మొదట కనుపరచి యుండు పౌరాణికకథాసంగ్రహము చేతను, శ్రీ రామదాసుగారిచరిత్ర సంగ్రహము చేతను, పాఠకులకు సువ్యక్తంబు. మఱి భగవద్భజనపరులకు నత్యంతోల్లాసకరంబై యుండు యక్షగానకృతియగుటచే నిది సరస జనాదరణీయంబై యుండును. దైవభజనలో సంగీతమేగదా మనస్థైర్యము నిచ్చునట్టిది? కావున నీగ్రంథంబు రమణీయంబై యుండును. ఇఁక శ్రీ రామభక్తియే ముఖ్యకర్తవ్య మను విషయంబును మాయొక్క "కర్తవ్య" (Duty) గ్రంథమాలికలోని శ్రీ రామస్తవరాజంబున నీవ ఱకే మిక్కిలి చక్కఁగ నిరూపించియుండుటచే వాచకులందఱును తత్కర్తవ్యగ్రంథమాలిక నాలకించి ప్రోత్సాహకు లగుదురుగాక. ప్రకృత మిట్టిశ్రీ రామదాసచరిత్రమును రమణీయంబుగా మాభద్రాచలధర్మ కాలక్షేపసభ వారుద్దేశించినటుల నేము ద్రింపించి ప్రకటించుటకు ప్రోత్సాహకులైన శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి సహాయమును శ్రీ వేంకటేశ్వరసహాయంబనియే భావించెదము. ౭౦ సంవత్సరములుగా సత్పుస్తకంబులను, అంతయేల మొట్టమొదట సవ్యాఖ్యాన శ్రీ రామాయణమును, శ్రీ భాగవతమును ఆంధ్రలోకంబునకు ప్రకటించి చూపిన వీరిసత్ప్రవర్తనంబును సంభావించెదము. ఇట్టివారికి మిక్కిలి కృతజ్ఞులము. మఱియు నీపుస్తకమున నీవఱకు ముద్రించినవాటికన్నను అధికంబుగా శ్రీ రామదాసుగారి భావచిత్రము చేర్పఁబడియున్నది. కావున నందఱు దీని నంగీకరించి పఠనాదులచే మాప్రయత్నమునకు సఫలత నిచ్చునట్లు లోకులు సంభావింపం బడుచుందురు.

10-12-1911.
చెన్నపురి.

ఇట్లు,
సర్వేపల్లి రాధాకృష్ణయ్య, M. A., L. T.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

భద్రాచల రామదాసచరిత్రము.

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

* దోహరాచరణములు.

కరమగు శ్రీరామనామమును స్థిరమతిఁ దలఁచినజనులు
ప్రాకటయశుఁడగు రామదాసువలెఁబరముఁగందురానరులు
మక్కువతో సిరి నురమునఁ జేర్చిన మందరధరు సేవించి.

శ్రీ మ హా వి ష్ణు స్తు తి.

శా. శ్రీవైకుంఠపదంబుఁ గోరి మదిలో సేవింతు నెల్లప్పుడున్
శ్రీవత్సాంకుని నిష్కళంకుని మహాశేషాహిపర్యంకునిన్
దేవగ్రామణి నాశ్రితామరమణిన్ నిత్యార్థరక్షామణిన్
భావాతీతుని భద్రశైలనిలయున్ భద్రప్రదున్ రామునిన్.

నాటరాగము - జంపెతాళము.

జయదశరథపుత్ర జయపుణ్యచారిత్ర జయజలజదళనేత్ర జయచారుగాత్ర జ.
జయసత్యసంభాష జయసుగుణగణభూష జయభక్తజనపోష జయదైత్యశోష జ.
జయభానుకులచంద్ర జయకాంతియుతచంద్ర జయకీర్తినుతచంద్ర జయరామచంద్ర జ.
జయమనోరథకామ జయజలధరశ్యామ జయభద్రగిరిధామ జయసార్వభౌమ. జ.

బ్రహ్మస్తుతి.

*వాక్కున వాణిని వరుసను నిల్పినవనజభవుని ప్రార్థించి

ఉ. ప్రాణులమేలుగీల్గరసి ఫాలతలంబున వ్రాయునాజగ
త్ప్రాణుఁ గళాప్రవీణు శ్రితరక్షకు దుర్మదశిక్షకు న్మహా
వాణికిఁ బ్రాణనాథుఁ డగువానిఁ గుఱించి విరించి నెన్నెదన్
క్షోణిసురాసురప్రణుత కోవిదమోహను హంసవాహనున్.

శివస్తుతి.

* అర్ధాంగంబున నంబికనుంచిన యంగజదమనుని యెంచి

ఉ. శాంకరి వామభాగమునఁ జంద్రుఁడు మౌళి నలంకరింప మీ
నాంకవిభూతి మేన్నెరయ నగ్గజపప్పళితోఁ గడంగినన్
రంకెలువ్రేయు నబ్బసవరాయని నెక్కుడువాళిసేయు నా
శంకరు భక్తమానసవశంకరు నర్చనఁ దేల్తు నామదిన్.

వినాయకస్తుతి.

* ప్రార్థనఁజేసి వినాయకమూర్తిని పరమాత్ముని మది నెంచి

క. వామను మోదుకహస్తున్, సామజముఖపద్మ బాలచంద్రకిరీటున్
చామరకర్ణగణేశున్, ద్వైమాతురు నేకదంతుఁ దలఁతున్ గొలుతున్

నాదనామక్రియ రాగము - ఏకతాళము.

సిద్ధివినాయక నమోనమో - ప్ర - సిద్ధపూజితపాద నమోనమో.
సింధుగంభీర తే నమోనమో - మేరు - కంధరధీర తే నమోనమో.
ఆదిదేవాయ తే నమోనమో - దే - వాదిదేవవినుత నమోనమో.
విఘ్నరాజాయ తే నమోనమో - ని - ర్విఘ్నకారక తే నమోనమో.

ఆంజనేయస్తుతి.

* రామభక్తుఁ డగునంజనీసుతుని ప్రేమతోడఁ దలఁబోసి

చ. కరములచేత రామపదకంజదళంబులసేవ వాక్కుచే
నిరతము రామకీర్తనము నెమ్మి మనంబున రామతత్త్వత
త్పరత శిరంబుచే రఘునృపాలవరేణ్యునకు న్బ్రణామముల్
నిరతి నొనర్చువాయుసుతుని న్భజియింతు నభీష్టసిద్ధికిన్.

సురటరాగము - ఆదితాళము.

ఆంజనేయున్నిఁ దలఁతు శ్రీమదాంజనేయునిఁ దలఁతు.
లంకలో నున్నసీతాదేవిని శంకమాన్పినట్టి సంజీవరాయని
లంకిణిఁ బరిమార్చి రావణాసురుని లంకఁ గాల్చినట్టి లాంగూలఘనుని. ఆం.
నిండగు భానుమండలమ్మును పండని పట్టిన పరమ సాహసుని
మెండగు రావణుమూలబలంబులఁ బిండిసేసినట్టిభీమపరాక్రముని. ఆం.
దిట్టఁడై యక్షయకుమారుని చట్టలుంబట్టి చీల్చినఘనుని
మట్టుబెట్టి యలరావణాసురునట్టిట్టుచేసిన యంజనీసుతుని నాంజనేయునిఁ దలఁతు.

* వామలూరుభవు లాదిద్యైన వరవర్ణితసుకవుల డాసి

క. ఎన్నుదు శ్రీవాల్మీకి, న్నన్నపఁ దిక్కన్న నెఱ్ఱనను బాణమయూ
రు న్నాచనసోముని భీ, మన్నను శ్రీనాథు రంగయను భాస్కరునిన్.

* ప్రహ్లాదాదులపాదపద్మములు పదియిరుమారులు మ్రొక్కి

శ్లో. ప్రహ్లాదనారదపరాశరపుణ్డరీక వ్యాసాంబరీషశుకశౌనకభీష్మదాల్భ్యాన్,
రుక్మాంగదార్జునవసిష్ఠబలీ న్విభీషణాదిపుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి.

* యాహ్లాదముతో నాధునికులు నగునాంధ్రకవులఁ గొలిచి
పాషండులమద మరసి యణంచిన పరమగురునిఁ దగ వేఁడి
శేషశయానుని సేవకజనులను జేతు లెత్తి కొనియాడి.

వ. అని చింతింపం జేసి "సర్వం విష్ణుమయం జగ" త్తనియెడి యుపనిషద్వాక్యమహిమ కట్టెదుర నెదురుకొనంగడు, "ఏకో విష్ణుర్మహద్భూత" మ్మను బలిమిపట్టువిడుపు లెఱింగింపఁగను, "నావిష్ణుః పృథివీపతి" యను సకలరక్షకత్వంబు దీపింపఁగను, "న దైవం కేశవాత్పర" మ్మను మంత్రాధిదేవత రామానుజమతంబు చూరవిడువఁగను, "ఓం నమో నారాయణాయ" యను శ్రీమదష్టాక్షరి దలపించఁగను, సహస్రనామతుల్యంబును తారకబ్రహ్మంబును నగు శ్రీరామనామంబు జగదద్భుతంబై మరులు కొలుపఁగను, "న శూద్రా భగవద్భక్తా" యని శ్రీకృష్ణుండు ప్రేరేపింపఁగను, "యద్భావ్యం తద్భవతి" యను చిన్మయాకారంబు రూపింపఁగను, ప్రహ్లాద నారద ధ్రువవిభీషణాదుల కిచ్చినపదవులు యెప్పుడుం జెడవని బిరుదు తరువు సేయఁగను మత్పూర్వజన్మహారిసేవాపుణ్యమలయగంధవాహసుగంధంబు గంధిల్లుటం జేసి.

నాటరాగము - ఆదితాళము.

సేవేఽహం శ్రీరఘువీరం సేవేఽహం.

శ్రీరఘువీరం శ్రితజనాధారం అఘచయదూరం కౌస్తుభహారం సేవేఽహం.
పావనచరితం భవభయరహితం సేవకావన పరసింధుగంభీరం సేవేఽహం
అరిదరాభరణం ఆర్తిసంహరణం పురహరాదిదేవ పూజితచరణం సేవేఽహం.
వాసవవినుతం వైభవకలితం పోషితనారసింహ దాసప్రముదితం సేవేఽహం.

క. శ్రీరామ రామ యని నరు,లూరక వాక్రుచ్చినంత యుత్తములంటనా
కోరికతో రామకథా, సారముఁ జెప్పంగ జన్మసఫలము గాదే.

* రామదాసునిచరితముఁ జెప్పెద రాదు జన్మ మని పూని

క. శ్రీపర్వం బనుభవికి స,భాపర్వము పతికిఁ గర్ణపర్వము మునికిఁ
గోపికిని శాంతిపర్వం, బేపున శ్రీరామచరిత మెల్లజగములన్.

చ. అమరుల మెచ్చు రాజవిజయంబు గృహీతశుభావహంబు పు
ణ్యములకుఁ బుట్టినిల్లు బలి నారద శౌనక ముఖ్యభక్త హృ
త్కమలదివాకరోదయము గాఢతరాంధవిదీయమాన మ
త్యమలము సంతతాద్భుతము నైనది రామచరిత్ర మెంతయున్.

ఉ. భూమిజఁగాని యన్యసతిఁ బొందఁడు కామిత మిచ్చుఁగాని తా
నేమియుఁ దెమ్మనండు సుర లెన్నెడి సత్యముకాని పల్కఁడు
ద్దామగరిష్ఠుఁడై యభయదానమెగాని తలంకఁ డెందు మా
రామునివంటిదేవుఁడు ధరం గలఁడే తలపోసి చూడఁగన్.

నాటరాగము - ఆదితాళము.

నమోఽస్తు తే రఘునాయకా నమోఽస్తు తే.

నమోఽస్తు తే రఘునాథపరాత్పర రమామనోహర రణజయశూర నమో.
పారావారవిహారగంభీర పాథోధిశయన పంకజలోచన నమో.
మందరగిరిధరమహితవిచార మానితకాసారమణిమయహారా నమో.
వారణదుఃఖనివారణశుభకరనారసింహదాసావనలోలానమోఽస్తు తే రఘునాయకా.

* సామజవరదుఁనిభక్తుల కెల్లను సమ్మద మగునటు లూని

మ. ధనమస్థైర్యము మేను బుద్బుదము చిత్తవ్యాధు లజ్ఞానసల్
తనయుల్ పెట్టని సంకెలల్ హితులు నర్థస్నేహు లట్లౌట నె

వ్వని కెందుఁ సుఖమొందఁగల్గు హరిసేవాబుద్ధి నేతక్క నం
చును జెప్పఁ దొరకొంటి రామకథ ప్రాజ్ఞుల్మెచ్చఁగాఁ బ్రౌఢిమన్.

సభావందనము.

శ్లో. సభాకల్పతరుం వందే వేదశాఖోపజీవితమ్,
శాస్త్రపుష్పసమాయుక్తం విద్వద్భ్రమరశోభితమ్.

పంచపాది.

ఉ. సచ్చరితు ల్సమస్తగుణసంపదలం బొలుపొంది శాస్త్రము
ల్నిచ్చలు సాధుసంఘము లనేకవిధంబులఁ దెల్ప వింపుఁ బ
ల్కుచ్చట లొందుమీమదికి మోద మెలర్పఁగఁ జెప్పనేర్తునే
పచ్చనికోకవానిపయిపాటలు కీరము హెచ్చి పల్కఁగా
మెచ్చినరీతిఁగాఁగ నను మెచ్చఁదగుఁ దలపోసిచూడఁగన్.

కల్యాణి రాగము - చాపుతాళము.

దండమనుచు మ్రొక్కెదా యీసభకెల్ల నిండు భయభక్తులను — దండ.
పుండరీకదళాక్షుభక్తులు మెండుగానిండుకొనియుండఁగ
దండధర కింకరులచే భయముండదని మీయండఁజేరి — దండ.
భక్తవర్యులు భాగవతులు విరక్తచిత్తులు సక్తులగుటను
ముక్తికి సందేహ మేమని యుక్తిచే మిము రక్తిఁజేరి — దండ.
వాసుదేవుని దాసదాసులు యీసభను వసించి యుండఁగ
దోసముల కిఁక యాసలేదని వేసరక బాసటనుజేరి దండమనుచు మ్రొక్కెదా.

సీ. పుణ్యమూర్తులు మహాత్ములు ప్రశాంతులు ఘనుల్ ధీనిధు ల్భక్తవిధేయమతులు
షడ్వర్గవిగళితషడ్గుణైశ్వర్యులు భగవత్కథాసుధాపానరతులు
భక్తాగ్రగణ్యులు భగవదాచార్య భాగవతార్యకార్య కైంకర్యధుర్య
ధైర్యశౌర్యులు సదా దానధర్మజ్ఞులు స్వామిసామీప్యులు సాధుమతులు
తే. మీకృపామృతదృష్టి నామీఁదఁ బర్వ, జనకుముంగల బాలభాషణలఁబోలె
నాదుమనమున రాముని నతులుసేసి, చెలఁగి చెప్పెద వినుఁడు భో సభికులార.

సీ. ఈసభాస్థలిలోన నీసజ్జనులమ్రోల హరికథ జేసెద హర్షమునను
భద్రాచలంబున భద్రయశుం డైనగోపన్న తహసీలు కొమరుమిగులఁ
జేయుచు సర్కారు శిస్తుపైకంబెల్ల శాహుల్ స్థలిలకు కైంకర్య మమరఁ
జేసి తానీషచేఁ జెప్పి చూపఁగరాని శిక్షలెల్లను బొంద శ్రీనివాసుఁ

తే. డార్తుఁడైనట్టిభక్తుని నాదరింప, బంటువేషము ధరియించి భాగవతుని
కరుణ రక్షించునట్టియీకథ వినంగ, నందరానట్టిసౌఖ్యంబు లందఁగలవు.

గీ. వక్తయైనవాని వర్ణింతు రెప్పుడు, వక్తగానివానివార్త లేదు
వక్తనన఼గరాదువక్తగాననరాదు, గానసభకు మ్రొక్కికథయొనర్తు.

వ. అని సర్వమంగళపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన రామచంద్రపదకమలయుగళారాధనతత్పరుం డగుశ్రీభద్రాచల రామదాసచరిత్రంబునకుఁ గథాప్రారంభం బెట్లనిన.

* ఏఁబదియాఱుదేశములందును నెన్నఁదగినగోల్కొండ

నాదనామక్రియ - ఏకతాళము.

ఎంతోవింతైయున్నది గోల్కొండపుర మెంతోవింతైయున్నది.
శ్రీనౌసంగునీక్షితితలమందున మానితగతిఁ బేర్కొనఁదగునప్పురి
తళతళకాంతులఁ దగుగోపురముల ఫళఫళఫళ మనుప్రాకారంబుల
నిగనిగనిగ యనునెరిమంటపముల ధగధగధగ యనుధ్వజములకాంతుల
రమణీయం బగురసశాలివీథులఁ గమనీయము లగుఘనసౌధంబులఁ
దరుచై యొప్పెడు ధనికులగృహముల మెరుఁగుదట్టముల మెరయుకుడ్యముల
ఘుమఘుమఘుమ యనుకుసుమగంధముల ధమధమధమ యనుఢక్కారవముల
ఝుణుఝుణుఝుణ యనుజంత్రనాట్యముల ఘణఘణఘణ యనుఘంటారవముల
ఘనరత్నంబులు గలశైలంబులఁ గనకసైకతము గలిగినభూముల నెంతోవింతై.
అచ్చటిబ్రాహ్మణు లజసన్నిభులు అచ్చటిభూపతు లతిధర్మాత్ములు
అక్కడిబేహారు లలకుబేరులు అక్కడిశూద్రులు నిక్కపుధనికులు
బలరామునిగతి బలపరాక్రములు బలిబంధనుగతి బ్రబలునేర్పరులు
విమలోదకముల వెలసినబావులు కమలవ్రజములు గలిగినహ్రదములు
సురుచిరకర మగుసుందరవనములు పరిపరివిధముల ఫలవర్గంబులు
ప్రతిగృహంబులను రంగవల్లులు సతతము వీటను సంగీతంబును
రథములు హయములు రాజమార్గములు పథికులకింపగు పాకశాలలు
ముద మెప్పుడు మది నొదవఁజేయుచును విదితముగా ధర వెలయును గనుఁగొననెం.
ఇందునిభం బగుసుందరముఖములు కుందముకుళములఁ బోలుసురదనములు
కమలముకుళములఁ గరితలకుచములు సుమబాణంబులు సుదతులచూపులు
శ్రీవర్ణంబులు చెలికర్ణంబులు శ్రీవర్గము లిడు చెలులగృహంబులు
ఘులుఘులుఘు ల్లనుగజ్జలరవళులు ఝులుఝులుఝు ల్లనుసరసులగుండెలు

ఝుంతకిటఝుంఝుంతరి యని బలు వింతవింతలుగ వెలయు నాట్యములు
అభిరామం బగునభినయములబలు అభిమతంబు లగుహావభావములు
రాత్రిపగ లెటుఁగ రాకవిభవములు నేత్రోత్సవమై నిరతము నిట్టులు
అమరపురమొకో యనఁగను మనుజులు నమరియుందురట నమరిహర్షములు ౧౦.

* నబాబు తానిషాతక్తుఁ జేరి యానగర మేలుచుండ
మక్కువగలుగు దివాను లాతనికి మాన్యులు బహుసజ్జనులు
అక్కన మాదన్న యను నని యిద్దఱు నన్నదమ్ము లతిప్రియులు.

క. అనఘుల శాస్త్రవిధిజ్ఞుల, ననురక్తులఁ బితృపితామహక్రమమున వ
చ్చినవిప్రులమంత్రులఁగా, నొనరించెను గార్యసంప్రయోగముకొఱకున్.

* వీరలఁ గూడుక వైభవ మొప్పఁగ వీరభటులు గొలువఁగను
శూరుఁడు తానిష పాలించెను భువి సుజనులెల్లఁ బొగడఁగను
గోలకొండతోఁ జేరిన తుకిడీ లోకట్లలెక్కగల వందు
వెలయఁగ భద్రాచలమను తుకిడీ వేవిధముల మేలొందు.

క. ఇంటింట నన్నసత్రము, లింటింటం బరిణయంబు లింటింటఁ బ్రపా
మంటపములుపవనములిం,టింటఁబురాణములగోష్ఠి యింటింటనగున్.

క. ముకురములోఁ బ్రతిబింబము, ప్రకటిత మేరుగిరిజూపుపగిది దెలిపెదఱ
సకలంబు నెఱిఁగి యెవ్వా,రికి వశ మర్పణము ధురీణత నెన్నన్.

క. తప్పాడుటయునుమదిరాని,ముప్పునులోభంబుఁగోపమునుదారిద్ర్యం
బెప్పుడు లేదఁట ప్రజలకు,నప్పట్టణ మెన్నఁదరమె యజునకు నైనన్.

* సాలుకు బారాలక్షలపైకము సర్కార్కిస్తీకిఁ జెందు
మేలుగలిగి వర్తింతురు కాపులు మేలుగలిగిసిరులందు.

గీ. ప్రజలు నిత్యకల్యాణముల్పచ్చతోర
ణముల నెలమూఁడు జల్లు దున్నకయె పండుఁ
గలియుగంబయ్యుఁ గృతయుగరీతి నప్పు
రమున నాల్గుపాదముల ధర్మంబు నడువ.

* ఈతుకిడీలోఁ జేరిన గ్రామము నెలకొండపల్లియయందు
ఖ్యాతిగ లింగనమంత్రి వసించెను కాపురముగ నందు.
లింగనమంత్రి వివాహంబయ్యెను మంగళవతిఁ గామాంబఁ

పొంగుచుఁ బతికనుసన్న లనేవఁ జెలంగుచుఁ జేయుచునుండెఁ
సంతానార్థము లింగనార్యుఁ డాసారసనేత్రునిఁ గొలిచెన్.

ద్విపద.

జయజయసర్వేశ జయభవనాశ, జయజయలక్ష్మీశ జయదైత్యనాశ
జయజయసురరక్ష జయమానిపక్ష, జయజయరిపుశిక్ష జయజగద్రక్ష
కుక్షి నీజగముల కుదురుగా నిలిపి, రక్షించఁగలయట్టి రాజవు నీవె
ఇంద్రియంబులయందు నిరవుగా నుండి, యింద్రియంబులపోక కిష్టంబు నీవె
యరుదుగాఁ దత్త్వంబులందుల నిలిచి, క్షర మక్షరములకు సంధియుం నీవె
పుట్టింప రక్షింపఁ బొడ వడఁగింప, గట్టిగా బ్రహ్మాండకర్తయుం నీవె
యిన్నిచిత్రంబుల నెఱుఁగనియటులఁ, బన్నినసూత్రంబు బ్రహ్మాదులైనఁ
దెలియంగ నేర్తురే దేవదేవేశ, వికసిల్లునీకీర్తి వినుతులు సేయ
నే నేరఁ బొగడంగ నీరజనాభ, జ్ఞానిని గాను నజ్ఞానిని నిన్ను
మలయుచు నేవేళ మదిలోన నుంచు; సలలితం బగుభక్తజనములయందు
వదలక వర్తింతు వైభవలీల, సదమలాచారంబు సాధింప వశమె
యటుగాన నే నెంచ నపరాధి నిపుడు, కటకటా నీమాయ గానఁగా నేర
రక్షించు రక్షించు రాజీవనయన, పక్షివాహన నీకుఁ బ్రణుతి యొనర్తు
దయఁజూడు మిఁక పుత్రదానంబుఁ జేసి, భయరహితుండనై భక్తిఁ గొల్చెదను.

వ. ఇవ్విధంబున బ్రార్థించిన నారాయణకృపావిశేషంబున.

* సంతోషంబుగ నాతనిగృహిణికి సరగ చూలు నిలిచెఁ
నవమాసంబులు నాతికి నిండెను నారాయణుకృపచేతఁ
సవరణగాఁ గనెఁ బురుషశిశువును సరససద్గుణోపేతుఁ
పుత్త్రోత్సవ మనుపోడిమిఁ జరిపెను బుణ్యమూర్తిలింగన్నా
నేత్రోత్సవ మాలింగన కనుచును నిఖిలజనులు తన్నెన్నా.
కామజనకునికరుణకుఁ బాత్రుఁడు కాఁగలఁ డనెడుప్రవాదఁ
నామకరణమును జేసె గోపన యన నార్యులు నానతిమీఁదఁ
ఉపనయనంబును నొనరఁగ నడిపెను యుక్తకాలమునను
యుపమ గలదు పుత్త్రున కని నేర్పిరి యురుశాస్త్రంబులను

గీ. శాస్త్రచింతన చేయుచో శాస్త్రవిదులు
బాలరామాయణంబు తాత్పర్య మొప్పఁ

దనకుఁ జెప్పిన రాముని ఘనమనీష
లెల్లఁ దలపోసి యిట్లని దల్లడిల్లె.

నీలాంబరిరాగము - త్రిపుటతాళము.

ఏలా పుట్టకపోతి నాఁడే రాములతోఁడ ఏలా.
మూలమైనబ్రహ్మమే తెంచి కౌసల్యాగర్భ గోళములోనుండి యవతరించి
శ్రీరాములనఁగ లీలజగములనువర్తించి బాలక్రీడలఁ బారాడెడు నెడ
లాలనసేయుచు జోలలు పాడుచు జోజోజోయనిజోకొట్టుదుఁగద
నోలనిలుపుకొని ముద్దుఁజూతుఁగద మేలుమేలనుచు మెఱుఁగువతోడుత
వాలాయముగా వద్దఁ జేరుకొని మూలమిశండని మోదము నొందుదు నేలా.
తిన్నగా నడిచేటినాఁడే మా రామన్న చిన్నవాండ్రతో నాడేనాఁడే
తమ్ములతోనుసన్నసైగలు జేసేనాఁడే చిన్నన్నకు నే చిక్కుఁదీతుఁగద
కన్నన్నకు నే కాళ్లొత్తుదుఁగద పొన్నన్నకు నే బువ్వఁబెడుదుఁగద
కన్నతండ్రిగద కాకుత్స్థకులుం డెన్నఁడురాముని యెడబాయనుగద
యెన్ని నేర్చెనో యన్న రాఘవులు యెన్నఁడు బుట్టెనో మొన్నకుమున్నే.
భూతేశు విలువిరిచినాఁడే జనకుని కూఁతుసీతాకల్యాణ మయ్యేనాఁడే
అనుజ జనసమేతుఁడై యూరేఁగేనాఁడే ఆతతమతి నేనారతిత్తుఁగద
జాతిగంధవడి జల్లుచుందుఁగద బ్రాంతిని బాటలు పాడుచుందుఁగద
నూతన సుమముల నొగిజల్లుదుఁగద జాతిపునుగు చేఁ జేతఁబెత్తుగద
పాతకహరు గోపాలబాలుని గనిభూతలమున నేత్రేతాయుగమున నేలా.

గీ. ఇవ్విధంబునఁదలఁచుచునింద్రేశు, పైనిఁగలిగినబాళితో బాలుఁడయ్యె
సర్వశాస్త్రార్థసారవిస్తారమెల్ల, నేర్చి వైరాగ్యవంతుఁడై నెగడెనిట్లు.

వరాళిరాగము - రూపకము.

అయ్యయ్యో నేజెల్ల యీజీవునకు సుఖ మెయ్యెడలేదుగదా
జన్మాలు యెన్నెన్నో గలవుగదా రామయ్యా.
చయ్యనరఘుకులసార్వభౌమయే చందానఁ బ్రోచెదవో రామయ్య అయ్యయ్యో.
వనజనాభునిమాయఁ దెలియక నేనెట్టివగలఁ బొందుచునుంటిఁగా కొన్నాళ్లు
మునుపు సేసిన పుణ్యపాపసంఘములచే మునిగి తేలుచునుంటిఁగా కొన్నాళ్లు
ఎనుబదినాల్గులక్షల యోనులందెల్ల వేసరక పుట్టితిఁగా కొన్నాళ్లు
అనయము నరకము లనుభవించి స్వర్గ మంతట జొచ్చితిఁగా ఓరామ అయ్యయ్యో.
ఆలంబనములేక నాకాశమందున నలసట నొందితిఁగా కొన్నాళ్లు

మేలు దెలియ్యలేక మంచులోపలఁజిక్కి మిణుఁకుచునుంటిఁగదా కొన్నాళ్లు
యీలాగు తాఁజొచ్చి మేఘమధ్యమందు నిడుములఁబడుచుంటిఁగా కొన్నాళ్లు
జాలినొంది సూర్యకిరణములోఁజొచ్చి చలనమునొందితిఁగా ఓరామ అయ్యయ్యో.
వర్షములోఁజిక్కి వసుమతిమీఁదను వర్తింపుచుంటిఁగదా కొన్నాళ్ళు
వరుసన శేషసస్యగతమైన ధాన్యముల వరలివర్తించితిఁగా కొన్నాళ్ళు
పురుషుఁడారగించు నన్నముతో వానిపొట్టఁజేరియుంటిఁగా కొన్నాళ్ళు
వరనరుని రేతస్సువల్ల నారీగర్భనరకానఁబడియుంటిఁగా ఓరామ అయ్యయ్యో.
తిప్పుచుఁ దిత్తిలోపల దినదినము ప్రవర్ధిల్లుచుంటిఁగదా కొన్నాళ్ళు
అప్పుడుమాతల్లి యుప్పుపులుసుదిన నంగలార్చుచుంటిఁగా కొన్నాళ్ళు
ఎప్పుడుయిందుండి బయలువెళ్ళుదునని యెదురుజూచుచుంటిఁగా కొన్నాళ్ళు
చెప్పరానటువంటి ద్వారములోనుండి జననమునొందితిఁగా ఓరామ అయ్యయ్యో.
పొరలుచు దుర్గంధ పొత్తిళ్లలోఁదగిలి పొదలుచునుంటిఁగదా కొన్నాళ్ళు
పెరుగుచు బాల్యావస్థలఁ గొన్నిదినములు పరుగులాడుచు నుంటిగా కొన్నాళ్ళు
తరుణులతోఁ గూడి మదమత్సరములను తన్నెఱుఁగనైతిఁగదా కొన్నాళ్ళు
తరువాత దారాపుత్రాది మోహములఁ దగిలివర్తించితిఁగా ఓరామ అయ్యయ్యో.
తలతెల్లనై దంతములూడి వణఁకుచుఁ దడబడుచుంటిఁగదా కొన్నాళ్ళు
తలుపుదగ్గిరఁ జేరి బలిభిక్షములవారిఁ దగిలితిట్టుచునుంటిఁగా కొన్నాళ్ళు
పిలిచినరాని పెండ్లాముబిడ్డలచేత నిడుములఁబడుచుంటిఁగా కొన్నాళ్ళు
బసిమిదీరి కండ్లుపొరలు గప్పిపరులఁ బతిమాలుచుంటిఁగదా ఓరామ అయ్యయ్యో.
అంతట మృతిఁబొంది యలయుచు యమునిచే నాబాధలొందితిఁగా కొన్నాళ్ళు
వింతగా నీరీతి పుట్టుచుఁగిట్టుచు వేదనఁబడుచుంటిఁగా కొన్నాళ్ళు
కంతుజనక భద్రాచలపతి నిన్ను నే గనలేక తిరిగితిఁగా కొన్నాళ్ళు
వింతగ నే రామదాసుఁడనైతిని యికనెట్లు బ్రోచెదవో ఓరామ అయ్యయ్యో.

నేజెల్ల యీజీవునకు సుఖమెయ్యెడలేదుగదా రామయ్య.

*ఈగతి జననీజనకులు పుత్రుని నీతిమంతునిఁగఁ జేసి
వేగమె శ్రీహరినిలయముఁ జెందిరి వేఱుజన్మములఁ బాసి.

యదుకులకాంభోజిరాగము - చాపుతాళము.

వైకుంఠముఁ జేరెను లింగనమంత్రి పరభార్యామణితోడను
వైకుంఠముఁ జేరె వైభవోజ్వలుఁడగుచు నేకాలములకైన రాఁకపోకలులేని వైకుంఠ.
సారసాక్షునిభక్తునిఁ దనయునిగా కోరికాంచిరక్తిని
సారహీనమైన సంసారజలరాశి తీరముఁగడఁగాంచి మేరుధీరుఁడై వైకుంఠ.

* అంతట గోపన తల్లిదండ్రులకు నపరక్రియలను జేసి
సంతసమున నొకకన్యను తనసరి సాటివారిలోఁ దీసి.
* వివాహ మప్పుడు చేసికొనియెను విబుధవరుల సమ్మతిని
సువాసినీమణినిగూడి చరించెను సొంపుమీఱ నెమ్మదిని.
పుత్త్రుఁడొకఁడు పుట్టెను గోపన్నకుఁ బురుషోత్తముకృపచేతన్
మిత్రకులుని పేరిడి ముదమందెఁ బవిత్రమాయెఁ గులమనుచున్.
గీ. ఇట్లు పేరిడి పుత్త్రునిఁ దొట్లనుంచి, రామనామంబుపై ప్రేమ రంజిలంగ
రామ యీరీతి వెలసితే రాయటంచు, సొక్కి రామునిఁగూర్చియు
[జోలఁబాడె.

ఆనందభైరవిరాగము - చాపుతాళము.

రామరామరామజోజో ఘన శ్యామలనిభ దేహ సౌందర్య జోజో రామ.
చిన్నారిముద్దులపట్టి వేగ మన్నించి మమ్మేలుమా యులజెట్టి రామ.
అప్పచ్చి యిదిగోర యప్పా మా తప్పులెంచబోక దరిఁజేర్చుమప్పా రామ.
పాచిబోయించెదఁద్రాగి మమ్ముఁ గాచిరక్షించర కైవల్యమొసఁగి రామ.
బువ్వబెట్టించెద నీకు మమ్ము రవ్వలఁబెట్టుచు రాపాడఁబోకు రామ.
కన్నులుమూయవదేరా మమ్ము గన్నతండ్రి విగదర కరుణించవేరా రామ.
* పటుతరముగ నిహలోకసుఖంబులపైని వాంఛలుడుగన్
ఇటువలె భోగము లెల్లను బొందెను యిరువదేండ్లలోగాన్.

వ. ఇవ్విధంబున గోపన్న యిరువదియేడులకులోఁగా నిహలోకసుఖంబుల కాధారంబగు దారం బరిగ్రహించి రామనామాంకితుండగు నొక సుపుత్త్రుంగాంచి పిత్రార్జితంబగు ద్రవ్యంబుల దానధర్మంబులం జేయుచు గృహస్థధర్మంబునకుంగల యాచారంబుల బుధులచే నెఱుంగుచు నిట్లని మానసబోధఁ జేయుచున్నాఁడు.

సావేరిరాగము - ఆదితాళము.

శ్రీరాముల దివ్యనామస్మరణ జేయుచున్నఁ జాలు
ఘోరమైన తపములను కోర నేటికే మనస
తారక శ్రీరామనామధ్యానముఁ జేసినఁ జాలు
వేఱువేఱు దైవములను వెదుక నేటికే మనస శ్రీ.
భాగవతుల పాదజలము పైనజల్లుకున్నఁ జాలు

భాగీరథికిపొయ్యేననే భ్రాంతియేటికే మనస
భాగవతుల వాగమృతము పానము జేసిన జాలు
బాగుమీరినట్టి యమృతపాన మేటికే మనస శ్రీ.

పరులహింసచేయకున్నఁ బరమధర్మ మంతెచాలు
పరులను రక్షింతునని పల్కనేటికే మనస
దొరకొని పరులధనముఁ దోచకయుండినఁ జాలు
గుఱుతుగాను గోపురము గట్టనేటికే మనస శ్రీ.

పరగదీన జనులయందు పక్షముంచినదె జాలు
పరమాత్మునియందుఁ బ్రీతిఁ బెట్టనేటికే మనస
హరిదాసులకుఁ బూజలాచరించినను చాలు
హరినిబూజసేతు ననేయహమేదేటికే మనస శ్రీ.

జపతపానుష్ఠానములు సలిపిరి మూఢులకై బుధులు
జగదీశుని దివ్యనామ చింతన కోసరమై మనస
చపలము లేక యేవేళ జింతించే మహాత్ములకు
జపతపానుష్ఠానములు సేయనేటికే మనస శ్రీ

అతిథివచ్చి యాకలన నన్న మింతయిడినఁ జాలు
క్రతువు సేయవలయు ననేకాంక్ష లేటికే మనస
సతతము మాభద్రగిరిస్వామి రామదాసుఁడైన
నితరమతము లనియేటి వెతలదేటికే మనస శ్రీ

మ. నిజదారైకపరత్వము న్గరుణయు న్నిక్కంబునుం దాల్మియున్
సుజనాసంగము దేవపిత్రతిథి సంశుద్ధార్చనల్ హవ్యభు
గ్భజనంబున్ సకలాశ్రమస్థులకు శక్త్యప్రక్రియం బ్రోవుఁ బం
కజగర్భుండు గృహస్థధర్మములుగాఁ గల్పించె నంచెన్నుచున్.

* గృహపతి ధర్మము నెరపుచు గోపన గృహమందున తానుండి
విహగవాహనుని దాసుం డొక్కఁడు వీరిగృహము దండన్
పంచబాణజనకుని శ్రుతిఁబాడుచు నంచిత మతితో నుండన్

వ. ఇవ్విధంబున భగవద్గుణానుభవంబు సేయుచుండు దాసునిఁగ
గోపన్నగారు.

* వంచనలేనిమహాత్ముఁ డీతఁడని యెంచి చెంత నిలుచుండెన్.
గోపన ముఖవైలక్షణముల నతి గుఱుతిడి దాసుఁడు జూచెన్.

మ. శిరము విశాలమైనను ప్రసిద్ధిగ దాతయు భోగియౌనురం
బరయవిశాలమైన నభియాతుల నేర్చును జాలకుక్షి వి
స్తరమున గాంచు నందనులఁ దత్ప్రికరంబులఁ బాదయుగ్మముల్
విరివి దనర్చెనేని ఘనవిత్తమున న్ధనికుం డనందగున్.
* ఓప ననకు నే నొక్కటిఁజెప్పెద నొద్దకు రమ్మని పిలిచెన్.

వ. గోపనం బిలిచి నీయందు శాంత్యాదిగుణంబు లున్నయవి నీకు నఖండయోగంబును శ్రీరామచంద్రానుగ్రహంబును గలుగు నే దెల్పునది వినుమని యి ట్లనియె.

హిందూస్థాని కాపిరాగము - ఏకతాళము.

నహీంభరోసాయిసతనధనకా రామనామముఖబోలోరే నహీం.
జోరులడకేదవలతదునియా మాయామృగజలసపనారే నహీం.
పుతాయెచీడీయాలేగుయెుశిఖరా వైసాజమకాఘాసారే నహీం.
కహతకబీరసునోభైసాధు దేఖత కాలతమాషారే నహీం.

* చేతులుసూపిన గోపనవచ్చిన చింతలేక నగుచున్
మాతండ్రియని కరుణనిట్టులనె మరవక వినుమనుచున్.

బ్యాగ్ రాగము - జులై తాళము.

జంకాఅజప్తడాకాబేతుం క్యాజానేలడకాబే జంకా.
నాబీమరగయెదసబీమరగయె మరగయెశాస్త్రఅత్యాసీ
తెత్తిసకోటీ దేవతామరగయెఫడీ కాలకీషాశా జంకా.
జపీతరీసన్యాసీమరగయె మరగయెభైరారోగీ పీరమరే
పైగంబరమరగయె మరగయెజందాజోగీ జంకా.
బడేమీజాసి ఆకడెబైరె కరలీయెసబసాజా
మారజప్ జంజఫట్ లేజావే జంకూతీతరబాజా జంకా.
తీనలోక పరచత్రబిరాజే లూకుంజబిహారీ
కహతకబీరా సునభైసాధు రహీకకోనబిచారీ జంకా.

వ. హేసాధుసత్తమా! ఈకీర్తనలోని తాత్పర్యం బేమనిన యమ్ముని

యొక్క దెబ్బ యెవ్వరికిని తప్పదు. ఆస్తంబబ్రహ్మపర్యంతము యెనబది నాలుగులక్షోట్ల జీవరాసులును కాలునిపాశములఁ గట్టుబడియున్న విగాన నటులఁగాక చావుం బుట్టువు లేనిపదవిం జెందఁగోరితివేని త్రిలోకారాధ్యుండును గజేంద్రవరదుండును నైన శ్రీరామమూర్తిని యితర విచారంబులం బోఁదోలి భజియింపవలయునని ఫలీభూతార్థముగావున.

* ఎన్నిపనులు నీకుండినఁ దగ నన్నీ త్యజించితి విదిమొదలు
పన్నుగ శ్రీరఘురామరామయని పల్కుము రేయింబవలు.

శ్లో. శ్రీరామరామరామేతి రమే రామే మనోరమే,
సహస్రనామతత్తుల్యం రామనామ వరాననే.

హిందూస్థానికాపిరాగము - చాపుతాళము.

హరిబోలాహరిబోలాహరిబోలాభాయీ హరినామబోలెవాహకరామదురాయీహ
హరికేభజనపతసబకామకరనా సంసారసాగరపారవుతరనా హరి.
సబనామలేతు సబిరినాలాగే హరినామలేతుకవరినలాగె హరి.
కహతకబీర సునోభాయిసాధు సబఘటఆత్మారామగోవిందు హరి.

* ఈగతిఁ బలుకుచునుంటివేని నిన్నేమంటదు భవరుజలు
వగవక గురుదక్షిణ నిప్పించుము వరదుఁడొసఁగు నిధులు.

కందార్థము - రాగము - శంకరాభరణము.

తనకున్నధనము గురునకు, వినయంబున ధారఁబోసి వేడ్కగురునిచే
ననువైన బోధవడసిన, ఘనమతిమంతునకు * సాటిగలరా యీభువినీ
లోకులు మ్రొక్కవలదా తాము వినీ, తను నితరు లేమన్నఁ దాననకయేమాట
వినకపరిపూర్ణతఁదగువానికి, సాటిగలరా యీభువినీ, లోకులుమెచ్చవలదాతాము వినీ.

వ. ఇవ్విధంబునఁ బలికిన.

*ఆమాటలువిని యానందంబున నటుల నేమికోరెదరు
సామాన్యము గాకుండినఁ దెచ్చెద స్వామి మీకు నజరు.
అనిన నవ్వి యాగోపనగారికి నాతఁ డిట్టులనెను
ఘనమతి నన్నుకబీరని చెప్పుదు రనయము భువిలోను.

కందార్థము.

నాబుద్ధికి సరిపడ్డది, నీబుద్ధికాని యెన్ని నేర్పులఁ గనినక

ఛీబద్ధుల యీబుద్ధులు, నాబుద్ధికి మెప్పురావు * నాతండ్రి వినర్రా
శబాసు నిన్నేతండ్రిగ నెరా, యీబుద్ధి మానకు మేబుద్ధి బూనకు
మేబుద్ధిఁబూనిన నీబుద్ధిచెడిపోవు, నాతండ్రివినరా శబాసు నిన్నేతండ్రిగనెరా.
*భిక్షునకేటికి నేపదార్థములు నక్షయపాత్రమె యుండఁగ
వక్షస్థ్సలమున సిరినిధరించిన వాఁడు తోడుగానుండఁగ
మిమ్మడిగిన గురుదక్షిణఁజెప్పెద మేలని యిచ్చినఁజాలు
సమ్మతిరాముని మరువనటంచని మమ్మనిపిన పదివేలు.
అని తెల్పిన గోపన్న లేఁచి యావనజాక్షుని దాసునకుఁ
మనమలరఁగ సాష్టాంగవందనము మనసు చలింపక చేసెన్.
చేసి కబీరునిశిరమున జేయిడియిట్లనె గోపనగారు
వేసటనైనను రాము నేమర వివేక మొసఁగినారు.

వ. అని గురుసాన్నిధ్యంబున మానసబోధఁ జేయుచున్నారు.

పంతువరాళిరాగము - ఆదితాళము.

రామనామముఁబల్కవే పాపుజిహ్వా రామనామముఁబల్కవే.
రామనామమునీవుప్రేమాతోఁబల్కితేను స్వామియెల్లప్పటికిఁగామితార్థములిచ్చు రామ.
మతిలేనివారెల్లను సీతాపతిని సతతముదలఁచితేను హితవుగవారి
పూర్వకృతము లెల్లనుమాన్చి యతులితసాంబ్రాజ్యానంద మొందఁజేయు రామ.
సారాసుందరాకారునీ వేసరకెపుడు కోరిభజియింపుచుండునీ
భూరికృతకల్మష వారములన్నియు చేరఁదియ్యకకొట్టి పారఁదోలెడిరఘు రామ.
దాసులనెల్లఁబ్రోచు భద్రగిరినివాసుఁడై జగములేలుచు
దోషములెల్లఁబాపి వాసిగధరలో రామదాసహృదయనివాసుఁడైన శ్రీసీతా రామ.

కందార్థములు.

ధారుణిఁ గొంతచరించివి,చారించితిగాని యీవిచారము నేను
వ్వారలు జెప్పఁగవినలే, దారయ మీచేతవింటి * నయ్యా గురుమూర్తీ
తరమానుతిఁజేయ మీకీర్తీ, సారసనేత్రపురారి నీరజ బృందారక ముఖులైన
నేరరు మిముఁదెలియ, నయ్యా గురుమూర్తీ తరమానుతిఁ జేయ మీకీర్తీ.

వ. అని యాచార్యునిం గొనియాడి తా నుపదేశంబుఁజెందిన రామ మంత్రంబును యి ట్లని కొనియాడుచున్నారు.

శ్లో. దశరథసుతమన్త్రం దైత్యసంహారమన్త్రం
విబుధవినుతమన్త్రం విశ్వవిఖ్యాతమన్త్రం,

మునిగణనుతమన్త్రం ముక్తిమార్గైకమన్త్రం
రఘుపతినిజమన్త్రం రామరామేతిమన్త్రమ్.

శంకరాభరణరాగము - అటతాళము.

మంత్రములకుమూల మంత్రమైనది శ్రీరామమంత్రము యీ
తంత్రములనియేటిదైత్యసంహారము రామమంత్రము మంత్ర.
రాణించుసిరులిచ్చు రఘుకులతిలకము రామమంత్రము
మంచి నాణెమైనదివ్యనవరత్నఖచితమే రామమంత్రము మంత్ర.
గ్రహభూతములకు నిగ్రహభూతమైయుండు రామమంత్రము
దురితగ్రహములనన్నిటిని దహనముఁజేయించు రామమంత్రము మంత్ర.
ఏణీలోచనశంభురాణిపఠించిన రామమంత్రము నా
ప్రాణపదంబైనభవ్యనిధానము రామమంత్రము మంత్ర.
వాసిగభద్రాచలేశుఁడైన శ్రీరామమంత్రము రామ
దాసునిరక్షించె తారకనామము రామమంత్రము మంత్ర.

వ. ఇవ్విధంబున రామమంత్రముప్రభావంబుఁ గొనియాడి తనమనం
బున నిట్లని వితర్కించుచున్నారు.

ధన్యాసిరాగము - ఆదితాళము.

తారకమంత్రము కోరినదొరికెను ధన్యుఁడనైతినిఓరన్న
మీరినకాలుని దూతలపాలిటి మృత్యువయని నమ్మకయున్న తా.
మచ్చికతో యితరాంతరంబుల మాయలలోఁ బడఁబోకన్న
హెచ్చుగ నూటయెనిమిదితిరుపతు లెలమి తిరుగఁబనిలేదన్న
ముచ్చటగా నాపుణ్యనదులలో మునుఁగుట పనియేమిటికన్న
వచ్చెడి పర్వపుదినములలో సుడివడిబడుటయు మానకయున్న తా.
ఎన్నిజన్మముల నెంచిచూచినను యేకోనారాయణుఁడన్న
అన్నిరూపులై యున్న పరాత్ముండా మహాత్మునికథవిన్న
యెన్నిజన్మములఁ జేసినపాపము లీజన్మములో విడునన్న
అన్నిటికిది కడసారిజన్మమిది సత్యము యిఁక పుట్టుటసున్న తా.
నిర్మలా అంతర్లక్ష్యభావము నిత్యానందముతోనున్నఁ
గర్మంబులువిడి మోక్షసద్గతిని కన్నులనే జూచుచునున్న
ధర్మముతప్పక భద్రాద్రీశుని తలపులలో మిత్రతనున్న
మర్మముఁ దెలిసినరామదాసు నిజమందిరమున కేఁగుచునున్న తా.

శ్లో. ఇక్ష్వాకువంశార్ణవజాతరత్నం సీతాంగనాయౌవనభాగ్యరత్నమ్,
వైకుంఠరత్నం మమ భాగ్యరత్నం శ్రీరామరత్నం శిరసా నమామి.

నవరోజురాగము - ఆదితాళము.

భజరే శ్రీరామం హే మానస భజరే రఘురామం — భ.
భజ రఘురామం ఖండనభీమం రజనిచరౌఘవిరామం రామం — భ.
వనరుహనయనం కనదహిశయనం మనసిజకోటిసమానం మానం — భ.
తారకనామం దశరథరామం చారుభద్రాద్రిసంచారం ధీరం — భ.
సీతారామం చిన్మయధామం శ్రీతులసీదళ శ్రీకరధామం — భ.
శ్యామలగాత్రం సత్యచరిత్రం రామదాసహృద్రాజీవమిత్రం — భ.

శ్లో. సకలసుకృతరత్నం సత్యవాక్యార్థరత్నం
శమదమగుణరత్నం శాశ్వతానందరత్నమ్,
ప్రణవనిలయరత్నం ప్రస్ఫుటజ్యోతిరత్నం
పరమపదవిరత్నం పాతు మాం రామరత్నమ్.

కాంభోజిరాగము - ఆదితాళము.

దొరికెఁగా భద్రాచలనిలయుఁడు దొరికెఁగా
దొరికెఁగా నరగరుడోరగులకుఁ బరమతారకమైన భక్తచింతామణి — దొరి.
కోరినదాసులఁగూరిమిచేత నవారిగఁ బ్రోఁచుచుమీరినపరమణి — దొరి.
వ్యక్తము నెఱిఁగిన భక్తజనులనాసక్తిని బ్రోఁచే భక్తచింతామణి — దొరి.
ఇందునియందము మందము సేసెడి యందముగలమాయింద్రనీలమణి — దొరి.
చేరువయౌభద్రాచలమందున మీఱి సీతతోడ మెరయుచున్నమణి — దొరి.
ఆసనువరరామదాసుకేలి కృపభాసురముగ వరపద మొసఁగినమణి — దొరి.

వ. ఇవ్విధంబున నానందంబుననుండు సమయంబునఁ గబీరుదాసుగారు.
* ఆతఁడుచేసిన నిశ్చల భక్తికి నానందంబును జెందెఁ
ఈతఁడె రాముని నిజభక్తుండని యింపుఁగ సంతస మందెన్.
గృహమునకేఁగఁగ సెలవొసంగె నిటు కృతకృత్యునిఁగాఁ జేసి
వివాయసోపమం బగు పదమందున విహరింపుచు లేచి.
రామరామ శ్రీరామరామ యని రంజిలి పాడుచుఁదాను

యమునారాగము - ఆదితాళము.

నారాయణ నారాయణ నారాయణ భగవన్నారాయణ నారాయణ.

సజ్జన్ కేసజ్జనిమ్లే తో చందన్సేకర్పూర్
దుర్జన్ కేదుర్జనీమ్లే తో భంగ్ మేదుత్తూర్ శ్రీమన్నా.
ఘుద్దేసోగద్దా మిల్యాతో హుడహుడమార్యాలాత్
సాధూసే సాధూమిల్యాతో కరలేదోదోభాత్ శ్రీమన్నా.
అజగరనకరేచాకరీ పంఛ్ఛీనకరేకాం ఫత్తరమ్యానే
మేండుకబైఠే హుసాక్డాతారం శ్రీమన్నా.
బహ్మక్ హువాతో క్యా హునాబేగలె మేడాలేహూత్
రామనామకేమర్మనజానే కలీకాలకాభూత్ శ్రీమన్నా.
సాహేబుకాంగర దూరహైబేజై సేలంబికజూర్
చడాసోసాఖే ప్రేమరేసకుగిర్యానోచికనాచూర్
రామనామకహాతోపహైబె కృష్ణనామకాబోలె
సాధుసంతకీ సబాబైఠిమూరఖ ఖాలే శోలే శ్రీమన్నా.
కబీరకబీర క్యాకహూరేశోధో ఆపశరీర్
పంచమయింద్రియబస్కేరేతో ఆపే ఆపరిబీర్ శ్రీమన్నా.

* సామగానలోలా యని సొక్కుచు సరఁగ కబీరుఁడు సనెను.
కబీరునాజ్ఞను దాఁటక గోపన కమలాక్షునిఁ బాడుచును

మోహనరాగము - చాపుతాళము.

వందే రఘురామా శుభనామాశుభనామ తులసీదళదామాభిరామా శ్రీరామా వందే.
కనకమణిమయహారా సుకుమారా సుకుమారపఙ్క్తిరథమహిపకుమారా
సువిహారా అరిశూరా భూధరధీరా కల్మషదూరా పాలితవారణకారణ
రావణమదహరణ రఘువీరా రఘువీర నీరదాభవిమలశరీరా నిర్వికారా వందే.
వందితానిమేషా సత్యభాషా సత్యభాష సీతావదనపంకజపోషా ఋధతోషా
దళితదోష సజ్జనపోష మానుషవేష సంగరభీషణ భూషదూషణ శోషణ
నిజతోషా రత్నపోషా రత్నపోషసురాంభోజ పుంజప్రత్యూషసమ్మనాసా
కుంతలజితనీలా భక్తపాలా భక్తపాలసురద్వేష పటలవిఫాలా నరశీలా
కనకచేలా కీలకపాలా మానుషలీలా తానవబాలక రావకసేవక సురపాలా
భూపాలా భూపాలకౌస్తుభ వనమాలవిశాల శుకపాలా వందే.
ధరణిసత్కళత్రా సుచరిత్రా సుచరిత్ర మునిస్తోత్ర హృదయాబ్జమిత్రా
సత్పవిత్రా త్రిశరజైత్రా నీరజనేత్ర వారిజగాత్ర విపులశాత్రవభైరవ
కైరవపదమిత్ర అజపవిత్రా అజపవిత్ర విభీషణవరభృత్యజైత్రా అమరత్రా వందే.
భూసురకల్పవృక్ష సత్కటాక్ష సత్కటాక్షవిరాధ మదేభహర్యక్షా
మృదుపక్ష పంకరుహాక్షా నిజరూపాక్ష శత్రువిపక్షాసువర్ణేక్షణవీక్షణ

శిక్షణదాక్షిణ్యరామదాసా భద్రాద్రీశా అహోరామదాసా భద్రాద్రీశా.

వ. ఇట్లు రామచంద్రునిం గూర్చి పాడుచు.

* సబాంధవుండై యాక్షణమందున సన్నాహముతోను
మన ముప్పొంగఁగ రామునిబింబం బరుదుగాను నిర్మించి
ఘనమతి లక్ష్మణు దక్షిణంబునను కాంచనాంగు వ్రాయించి.
వామభాగమున సీతాదేవిని వైభవముగఁ జిత్రించి
రామానుజులను డాపలిప్రక్కను రంగుమీరఁ జిలికించి.
వాయుజ సుగ్రీవాంగదముఖ్యుల వరుసఁగాను వ్రాయించి
పాయకవిమలగుణాఢ్యు విభీషణు పార్శ్వమందుఁ బొసఁగించి.
సప్తర్షుల కుశపీఠంబుల పై సద్వైఖరి వ్రాయించి
తప్తసువర్ణ జలంబులచేతను దనర మెఱుఁగు వేయించి
వేదపాఠకుల విప్రోత్తములను వేదవిదుల రావించి
సాధుఁ డగుచు శ్రీరామచంద్రునకు సంప్రోక్షణఁ గావించి.
గోపన నేసెను బూజ రాములకుఁ గోరిక లూరఁగభక్తిఁ
తాపముదీరఁగ ధ్యానము మొదలుగ నాపదోద్ధరణు రక్తిన్.

ధన్యాసిరాగము - ఆదితాళము.

రామరామ శ్రీరామారామా రామాయనరాదా మనసా
కామితఫలదుం డగు శ్రీసీతాకాంతునిఁ గనరాదా మనసా
సలలితముగ రఘువరునకు సింహాసనమీయఁగరాదా మనసా
నలినభవాభవపరివేష్టితు ధ్యానము సేయఁగరాదా మనసా
బలుఁడౌ రాముని రమ్మనియావాహన మొనర్పరాదా మనసా
వెలయఁగఁబాద్యము శ్రీభద్రాచల విభునకీయరాదా మనసా రామ.
ఆదిత్యార్చితుఁడగురామునికిని నర్ఘ్యంబీయఁగరాదా మనసా
వేదవేద్యునకు నాచమనంబును వేగనీయగరాదా మనసా
నాదసురూపునకర్థి మెయిని స్నానము సేయఁగరాదా మనసా
పాదార్చనభూవిభునకద్భుత వస్త్రములీయరాదా మనసా రామ.
భూతదయాధిపునకునీ వుపవీతంబీయఁగరాదా మనసా
• ఖ్యాతిఁగదశరథసుతునకు మేల్ శ్రీగంధంబీయఁగరాదా మనసా
కేతకికుసుమములుజాజులనర్పణ సేయుదమనరాదా మనసా
శ్రీతులసీదళములుగొని యాశ్రితపోషునకీరాదా మనసా

కపిలఘృతంబున ధూపదీపములు గావింపఁగరాదా మనసా
నృపసత్తమునకు దీపారాధన లిపుడేయియ్యఁగరాదా మనసా
తపసులపాలిటివానికి నైవేద్యము సేయఁగరాదా మనసా
కృపణవిరోధికిఁ దాంబూలంబుల నిపుడేయీరాదా మనసా రామ॥
నృత్తగీతవాద్యమ్ములచే సంతృప్తిచేయరాదా మనసా
చిత్తజజనకుని మత్తతలేకను హత్తియుండరాదా మనసా
మొత్తనికయ్యాయం మేలుదిండ్లును మెప్పుఁగనీరాదా మనసా
ఎత్తరినైనను మరువక శ్రీహరి భక్తి సలుపరాదా మనసా
రాముఁడు కొలువైయుండెడివేళఁ బరాకుచెప్పరాదా మనసా
రామునినామము నేమరకెప్పుడు వేమరుదలఁచఁగరాదా మనసా
రాము రఘుగ్రామణి నాశ్రితహృత్కాముఁదలఁచరాదా మనసా
శ్రీమద్భద్రాచలధామా శ్రీరామాయనరాదా మనసా

* షోడశోపచారంబులు దశరథసూనున కలవడఁ జేసెఁ
వీడని భక్తిని విప్రవర్యులకు విస్తళ్లమరఁగ వేసెన్.
చిత్రాన్నంబులు శాకసూపములు చెలువొప్పఁగ వడ్డించెఁ
చిత్రవిచిత్రం బగుభక్ష్యంబుల శేషవిధుల నమరించెన్.
ఆపోశనమిడె నార్యులకెల్లను నంచితమతి నతిభక్తిఁ
కోపింపక భుజియింపుఁడు మీరని కూర్చొను చేతుల రక్తిన్.
గంధపుష్పతాంబూలంబులఁ గైకొనుఁ డనుచును యిచ్చెఁ
బంధవిముక్తునిఁ జేయుఁడు మ్రొక్కెద బరమమైన మోక్షేచ్ఛన్.
ఇటుల బ్రాహ్మణులఁ దృప్తులఁజేయఁగఁ బటురయంబునను వారు
వటబీజము గతి వర్ధిల నాశీర్వాద మొసఁగినారు.
రామకోటి వ్రాయుట కారంభముఁ బ్రేమతోడఁ జేసెఁ
రామరామ శ్రీరామరామయని రామనామములు వ్రాసెన్

సుగంధివృత్తము.

రామరామరామ రామరామరామ యంచు శ్రీ
రామరామరామ రామరామరామ యంచు శ్రీ
రామరామరామ రామరామరామ యంచు శ్రీ
రామకోటి వ్రాసినంత రాదె మోక్షమెదురుగన్.

వ. ఇట్లు నిశ్చయమనస్కుండయి రామకోటి వ్రాసి[illegible]ను దయజూడుమా యని వేఁడుచున్నారు.

కల్యాణిరాగము - రూపకతాళము.

రామాదయఁజూడవే భద్రాచల ధామ ననుఁబ్రోవవే
రామాదయఁజూచిరక్షించిమము నేలు రామారణరంగభీమజగదభి రామా.
రాజీవదళలోచనా భక్తపరాధీన భవమోచనా
రాజరాజకులరాజరాజార్చిత రాజితవైభవరాజలలామా రామా.
తాటకసంహరణా మేటి కోటి రాక్షసభయహరణా
నీటుతో శ్రీరామ కోటి వ్రాసితినీకు సాటిలేరనిసారెసారెకు వేఁడి రామా.
చిక్కనీవనినమ్మి నీపాదముల మక్కువఁ గొని మ్రొక్కితి
చిక్కులు పెట్టకు చిన్న భద్రాద్రిలో గ్రక్కున వెలసినచక్కనిసీతా రామా.

కల్యాణిరాగము - చాపుతాళము.

సఫలమాయెజన్మము యేమందుభవము సఫలమైనమర్మము
సఫలమాయెజన్మశతములకైననీ సుఫలముఁ గందు నేసులభమార్గమున స.
సుఖదుఃఖములు బాసెను నెమ్మనము సుముఖమై వెలుఁగొందును
అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుం డఖిలాత్ముఁడనితోఁచియహము దూరమగుట స.
రామకోటి వ్రాసితి నేనిప్పుడు కామాదులెడఁబాసితి
స్వామినా పాలికిరాముఁడనుచుదోఁచి యేమార్గమునవృత్తియేకమగుటఁజేసి స.
కడసారిజన్మమని యిఁకజన్మముల తోఁపు నేనొల్లననీ
యెడపకరాముల విడుపకతలఁచుచుఁ బుడమినిఁగాలముఁబుచ్చఁగనుటచే సఫల.

గీ. తా దృఢజ్ఞానమున మదిఁ దృప్తిఁ బొంది
పుండరీకాక్షుఁ బావనుఁ బుణ్యచరితుఁ
గామజనకుఁ గృపాలోలుఁ గలుషహరణుఁ
బ్రత్యహంబును దలఁచుచుఁ బ్రజ్ఞ గలిగి.

వ. ఇట్లని సంకీర్తనముఁ జేయుచున్నారు.

హిందుస్తానికాపిరాగము - చాపుతాళము.

హరిహరిరామ నన్నరమరఁజూడకు సరతమునీనామస్మరణయేమరనీకు
దశరథనందన దశముఖమర్దన పశుపతిరంజన పాపవిమోచన హరి.
మణిమయభూషణ మంజులభాషణ రణజయభీషణ రఘుకులపోషణ హరి.
పతితపావననామ భద్రశైలధామ సతతముశ్రీరామ దాసుఁడఁ బిలుమా హరి.

* ఇటువలెనుండఁగ షాణ్మాసములకు నీతని కీర్తిని వినుచుఁ
బటుగతి నొకబ్రాహ్మణుఁ డేతెంచెను భాగవతుఁడ ననుచు.
వచ్చిన పారుని మచ్చికచేఁ జనువిచ్చి రమ్మటంచు
హెచ్చినభక్తి నమస్కరించె మనలచ్చిమగం డనుచు.
ఎచ్చటనుండెడివారలు మీదగు ముచ్చటఁ దెల్పుం డనియెన్
సచ్చరితుఁడ విను మచ్చికఁ దెల్పెదనిచ్చగల్గి వినుమనియెన్.

భైరవిరాగము - ఆదితాళము.

వినుమా నాదుసవిస్తారమెల్లను విస్తరింపఁజేతు
ఘనమగు భద్రనగమున నివసింతు ననయము రామభజనసేయుచుందును విను.
దేవరవారిప్రభావముదశదిశ లావరింపఁగ మిమ్మరసెడిభాగ్యము
యేవేళకుఁగల్గఁ బోవునసుచుంటిని నీవేళమిముగంటి నిఁకధన్యుఁడనంటి విను.
ఉత్సవముల నయ నోత్సవకరముచై తోత్సవమగుటరా మోత్సవములుమీ
రుత్సుకులై సేయుఁ డుత్సహించుభక్త వత్సలుఁడటుగాన వచ్చితెఱఁగింప విను.
కామితార్థఫల ధామునిఁ దారక నామునిజానకీరామునిభద్రగిరి
ధామునిజగదభి రామునినిరతము నిజము భజింప గామితార్థములిచ్చు వినుమా.

* అని యిటు దెల్పినభూసురుఁగనుఁగొని యాతఁడమున గోపన్న
కనకాంబరునకుఁ గల్యాణోత్సవ కార్యము సేయఁగ నెన్నా.

వ. ఇటులఁ జేయం దలంచి యిట్లని కీర్తనము సేయుచున్నారు.

రేగుప్తిరాగము - రూపకతాళము.

వందే విష్ణుం దేవ మశేషస్థితిహేతుం త్వామధ్యాత్మ జ్ఞానిభి రంతర్హృదిభావ్యమ్
హేయాహేయద్వంద్వవిహీనంపరమేకంసత్తామాత్రంసర్వహృదిస్థందృశిరూపమ్ వందే.
ప్రాణాపానౌనిశ్చయబుద్ధ్వా హృదిరుద్ధ్వాభిత్త్వాసర్వం సంశయబన్ధంవిషయౌఘాన్
పశ్యంతీశంయంగతమోహాయతయస్తం వందేరామం రత్నకిరీటం రవిభాసమ్ వందే
మాయాతీతంమాధవమాద్యంజగదీశం నిత్యానందం మోహవినాశం మునివన్ద్యం
యోగిధ్యేయంయోగవిధానం పరిపూర్ణంవందేరామం రంజితలోకంరమణీయమ్ వందే.
భావాభావప్రత్యయహీనంభవముఖ్యైర్యోగాసక్తై రర్చితపాదాంబుజయుగ్మం
నిత్యంశుద్ధం బుద్ధమనన్తం ప్రణవాఖ్యం వందేరామం వీరమశేషాసురదావమ్ వందే.
త్వంమేనాథో నాథితకార్యాఖిలకారీమాన్యాతీతో మాధవరూపోఽఖిలధారీ
భక్త్యాగమ్యోభావితరూపో భవహారీయోగాభ్యాసైర్భావితచేతస్సహభావీ వందే.

త్వామాద్యంతం లోకతతీనాం పరమీశం లోకాతీతం లౌకికమానానధిగమ్యం
భక్తిశ్రద్ధాభావసమేతైర్భజనీయం వందే రామం సున్దరమిందీవరనీలమ్ వందే.
కోవాజ్ఞాతుంత్వామతిమానం గతమానం మానాసక్తోమాధవశక్తోమునిమాద్యమ్
బృన్దారణ్యేనన్దితబృన్దారకబృన్దం వన్దేరామంభవముఖవన్ద్యంసుఖకన్దమ్ వందే.
నానాశాస్త్రైర్వేదకదమ్బైః ప్రతిపాద్యం నిత్యానన్దం నిర్విష యజ్ఞానమనాదిం
మత్సేవార్థం మానుషభావం ప్రతిపన్నం వన్దేరామం మరకతవర్ణం మథురేశమ్ వందే

వ. ఇవ్విధంబున రామహృదయంబు పారాయణంబుసేయుచు
* చైత్రశుద్ధనవమిని శ్రీరాముల జననదినంబనియెంచి
చిత్రభూషణముల నలంకారము చిత్రమలరఁ జేయించి.
పదియునునెనిమిది పురాణములను పారాయణములు నేసి
సదమలభక్తిని సర్వాత్మకునకు సర్వాలంకృతిఁ జేసి.
తొమ్మిది దినములు నెమ్మదిలో సంతోషంబునఁ దేలుచును
సమ్మతిరాముల ప్రీతిఁగ బ్రాహ్మణసంతర్పణ సేయుచును.

క. ధరణిసురు లెందఱేగిన, పరిపరిభక్ష్యాన్నముల నపారంబుగ వే
సరకను రామార్పణమని, పరమదయాళుండు పెట్టుఁ బరమ ప్రీతిన్.

క. ఒక దినమున సంతర్పణ, సకలాత్ముని ప్రీతిగాఁగ సలుపు నపుడు గో
పకవిసుపుత్త్రుఁడుపడియెను,తుకతుక నుడికెడుయవాగు తొట్టినుఱుకు [చున్
వ. ఆసమయంబున.

శా. ఆపుణ్యాత్మునిధర్మపత్ని త్రిజగద్వ్యామోహనాకారరే
ఖాపూర్ణత్వతనొప్పి సద్గుణములన్గామాక్షినింబోలి శ్రీ
ప్రాపైవర్తిలఁ బ్రాణనాథుని రమాభర్తంగ భావించి సం
తాపం బొందఁగనీక నాథుమదికి న్ధన్యాత్మయై వర్తిలున్.

వ. ఆసాధ్వీరత్నంబు.

క. పరమగుణిగానమరణం,బరసిన బ్రాహ్మణులు గుడువరని యతిధృతిచే
మరణముజెందినపుత్త్రుని, మఱుఁగునఁబడవైచిపిదపమగనికిఁదెలిపెన్.

వ. ఇవ్విధంబున పుత్త్రుండు మృతినొందెనని తనసతి యెఱింగింప విని పుత్త్రశోకంబున నొడలెఱుంగక మూర్ఛిల్లి మరలం దెప్పిరి యాకళే బరంబుఁ గాంచి యిట్లని విలపించుచున్నారు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

ఎంతపనిఁ జేసితివిరామా నిన్నేమనందును సార్వభౌమా
పంతమా నామీఁదఁ బరమపావననామ సంతోష ముడిపితివి సకలసద్గుణధామా ఎంత.
నిన్నె దైవంబనుచు నమ్మి రామ తిన్నఁగాదుఃఖములఁజిమ్మి
కన్నదినమని నిన్ను నెమ్మి సేవింపఁగా నన్నిట్లునట్టేట ముంచు టెఱుఁగకపోతి ఎంత.
అన్నన్నమాటాడవేరా నీ కన్నులను ననుఁ జూడవేరా
చిన్నెలన్నిఁ కుఁ దరిగియున్న యీచిన్నన్న గన్నునను జూడుమాయన్న యోరామన్న.
భద్రాద్రివాసుఁడే మనుచు నిరుపద్రవంబుగనుండుననుచు
భద్రనుతకరుణాసముద్ర యో శ్రీరామ భద్ర నిన్నే మదిని భద్రముగనమ్మితి ఎంత.

వ. ఇవ్విధంబునం బొలునింగూర్చి విలపించి భగవద్భక్తుండగుట వివేకదృష్టిచే ధైర్యం బవలంబించి(భగవద్భక్తులకు రామచంద్రభూపాలుండు రాజగుటం జేసి రామ రాజ్యంబున నొక విప్రుని పుత్త్రుండు పంచత్వంబునొందిన బ్రాహ్మణుం డాపుత్త్రశవంబు నెత్తికొని రామచంద్రప్రభు నాస్థానమంటపంబున కెదురవైచి రామభద్రా పుత్త్రమరణ శోకాతురుని మొర నాలింపుమని మొరలిడిన వాని మొరనాలించి పుత్త్రవంతునిం జేసెనని పురాణంబుల విందు నది నిజంబైన నేనును రామదాసుండ నగుట నాపుత్త్రు నేల బ్రదికింపడని దుఃఖంబుమాని పరమానందంబున) తనపుత్త్రకళేబరంబు నొకభుజంబుపై వైచికొని తంబురశ్రుతి మేళనంబుఁ గావింప కాళ్లగజ్జెలుకట్టుక తన మందిరంబునఁ బట్టాభిషేకోత్సవపటంబు ముంగలనిలువంబడి యిట్లని నృత్యంబు సలుపుచుఁ గీర్తనము సేయుచున్నారు.

కల్యాణిరాగము - చాపుతాళము.

కోదండరామ కోదండరామ కోదండరామ కోట్యర్కధామ. కో.
నీదండనాకు నీవెందుఁబోకు వాదేల నీకు వద్దుపరాకు. కో.
శ్రీరామ మమ్ముఁ జేపట్టుకొమ్ము ఆఁదుకొరమ్ము ఆరోగ్యమిమ్ము. కో.
జయరఘువీర జగదేకశూర భయదనివార భక్తమందార. కో.
రమణీయభూష మంజులభాష రణజయఘోష రమణీయవేష. కో.
ఏలరావయ్య యేమంటినయ్య పాలింపవయ్య ప్రార్థింగనవయ్య కో.
తల్లివి నీవె తండ్రివి నీవె దాతయు నీవె దైవము నీవె. కో.
అద్భుతకుండ లామలగండ సద్భుజదండ సమరప్రచండ. కో.

సరసిజనేత్ర సౌందర్యగాత్ర పరమపవిత్ర భవ్యచరిత్ర. కో.
ఏబుద్ధివీఁడు యెఱుఁగనివాఁడు పాపపువీఁడు బడలియున్నాఁడు.
పాపను లేపి *ప్రజలనుగల్పి యాపదఁబాపి యటుప్రీతిఁజూపి.
నమ్మినచిన్న నాఁడెందరున్న మమ్ములఁగన్న మాయన్నవన్న కో.
ఎవరుమీతోటి రారుమీపాటి యెవరుమీసాటి రాజులమేటి.
దశరథబాల దాసానుపాల దశముఖకాల ధరణీశపాలా.
మారుతభీమ మాల్యాభిరామ కల్యాణనామ కారుణ్యధామ.
మంజులభాష మణిమయభూష కుంజరపోష కువలయవేష. కో.

పుట్టించనీవె పోషించనీవె ఫలమియ్యనీవె భాగ్యము నీవె.
శరణన్నచోట క్షమసేయుమాట బిరుదునీదౌట యెఱుఁగున్నమాట
రావుమువీని రక్షింతుఁగాని సేవఁజేసిన సుతుఁడగునుగాని
మురళీవిలోల మునిజనపాల తులసీవనమాల తుంబురులోల. కో.
రావణభంగ రమణీయాపాంగ పావనలింగ పాదాబ్జభృంగ.
మందారహార మన్మథాకార మందరోద్ధార మౌక్తికహార.
దశరథపుత్ర ధన్యచరిత్ర పశుపతిమిత్ర భాసురగాత్ర.
వేదాంతవేద్య విశ్రుతవంద్య భూదేవహృద్య పూజితగద్య. కో.
రాజీవనేత్ర రమణీయగాత్ర సీతాకళత్ర సింధుపవిత్ర.
నీవాఁడనేను నిను నమ్మినాను నేనింతగాను నీకు మ్రొక్కేను.
సీతాసహాయ సురమునిగేయ భూతాగ్నిధేయ పుణ్యవిధేయ.
సత్యస్వరూప సంపూర్ణచాప నిత్యప్రతాప నిర్మలరూప. కో.
ధీరోద్ధార దీనమందార సారవిచార సత్యప్రచార.
ఆపదుద్ధార అగణితశూర పాపవిదూర భక్తమందార.
నీపేరివాఁడు నినునమ్మినాఁడు నీబంటువీఁడు నీదయఁజూఁడు.
చేపట్టుకొమ్ము సేవకుమమ్ము కాపాడరమ్ము కామితమిమ్ము.
మృత్యుసంహార భృత్యార్తిహార ప్రత్యాధార ప్రణుతార్తిహార.
మందరోద్ధార మణిమయహార సుందరాకార సుజనవిహార.
వీక్షింపవయ్య వేఁడెదనయ్య రక్షింపవయ్య రావేలనయ్య.
వందనమయ్య వాదేలనయ్య దంధనజేయఁ దగదుమీకయ్య. కో.
పుండరీకాక్ష పూతనశిక్ష పాండవపక్ష భువనైకదక్ష. కో.

నిరుపమగాత్ర నీరజనేత్ర పురుహూతమిత్ర పుణ్యచారిత్ర. కో.
మును విప్రసుతుని మనిచినగతిని మనునాసుతుని మన్నించిమదిని.
లాలితహాస లక్ష్మీవిలాస పాలితదాస భద్రాధివాస.
భద్రాద్రివాస భవ్యవిలాస క్షుద్రవినాశ నుతరామదాస. కోదండ.

వ. ఇవ్విధంబున భద్రాద్రినిలయునిం బేర్కొని స్తుతిసేయుచు నృత్యంబు సలుప రామానుగ్రహంబున భుజంబుపైనున్న బాలకుండు నిద్రించి మేల్కొనినతెఱంగునం బునర్జీవితుండైనం జూచి రామదాసుగారు పరమానందంబున మఱల రామునింగూర్చి యిట్లని స్తుతిసేయుచున్నారు.

అఠాణరాగము - రూపకతాళము.

ఎంతో మహానుభావుఁడవు నీవు ఎంతో చక్కని దేవుఁడవు
వింతలు జేసితివీలోకమందు సంతతభద్రాద్రిస్వామి రామచంద్రా ఎం.
తొలివేల్పుజాంబవంతునిఁ జేసినావు మలివేల్పుఁబవనజుఁగాఁ జేసినావు
వెలయసూర్యు సుగ్రీవుఁగఁ జేసినావు అలసర్వసురులఁ గోఁతుల జేసినావు ఎం.
కారణ శ్రీసీతగఁ జేసినావు గరిమశేషుని లక్ష్మణుఁ జేసినావు
యేరెండు భరతశత్రుఘ్నులఁ జేసినావు నారాయణనీవు నరుఁడైనావు ఎం.
రాతికిబ్రాణమురప్పించినావు నాతియెంగిలి కానందించినావు
కోఁతిమూఁకల సెల్లఁగొలిపించినావు నీటిపైకొండలనిలిపించినావు ఎం.
లంకపైదండెత్తిలగ్గెత్తినావు రావణకుంభకర్ణులఁ ద్రుంచినావు
పంకజాక్షిసీతను బాలించినావు లంకేశుదివ్యపుష్పక మెక్కినావు ఎం.
పరగనయోధ్యకుఁబరతెంచినావు పట్టాభిషిక్తుఁడవై పాలించినావు
వరభద్రగిరియందు వసియించినావు ధరరామదాసునిదయనేలినావు ఎం.

వ అని రామునియం దచంచలభక్తి కలిగి.

*ద్రవ్యమంతటికి దానధర్మములఁ దారి జూపె గోపన్నా
అవ్యయాత్ముఁడగు శ్రీరాముల పదమందఁదలఁచి బుధులెన్నా.
పట్టువదలి తన ధనమంతయు వ్రయపఱచి నిశ్చలుండై
కట్టువస్త్రములతో నిలఁబడియెను కమలాపతిదాసుండై.
వ. ఇటుల హరికి దాసుండై యేమనుచున్నారు.

నాదనామక్రియరాగము - చాపుతాళము.

శ్రీరామనామాం మరువాం మరువాం సిద్ధముయమునికి వెరువాం వెరువాం శ్రీ.
గోవిందునేవేళఁగొలుతాం గొలుతాం దేవునిగుణములు దలుతాం దలుతాం శ్రీ.
విష్ణుకథలుచెవులవిందాం విందాం వేఱుకథలుచెవులమాన్దాం మాన్దాం శ్రీ.
రామదాసుమాకుసారాం సారాం కామదాసులుమాకుదూరాం దూరాం శ్రీ.
నారాయణుని మేమునమ్మేం నమ్మేం నరులనుయిఁక మేమునమ్మాం నమ్మాం శ్రీ.
మాధవనామముమరువాం మరువాం మఱి యమబాధకు వెరువాం వెరువాం శ్రీ.
అవనిజపతి సేవమానాం మానాం మఱియొకజోలంటెమానాం మానాం శ్రీ.
భద్రగిరీశునికందాం కందాం భద్రముతో మనముందాం ముందాం శ్రీ.

* జీవనమునకిఁక నేవిధి యని తనుఁజేరి పత్ని వేఁడ
కావలసిన యది రాముఁ డొసంగును కలఁగనేల నేగోల.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

తక్కువేమిమనకు రాముండొక్కఁడుండువఱకు.
పక్కతోడుగా భగవంతుఁడుమను చక్రధారియై చెంతనుండఁగ త.
ముచ్చుసోమకునిమును ద్రుంచినయా మత్స్యమూర్తిమనకక్షమునుండఁగ త.
సురులకొఱకుమందరగిరిమోసిన కూర్మవతారునికృపగలిగుండఁగ త.
దురాత్మహిరణ్యాక్షుఁ ద్రుంచినయట్టివరాహమూర్తిమనవాఁడైయుండఁగ త.
హిరణ్యకశిపునినిరుచెక్కలుగాఁ బరచినసరహరిపక్కనుండఁగ త.
భూమిస్వర్గమును పొందుగఁగొలిచిన వామనుఁడును మనవాఁడై యుండఁగ త.
ధరలోక్షత్రియులనుదండించిన పరశురాముఁడుమనపాలిటుండఁగ త.
దశగ్రీవునిమునుదండించినయా దశరథరామునిదయగలిగుండఁగ త.
ఇలలోయదుకులమందుదయించిన బలరాముఁడు మనబలిమైయుండఁగ త.
దుష్టకంసునిఁ ద్రుంచినట్టి శ్రీకృష్ణుఁడు మనపైకృపగలిగుండఁగ త.
కలియుగాంత్యమునఁగలిగెడుదైవము కలికిమూర్తిమముఁగాచియుండఁగా త.
నారాయణదాసులఁగాచెడి శ్రీమన్నారాయణు నెరనమ్మియుండఁగాఁదక్కువేమి.

గీ. ఏలయీలాగు వెతగుందె దేలతాంగి, గోలపలుకులుపలుకుట లేలవినవె
చాలమనపాలగరుణింపఁజాలువాఁడు, పాలకుండగు రామభూపాలకుండు

అఠాణారాగము - చాపుతాళము.

శ్రీరాములమది సేవించికొలిచిన చెడుగులుగలదఁటవే
పారమార్థికులఁబరమదయాళుఁడు పరిపరివిధములఁబాలించు టెఱుఁగవె శ్రీ.

అలకుచేలుఁడు ధ్రువుఁ డంబరీషుఁడు మొదలైనవారివిన వే
జలజాక్షుపదసేవ సలిపిసద్గతిగాంచి రిలలో వారియాపదలలో మనమే పాటి శ్రీ.
మించిదాయలచేఁ బంచపాండవులు పడినపాటులువినమే
సంచుఁ దెలిసికృష్ణునంచితమతిఁగొల్చి త్రుంచిశత్రులజయించిమించలేదే
స్థిరముగ మనము శ్రీహరికిసమర్పించి వరలుచున్నవినవే
తిరమతులనిభద్రగిరి రామభద్రుఁడు వరములుదయచేసిచిరకృపఁజూడఁడే శ్రీ

* అనియిటుబల్కెడుజీవితేశ్వరుని యతి నియతికిమెచ్చి
అనయంబీతని నమ్మిసేవఁ జేసినఁబొందదె లచ్చి.
అనునిశ్చయమునఁ దనపురుషున కా యమ్మనేసె నాసక్తి
బెనఁగొన నీప్సితమెఱిఁగి సేవలు మనమలరఁగ సద్భక్తి.
దారిద్ర్యంబున ధవునిందింపక దగఁగొలిచిన దీయింతి
మాఱుమాటఁ దనమగనికిఁ బలుకదు మగువల మేల్బంతి.
వెనిమిటివచ్చిన పేరాసనునా పెన్నిధానమని చెలఁగుఁ
మునుచేసిన నాపుణ్యఫలంబని మగని మదిని మెలఁగున్.

సీ. ప్రాణేశుఁ డారగింపక భుజియింపదు భర్త నిద్రింపక బండుకోదు
నాథుండు మేలుకొనకమున్న మేల్కొను కైసేయ కెన్నఁడుఁ గవయదధిపు
ధవుఁడు ప్రోషితుఁడైన తరివాఁడియుండదు పతికెప్పుడుమాఱుబలుక వెరచుఁ
బురుషునీగికిసల్పమునకు సంతోషించు మొగమెత్తనేరదు మగనియెదురఁ
జెరగుమాసినమూన్నాళ్లుసిగ్గుతోడ, పతివిలోకనమార్గంబుఁ బరిహరించి
సవితృఁడుదయింపనాల్నాఁటజలకమాడి, చూడదెవ్వారిపురుషునిఁజూచికాని.

*మనమున పతియేరాములనెడిభావన లేమిని లేమి
ధనధాన్యంబులు సకలభోగములు దండిగఁ గలిగిననేమి.
అనిపురజను లాయమ్మగుణంబుల కాత్మలోన మెచ్చఁగను
వినయంబునఁ దనపురుషునిఁ గూడుక విభవంబులఁ గోరకను.
తనభార్యామణిగుణముల కలరెను తత్త్వనిష్ఠుఁడగుచుఁ
బింఛమూడునకుఁ గృతులొసంగెదను బ్రీతిపూర్వముగను.

యమునారాగము - చాపుతాళము.

దీనదయాళో దీనదయాళో దీనదయాహరదేవదయాళో దీ
కనకాంబరఘనశ్యామదయాళో సనకాదిమునియోగివినుతదయాళో దీ

శరధిబంధనరామచంద్రదయాళో వరదామరబృందానందదయాళో
నారదమునిదేవనాథదయాళో సారసాక్షరఘునాథదయాళో దీ.
దశరథసుతలోకాధారదయాళో పశుపతిచాపత్రుటితదయాళో
ఆగమకల్పిత అమితదయాళో భోగిశయనపరమపురుషదయాళో దీ.
వరదభద్రాద్రినివాసదయాళో పాలితశ్రీరామదాసదయాళో దీనదయాళో.

†ఉ. భండనభీముఁ డార్త జనబాంధవుఁ డుజ్జ్వలబాణతూణకో
దండకళాప్రచండ భుజతాండవమూర్తికి రామమూర్తికిన్
రెండవసాటివేల్పు లిఁక లే రనుచు న్గడకట్టి భేరికా
డాండడ డాండ డాండనినదంబు లజాండము నిండ మత్తవే
దండము నెక్కి పాడెదను దాశరథీ కరుణాపయోనిధీ.

వ. ఇట్లత్యంత దరిద్రస్థితినుండియు హరిభక్తి సలుపుచుండ.
*కన్నవార లాఘనుని లేమిఁ గని కన్నుల నీరిడుచుండఁగా
వన్నెఁదరిగియును మన్ననతో రామన్నను గొలుచుచునుండెన్.

హుసేనిరాగము - ఏకతాళము.

దీనులవేడనైతిని ఓరామయ్యా నే దీనుల వేడనైతినీ
మానమువిడిచికసుమాలపుపొట్టకొఱకు దీనులవేడనైతినీ. దీ.
దీనవృత్తినియాసఁ దీరకదినదినము మానవులవెంబడించితీ
ఓరామయ్యా నే మానవులవెంబడించితీ. దీ.
ఏనుఁగునెక్కిదిడ్డి లోనదూరినట్టులవమానమునకోర్వఁజాలితీ
ఓరామయ్యయవ మానము లకోర్వఁజాలితీ. దీ.
సతతముభద్రాచల స్వామినీపదములేనమ్మియితరులజోలిపీడితీ
ఓరామయ్యా నే నితరులజోలిపీడితీ. దీ.

వ. ఇవ్విధంబున నాభాగవత కులాలంకారుం డత్యంత దరిద్రస్థితి నుండియును రామా యీ యుదరపూరణనిమిత్తముగా దీనులం జేరి దోసిలియొగ్గి యాచించి జీవింపఁజాల నీమాయ నెఱుంగ నెవ్వరు సమర్థు లని యాభద్రగిరినిలయునిఁ గూర్చి కృపఁ జేయుమని వేఁడుచున్నారు.

కల్యాణిరాగము - చాపుతాళము.

ఇన్ని గల్గిమీరూరకున్న నే నెవరి వాఁడనౌదు.
అక్షయమియ్యఁగఁదలఁచితే శ్రీమహాలక్ష్మి దేవి లేదా

† ఈమొదలగుపద్యముల యర్థాదులు మాచే ముద్రితమైన దాశరథిశతకములోఁ జూచికొననగు.

రక్షించఁగదయగలిగితే భూమియు రత్నగర్భగాదా. ఇన్ని.
పక్షపాతమెడలించితే చేతులోఁబరుసవేదిలేదా
ఈక్షణమునదయగలిగితె సంచిత ధనమున్నదికాదా. ఇన్ని.
కనుగొనినిర్హేతుకకృపఁజూచితే కల్పతరువులేదా
మనవాఁడని నెనరుంచితె చింతామణియున్నదికాదా. ఇన్ని.
వెనఁబడువెతఁదీర్చనుశరణాగత బిరుదునీదెకాదా
వనజభవాండము లేలుదొరలు దేవరవారలెకాదా. ఇన్ని.
కరిప్రహ్లాదవిభీషణాదులను గాచితివనివింటి
హరసురబ్రహ్మాదులకంటెను నిన్నధికుఁడవనియంటి. ఇన్ని.
సిరినాయకనీమఱుఁగుజొచ్చితిని చేపట్టుమటంటి
కరుణతో భద్రాచలరామదాసుని కావుమయనియంటి. ఇన్ని.

వ. ఇటుల రామునింగూర్చి నుతిసేయుచు.

* ఇటువలె నొకయేఁడిడుములబొందఁగఁదటుకుననొకతలఁపొదవెఁ
ఎటకేనియుఁ జని రామోత్సవమున కేర్చిలెత్తుధనమొదవన్.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

ఏతీరునను దయఁజూచెదవో యినవంశోత్తమరామా
నాతరమా భవసాగరమీఁదను నళినదళేక్షణరామా ఏ.
శ్రీరఘునందనసీతారమణా శ్రితజనపోషకరామా
కారుణ్యాలయ భక్తవరదననుఁ గన్నదికానుపురామా ఏ.
మురిపెముతో నాస్వామివినీవని ముందుగఁ దెల్పితిరామా
మరువకయిఁక నభిమానముంచునీ మరుఁగుఁజొచ్చితినిరామా ఏ.
క్రూరకర్మములు నేరకచేసితి నేరములెంచకురామా
దారిద్ర్యముపరిహారముసేయవె దైవశిఖామణిరామా ఏ.
గురుఁడవునామదిదైవమునీవని యురుశాస్త్రంబులురామా
మొరలిడఁదెల్పగ నెఱుఁగక తిరిగే మూఢుఁడనైతినిరామా ఏ.
తాండవమున నఖిలాండకోటి బ్రహ్మాండనాయకారామా
బంధనమునణీ నామముఁదలఁచితె బ్రహ్మానందమురామా ఏ.
వాసవకమలభవామరవందిత వారధిబంధనరామా
భాసురవరసద్గుణములవెలసిన భద్రాద్రీశ్వరరామా ఏ.
వాసవనుతరామదాసపోషకవందనమయోధ్యరామా
దాసార్చితమాకభయ మొసంగవె దైవశిఖామణిరామా ఏ.

*అనుతలఁపున గోల్కొండకు నరిగెను వనజాక్షునిఁ బాడుచును

వ. ఇటుల గోల్కొండకుఁ బోవునపుడు మనంబు చింతంగూరినరామదాసుగారు మానసబోధఁ జేయుచున్నారు.

†ఉ. ఎక్కడియర్థచింతనము లెక్కడి సంగ్రహణైకసాధనం
బెక్కడిరక్షణక్షమత లెక్కడ హమ్మ మతాభిమానముల్
కక్కసు మింతయేల నొకకార్యముఁ దెల్పెద నిత్యసౌఖ్యముం
జక్కగణించెదేని మనసా హరిపాదము లాశ్రయింపుమా.

ధన్యాసిరాగము - చాపుతాళము.

శ్రీరాములనమ్మి సేవించువారికి-జింతలు పనియేటికేముమ్మాటికి చిం.
తారకనామకీర్తనఁజేయువారికి-వేలుమంత్రము లేటికే ఓమనస వే.
మత్తవృత్తినిరసించినవారికి-మరునిబాధ లేటికే ఓమనసా మ.
తత్త్వస్వరూపముఁదెలిసినవారికిఁ-దాపత్రయము లేటికేఓమనసాతా.
పన్నగశయనునికృపగల్గువారికి-పాపసంఘము లేటికే ఓమనసా పాప.
మన్నించుభద్రాద్రిరామదాసుఁడనై తి-మర్మ మెఱుఁగ లేవటె ఓమన.

వ. ఈప్రకారంబున ఓమనసా రాములనమ్మి సేవించిన తరువాత చింతాసాగరంబున మునుఁగ నేలయని మనమున విచారంబు దోఁచినపుడెల్ల రామరామ యని రామునిఁ దలంచుచు దుఃఖంబులంబడక.

*చనిచూచిరిగోల్కొండలష్కరున చయ్యనమంత్రులగృహము.
కనుఁగొనియిట్లనిపల్కెనుగోపన కావలివారలతోను
చనివేగ మెగోపన్న వచ్చెననుజాడఁదెల్పుఁడనెను.
అనినలోపలికి జవానేఁగి కనుగొనియెను మంత్రులను
మనమలరఁగ రాజాంగవిషయముల మంతనముల నుండఁగను.
మచ్చికతోడను దౌవారికుఁగని మంత్రు లిట్టులనిరి
వచ్చిన కార్యంబచ్చుగఁదెల్పటఁ జెచ్చెరఁజనుమనిరి.

వ. అనిన దౌవారికులు గోపన్న యను నొకవిప్రుండు మనవాకిట నిలిచి మీతోఁ జెప్పుచున్న వాక్యంబులు వినుమని యిట్లనుచున్నారు.

గీ. నేలకొండపల్లె నివసించియుండుట, కరుణగలుగుతల్లి కామమయగు
నమరఁదండ్రి లింగనార్యుఁడటందురు, నాదుపేరు గోపనయనియండ్రు.

---

† దీనితాత్పర్యము మాఘూనసబోధయందుఁ గనఁదగు.

క. మామలు మంత్రులునాకు, న్నే మచ్చికఁ జూడఁగోరియిటవచ్చితిమా
మామల కెఱిఁగింపుండని, వేమరు మము వేడనిటకు వెసవచ్చితనన్.
* తెప్పున లేచియు నెదురుగవచ్చిరి యప్పుసుతునిఁజూడ
అప్పుడపరిమిత సంతోషంబునఁ గప్పినమోహముతోడ.
వందనములుఁ జేసిన తమయిల్లు నవార్యమైన కృపతోడన్
సుందరాంగరమ్మనియక్కున నరుదందఁ జేర్చి వగతోడన్
అప్పునుదలఁచుక కొంత చింతిలిచు నక్కనమాదనగారు
కప్పురగంధి కామాంబాయని కన్నులనీరిడినారు.
మ. ధనధాన్యంబులు సర్వసంపదలు నిత్యంబై రమాలోలుఁ డి
చ్చినభోగింపక సర్వము న్విడిచి సంశీలాత్మ వయ్యు న్మముఁ
న్ఘనదుఃఖంబున నుంచి నీవరిగితే కామమ్మ యేమమ్మ నీ
తనయుం జూడవు మమ్ముఁ బ్రోవ విధియే ధర్మంబుగా నెంచితో
జనయిత్రీసమతోడుబాసితిఁ గదే సంపూర్ణచంద్రాననా.
వ. అని దుఃఖించు సమయంబున.
గీ. జ్ఞానవైరాగ్యవిజ్ఞానమానయుతులు
నైనశాస్త్రజ్ఞులాగమాంతాదిసూక్తి
యుక్తియుక్తానుభవముగ నొప్పునటుల
నిట్లు చింతిల్లుమంత్రుల కిట్టు లనిరి.
ఉ. దేహము వాయుసంచలనదీపిక పుత్రకళత్రమిత్రసం
దోహము స్వప్నకాలమున దోఁచెడి సందడి రాజ్యభోగస
న్నాహము జంత్రపుంబ్రతిమయై తగుసంపద యింద్రజాల మీ
యైహికసౌఖ్యమేమి సుఖమంచుఁ దలంపుదు రయ్య ధీవరుల్.
క. దేహము తాఁ గానని నిజ, మూహింపఁగ నేర్చినట్టియుత్తమునకుఁద
ద్దేహమునకైన బాంధవ, దేహంబులు మిథ్యలనుచుఁ దెలియంబడదే.
వ. కావున.
* గతజలంబులకు సేతువుఁగట్టుటగాదె యిటులచింతిలుట
సతమా భౌతికదేహము లనిశాస్త్రజ్ఞులు దెలుపఁగ నచట.
నిలువక నల్లునితోడుకపోయిరి నిలయము లోనికివేగన్
చెలు వమరఁగఁ గూర్చుండఁబెట్టి నీస్థితిగతు లేమనఁగన్.

గోపనపల్కెను మామ్ములతో నాగురుఁడుండెడుదనుకన్
రాపు లేక జరిగెను నీకమీఁదను రాములెగతి గనుకన్.

సవరోజురాగము - అటతాళము.

భజరేమానసరామం భజ భజరే జగదభిరామం — భజరే.
కరభృతశరకోదండం కరితుండాయతభుజదండం — భజరే.
దాశరథేనరసింహం భజ దాశరథేగజసింహం — భజరే.
కౌసల్యాబహుభాగ్యం మైథిల్యాలోచనయోగ్యం — భజరే.
అవనతజలజభవేంద్రం అగణితగుణగణసాంద్రం — భజరే.
మాయామానవదేహం మునిమానసరుచికరగేహం — భజరే.
రూపమదనశతకోటిం నతభూపమదనశతకోటిం — భజరే.
శ్యామలధరశ్యామం భజ సాంబశివాకృతికామం — భజరే.
భద్రాచలాధినివాసం పరిపాలితశ్రీరామదాసం — భజరే.

* నీమహాజామాల్దెచ్చితోడిగిరి నీరజాక్షదాసునకు
శ్యామలాంగుగుణగణనసేయుట విశాలబుద్ధి మనకు.

రామనామమేజీవనము అన్యమేమిరామకృపావనమూ
రామనామసుధామధురము మది నేమరకభుజియించుమాకిఁక — రామ.
శ్రీలమేలుభయానకమూ రఘువీరులీలలెపానకమూ
పాలుమీఁగడజాఱుతేనెయు పాలకన్నాను మేలిమైనది — రామ.
ఈరసములెల్లనీరసము రఘువీరుకథలెల్లఁబాయసము
సారెమాకుచేకూడెనాఁకలి దీరెఁదృష్ణచల్లారెనాభళి — రామ.
ఘోరభవసింధుతారకము హృదయారివర్గనివారకమూ
సారమాఘనసారకదళీ ఫలోరుసౌఖ్యమపారసారము — రామ.
సుందరశ్రీరాజములు రఘునందనాంఘ్రిసరోజములు
చెంది బ్రహ్మానందభావము నందిముక్తినిఁబొందఁజేసిన — రామ.
భాసమానశుభాకరము నిజదాసలోకవశీకరము
భూసుతాహితుఁడై భద్రాచల వాసుఁడైరామదాసునేలిన — రామ.

* అని తలపోయుచు నేమి యెఱుఁగకనారదుండె మైమరచి
ఘనబ్బలయుతులాశిబికను మోవగ కడువడిగానరచి.
కన్నులుమూయుచుఁ దెరుచుచునుండెను కాకుస్థునిమదిఁ జేర్చి
తిన్నగఁగతిపయదినములకరిగి దేవదేవగిరిఁగూర్చి.

గోపనగనుగొనెభద్రశైలమునుగూడజత్రుసదనమును
పాపముదొలఁగుచు పార్థరక్షకుని పరమభక్తిఁ గనుగొనను.

శహానారాగము - త్రిపుటతాళము.

పార్థసారథినిన్నుఁ బ్రస్తుతించినగాని పలుకవు యిదియేమీ
వ్యర్థునిఁజేయసమర్థులుండిరిగాని పృథ్విలోపలనన్నుఁ బ్రోఁచువారెవ్వరు పార్థ.
చిరకాలమునన్నుఁ జిక్కులుబెట్టక చింతలుయెడఁబావవే
పరమభక్తులునిన్ను వేఁడితె పాపములవిడనాడివేగమె
కరుణతోఁదుతఁగాచినావని కాంతచేసెనుగావుమంటిని పార్థ.
పాండవమధ్యము ప్రాణముగాఁచి యాఖండనమొనరింపుచు
దండిగామొనలెల్లఁదునిమి యఖండవిక్రమశాలివయ్యా
దండధరసుతునకునురాజ్యము మెండుగానొసఁగితివియని నే పార్థ.
శేషశయననన్ను దోషరహితుఁజేసి పాశమువిడనాడవె
ఆశలెల్లను వ్యర్థములు నే జేసి మీపదకంజములకును
దోసిలొగ్గితివేగనను మీదాసులలోఁబడఁద్రోయుమిఁక శ్రీ పార్థ.
పామరుఁడనినన్ను బాధపెట్టక ప్రేమతోఁడుతఁబ్రోవవే
కామితార్థములెల్లనొసఁగియు నేమరకనుబ్రోవఁదలఁచితే
సామినీపదయుగములవిడువను కామితార్థఫలప్రదాయక పార్థ.
వేదశాస్త్రములురాని పేదజనుని నను మోదముతోఁగావవే
ఆదరంబునభద్రగిరి శ్రీరామదాసునిఁగావుమనినీ
పాదపద్మములకును మ్రొక్కితిఁ బలితపావన హేదయానిధే పార్థ.

వ. అని తనసేవకులం గాంచి యిట్లనియె.

* ఈగౌతమిలో స్నానము సేయుఁడిపుడెతాపములడఁగు
ఆగిరివాసునిసేవింపుఁడుమీదుఃఖము లెల్లనుడుగు.

వరాళిరాగము - ఆదితాళము.

అదిగో భద్రాద్రిగౌతమి యిదిగో చూడండి అది.
ముదమున సీతాముదితలక్ష్మణులు కదసికొలువఁగారఘుపతియుండెడి అది.
చారుస్వర్ణప్రాకారగోపుర ద్వారములను సుందరమైయుండెడి అది.
అనుపమానమై యతిసుందరమై తనరుచక్రమున ధగధగమెరసెడి అది.
కలియుగమందునఁ గలవైకుంఠము నలరుచున్న యదినయముగమ్రొక్కుఁడి అది.
పొన్నలపొగడల పూపొదరిండ్లను చెన్నుమీరఁగను శృంగారంబగు అది.

శ్రీకరముగనిలరామదాసునిఁ బ్రాకటముగఁ బ్రోచెప్రభునివాహము. అది.

* అని తన సేవకజనముల నందఱ నాగౌతమిలోముంచి
వనరుహనయనునిఁ జూచు వేడుకను వరపురి కేతెంచి.

కల్యాణిరాగము - ఏకతాళము.

ఎంతోబాగైయున్నది భద్రాచల మెంతోబాగైయున్నది
ఎంతో బాగైయున్న దింతింతయనరాదు వంతు కెక్కినభగవంతునిపురవీథు లెంతో.

సంతోషమునబలవంతులాడేటి వింతలువేయుంశామంతులుఁవరబుద్ధి
మంతులుచంగున గంతులువెలలేని దంతులుపురమున
వింతలునరులు శ్రీమంతులు నవరత్న కాంతులమెలఁగఁగ నెంతో.

మేలుచేసిమమ్మేలుజానకిరాములు చేతులుముత్యములుఁ
పోసెడితలంబ్రాలు సేసెడివైష్ణవులు వచ్చెడిపుణ్యస్త్రీలు తెచ్చెడినివ్వాళీలు
యిచ్చేటికానుకలు మచ్చికచకోరాలు మంచివికయ్యారాలుఁ నిత్యముధూపములు
రచ్చలతోవీథులు హెచ్చుగసురటీలువరాలు మోరీలు దోరాలు సరాలతో యెంతో.

లేళ్ళకుం దేటివేటకాళ్ళు చేతులజూమదాళ్ళు రానుకోమాళ్ళు
బొందులశిఖముల్లజిలుఁగురుమాళ్ళు యీఁటెలుపదిమూళ్ళు
మాటలుఁముద్దునూళ్ళు గీటిరిగొనగోళ్ళు చెవులకుముత్యపుజోళ్ల
నేరేళ్ళు మారేళ్ళు పనసలు నారికేళ్ళతో యెంతో.

స్థిరమా శ్రీహరియిచ్చు పరమా పద్మినశేఖరమా యీవైకుంఠపురమా
అన్నులసుందరమా యజ్ఞాలమందిరమా మార్గంబులనాగరికమా
జనులసుందరమా తీరులుయింద్రపురమా అశ్వాలసంగరమా ఆడిగేది దుస్తరమా
గాలిగోపురమామాడఁగఁజోద్యకరమా ముత్యాలతోరణమా యిండ్లిండ్లసంబరమా
రామునిమనోహరమా అందమా సుందరమా మందరమా భద్రాచల మెంతో.

పంతువరాళిరాగము - చాపుతాళము.

పతిరేవ గతిరఘునా శ్రీసీతాపతిరేవ గతిరఘునా
అతులితరతియుత మతిశతధృతనుత శతతారకీర్తిలాలితహారసీతా పతి.
సుమహితమణిమకుటో నిటలతట కమనీయనీలాలకో
సూక్షనచారు కమలదళలోచనో మార్తికో క్తిమభూషణకర్ణో
ఘుమఘుమ ఘుమఘుమఘుమఘుమఘుమిత శ్రీయామోద
స్వామగానజనితోత్సవసహిత శ్రీరఘు పతి.

ప్రణతాదరణశీలో స్సుహాసో క్షణసుందరోనమో
కంకణకణ కణకణఝుణనినదో కింకిణికిణ కిణకిణరవచాపోజయాం భేరి
ధణధణ ధాణాం ధణధణఘనతరగుణం కారవిఘోషో అయోధ్యా పతి.
సకలాగమవిహారో రుచిరభద్ర నగనిలయో రాఘవో
హారరుచి విగళితదీప్తిమిహిరో రామదాస దృగమితశుభాకారః పీతాంబర
ధగధగధగధగధగితప్రకాశో జగదానందశ్శరణం భజేరఘుపతి రేవ గతి రఘునా.

* దైవము మానుషరూపమటంచని దగ శ్రుతి బలుకుచునుండఁగ.
ధీవరులగు మిముఁగనవచ్చితి సీతేశునాజ్ఞ మీఁదండఁగ.
ఆపై కాఁగలదదియేమో నరహరిచిత్తమదేమో
నాపై ప్రీతిని చేరఁదీతుఁను నాకల ఫలమేమో.
అని యిటుపల్కిన గోపన వచనము లాలకించినవినుము
తనయా మేమొకకలఁగంటి మదేమనినను దెల్పెదము.

పంతువరాళిరాగము - చాపుతాళము.

కలఁగంటి వినుమన్నా నేనొక్క కలఁగంటివినుమన్నా
కలఁగంటి నేనిన్నఁ గలస్థితులేమన్నఁ జెలువుగవినుమన్న చెప్పెదగోపన్న కల.
ఇద్దరువిప్రులుముద్దుగురియుచు నెదురుగనిలుచున్నా
ఒద్దికతో నాపెద్దలఁగని మేమిద్దరునిలుచున్నా గోపన్నా కల.
వినుమనిచెప్పిరి వేవిధముల నావిధమంతవినుమన్నా
వినయంబున మీమేనయల్లుఁడీవేళ వచ్చునన్నారోయన్నా కల.
మచ్చికతోడుతవచ్చిన యాతని మెచ్చిబ్రోవుఁడన్నా
ముచ్చటపడియిటవచ్చినయాతని ముదమందఁజేయుఁడన్నారోయన్నా కల.
తనరఁగాను భద్రాద్రితాలూకా తహసీలొసఁగుచున్నా
వినయంబున శ్రీవరునిఁదలంపుఁడు వీడుబంధమనిరన్నా గోపన్నా కల.

గీ. నిన్న నీగతి కలగని నేఁడుదయము, నందుచారులఁబిలిచి నిన్నరసివేగ
వచ్చినప్పుడెలోనికిఁబంపుఁడనుచుఁ, జెప్పిపంపఁగనింతలోఁ జేరుటరుదు
*మంచిది యావల నన్ని సంగతులు మాటాడుదమనిరి
మించినదేమియు లేదీవు భుజించను లెమ్మనిరి.
విజయుఁడు సదివిన గీతాశాస్త్రము విధియుక్తముగాఁ జదివెఁ
భుజియించెను గోవిందనామమును భజియింపుచుబాగన్.

కాపిరాగము - చాపుతాళము.

దశరథరామగోవింద మమ్ము దయజూడు పాహిముకుందా
దశముఖసంహారిధరణిజపతిరామ శశిధరపూజితశంఖచక్రధర దశ.
మీపాదములెగతిమాకు మమ్మేలుకోస్వామిపరాకు
మాపాలఁగలిగిన శ్రీపతియీప్రొద్దు కాపాడిరక్షించుకనకాంబరధర దశ.
నారాయణవాసుదేవ నిన్నే నమ్మితిమహానుభావా
గరుడగమనహరిగజరాజరక్షక పరమపురుషభక్తపాపసంహరణా దశ.
పరమతారక నామమంత్రమూ రామ దాసులకెల్లస్వతంత్రము
ఇరవుగఁగృపనేలుమిపుడుభద్రాద్రిని స్థిరముననెలకొన్నసీతామనోహర దశ.

వ. ఇవ్విధంబున హరికీర్తనంబుసేయుచు భోజనంబు సేసిన తరువాత.

* నీమాజామాల్ దొడిగిరిమంత్రులు నీటు మీరఁగాను
సోమాననలగుసుదతులు వీడెము సొరిదినివ్వగాను.
వెడలిరిదర్బారుకుఁబోవుటకై విభవోజ్జ్వలులగుచు
వడిగాదంతపు మేనాలెక్కుక రాజఠీవిఁగొనుచు.
తానిష కొలువుండెడు కచ్చేరికిఁ ద్వరితముగా విచ్చేసి
వినయముదోపనబాబునుగనుగొని వేగసలాములుచేసి.
దస్త్రముదెమ్మని యర్జీ లెల్లను తానిషచూడఁగఁదీసి
దస్త్రఖానునొక టొకటిగనివ్వఁగ తాముసునామణిఁ జేసి.
రాజకార్యముల నన్నియుఁదగుగతి రయము మీఱముగియించి
రాజేంద్రులవలెఁ బాలీసానుక నారలుండుటను జూచి.
తానిషమంత్రులఁగనుగొనియెను కృపతనమదియుప్పొంగఁగ
పూనికమీఁదగు యీదినచర్యను పొసఁగఁదెల్పుఁడనఁగన్.

గౌళిపంతురాగము - చాపుతాళము.

దినచర్యసెలిఁగింతును యేలినవారి ఘనసమ్ముఖములోను.
దినచర్యసెలిఁగింతు దేవేంద్రవిభవా యనయముసంతోషమునకేమికొదవా దిన.
• నేడుదయంబును అన్నయుసేను వేడుకనుండఁగను
ప్రేమతోడఁ జూడఁదలఁచియమ్మును సంతోషము తోడగోపనవచ్చెను
వాఁడుమావాడాయెఁజాడఁ దెలియఁగనుతోడఁబుట్టువుగన్న వాడనితెలిసెను దిన.

చింతచేఁగసుగొనుచు మేమాతని సంతోషమునఁదేలుచు
నేడుమా కెంతటిదినమనుచు గోపన్నా వింతలేమననగుచు
వింతలేమినన్ను సంతరించి బ్రోవ వంతుమీకగెను నే నెంతచెప్పుదుననెను దిన.
ఈవార్తలెల్లఁగించి మీముందట బ్రోవఁగమనసుంచి
యెప్పటికిని జీవనమిప్పించిగోపన్నను మీసేవకునిఁగనెంచి
నేవిధముల మీకు వినికిఁజేయఁదలఁచి వేవచ్చితిబియెరస్తులుమనిమీకు దినచర్య.

* అనవిని తానిష హర్కారులఁగని యానందముతోడఁ
కనుగొనవలెమేమాతని మీరీఘుడియను చెమ్మనుఁడుఁ

వ. వారు మంత్రుల గృహంబునకుం జని గోపన్నం గాంచి యిట్లనిరి.

* అయ్యా మీకి పిలుచుకరమ్మనె నానందముతో నావుజీ
వెయ్యారులు వస్తవియవితీస్కాని చయ్యనవూరికి జావుజీ.

వ. అనిన.

* హర్కారులవెంబడిబడిగోపన హజారమునుఁ జొరరాఁగా
సర్కార్ నడవడులెల్లను దెల్పిరి హర్కారలుబాగా.
ఘారాచౌకీముందరవదలెను పాదరక్షలనువేగా
తారాజునుకనుగొనకటుమున్నే దాఁచెను ఛత్రముబాగా.
చూచెఁ దానిషను సింహాసనమునఁ జూడ్కులకింపొదవఁ
దాచెనుచుంగులు చుట్టికక్షమునఁదనవినయము దెలియఁ.
చూపురలోమండివేసుక సుభగ చరితుఁడపుడు
ఏపుననడుగుసలాములఁ జేయుచు నీగతిభూసురుఁడు.
భయభక్తులతో రత్నాంచితమగు పాదుషతక్తును జూచి
రయమొప్పతివాసీముద్దిపిరై మతువలెనిలిచి.
యుండఁగఁజనియామండలేంద్రుఁడోయురగశయనభక్తా
దండిరైయెనజీవనమునిత్తు మాయండనిలువుమువక్తా.
అని తన మంత్రుల నానందముతోఁగనియిట్లనె గోపనను
మనమలరఁగ తహసీలు చేయుమను మంచినడతతోను.
ముద్రనివాసీలందుకపొమ్మను భద్రాచలమునకు
ఛిద్రమునేయక పైకముంపమను భద్రముగా మనకు.

వ. అని తానీష మంత్రులతోడ.

* అనిన భాగ్యమని యానందంబున హరినారాయణ యనుచు
వినయంబున సెలవంది వెడలె దను మనిచె రాముఁ డనుచు

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

రామ కృష్ణ గోవింద నారాయణ శ్రీరామ కృష్ణ గోవింద నారాయణా.
రామకృష్ణాయని ప్రేమతోఁబిలిచితె మోమైనఁజూపవేమి నారాయణా రామ.
అండజవాహన పుండరీకాక్షునీ దండఁజేరినానయ్య నారాయణా రామ.
మాధవవిష్ణు మధుసూదన శ్రీధర శేషశయన శ్రీమన్నారాయణా రామ.
వాసుదేవ ముకుంద వనమాలి చక్రధర నారసింహాచ్యుత నారాయణా రామ.
పతితుఁడననిమిమ్ముఁ బతిమాలుకొన్న సీతాపతినన్నుఁగావవేమినారాయణా రామ.
రామదాసునిఁబ్రోవఁ బ్రేమతో భద్రశైలధాముఁడవై శ్రీమన్నారాయణా రామ.

తోడిరాగము - ఆదితాళము.

నమ్మినాసీతా రమణుని నమ్మవలెనయ్యా నమ్మినాసీతారమణునినమ్మవలె
రావణునితమ్ముఁడైన విభీషణునిధన్యునిఁజేసిన విచక్షణుని నమ్మి.
స్వాములెందరైనఁగలరు రామునికి సరిరారు
పామరులైనవారు ఆమహిమఁదెలియలేరు నమ్మి.
రామనామమె సుధారసము రామచారిత్రమె పాయసము
ప్రేమవలనిదెమానసము రామచంద్రులదె భరవసము నమ్మి.
రామదాసుఁడననుకొందు రమ్యభద్రాద్రీశుఁడందు
ప్రేమవదలకనేయుందు రామనిను నేనమ్మియుందు నమ్మి.

వ. ఇవ్విధంబున రామునికృపాకటాక్షంబు నభివర్ణింపుచు.

* పారాచౌకీదాఁటిరాగనొక బంటుదెచ్చెపాదుకలు
శ్రీరాములకృప నిర్హేతుకమనఁ జేరిరి వేగమె భటులు

పున్నాగవరాళిరాగము - అటతాళము.

రామప్రభో నీదయా నామీఁదనురాదేమదయా శ్రీరామా.
పామరుఁడనుజడుఁడను దామసుడను నేమపర్జితంబగు నరపశువను
నీమహత్త్వమెన్న నెంతవాఁడను రామరామయని దలఁతునిరంజన రామ.

పరులవేఁడనంటిని నీ పదయుగములె నమ్మియుంటిని న
న్నరమరసేయవద్దంటిని శ్రీహరిహరియని వేఁడుకొంటిని
మొరలిడినంతనె కరివరునేలిన దొరవనినమ్మితి నిరసించఁదగదుర
మందరగిరిధర త్రిభువనసుందర యిందిరాసుందరీమనోహర రామ.
ఏలనాపైకోపము ము న్నేమిసేసితినో పాపము
నీలవర్ణనీరూపము నిరతముకన్నులఁజూపుము
మేలొనరించెడి శ్రీలోలుఁడవని చాలనమ్మియుంటి జాలముసేయక
యేలుకొనుము గానలోలసురరిపు జాలకాల కరుణాలవాలహరి రామ.
ఈసమయముననను గావర జగదీశజనకసుత్రామర
చేసితఘుమునను గావర నేను జేసెద ననునీసేవర
ఆశించిన శ్రీరామదాసు నిటు మోసముసేసినదోసం బెవరిదొ
వాసవార్చితాంఘ్రిజలజయుగకైలాసవాసభవ్యభద్రగిరిహరిరామప్రభోనీదయా

వ. ఇట్లు రాముని స్తుతియింపుచుండ.

* అందలవొక్కటిపూజరుచేసిరి హరిదాసునకాక్షణమె
పొందఁజేసెనాపుణ్యాత్మునిసిరి పురుషోత్తముఁడీక్షణమె.
పగలుదివిటిరుచులొలయఁగఁబట్టిరి భక్తవరుని సన్నిధిని
భగవంతుఁడు హరిభక్తునిమనమునఁ బాదుకొనెను నెమ్మదిని.

వ అప్పుడు యిట్లని స్తుతిఁజేయఁ దొడంగె.

తోడిరాగము - ఆదితాళము.

రామాదైవశిఖామణి సురరాజమహోజ్జ్వలభూమణి
తామరసాక్షసుధీమణి భవ్యతారక భక్తచింతామణి రామ.
నాఁడేమిము వేఁడుకొంటిఁగా శరణాగతబిరుదానివింటిఁగా
వేడుకై మిముఁబొగడఁగంటిఁగా నన్ను దిగవిడనాడవద్దంటిఁగా రామ.
చింతసేయఁగ నేమిలేదుగా ముందుఁ జేసినగతిదప్పఁబోదుగా
యింతకుమిక్కిలిరాదుగా నేనితరులఁగొలిచేది లేదుగా రామ.
తమ్ముఁడు నీవొక్కజంటాను రామదాసుని రక్షించుకుంటాను
సమ్మతినుండు మాయింటాను భద్రాచలవాస నీబంటుబంటాను రామ.

* తుడుములువాచుచుఁ బొకలూఁదిరితూటుగట్టనాకసము
బడుగులకైనను భాగ్యమిచ్చు హరిసేవయనుదినము.

జంఝూటిరాగము - చాపుతాళము.

నరహరినినమ్మక నరులనునమ్మితే నరజన్మమీడేరునా
చెరుకులుండఁగ వెట్టి చెరుకును నమలితె జిహ్వకురుచిపుట్టునా మనసా నరహరిని.
కాశులుండఁగ మోకాళ్ళతో నడిచితె కాశికిఁబోవచ్చునా
నీరులుండఁగ నుమినీళ్ళనుమ్రింగితే నిండుదాహముతీరునా మనసా నరహరిని.
కొమ్మయుండఁగ కొయ్య బొమ్మతోఁగలిసితే కోరికకొనసాగునా
అమ్మయుండఁగబెద్దమ్మనుగోరితె యర్థముచేకూడునా మనసా నరహరిని.
అన్నముండఁగ నన్నభిన్నములినినంత నాఁకలివెతతీరునా
కన్నెలుండఁగ చిత్రకన్నెలఁగలసితె కామవేధ తీరునా మనసా నరహరిని.
క్షుద్రబాధలచే నుపద్రవపడువేళ నిద్రకంటికివచ్చునా
భద్రగిరీశుని భక్తిలేనినరుఁడు పరముఁ గనఁగ నేర్చునా మనసా నరహరిని.

* చక్రీ పాగా తెచ్చిరి వేగమె చక్రధరునిభక్తునకు
నక్రగుణము లెడఁబాసి నిలుచుటే శక్రపదవి మనకు.
భద్రములొసఁగెడు భద్రాద్రీశుని భక్తితోడ సేవించి
రుద్రవినుతుఁగని యష్టోత్తరముల రూఢిమీరనర్చించి.

వ. ఇవ్విధంబున రామచంద్రునిఁ బూజించి యాభక్తుండు యితఁడే నాభక్తార్తిభంజనుం డని స్తుతిచేయుచున్నాఁడు.

శంకరాభరణరాగము - ఆదితాళము.

ఇతఁడేనాయీలోకములోఁగల పతితుల నెల్లను పాలనసేయువాఁ డితఁడేన.
పరిపూర్ణకరుణచేఁ బ్రహ్లాదుఁగాచిన నరసింహుఁడైనట్టి నళినదళేక్షణుఁ డితఁడేన.
అలవైకుంఠమునందావల్లభినిఁజూచి బలుఁడైనరావణునిఁ బరిమార్చినవాఁ డితఁడేన.
అలనాఁడుద్రౌపది కక్షయవలువలు వలనొప్పనొసఁగిన వైకుంఠవాసుఁ డితఁడేన.
ఏవేళమునివరులితర చింతలుమాని కేవలమతమన పాలనసేయువాఁ డితఁడేన.
పాయనిదయతో నాపన్నులబ్రోఁచినరామదాసునేలు రామచంద్రప్రభుఁ డితఁడేన.

వ. ఇవ్విధంబున స్తుతియించి భద్రాచలంబు డిగ్గి

* తాలూకా కచ్చేరిచావడికిఁ దగువేడుక విచ్చేసెఁ
చాల్గా రాజసమొప్పఁగఁ బూర్వ విచారణకర్తను గాంచెఁ.
అప్పుడె చార్జిని యప్పగించి యతఁ డానందముతో నరిగెఁ
తెప్పున దాసుఁడు కొలువుదీరి తానొప్పఁగఁ గాఁపులకనియెన్.

* సాల్లాఖరులో సర్కార్ పైకము చయ్యనఁదీసుకరండి
హాలాయమము శ్రీరాములఁగొలుచుచు వర్తిల్లినమేలండి.

ధన్యాసిరాగము - ఆదితాళము.

పావన రామనామ సుధారసపానముఁ జేసేదెన్నటికో
సేవించియు శ్రీహరిపాదంబులఁ జిత్తమ్మునుంచేదెన్నటికో పా.
దాసులనందఱఁజూచి సంతసించి దాసోఽహమ్మను టెన్నటికో
భూసుతకునునతి ప్రాణపదంబగు పురుషోత్తముఁ గనుటెన్నటికో పా.
చంచలగుణములు మానియుండి నిశ్చలమతి నుండేదెన్నటికో
పంచతత్త్వములు తారకనామముఁ బఠియించుట మన కెన్నటికో పా
ఇనవంశాంబుధిచంద్రుఁడు కృపనిష్టార్థములొసఁగుట యెన్నటికో
కనకచేలుఁ గరుణాలవాలునిఁ గన్నులఁజూచే దెన్నటికో పా.
వంచనలేకను భద్రాద్రీశుని వర్ణనజేయుట యెన్నటికో
అంచితముగ రామదాసుఁడననుకొని యానందించుటయెన్నటికో
* అని కాఁపులఁ దనపుత్త్రులరీతిని నధికప్రీతిఁ బ్రోఁచుచును
కనకాంబరధరు సేవఁజేయుచును ఘనులెన్నఁగఁ మెలగుచును.
చల్లఁదనంబున తహశీల్దారైను సాధులెల్ల మెచ్చఁగను
ఉల్లముగోపన కాఁపులెల్లతనయాడిగములఁ గోరఁగను.
గోపన ప్రతిదిన మాత్మారాముని కుతుకంబునఁ గొలుచుచును

యమునారాగము - ఆదితాళము.

రామ రామ రామ సీతా రామ మాం పాహి.

అనయము నీపదవనజములను మదిఘనముగ నమ్మితిననఘునిఁ జేయవె
ధరగోవర్ధన ధరణీధరమందరధర అరిదర ధర మురహరి శ్రీ.
అనుదినమును నినుమనమునఁగొలిచినకనికరముననునుఁగరుణింపుము
హరిహరియనికరి పరిపరివిధముల మొరలిడఁగాఁచిన కరుణాసాగర.
రాజరాజకుల రాజరాజనుత రాజరాజ మహారాజ జానకీ
రామభద్రగిరి ధామపాపహర రామదాసుఁడనుప్రేమతోఁ బ్రోవవె.

వ. ఈప్రకారంబున భగవన్నామస్మరణ సేయుచు.

*రాఁపు జేయకను రైతులచే ధన రాశిఁగొనుచుఁ బ్రీతిగను
సాలాఖరులోఁ బైకమంతయును సార్వభౌమునికిఁ బనుపా.
మేలాగోపన•గుణియనితానిపమించి బుద్ధినూహింపా.
ఈగతి బహువాయనములు జరిపెను యోగయుతుం డగుచు
భాగవతుఁడు పూజించె బ్రాహ్మణుల బ్రహ్మనిష్ఠుఁ డగుచు.

క. చలిపందిళ్లను సత్రం,బులు వెట్టించెను దటాకములు దేవగృహం
బులుకల్పించెనుబంధుజ,నులకుసుగతియగుననివినుతినివాందినృపా.

క. లోకమునఁ గలుగుభూసుర, లోకమునకు నెల్లగోవులుబసిండియునా
నాకల్పంబుల బంధుల, కై కోటివిధముల నిచ్చె నతులితభక్తిన్.
వ. ఈరీతిని దానధర్మంబులం జేయుచు.
*పతిత పావనునిఁ బరమదయాళుని భద్రశైలవాసుఁ
గతియని నెమ్మది సతతము నిల్పి యఖండభక్తిఁజేసెన్.

ముఖారిరాగము - ఏకతాళము.

పాలయ మాం జయరామా జయ పాలితసీతారామా.
కమలావల్లభరామా కబంధసంహారరామా కరుణా సాగరరామా జయ
పాలితసీతారామా కమలావల్లభ కమనీయాననకంబుగ్రీవా కార్ముకపాణీ
కరిరాజప్రియ కౌస్తుభవక్షా కౌస్తుభభూషణకంజాతనేత్ర కాళింగళిక్షా
కంసవినాశన కరుణాంతరంగా కనకాంబరధర కస్తూరితిలకా
కందర్పజనకా కందర్పసుందర రామరామరామచంద్రా జయ పా.
దశరథనందనరామా దైత్యవినాశనరామా శరనిధిబంధనరామా జయ
రాజితసద్గుణధామా అఖండరూపా అమితపరాక్రమ అపరిచ్ఛిన్నా
అంతర్యామి అనాథబంధో ఆత్మరక్షకా అంగుళిగిరిధర ఆలోలహారా
అంగదపోషణ అనేకరూపా అరవిందాక్షా అప్రమేయా
అక్రూరవరదా అంబరీషవరదా అయోధ్యావాసా అమితసేవితా
అజ్ఞాననాశన రామరామరామచంద్రా పా.
సీతాహృదయవిహారా కల్పితమానవదూరా పరమానందవిహారా జయ
పాలితభద్రవిహారా సాధుపోషణా సజ్జనసులభా సామగానప్రియ
సహస్రబాహూ సనకసవంద్యా సదానందా సార్వభౌమా
నిత్యానందా నిర్మలచిత్తా నిర్వికారా నిగమగోచరా నీరజనాభా

నిష్ప్రపంచా నిత్యమహోత్సవ నిజదాసప్రియ వీరరామా వితరణగుణ రమ
భద్రాచలపతి పతితపావనా పాండవపక్షవిరామరామరామచంద్రా పా.
*ఉదరపోషణముఁ జేయించఁడె పురుషోత్తముపని యది కాదా
సదమలభక్తిని రామునిఁగొల్చుట సారస్యముగాదా.

కల్యాణిరాగము - చాపుతాళము.

రామభజన సేయుండీ ఓజనులార రక్షకుఁడితఁ డేసుఁడీ.
రామారామయి జేటిపాపము యేమదృష్టమొ మీరు రామ
నామమనియెడి మధురవాక్యము ప్రేమతోఁ గ్రోలకున్నారు రామ.
నీరుబుగ్గలుతనువులు ఈభువిలో నిక్కము లభ్రములు సారములేని
సంసారములీపదవులేరి నీవారెల్లలేరీ భువిలోన కారుకవిసిన మెరపులీ
సంసారపదవులుమాయజాలపుగారడంబులు యెండమావులగానక నెయున్నారు మీరు.
ఆలుబిడ్డలఁబొందు కూరిమిఁ బెంచ మేలిమిలేదందు గాలాలువేసుకవ్రేలువానిరీతి
వ్రేలాడుచుందురువెఱ్ఱులై భువిలోన కాలకింకరులడఁచిపట్టుక కాలుసన్నిధికేఁగుచుండఁగ
నాలుకప్పుడుభజన సేయఁగఁజాలునో చాలదో మీరు రామ.
కాశికిఁబో నేలా మీరు కావళ్లుదేనేలా మూసినబూరుగ వేసాలువేసుక
నాసకుఁదిరిగిన కాసైనరాదిఁక ఆసలెల్లనిరాసఁజేసి వికాసమందినరామదాసుల
దాసు నేనిసభద్రగిరి ధామేశుఁగొలిచినఁగలదు మోక్షము రామ.

గీ. రాతిలోఁ గప్ప కాహారమాతతముగ, నిడెడుదేవుండు మర్త్యులకేల మాను
బ్రతికినన్నాళ్లునన్నంబుపట్టెడిడక, 'నాయురన్నంప్రయచ్ఛతి' యనఁగవినరె.

వ. ఓజనులారా భుక్తమునకై విచారింపంబనిలేదుగావున.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

నారాయణయనరాదా మీ నాలుకపై ముల్లునాటియున్నదా నా.
పనిలేనిసుద్దులునూఱు అట్టెపలుమాఱు వాదించి పలుకుచున్నారు
మనమునవెత లెల్లఁదీరు మీ జననములీడేరు జనులార నేడు నా.
ఆలుబిడ్డలపొందుఁ బాసి మీరడవిలోపలఁబండుటాకులుమేసి
జాలిచెందుటపట్టిగాసి మీరు సంసారమునుండి సమబుద్ధిఁజేసి నా.
కలుషవారిధికినినావ హరినిఁ గనుగొని సేవింపఘనమైనత్రోవ
చెలువముగనుహరి సేవ యిచ్చు తలకక నామకీర్తన సేయఁబరువా నా.
కామక్రోధములుచాలించి మీరు కర్మబంధము లెల్లఁగడముట్టఁద్రుంచి
శ్రీమంతులై భక్తిఁ గాంచిమీరు శ్రీభద్రగిరిరామదాసులై మించి నా.

* శాశ్వతపదవినిఁ జెందఁగోరుటకు సన్నాహులు కారాదా.
విశ్వేశ్వరుఁడే విభుఁడనియెంచుచు విహరించుట చేఁదా.

ధన్యాసిరాగము - ఆదితాళము.

శ్రీరామనామమె జిహ్వకుస్థిరమై యున్నది శ్రీరాములకరుణలక్ష్మీకరమైయున్నది
ఘోరమైనపాతకములఁగొట్టెనన్నాది పమ్ముఁజేరకుండ నాపదలనుచెండెనన్నాది శ్రీ
దారితెలియనియమదూతలను తరిమేనన్నాది.

శ్రీమన్నారాయణుని దాసులకునదురై యున్నాది శ్రీ·
మాయావాదులతోఁ బొందుమానుమన్నాది యీకాయమస్థిరమని తలపోయుమన్నాది
పాయకగురురాయనిబోధఁ బాయకన్నాది మేయెడఁజూచినఁ దక్నిడబాయకన్నాది.
మదక్రోధలోభామోహాంకారములమానుమన్నదిముదముతోఁబరస్త్రీలపొందు మోసమన్నాది
వదలనిదుర్విషయ వాంఛవిడువుమన్నాది నామదిలోహరిభజనసంపత్కరమైయున్నాది
కోపమనియేటిప్రకృతిని గొట్టుమన్నాది యిపుడుప్రాపునీవేయనినదారిఁజూపేనన్నది.
యేపుమీరనొరులదోస మెన్నకన్నాది యీపాపబంధముల జుట్టుబడవద్దన్నాది శ్రీ.
భక్తిభావనఁ దెలిసిమీరుబ్రతుకుఁడన్నాది పరమ భక్తులసేవఁజేయుఁచుఁబ్రబలుమన్నాది
ముక్తిమార్గములకిది యూఁతయన్నాది విరక్తిగ భద్రాచలరాముదాసుఁడన్నాది శ్రీ.

* కావునమీరలు నామాటలువిని కమలాపతిపదసేవా
సావధానమతిఁ జేయుఁడు సద్గతిఁ జనుటకదియె పెనుత్రోవా.

రాగము అఠాణ - ఏకతాళము.

భజనసేయరాదా రామునిమీరు భజనసేయరాదా
భజనసేయరాదా పరమదయాళుని యజభవవినుతుని యఖిలాధారుని భజన.
కాకుత్స్థతిలకునిఁ గామితఫలదుని రాకేందువదనుని రణజయశూరుని
పాకారివినుతునిఁ బాపవిదూరుని శ్రీకౌస్తుభధరుని శ్రీరామచంద్రుని భజన·
సంగీతలోలుని సత్యసంశీలుని శృంగారగాత్రుని సింధుగంభీరుని
అంగజజనకుని నఖిలాంతర్యామిని బంగారుతండ్రిని భక్తవత్సలుని భజన.
సురుచిరగాత్రుని సరసిజనేత్రునిఁ ఖురుహూతమిత్రునిఁ బుణ్యచారిత్రుని
ధరణీకళత్రుని దశరథపుత్త్రుని పరమపవిత్రుని భద్రాద్రివాసుని భజన.

* అనవిని యుద్యోగస్థులు నేసిరి యామహాత్ముపదములకు
వినయంబున సాష్టాంగనతులు శ్రీవనజాసనభక్తునకు.

వ. ఈప్రకార మారామదాసునకు దండములు సమర్పించి యుద్యోగస్థు లిట్లనిరి.

*ఓమహాత్మ మీయండఁ జేరితిమి మామకదోషము లడఁగఁగ
కామమోహములఁ గట్టువడిన మముఁగావవలయు వేగముగన్.
అనివారలు నది మొదలుగ నాతని హరిమారుగ నెంచి
ఘనమతులై గురుభావనఁ గొలిచిరి కనవలె మేలని మించి
సర్కార్ పనులను సరగునఁజేతురు సాయంకాలమువఱకు
అర్కకులుని పదభజనము సలుపుదురఁట యుదయమువఱకు.

శ్లో. ఇదం శరీరం శతసన్ధిజర్ఝరం, పతత్యవశ్యం పరిణామదుర్లభమ్,
కిమౌషధం పృచ్ఛసి మూఢదుర్మతే,నిరామయం రామకథామృతంపిబ

చ. కడుశతసంధిజర్ఝరితగాత్ర మనిత్యము నాయు వల్ప మె
య్యెడఁజెడిపోవునో తెలియ దందుకు దివ్యమహౌషధంబు నే
ర్పడియె నిరామయంబయిన రామకథామృత మెల్లకాలముఁ
జెడక విమూఢతం బడక శీఘ్రతఁ గ్రోలుచునుండు చిత్తమా.

వ. ఇట్లని మనోనియమంబుఁ జేసి సంకీర్తనముఁ జేయుచున్నారు.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

రామరామరామ శ్రీరఘురామరామ.
నరహరి దేవజనార్దన కేశవ నారాయణకనకాంబరధారి రామ.
రవికులాభరణ రవిసుతసఖ్యా రాక్షస సంహార రాజసేవితా రామ.
పన్నగశయనా పతితపావనా కన్నతండ్రియో కరుణాసాగర రామ.
కంతుజనక త్రిపురాంతకనరహరి సీతానాయక శ్రీరఘునాయక రామ.
సుందర శ్రీధరమందరోద్ధరా మకుటభూషణా మృదుభక్షకహరి రామ.
నందనందనానందముకుంద బృందావన గోవిందవిహారీ రామ.
వామనమాధవ వైకుంఠాధిప దేవదేవ దేవారివిదారీ రామ.
పంకజలోచన పరమదయాళూ శంకరనతనుత సర్వేశ్వరహరి రామ.
పుండరీక వరదాండపవాహన చండనిశాచర ఖండనధారీ రామ.
అంబరీషవరదాంబుజలోచన అంబుధిబంధన అమితపరాక్రమ రామ.
భానుకులేశా భయవినాశా భాసురహాసా భద్రగిరీశా రామ.

వ ఇవ్విధంబున

* ఎక్కడఁజూచిన భజనకూటములు నిందిరేశురూపములు
పిక్కటిల్లుచును భగవద్భక్తులు ప్రీతిఁ బాడురావములు.
రామసూత్రములు కరమునఁబూనుక రాజిల్లెడుభూసురులు
ప్రేమమీరశ్రీరామ రామయని ప్రేమఁబలుకుయాచకులు.
ఈరీతినిహరిభజనసలుపుదురు యీయాజాతని లేక
సారసాక్షియని సంతోషింతురు సంసృతిదారినిఁబోక.
రామదాసు దనకాఁపులఁజూచుచు రంజిల్లుచు మదిఁదలఁచెఁ
ఈమతిమంతులసాహాయ్యంబున రామకార్య మగుననుచున్.
ఒక్కదినంబునఁ దనగృహంబునకు నొనరఁగఁగాఁపులఁ బిలిచి
వెక్కసపడకనువినుఁడు దెల్పెదను వేఁడుగఁ దలఁపకవలచి.

శ్లో. హరిర్హరతి పాపాని దుష్టచిత్తైరపి స్మృతః,
అనిచ్ఛయాఽపి సంస్పృష్టో దహత్యేవ హి పావకః.
జీర్ణోద్ధారఫలం విష్ణో రాలయస్య పితామహః,
అశక్తఏవస్యాదన్యే వక్తుం శక్తుస్సురానరాః.
విష్ణోరారాధనాత్పుణ్యం స్మరణా త్పాపనాశనమ్,
భవేజ్జీర్ణాలయోద్ధారాత్కోఽపి నాస్తి ఫలమీరితమ్.

వ. ఈప్రకారము బ్రహ్మాండపురాణములలోఁ జెప్పియున్నది గనుక
* ఎన్నిదినంబులు బ్రతికిన మరణము సున్నయగుటలేదు
పన్నుగ శ్రీహరిపదములఁ గొలిచిన గ్రన్నన నటుగాదు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

రాముఁడేగలఁడు మనపాల శ్రీరాముఁడేగలఁడు.
రాముఁడార్తివిరాముఁడాహవభీముఁడానందధాముఁడైన శ్రీ రాముఁ.
నల్లనిరూపు దాసులనేలు చల్లనిచూపు
యుల్లమునరంజిల్లు కృపవెదఁజల్లుచు విలసిల్లుసీతా రాముఁ.
తమ్ముఁడునుదాను విల్లమ్ముఁదాల్చిదయతోను
గ్రమ్మియిరుపార్శ్వమ్ములనుజేరి నెమ్మినీకు భయమ్ములేదు రాముఁ.
మీరుచిఱునవ్వు జిగిముడిపీడి జాఱుసిగపువ్వు
సొరుగులుకుబంగారుతమ్ములఁ గేరుపదముల దారిననుఁజేరు రాముఁ.

కంటుసేయకను రామదాసు జంటఁబాయకను
వెంటనంటియే వేళఁ గృపతోఁగంటిని రెప్పగాచుగతిగఁ బ్రోఁచు. రామ॥

* చేయఁదలఁచితిని రామునికోవెల జీర్ణోద్ధారణమిప్పుడు
బాయకమీరలు ప్రక్కబలముగాఁ బ్రబలుఁడు కార్యముసేయన్.
అన విని కాఁపులు హర్షమునొందుచు హరిభక్తున కిట్లనిరి
మనవివినుఁడు మీమర్జీ చొప్పున మనఁగోఁదలఁతు మనిరి.

గీ. మీకె దైవము దాతయై మేలుగలుగ, సర్వసంపదలొసఁగి సంసృతికిఁ బాపి
యవ్యయంబైన పదమునకరుగుమార్గ, మమరఁజూపితిరిఁకబాసె నవధులెల్ల.

వ. అనిన.

* ఆమాటలువిని యానందంబున నప్పుడె శిల్పులఁ బిలిచెక
కామాటులఁ గొని కడువేగంబునఁ గార్యముఁ బ్రారంభించెన్.
కాఁపులందఱును కష్టమునేసిరి కాసులు కూలికిఁగొనక
నేపునధనములరాశి వోసి మన కేమికొదవలని కడక.

వ. ఈతీరున నాబాలగోపాలముగా భద్రాద్రితాలూకాతోఁ జేరిన చుట్టుప్రక్కలనుండు సమస్తగ్రామములలోఁ గాపులందఱును రామదాసుగారు భక్తులని కొందఱును, మనతాలుకాఅమల్దారుని యాజ్ఞయని కొందఱును, మనచేతనైనంత శరీరప్రయాసపడుదమని కొందఱును, కూలికిఁ బైకముఁ బుచ్చుకొనక కార్యములు కాఁపులు చేయం జేయించి రామభద్రాలయం బత్యంత రమణీయంబుగ నొప్పునటులఁ జేసె నెట్లనిన.

కల్యాణిరాగము - ఆదితాళము.

కైంకర్యము చేసెను రామదాసు కైంకర్యము చేసెను.
కైంకర్యముఁ జేసె కాకుత్స్థకులునకు సంకటహరణాసర్వాత్మయని మ్రొక్కి
శ్రీకరమగు రాజితమణి శాలల ప్రాకారంబుల బహుమతపంక్తుల
మంజులతరమగుమణిమంటపముల కంజరాగమణి కలితాంగణముల
చారుచక్యకాంచనకూటంబుల నాకాశంబునునంటెడు తేరుల
గోపురమొరసెడిగోపురవితతుల దీపించువితర్దికల బెడంగుల
తళుకుగులుకుపగడపుగంబంబుల కలవదంబులను గలకలువదముల
రంగగుముత్యపురంగవల్లికల శృంగారములగు చిత్రపాళికల
మకరతోరణ సమాజంబులమణి ముకురతోరణసమూహంబులఁగడు

ఘుగఘుగవలచెడుఘూచప్పరముల అగరుధూపముల సాలవట్టముల
మెరసెడిరీతిని మేలిమిగాఁగను కైంకర్యము.

ధారాళములగు ద్వారబంధముల చారురత్నకాంచన శిఖరంబుల
గమగమమనియెడు గంధవాసనల ఘుమఘుమయనుపలు కుంకుమరసముల
ఘణఘణఘణయను గంటలతలుపుల ధణధణయనెడు మృదంగవాద్యముల
మినమినమ్మెరసెడి మేలిమిగోడల కనకమయంబగు గరుడధ్వజముల
రామరామయను రామశుకంబుల వేమరుపొగడెడు విబుధగణంబుల
పొసఁగమ్రోయు తుంబురుగానంబుల సొసరియాడు భక్తులనృత్యంబుల
వైనతేయముఖ వాహనచయముల భూనిశంఖభుంభుంనాదంబుల
మెరసెడిరీతిని మేలిమిగాఁగను. కైంకర్యము.

వెల్లగొడుగులను వింజామరముల మల్లెమొల్లల మంచివాసనల
పిల్లనగ్రోవి గభీరస్వరముల ఝల్లరిఢక్కా జయనాదంబుల
పల్లవపాణుల పాటలనాటల సల్లలితోత్పలచయపరిమళముల
వనమాలాసంకలితోరభముల ఘనతులసీవనగణగంధంబుల
రామభజనసంరావోత్కరముల రామతీర్థసారసములతావుల
రామస్మరణల రవమధురంబుల రామభద్రవిగ్రహదర్శనముల
హనుమద్గజవాహనములఘనముల అనుపమశృంగారానందంబుల
రమణభద్రగిరి రామాలయమ త్యమలానందంబై ధరలోపల
మెరసెడిరీతిని మేలిమిగాఁగను కైంకర్యము.

వ. ఇవ్విధంబున గోపన్నగారు కైంకర్యంబులం జేయుచుండ నుద్యోగస్థులందఱు.

* నౌకరీలతనియాజ్ఞనిలచిరిదె నారాయణపదమనుచు
ఆకరుణానిధిభక్తికలరుచును పాదాశరథేయనుచు.

పున్నాగవరాళిరాగము - ఆదితాళము.

జానకీరమణా కల్యాణగుణ సజ్జనావననిపుణా
ఓనమాలువ్రాయఁగనే నీ నామమేలోఁచు జానకీ.
ఎందుఁజూచిననీదు అందమేకానవచ్చె జానకీ.
ముద్దుమోమునుజూచి మునులెల్ల మోహించిరి జానకీ.
దుష్టులు నిన్నుఁజూడ దృష్టితాఁకినగాని జానకీ.
ఎన్నిజన్మాలెత్తిన నిన్నేభజించనీవె జానకీ.
ముక్తినేనొల్లనీదు భక్తిమాత్రముచాలు జానకీ.

రాతినాతిగాఁ జేసినీ తిరువడియె గాదా జానకీ.
నారదాదిమునులు వరమందిరిగనుక జానకీ.
సత్యస్వరూపమునఁ బ్రత్యక్షమైనావు. జానకీ.

వ. అప్పుడు రామదాసుగారు తనచేనున్న పైకంబును నౌకరీల ద్రవ్యంబును కాఁపులయిండ్లనున్న ధనంబునంతయు రామార్పణంబు చేయించి గోపురప్రాకారమంటపాదులు కట్టించి.

* సంప్రోక్షణకై ద్రవ్యము లేమికి సంతాపంబును జెంది
సంప్రార్థనఁ జేసెను శ్రీరాముని చయ్యనఁ దనమదిగుంది.

పున్నాగవరాళిరాగము - అటతాళము.

రామాదయయుంచవే నీసెనరున స్వామినను బెంచవే
రామరవికుల సోమశంకర భీమవినుతసుత్రామసీతా రా.
కోరిమిము వేడితి ఈపనికేమి భారమనుచుఁ జేరితి
యేరిమమ్మికగావ నెవ్వరు లేరునన్నిక వేఱు సేయక రా.
నిన్నే నెరనమ్మితీ ఈపనులెల్ల మున్నే వినుపించితి
సన్నుతించగ నేర నాపన్నదనుకృపజూడు వేగమే రా.
వేడుకలుమీఱఁగా నీకన్నులఁ జూడుసిరి జేరఁగా
తోడునీడై గావుమా నీయీడు దైవము లేదుమాకిక రా.
ఈసమయమందునా భద్రాచల వాసపనులయందునా
మోసపుచ్చక కావు రామదాసుఁడనునన్ను విడ జేయక రా.

గీ. అనుచుఁదలఁపఁగ నాతనియంతరంగ, మందు రాముఁడు నెలకొని మందుబాపి
వడిగసర్కారుపైకము వ్రయము సేయ, బుద్ధిపుట్టించె నంతనాపుణ్యమూర్తి.

* రామరామతానీష ద్రవ్యమీరాత్రి నిలువయార్లక్షల్
భీమవినుతనీకై వ్రయపరిచిన స్వామి చెందునే శిక్షల్.
అనియూహించి ఖజానాపైకంబా క్షణమునఁ దెప్పించి
తనపైకమువలె ఖర్చుచేసితనతలఁపుకొనలు సాగించి.
భద్రశైలమున యాగశాలలను బహువేడ్కను గట్టించి
సద్రూపునకై సంప్రోక్షణమును సమ్యగ్విధిఁ గావించి.
కలశోద్వాహనఁజేసి రామునకుఁ గల్యాణంబును జేసి
బలివిధానములు బ్రాహ్మణపూజలు బలువైఖరిఁ జేసి.

వ. భద్రాద్రి రాములసేవించిన నాజన్మము సఫలమాయెనని సంకీర్తనము సేయుచున్నారు.

బేగడరాగము - త్రిపుటతాళము.

నాజన్మసఫలమైనది నేఁటికి నాజన్మసఫలమైనది.

నేఁజేయుపుణ్యము నేఁటికిఫలించె శ్రీజానకీరమణవినుతభూజదశరథరాజనందన నా.

విమలమౌవిరజతో సమమైవిలసిల్లుగౌతమితీర్థమున స్నానములుఁగావించిరమణీయమగు

సోపానములుగడచిగోపురము వెడలిదివ్యపదకమలములుకన్నులఁగన్నయప్పుడె నా.

సమధికచైత్రమాసమునందు శుద్ధనవమిపునర్వసుకర్కటమభిజిత్తునాక్రమమునకల్యాణ

మంటపమునను వేంచేసిసీతారమణినతివిభవమునకల్యాణమవధరించఁగఁగనుఁగొంటి నా.

ఒకవంక వేదపాఠకులుపారాయణముసేయ ఒకవంకఘనవైణికులుపాడ ఒకవంక

భూమినాయకులుకొలువుసేయవకుళసుమములుదివినినిర్ఝరనికరములుగురియింపఁగాఁగని.

శుభకరమైసూర్యనిభమైనరథమెక్కి విభవమొప్పఁగజగదభిరామమై నభమునను

దేవదుందుభులు మొరయసీతావిభుఁడవైవిహరించిదాసులకభిమతంబులొసంగఁగాఁగని.

రవికులోత్తంసదానవదర్పభంజన భవహరభద్రగిరిరామా పవనతనయ

సౌమిత్రివినుత గాధేయ సవనపోషకనీదుసకలోత్సవముఁగని ప్రసాదమొందితి నా.

వ. అని మఱియు నేమనుచున్నారు.

శంకరాభరణరాగము - చాపుతాళము.

కంటినేఁడూ మారాములఁ గనుఁగొంటినేఁడూ

కంటినేఁడుభక్తగణములపాలిమాపంటభద్రగిరినంటియున్నవాని కంటి.

చెలువొప్పుచున్నట్టిసీతాసమేతుని కొలువుఁదీరినమన కోదండరాముని కంటి.

కస్తూరితిలకము ఘననీలగాత్రము కరుణారసముగురియుకన్దోయిగలవాని కంటి.

హారుమంజిముత్యాలసరములుమెఱయఁగ మురిపెంపుచిరునవ్వుమోముఁగల్గినవాని కంటి.

ఘల్లుఘల్లనిపైఁడిగజ్జలందెలుమ్రోయ తళుకుబెళుకుపాదతలముగల్గినవాని కంటి.

కళుకుబంగరుచేలకాంతిజగముగప్పశరచాపములు కేలధరియించుస్వామిని కంటి.

ధరలోనశ్రీరామదాసునిరక్షించు పరమపురుషుఁడైనభద్రగిరీశుని. కంటి.

వ. నాజన్మము సఫలమాయెనని పరమానందంబున.

* బ్రహ్మోత్సవమును బ్రహ్మార్పణమని భాగవతుఁడు చేయించెఁ

బ్రహ్మజనకుపద మొందెను యీగోపన్న యనుచుఁ బ్రజలెంచన్.

ఈగతి భద్రాచలమున గోపన యోగభోగములనుండెఁ

త్యాగభోగములసిరులఁజెలఁగు మాదన్న గారు గోల్కొండన్.

* తాలూకా బాకీల జాపితా తానడిగెను లేఖరుల
జాలము సేయక లెక్కలు దెచ్చిరి చాలునట్టి వైఖరుల
తనికీ సేసి తయారు చేసిరి త్వరితముతో లెక్కలను
వినికి చేసిరా లెక్కపక్కలను వివరవివరముగను
కడపటఁ జెప్పిరి గడగడవడఁకుచుఁ గార్యస్థులు యిన్నిఁటిలో
తడవార్లకులు భద్రాచలమున తానిష్పవినిశ్చయమెటులో.
అనవినివారలు నతివ్యధఁగుందుచు నలభద్రాచలమునకు
ఘనమతులనునిద్దరినిఁబంపె నాఘనభక్తునికడకు.

వ. ఇవ్విధంబున మంత్రులచే నంపఁబడిన నీతిమంతులు భద్రాచలంబునకుఁ జని గోపన్నను గాంచి రాజకార్యం బెఱింగించిన నారామదాసుండు శ్రీరాములందలంచి యిట్లనుచున్నాఁడు.

సౌరాష్ట్రరాగము - చాపుతాళము.

రామచంద్రా నన్నేలేవో రక్షించేవో నేనెఱుఁగ నీచిత్తము నాభాగ్యము నిన్నే నమ్మితి
భరతునివలెను నేను పాదుకలు పూజింపనేర కోరిలక్ష్మణునివలెఁ గొల్వఁగనేర.
ఓర్పుతో గుహునివలె నోడనడుపఁగానేర నేర్పుతో నావాలివలె నిన్నెఱుఁగఁగనేర.
అంగదునివలె నేను అడపముబట్టనేర సంగరమున సుగ్రీవునివలె సాధింపనేర.
గాలిపక్షివలె నేను తాలిమిఁగ మోవనేర బలిమితో హనుమంతునివలెఁ బాటుపడనేర.
లీలతో శబరివలె లాలించి విందిడనేర మేలిమిగ సీతవలె మెప్పింపనేర.
గజరాజువలె నేను గట్టిగ మొఱఁబెట్టనేర విజయునిసతివలె వినుతింపనేర.
గుఱిగా జాంబవంతువలెఁ గోరిభజియింపనేర చేరివిభీషణునివలె శరణనేర.
పరగ జటాయువువలెఁ బ్రాణములేనీయనేర తిరముగనహల్యవలెఁ గీర్తింపనేర.
నేను రామదాసువలెఁ బూనిమిముభజింపనేర దీనునిరక్షించుభద్రాచలరామధీరా. రామ.

వ. అని మఱియును.

దర్బారురాగము - చాపుతాళము.

వచ్చేవో రావో మాయింటికి వచ్చేవో
వచ్చేవో రావో వాసుదేవ నేఁడు అక్షయముగ నన్నాదరించఁగ వేగ వ.
పాపిష్ఠినైతీ రామ నీ పాదము నమ్మితీ
మాపాలిదైవమని మరువకెల్లప్పుడు దాపుదండకుఁ జేరితి కాపాడుమని వేగ వ.
కరుణించరాదా రామ నిన్నే శరణమ్మ లేదా
గరుడగమన గౌతమునతినహల్యను నరరూపు జేసిన చరణములకు మ్రొక్క వ.

మ్రొక్కేనురారా యేలగనన్ను దిక్కు గావేరా
చక్కనిభద్రాచలరామదాసుఁడ నక్కరతోఁడ నన్నాదరించవేగవచ్చేవోరావో.

చ. వాలినితాటకిఁదునిమి యాగముఁ గాచి యహల్యఁ బ్రోచి సీ
తాలలనన్ వరించి రణదర్పితు రావణకుంభకర్ణము
ఖ్యాలి వధించి రాజ్యము నయంబుగ నేలిన రామచంద్రభూ
పాలుఁడు రంగశాయి మనపాలగలండు విచారమేటికిన్.

వ. అని మారుత్తరం బివ్వకున్న నానీతిమంతులు తిరిగి గోల్కొం
డకు వచ్చి మంత్రులతో నిట్లనిరి.

క. కనుఁగొంటిమిగోపన్నను, ఘనమానసులార యతనికార్యములెల్లన్
జనుగానివినుతిసేయఁగ,ననుమానముమానివినుఁడుయాతనినడకల్.

యమునారాగము - ఆదితాళము.

ఏమనిచెప్పుదుము మనగోపననడతలెల్ల యేమనిచెప్పుదుము.
కామితఫలదుఁడౌ రఘురాముతేఁతనదొరయఁట — యేమని.
మాపులోఁగాపులఁగూడుక మద్దెళతాళములుమ్రోయ
సాపరాధులైనఁబ్రోచె స్వామిఁబాడుట మనకుఘనమనె — నేమని.
నిత్యపదవిచ్చేవాఁడే నిజముగఁ బ్రభుఁడనుచురాజ
కృత్యముల విడనాడ నీగతినందఱబోధించె — నేమని.
వాసిగభద్రాద్రియందు గాసిబాసి సీతాపతికి
దాసుఁడైయున్నాఁడు రామదాసులకుభయమెందు లేదనె — నేమని.

వ. ఇట్లు చెప్పిన వారివాక్యంబుల విని.

* గోలగొనుచు దుఃఖింపుచునుండఁగ గోలకొండతానీషా
తాలూకార్ఘుడ్డీలఁదెమ్మనెను తడలేనిమనీషా.
ఏతాలూకాలెక్కలఁజూచిన నెవరుబాకిలేదనిరి
హేతువెఱుంగము భద్రాచలమున నిలవార్లుతెలె యనిరి
ఏలరాదుభద్రాచలపైకం బెవరెఱుఁగుదు రావిధము
మేల్మిచెందఁగాఁదలఁచినవారలు మెఱసి చెప్పిననుఘనము.
అనవినికొందరు హర్షముఁజెంది మహానుభావ వినుమనిరి
వినినంతయు మీమెఱుకచేతుమని వేగముందునిలఁబడిరి.

మంగళకౌశికరాగము - చాపుతాళము.

తానీషవినుఁడుమామనవీ గోపనచెంది యట్టిదుర్మార్గపదవీ తా.
కాఁపులవశగతులఁ జేసిపోదా దాపునవారిచేఁబైకముదీసి
తనప్రాపు రాముఁడనుచుడాసి బాగ సాపడుచున్నాఁడు భయమెల్లఁబాసి తా.
ప్రత్యహంబునువారియింట నిత్యసత్యుఁడౌ రామునిగూర్చినృత్యమంట
మనభృత్యులెల్లను వారిజంటఁ జేరి మృత్యుపదముఁబాసి మెలఁగుదుమంట తా.
విప్రులకునిత్యాన్నదానం తన స్వప్రయోజనమెల్ల నౌకర్లధీనం
దినమును ప్రభాతంబులగానం రామ వప్రగోపురములు కనకనిధానం తా.
సర్కారుపైకమనుదినము వారర్కకులునిగోరకుఁ జేసేటిప్రయము వేగ
హర్కారులఁబంపిగనుము వారు మర్కటప్రాయులై మరచినవిధము తా.
బొక్కసములుపాడుజేసి వారు మక్కువ రాముకోవెలఁ జక్కఁజేసి మా
దిక్కన భయమెల్లఁబాసి నా చక్కనిదొరరాములనె పూజసేసి తా.

* అనవిని తానిష యతికోపంబున హర్కారులఁబిలిచి
పనివినిమీరలు భద్రాచలమునకుఁ బరువడితోనడిచి
పట్టుకచట్టలుముట్టడివేసుక పటుతరముగఁదెండి
యిట్టట్టనినను పట్టువదలకను మట్టుబెట్టుచును రండి.

వ. అని తానీష యాజ్ఞయొసంగిన.

* కత్తికటారులునీఁటెలు మొదలగు కలహసాధనముల
బత్తిసాయుధములతో నడిచిరి బలిసిహుటాహుటుల.
కారుబారుకచ్చేరిఁజొచ్చిరి కటతటమదరఁగమీరి
దూరుచుగద్దింపుచును బల్కిరి ద్రోహులగుచుఁ జేరి.
క్యారేగోపనదేఖోబల్లూకుమావురె గోల్కొండా
జారెతానీషాబులాతెనికి చూద్రేహుకుంలండా.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

ఆవ్ మియా బేగిబేగిచెల్ చెల్ చెల్ చెల్ చెల్ చెల్ మియా
క్యాఫర్ వానహి వుతోవుతోఅమారె పాచ్ఛాకడకు బేగి అ.
యేవారాని యెరుగవుమమ్ము రావోయి వేగమె పాచ్ఛాకడకు
కావారమునకండలుచెంచి తీవరోస్తెరావు బేగి అ.

నీవేయీసీమకధికారై నెగడినమాకేమిభయము
పైవారిపుత్తరవుజూచి పైణమైవేగమెలేచి ఆ.
తానీషా కయిగమనక తారుమారుఖర్చులు సేసి
బోనునఁజిక్కినపులిబోలె చిక్కితివైశ్యవాసు ఆ.
దిండుతివాసివేసుక దుండగీనిపనులు సేసి
ఖండితముగ్గాలేలెమ్మంటె బండతనముఁజేసేవేల ఆ.
లెక్కపక్కలుతీసుకనీ నిక్కువెల్లగట్టిపెట్టి
గుక్కమిక్కనకుండానడువు గ్రుద్దియేముకలు విరువకమునుపే ఆ.
జేర్బందు చేతపట్టుదుము నిర్బంధముగానరికట్టుదుము
దుర్బుద్ధులుమానఁగొట్టుదుము దర్బారు చేరనెట్టుదుము ఆ.
చింతలుమానిభద్రాద్రిశిఖరినుండు శ్రీరాములకు
నంతరంగభక్తుఁడవని యాచించితిమిగాకయిందాఁక అవ్ మియా.

* అనుచునుచట్టలబట్టుక లేపినహర్కారుల ముష్కరము
గనుఁగొనిరామానీకృపఁ జెందినఁగల్గునె దుష్కరము.

వరాళిరాగము - ఆదితాళము.

రామనీదయరాదుగా పతితపావన నామమే నీబిరుదుగా
సామజవరదనిన్నె యేమనిదూరుదు యేమదృష్టమొకాని యెంతోవేఁడినరావు రామ.
ఈవులడుగఁజాలఁగా మీశ్రీపాదసేవే పదివేలుగా
భావజజనకమీ భావముఁదెలిసియు నీవేదైవమనుచు నేనమ్మియున్నాను రామ.
నీకేమరులుకొంటిఁగా నేనితరులను లోనుగాకయుంటిఁగా
ఆఁకొన్నవాఁడనై అనవలసియుంటిఁగాని నీకేదయరాకుంటె నేనేమిసేయువాఁడా.
ప్రేమనిబ్బరమాయెఁగా భద్రాచల ధామయిదేమొమాయఁగా
భూమిజనాయక నాస్వామినీవనుచు కామించిసేవించే రామదాసునిబ్రోవ రామ.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

గరుడగమన రారా నను నీ కరుణ నేలుకోరా
పరమపురుష యే వెఱపులేక నీమఱుఁగుఁజొచ్చితిని నరమరసేయకు గరుడ.
పిలువగానెరమ్మా అభయము తలువఁగానెయిమ్మా
కలిమిబలిమినాకిలలోనీవని కలవరించితిని నలువనుగన్నయ్య గరుడ.
పాలకడలిశయన దశరథబాలజలజనయన
పాలముంచుననునీళ్లముంచు నీపాలఁబడితినిఁక జాలముసేయక గరుడ.

ఏలరావుస్వామి నను నిపు డేలుకోవ దేమి
యేలువాఁడవని చాలనమ్మితిని యేలరావు కరుణాలవాలహరి గరుడ.
ఇంతపంతమేల భద్రగిరీశ వరకృపాల
చింతలణఁచి కంచర్ల రామదాసాంతరంగపతివై రక్షించుమి గరుడగమనరారా.

బేగడరాగము - చాపుతాళము.

ఏమి నోము నోఁగని వాఁడనురా రామ యేతీరున కడతేర్చెదో రామ
తాపత్రయముఁ బొందఁ దగిలితిరా రామ పాపము లెంతెంతో చేసితిరామ యే.
సంసారము యమరూపమురా రామ సదయుఁడ ననుకడ తేర్చరరామ యే.
మానసగర్వవిదారణ రామ భానుకోటి సద్భాసురరామ యే.
అమితపరాక్రమవిక్రమరామ ఆపన్నచింతామణియో రామ యే.
నిన్నుఁ బొగడ నేను నేరనురా రామ నన్ను బ్రోవవె శ్రీరవికులసోమ యే.
నీవు భద్రాచల నిలయుఁడవై రామ కావవె నన్ను శ్రీజానకీరామ యే.

కాంభోజిరాగము - ఏకతాళము.

రక్షించు రక్షించు రక్షించు రక్షించు రామచంద్రా
నన్ను శిక్షింపవచ్చిరి శ్రీ ఘనముకృపఁ జూడు రామచంద్రా ర.
రాజకార్యమే మొరచ్చుకువచ్చెను రామచంద్రా
నిన్ను రాజరాజవన రాపుఁ జేసెద వేల రామచంద్రా ర.
కలకాలము నిన్ను కాంక్షించి వేఁడితి రామచంద్రా
యే ఫలముగానవైతి పాలించి బ్రోవవె రామచంద్రా ర.
ధర్మాత్ముఁడవని తలపోసితినయ్య రామచంద్రా
యింత నిర్మోహివగుట నే నెఱుఁగ లేనైతిని రామచంద్రా ర.
పార్థివముఖ్యా పౌరుషయుత శ్రీరామచంద్రా
నిన్ను ప్రార్థించి వేఁడెద పక్షముంచఁగదయ్య రామచంద్రా ర.
కరుణమాలి భటులు కఠినోక్తులాడఁగా రామచంద్రా
నీకరుణాకటాక్షము కానరాదాయెను రామచంద్రా ర.
ప్రేమభద్రశైలధాముఁడవై నీవు రామచంద్రా
శ్రీరామదాసుని వేగ రక్షింపరావయ్య రామచంద్రా రక్షించు.

* అని స్తుతియింపుచు వారలఁ గూడుక నరుగుచుండ భూసురుఁడు
మనమున శోకించుచుఁ బురజనులందఱు మాగతి యేమనుచుఁను.

వ. అహో పరమభక్తాగ్రగణ్యా బహుదినంబులనుండి మీయాజ్ఞాబద్ధులమై మాయొక్క బహుజన్మసంచిత పాపకర్మంబులఁ బోనడఁచి మాకిహపరసుఖంబు లొసఁగ మీరే కర్తలని తమహజారంబు గాచియుండు మీబిడ్డలమైనమమ్ముఁ బాసిచనఁదలంచితి రిఁక మీఁద మేమేలాగున మెలఁగుదుమేదిగతి యెందుజొత్తుమిఁక మమ్మరసి కాపాడువారెవ్వరుస్వామీ యని యాతాలూకాలోనిజనులందఱు హాహాకారంబున నరుగుదెంచి యా భాగవతోత్తముని పాదపద్మంబులకు దీర్ఘదండంబులు సమర్పించి యార్తినొందు భాగవతులంజూచి రామదాసుగారు చింతాక్రాంతులై.

అసావేరిరాగము - చాపుతాళము.

విడిచిపోయెదనయ్యా భద్రాచలము కడతేర్చునగమయ్యా
పుడమిలో నేనంతపుణ్యము బడయఁజాలకపోతినకటా — విడిచి.
మీరలెల్లయిఁకను మనరాములఁ గూరిమితోడుతను
హారమాపతియనిభజింపుచు నహరహముపూజనముసల్పుఁడు — విడిచి.
జలజాక్షుపదసేవా దురితాంబుధి దొలఁగఁదీయ నావా
పలువిచారములేలయిఁకమీ రలదయాపరమూర్తిదలఁపుఁడు — విడిచి.
సత్యచారిత్రులకు మనరాములకు నిత్యనివేదనకుఁ
బ్రత్యహము మీకలకొలందిని నిత్యముగజరిపించుచుండుఁడు — విడిచి.
ఇలువేలుపైయుండును కోరినట్టి కలుములొసఁగుచుండును
అలపదముజెందమదిఁగోరినకలుషహరణుని సేవఁజేయుఁడు — విడిచి.
ఈగతిజేసినను మీకుముక్తి వేగమె చేకూఱును
బాగుగాభద్రాచలేశుని పాలనిలకడఁజెందియుండుఁడు — విడిచి.

*ఈవిధినాడినవారలునిల్చిరి యిదెఘనమగుపథమనుచు
భోగిశయనభూపుత్త్రీరమణా భూసురుఁగావవెయనుచు.

శంకరాభరణరాగము - ఆదితాళము.

రామరారాసీతారామరారా రామరారానిన్నుఁజాల రాజులుపిల్వవచ్చిరి
క్షేమమొసఁగభద్రశైల ధాముఁడై వెలసినతండ్రి — రామ.
మౌనియాగముఁగాచి శిలను మగువఁజేసిజనకునింట
శివునివిల్లువిఱిచి సీత చెలిమిపరిణయించిన — రామ.
తపసివేషముధరించి తండ్రికొఱకువనమునకేఁగి
తపనసుతునిఁగాచియు దధిదాఁటిరావణునిఁద్రుంచిన — రామ.

లంకవిభీషణునకొసఁగి లలనఁగూడియయోధ్యకు
శంకలేక నేలుచున్న జయతుభద్రాచలనివాసా రామ.

వ. ఇవ్విధంబున భగవద్భక్తులగు పురజనంబులు రామచంద్రా నీ దాసునిఁబ్రోవ వేగరమ్మని స్వామినింగూర్చి ధ్యానంబు సేయుచుండ.

అసావేరిరాగము - ద్విపద.

అంతటరామదాసాత్మలోపలను, చింతించిరామునిజేర్చిచిత్తమున
నిందిరాహృదయారవిందప్రకాశ, కందర్పశతకోటి కలితలావణ్య
సింధుగంభీర నిర్మలచిత్తసార, బంధురతరకీర్తిభక్తమందార
కంజాతదళనేత్ర కౌస్తుభాభరణ, రంజితలోకపాలకరామరామ
నిన్నునమ్మినవాఁడనెమ్మదిలోన, నన్నెట్లు బ్రోచెదో నాగేంద్రతల్ప.

ముఖారిరాగము - ఆదితాళము.

నన్నెట్లురక్షించేవోగా నాసేవములనెన్నితేమేరలేదుగా. నన్నె.
నన్నెట్లురక్షించేవోయెన్నివిధములనైన పన్నగశయననీబంటుబంటనురామ నన్నె.
ఇపుడిపుడే మోకాని యింతనాఁటనుండివిను అపరాధముసేసితి నామదిలోనఁ
గపటమె తలపోసితి నే మిక్కిలి విపరీతములుసేసితి కోదండరామ నన్నె.
ఇట్టివాఁడననుచుఁ జేపట్టుగఁబట్టినావు పట్టివిడువఁబోకుమీ యెంతోలేదనక
నట్టేపరాకుసేయకుమీ కృపయుంచిమీరు పట్టునఁగావఁజూడుమీకోదండరామ న.
శరదిందువదనభద్రాచలరామదాస వరదుఁడవైనందుకు దయఁగల్గితె
పరదైవములుమాకెందుకుఁ బతితపావనబిరుదువహించె దెందుకుకోదండరామ నన్నె.

సురటిరాగము - ఆదితాళము.

రామయేమయ్యా భద్రాచల ధామవినవయ్యా
రామసద్గుణస్తోమ రాజలలామ కలుషవిరామ మాంపాహి రామ.
సంతతము మిమ్ము భజింతుము చింతలెడఁజేయుము
అంతరంగమునందు నాపయిపంతమేటికి వింతచేయకు రామ.
చారుతరమైనా మీకీర్తన సేయనె కోరినా
పూనిమీకృప కేనుపాత్రుఁడ గానరక్షింపు దీనమందార రామ.
మానసమునందు మీపాదము మానకయుందు
మీరిభద్రాద్రిఁజేరినన్నునీ వారివలెనేలుకోరశ్రీవిజయ రామ.

వ. అహో భద్రాద్రీశ్వరా యెన్నివిధంబులఁ బిలిచినఁ బలుకవు. నేను నిరుపాధికుఁడనుగాన రక్షింపుమనుచున్నారు

కల్యాణిరాగము - ఆదితాళము.

నిన్నే నమ్మినానయ్య సీతారామ నిరుపాధికుఁడనీదయా.
నిన్నేనమ్మితిని నిగమగోచరనీతో విన్నపమొనరింప విన్నావోవినలేదో నిన్నే.
కరివరదుఁడవని కరుణాకరుఁడవని మురియఁగనీచిన్ని మోమైనఁజూపవు నిన్నే.
వాసిగభద్రాచలేశుఁడవనినీకు దోసిలియొగ్గితి దొరవనివేఁడితి. నిన్నే.

శంకరాభరణరాగము - ఆదితాళము.

రామభద్రారారా శ్రీరామచంద్రారారా తామరసలోచనసీతాసమేతరావ రామ.
ముద్దుముద్దుగాఁగనవమోహనాంగరార నద్దంపుచెక్కిళ్లవాఁడనీరజాక్షరార రామ.
చుంచురావిరేకతోడసొంపుజూచెరార పంచదారచిలుకనాతోఁ బలుకుదువురార రామ.
నాయెడలదయజూచినల్లనయ్యరార పాయకయెప్పుడునీబంటనయ్యరార రామ.
ముజ్జగములకునాది మూలదుంపరార గజ్జలచప్పట్లు ఘల్లుఘల్లుమనరార రామ.
అందెలుమువ్వలుచేతసందడింపరార కుందనంపుబొమ్మయెంతో యందగాఁడరార రామ.
పాదుకొన్న మోహమునిబ్బరమాయెరార పావసేవకుఁడను ప్రత్యక్షముగరార రామ.
పట్టరానిప్రేమనాపట్టుగొమ్మరార గట్టిగకౌసల్యముద్దుపట్టివేగరార రామ.
నిన్నుమానలేనురనీలవర్ణరార కన్నులకింపుగనన్నుఁగన్నతండ్రిరార రామ.
మనవిచెప్పుకొందుగానిమరువకిందురార మనసునీమీఁదనేగాని మరలదెందురార రామ.
సామగానలోలనాచక్కనయ్యరార రామదాసునినేలినభద్రాచలేశరార. రామ.

వ. అని మఱియును.

కల్యాణిరాగము - ఆదితాళము.

నీసంకల్పంబెటువంటిదో కన నెంతవాఁడరామా
వాసిగొలఁగినీ దాసజనులుభువిఁ గాసిబడినయా ఘనమెవ్వరిదో నీసం.

బ్రోచినమఱివిడ జూచిననీకృపఁ గాచియుండుఁగాని
తోఁచితోఁచకను తొడరికరంబుల సాచిపరులనే యాచనసేయను నీసం.

పటుతరమగునీ మటుమాయలకును యెటువలెనోరుతును
చెటులతరంబై చెలఁగుభవాంబుధి యెటుకడతేరుదు నెవరినిదూరుదు నీసం.

భావజరిపునుత పరమపురుషనీ భావము దెలియదుగా
దేవదేవనీ సేవకజనులకు సేవకుఁడనునను గావుమి మ్రొక్కెద నీసం.

దరిచేర్చెదవని ధైర్యముచేనీదరిఁజేరితిఁగాని
అరసిబ్రోవకను అరడిబెట్టుట యెఱుఁగనైతినా దొరవనుకుంటిని నీసం.

శరణాగతరక్షణ భవసాగరతరణా రిపుహరణా
కరుణఁజూడు భద్రాద్రినివాసా అరమరసేయకు హరినినునమ్మితి. సీసం.

వ. అని పలు తెఱంగుల రామునింగూర్చి మొఱలిడుచుండ.

* అటహర్కారులు హరిదాసునిఁ గొని హైద్రాబాదునఁ జేరి
పటుగతిఁ దానీషముందర నిల్పినఁ బల్కెను కోపముమీఱి.

వ. తానీష గోపన్న గార్ల సంవాదము.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

తా. రండీ గోపన్నగారు మా లెక్కలెల్ల తెండీ వేగ మీరు
కండక్రొవ్వుచేత నిట్టి బండాటములకు మళ్లి
చండితనముచేత గోల్కొండదస్తు ముంచినారు — రండీ, గో.

గో. వినుఁడీ పాదుషగారు నాచేతలెల్ల గనుఁడీ వివరించి మీరు ఘనమైనమంటపములు
కాంచనగోపురములు వినుతికెక్కి మీకీర్తి విభవముగఁ గట్టినాను — వినుఁడీ, తా.

తా. తానుసంగ్రహించినట్టి ధనమునధర్మము జేయఁ
జనుఁగాక నీకీబుద్ధి జనియింపఁ జేసిరెవ్వరు — రండీ, గో.

గో. ఒరులుచెప్పినట్టి బుద్ధి పరులుకట్టినట్టి సద్ది
తరుణమునకుఁ బనికిరాదు తనకైతోఁచిన బుద్ధే వృద్ధి — వినుఁడీ, తా.

తా. గాలికి వెరువని మొద్దుకైవడి బలికెదవేమి
తులవకురకలదొరతనమని తోఁచదేమోగా నీమది — రండీ, గో.

గో. వెరువనేల కొరకొరకరు వెరపులన్ని దీర్చి కావఁ
గరుణాకరుఁడై రాముఁడుండఁ గాంక్షచేఁగలఁగఁబడనేల — వినుఁడీ. తా.

తా. కాంక్షలేనిపురుషుఁడవైతే ఖాయిదామీఱిమాడబ్బు
భుంజ్వాజేసి భయమామాని పోటరివై పల్కెదవేమి — రండీ, గో.

గో. పోటరితనము మాకేల హాటకచేలుని కృపమీ
మాటునజేరి మీమారుగఁ గోటఁగట్టితి రాములకు — వినుఁడీ, తా.

తా. కోటఁగట్ట శ్రీరాములకు మేటివేమొ మేమెఱుఁగము
మాటికి యీమాటలేల మూటఁదెచ్చి ముందరపెట్టు — రండీ, గో.

గో. నీమాటముందరిదగుట నేఁగుట నీద్రవ్యమెల్ల
రాములకైంకర్యమాయె రాజరాజుల మేటివైతి — వినుఁడీ, తా.

తా. రాజరాజులమేటివనకే యోజనీకుఁ గలిగియుంటె
రాజద్రోహమీలాగువ ఫాజీయెందుకుఁ జేతువు — రండీ, గో.

గో. ఏలికనీసొమ్ముదీని పోలని కార్యము సేయ
యేలాఫాజీగీజియని యెరుకమాలిపల్కెదరు — వినుఁడీ, తా.

తా. గుణనిధివనినిన్నెంచి గోపన్నా తహసీలిప్పింప
గుణహీనుఁడవై ధనమంతయుం గుడికట్టపాడుచేసితివి — రండీ, గో.

గో. అతిచంచలమైన సిరిని సతమని నమ్మి మీరిట్లు
వెతగుందకేల శ్రీయఃపతిమనవాఁడైయున్నాఁడు — వినుఁడీ, తా.

తా. మతిఁదప్పిమాటలాఁడేవు పతినాకంటె నీకెవ్వరు
కుతికంటివచ్చెనుబ్రతుకు సతమనినమ్మఁజెల్లదు — రండీ, గో.

గో. దేహముసతమని నేను మోహముఁజెందనీయట్ల
కూహకవృత్తులవిడచి గోలకొండదొరవై మనుము — వినుఁడీ, తా.

తా. గోలకొండతురకవాఁడు చాలబండఁడని నీమది
కేలసుంతైనతోఁచదు యేమందుహోవహ్వానిన్ను — రండీ, గో.

గో. తోఁచని చేతలెల్లను దుర్మార్గవృత్తులుగాక
కాఁచేటివాఁడురాముఁడు కల్పించేవృత్తులివిగాక — వినుఁడీ, తా.

తా. కాపాడేవాఁడు వాఁడైతె యీపాటునీకేలవచ్చె
నీపీఁచమణఁచెదనేఁడు ప్రాపెవ్వరోరమ్మనుబ్రోవ — రండీ, గో.

గో. భద్రాద్రివాసుని శ్రద్ధాభక్తితో విడువకకొల్వ
ఛిద్రములెల్లఁబోఁదోలి భద్రములొసఁగు దాసులకు వినుఁడి పాదుషాగారు.

*గోపనధైర్య స్థైర్యములనుగని కోపమందితానీషా
యేపున నీమదమణఁగించెద నేనిప్పుడుచూడుతమాషా.
అని హర్కారులఁ గనుఁగొనిపల్కెను బెనగొన నత్యాగ్రహము
కనవలెమీ నేర్పొకవారములో కక్కించుఁడుధనము
అనుచునుబంధిఖానాకనుపగయమునిబోలు కింకరులు
గొనిచనఁగా గోపన్ననువీథుల గోలగొనుచుఁ బురజనులు.

వ. అహో భద్రశైలాధినాథా నీయం దచంచలభక్తితాత్పర్యంబులు గలిగి తనసర్వస్వమును నీకొఱకు సమర్పించినయట్టి యంతరంగభక్తుని దయఁజూడవు నీజాయ సర్వసంపదలొసంగ నేర్చు నీసుత సర్వపాపహరణముఁ జేయనేర్చు నీసుతుం డాయుర్వృద్ధిఁ జేయనేర్పరి వీరలకునీవాథుఁడవగుట నీచేఁగానిదెద్దియు లేదు గాన నీదాసునిఁ బ్రోవరాయని పౌరులందరు రామకీర్తనము జేయుచున్నారు.

ఉ. నీసతి పెక్కుకల్ములిడ నేర్పరి లోకము కల్మషంబుగా
నీసుత సేయుపావనము నిర్మలకార్యధురీణదక్షుఁడై
నీసుతుఁడిచ్చునాయువులు నిన్ను భజించినఁ గల్గకుండునే
దాసుల కీప్సితార్థములు దాశరథీ కరుణాపయోనిధీ.

మధ్యమావతిరాగము - ఏకతాళము.

నీసరివారికయేరి మందహాసముఖాంబుజశౌరీ
కోసలపురిరఘునాయకా యీగాసిమాన్పటకుపరాకా నీ.
కరుణతో ననుజూడవేమిరా యింత కరకరిఁ బెట్టుటమేరా
కరుణాకరయిటురారా మా మొరవినికరుణింపవేరా నీ.
ఇంకనైనదయరాదా నా వంకజూడవు మరియాదా
సంకటములు మాన్పవేరా మా కింకమీదగతియెవరురా నీ.
దాసజనావన భద్రశైల వాసహో శ్రీరామభద్ర
వాసవార్చితమృదుచరణా రామ దాసబంధసంతరణా. నీ.

*హాపురుషోత్తమ యీపుణ్యాత్మునకీపాటులుదగునా
గోపగోపికావల్లభుఁడగునీ కీపరాకుదగునా.
అనివెతఁజెందుచుఁ గుందుచునడిచిరి హరిదాసునితోడ
ఘనమా నీకిదినన్నిటు జేయుట లనితలఁచుచువేఁడ.

సావేరిరాగము - చాపుతాళము.

రామసుధాంబుధిధామరామనాపై యేలదుకుదయరాదురా
వేమరువినయముతో వివరించితే నామనవివినవేమిరా
మక్కువసేనెంత బతిమాలుకొన్న నీమనసుకరుగదేమిరా
నిక్కముగాఁదల్లిదండ్రివినీవని శరనమ్మియున్నానురా
దిక్కునీవనియున్నదయజూడవిఁక మాకుదిక్కెవ్వరున్నారురా
యొక్కడనున్నావో నామొరాలకించ వింతపరాకేలరా
ప్రతిదినముదరపోషణసేయుటేదొడ్డ వ్రతమనితిరిగితిరా
మతిలేనిధనికులె గతియనిదినమునే స్తుతిసేయసాగితిరా
సతతముమాయసంసారమునమ్మి దుర్గతినొంద పాలైతిరా
పతితపావనచాలవెతనొందివచ్చితి గతిజూపి రక్షించరా
నీపాదసేవచేసినసజ్జనులకుఁ బాపములంటవురా
తాపత్రయవ్యథలుమాన్పినన్ను నీదరిజేర్చి గావవేరా

ఈపట్టురక్షించికాపాడకున్న నేెవరివాఁడనాదురా
ఆపద్బాంధవభద్రాద్రిరామదాసుఁ డనుచునన్నేలుకోరా.

వ. అహో భద్రనగాధిరూఢా తండ్రియును దాతయును తోడును నీడయును భయత్రాతయును సర్వంబును నీవేననియును నీకన్న నన్యులు లేరని చిన్ననాటనుండి నెరనమ్మియున్న నన్నిటుల చేయుదువా స్వామీ యని కీర్తింపుచున్నారు.

ముఖారిరాగము - ఆదితాళము.

ఇటులఁ జేతువఁటరా యిదితగునఁటర ఓరామరామ
కటకటా నాపై యింతకరుణయుంచితివఁటరా ఇటుల.
అలనాఁడునీవు నాకలను ప్రత్యక్షమై బలిమిని మేనమామలఁజూడఁబొమ్మని
పలికిననటుఁజేయకొలువుననిలిపి కోవెల నెరవేర్పక నవలపుడమీశుచే నిటుల.
ఇంతచేసినవాఁడవిఁక నేవిధముల నెంతెంతఁజేయింపనెంచితివోహరీ
పంతమేలనాపై భక్తవత్సల నాస్వాంతమునందున నిన్నెంతోనమ్మినందు కిటుల.
తగవేయిటులకృతఘ్నుతఁదలఁపఁగ తగవేమనుపంగఁగ దేభద్ర
నగరామదాసుఁడరక్షింపుమునన్ను పగవాఁడనఁటరాపతితపావన నన్నిటుల.

వ. అని పరాకుచేయక నామనవి వినుమనుచున్నారు.

అసావేరిరాగము - రూపకతాళము.

రామ నామనవి చేకొనుమా దైవరాయ పరాకుసేయకుమా
స్వామిభద్రాచలధామ పావనదివ్యనామ గిరిజనుత భీమపరాక్రమ రా.
దరిలేని దీనజనులను గాచె బిరుదుబూనితివి ఖ్యాతిగనుమా
గురుతరశమనకింకర బాధలకునీ మరుగుజేరితి నన్నరమరసేయక రా.
కపటమానసుఁడని మతినీ యెన్న కిపుడు రక్షించు సమ్మతినీ
అపరాధములకేనాలాయమైతిని కృపజూడుమీనాదు నెపములెన్నకస్వామి రా.
పతితపావనమూర్తివైనా నీవె గతియనియుంటి మతిలోనా
సతతమురామదాస పతివై భద్రాద్రిని అతులితవైభవగతులచే నెలకొన్న రా.

వ. అని నన్ను దయాదృష్టిజూడుము స్వామీ యనుచున్నారు.

కల్యాణిరాగము - చాపుతాళము.

రామా దయజూడవే భద్రాచలధామా ననుగావవే
రామా కౌస్తుభధామా నతజనకామా జలధరశ్యామా జగదభి రా.

దేహాభిమానుఁడనై యిన్నాళ్ళు వ్యామోహసంకలితుఁడనై
ఐహికసుఖములం దనురాగముంచి విదేహాత్మజారమణ దెలియనైతినిను   రా.
హరుఁడెఱుఁగఁగలఁపోయెను నీమాయను యజుఁడెఱుఁగఁగలఁపోయ్యెను
హరిహరి నిన్నెఱుఁగనౌనా నీకృపలేక కరుణాకర నాసరసవచ్చి వేగ   రా.
దిక్కులేనివారిని మక్కువతో గ్రక్కునఁ గాతువని
దక్కితినీకేను భద్రశైలరామదాసు నేరీతిని బ్రోచెదో యికమీఁద   రా.

వ. నిన్ను నమ్మినందుకు యిదే రక్షింప సమయమనుచున్నారు.

శంకరాభరణరాగము - రూపకతాళము.

రక్షించు యిదియేమొ రాచకార్యముబుట్టె రామచంద్రా
నన్ను రక్షింపకున్నారు రక్షకు లెవరింక రామచంద్రా   ర.
అప్పులవారొచ్చి అరిగట్టుకున్నారు రామచంద్రా
స్వామి చెప్పశక్యముగాదు చక్షుర్గోచరమాయె రామచంద్రా   ర.
కుక్షిలో మీమీఁద కోరికబుట్టెను రామచంద్రా
స్వామి యిక్ష్వాకుకులతిలక యిఁకనయిన కావవె రామచంద్రా   ర.
పక్షివాహనుఁడ పాలించిదయజూడు రామచంద్రా
అక్షయకటాక్ష అభిమానముంచవె రామచంద్రా   ర.
అధికుని చేఁబడితి అడ్డమేమనుకుంటి రామచంద్రా
స్వామి అధములకన్నను అన్యాయమైపోతి రామచంద్రా   ర.
భయమేమి నే రామదాసుఁడ ననుకొంటి రామచంద్రా
స్వామి భయముబాపిబ్రోవు భద్రాద్రిపురనిలయ రామచంద్రా   ర.

వ. శరణాగతరక్షకుఁడవని నిన్ను శరణుజొచ్చితిని కావుమని వేఁడుచున్నారు.

యమునాకల్యాణిరాగము - ఏకతాళము.

శరణాగతరక్షణ బిరుదని శరణంటిగదయ్యా
వెరువకుమని యభయంబొసఁగవె ననుగన్నతండ్రివయ్యా.   శర.
కరివరదుఁడ సిరులొసఁగను దశరథనందన రావయ్యా
నిరతము నీనామము నాజిహ్వకు రుచిగొననీయవయ్యా   శర.
నరహరి బాలునిగాచిన జగన్నాథుఁడ వినవయ్యా
గరుడవాహనుఁడవయి నాకన్నుల గానుపింపవయ్యా   శర.

ఆదిదేవ మీచిత్తము భాగ్యము భార మెవరిదయ్యా
నీదాసులకును నేదాసుండ దయయుంచి యేలుమయ్యా శర.
హరి నీతోడ సమానమైన మాయాప్తులు యెవరయ్యా
కరుణాసాగరుఁడని మొరలిడినను అరుదేటికయ్యా శర.
కోరితి నాదైవము నీవని దూరితిగదవయ్యా
నేరము లెంచక గారవించి కృపజూడు నల్లనయ్యా శర.
ముద్దులు గుల్కఁగ రామదాసుఁడని ముచ్చటాడుమయ్యా
పద్దులు యీడేర్చెడి భద్రాచలపతి నీవేగదవయ్యా శర.

వ. నాపాలి రాముఁ డేడనున్నాఁడో యని మొరలిడుచున్నారు.

వరాళిరాగము - ఆదితాళము.

ఏడనున్నాఁడో భద్రాద్రివాసుఁ డేడనున్నాఁడో నాపాలిరాముఁ డేడనున్నాఁడో
యేడనున్నాఁడో జాడఁ దెలియరాదు నాఁడు గజేంద్రునికీఁడు బాపినస్వామి యేడ.
ద్రౌణిబాణజ్వాలఁ దాఁకినబాలునికిఁ బ్రాణమిచ్చినజగత్త్రాణరక్షకుఁడు యేడ.
పాంచాలిసభలోన భంగ మొందిననాఁడు వంచనలేకను వలువలిచ్చినతండ్రి యేడ.
దుర్వాసుఁడుగ్రతతో ధర్మసుతుఁజూడ నిర్వహించిన నవనీతచోరకుఁడు యేడ.
అక్షయముగ శ్రీభద్రాచలమందున సాక్షాత్కరించిన జగదేకవీరుఁడు యేడ.

వ. ఇవ్విధంబునఁ గూర్చి స్తుతిఁ జేసి యీచెఱలోఁ బ్రవేశించ సెలవా యని రాముని సెలవడుగుచున్నారు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

సెలవా మాకు సెలవా యీచెఱకేఁగ సెలవా
సెలవా మాకీఁకజలజసంభవనుత జలజాతనేత్ర సజ్జనమిత్ర శ్రీరామ సెలవా.
నీవా నన్నేలుకోవా యిటువేగ రావా సమయము కావా రామయ్య సెలవా.
వాసిగభద్రాద్రివాసా వరరామ దాసా హృదయనివాసా రామయ్య సెలవా.

వ. ఓతండ్రీ రామయ్యా నాకర్మ మెంతబలమైనదో స్వామీ అనుభవించఁ గాల మెంతయున్నదో తెలియదే అని కీర్తనముఁ జేయుచున్నారు.

హుసేనిరాగము - చాపుతాళము.

కర్మ మెంతబలిమో గడుపుటకుఁ గాల మెంతస్థూలమో
మర్మ మెఱుఁగ ఘూఘు మహిమ యెట్టిదో కాని ధర్మతత్త్వ మింతసిక్కులటోయమ్మ, క.

గురుఁడు గానఁడాయె నా బ్రతుకునకు పరులవేఁడనాయె
యేఱుకమాలితత్తరమునఁజిత్తము పరుగులిడుచునాతురగతిరవ్వాయె కర్మ.
వాసనఫలమెట్టిదో నాగతభవోపాసన మెంతటిదో
వాసరంబుసంవత్సరసమమాయె వాసుదేవభవవార్థిగడుపుటకు కర్మ.
హాసవిజితకందా భద్రాచలరామ దాసహర్షబృందా
వాసవాదిసురవంద్యపదారవింద వాసుదేవభవవార్థిగడుపుటకు కర్మ.

* బందీఖానను భక్తుఁడునిలిచెను పదిరెండేఁడులదనుకఁ
'వందే రామం దాసోఽహ' మ్మని పనరుచుండెఁ గడకన్.

వ. హేభద్రాద్రిపురాధీశ్వరా నే నితరదైవములజోలి నొల్లనీనామంబు సర్వకాలములయందు స్తుతియింపుచు నీసేవ చేయుచునీయడుగుఁగెందామరలకే నమస్కరింపుచు నీమూర్తిని నామనంబున నెలకొల్పుచు నీ దాసానుదాసుండనై వర్తింపుచుండునటుల కృపయుంచుమని మఱియును వేఁడుచున్నారు.

ఖమాచిరాగము - ఆదితాళము.

వందనమోరఘునాయకా ఆనంద శ్రీరఘునాయకా
పొందుగఁబాదారవిందములను గనుఁగొందునో శ్రీరఘునాయకా వంద.
ఎవరేమన్న రఘునాయకా నే వెరవఁజాలరఘునాయకా
నవనీతచోర నీనామమెగతియని నమ్మితి శ్రీరఘునాయకా వంద.
మన్ననతో రఘునాయకా నా మనవి వినుము రఘునాయకా
సన్నుతింపఁగఁజాల సరసిజదళనేత్ర కన్నతండ్రివి రఘునాయకా వంద.
చపలచిత్తుఁడ రఘునాయకా నన్నుఁ జేపట్టుమీ రఘునాయకా
విపరీతగుణముల నిడుములఁబడితిని యింపమేమెఱుఁగను రఘునాయకా వంద.
దాసపోషక రఘునాయకా నీవు దాతవు శ్రీరఘునాయకా
వాసిగభద్రాచలరామదాసుని యాస దీర్చుము రఘునాయకా వంద

వ. ఇవ్విధంబున నేను మొరబెట్టుకొనినను నీకేల దయరాదు స్వామీ యనుచున్నారు.

పున్నాగవరాళిరాగము - ఆదితాళము.

ఏలదయరాదే రామయ్యనీ కేలదయరాదే
శ్రీలమేలంగై పాలుబడితిననిఁ కాలవిడంబము చాలుచాలునీక నేల.

బ్రహ్మగూర్చెఁగదే అహో పరబ్రహ్మకావఁగదే
బ్రహ్మజనక నవబ్రహ్మేంద్రాదులు బ్రహ్మానందము పాలైనారఁట   యేల.
పాపములచేత రామయ్యనే నోరకలేనుగదే
శ్రీభూప యేప్రాపులేక మీ ప్రాపేగోరితి గోపరూపయిఁక   నేల.
తలఁచగఁజాల నానందబాష్పజలములూరె గదే
నీలనీరదనిభకోమలరూప భద్రశైలవాస రామదాసునేలఁగ   నేల.

వ. స్వామీనన్నేలరక్షింపవు నేఁజేసిన నేరము లేమని వేఁడుచున్నారు.

సురటరాగము - అటతాళము.

స్వామిరక్షించవేమీ సీతారామ స్వామినన్ను రక్షించవేమీ
మోమైనఁజూపవేమి నేఁజేయు నేరమేమి   స్వామి.
మరువకనిన్నెనమ్మియుంటి నెంతైనఁగాని పరదైవములవేఁడనంటి
నీదివ్యనామస్మరణయెప్పుడుచేయుచుంటి సత్కృపనిహపరములిచ్చేవాఁడవనియుంటి
యెందునైనా మీసరివేల్పులేఁడని మఱిమఱిసాటుచుంటి   స్వామి.
జాతినాతిఁగఁజేసినావు అజామీళు నిర్హేతుగఁజేసినావు
ప్రహ్లాదుని ప్రఖ్యాతిగాను రక్షించినావు ద్రౌపతికి దయచేతఁ జీరలొసఁగినావు
నామీఁదయేమి హేతువోకాని దయసుంతైనరానియ్యవు   స్వామి.
లీలావిభూతిజన్మములు యెత్తుచుండేటిమేలు యీపాటినాకుఁజాలు
యెంతనిబలిమాలుకొందు ననునీపాలు సేయుటే పదివేలుభాగ్యములుదోషాలు
చూడకనన్ను నేలుకొనుటేమేలు సంతోషములు   స్వామి.
సకలలోకములు నీలోను లోకముల బాయక నీవుసంతోషములోను
ఉన్నాఁడవనుచుప్రకటించిశ్రుతులుపాడఁగాను కర్ణములామోదకరములోనె విన్నాను
యిట్టివాఁడవు ఇఁకనీవుబ్రోవకుంటె యెవరుబ్రోచేరునన్ను   స్వామి.
దాసమానసపద్మభృంగా సంతతచిద్విలాస పక్షిరాజతురంగా
శ్రీసీతామనోల్లాస యింద్రనీలశుభాంగా శ్రీభద్రాచలవాసా సత్కరుణాంతరంగా
యేవేళ రామదాసప్రసన్నకరుణాసాగర రామ   స్వామి.

గీ కమలనయనన్నుఁ గరుణించుమని వేఁడి, పెదవులెండి తృష్ణపీడనేయ
భటులు దెచ్చిరంత బత్తెములవణము,తండులములఁ జేర్చి తనకొసంగ.
*కనుఁగొనగోపన కడుదీనుండై కరుణాసాగర రామా
మనఁగలనే. యీయన్నముఁ. దిని యేమార్గము నాకిఁక రామా.

రామదాసచరిత్రము.

కేదారగౌళరాగము - చాపుతాళము.

ఏలాగు తాళుదు నెవ్వరికేఁదుదు నేమిసేయుదు రామా
మేలువాఁడవటంచు నిను నే చాలనమ్మితిగాని రాముఁడ
పాలుమాలక బ్రోవు భద్రశైల రాఘవ సర్వలోకేశ ఏలా.
ఎల్లప్పుడుయుప్పాటికి రామామృత మెలమి గ్రోలఁజాటికి యొప్పుదయ్యమోరికి తెప్పున
బిచ్చుకొమ్మనియియ్యవచ్చిరి యప్ప నే నెప్పుడిది గుడుతుర తెప్పునను యనుబ్రోవరారా.
తాపమాయెనుగదరా యెట్లోర్తురర తాపవిదూరరారా తాపసాంత హృదయవాసా
దండనేలర శ్రీనివాసా కోపముంచగఁదగదు వేగమె తాపమార్పుసుధాబ్ధిశయనా ఏలా.
భద్రాచలరామా శ్రీరామభద్రా నన్నేలుమా భద్రగజమేమిచ్చెనీకలభద్రుఁడేమియొసంగె
వారల భద్రముగఁ గరుణించినటు నాఛిద్రముల దునుమంగరాదే ఏలా.

వ. అని మఱియును.

బేగడరాగము - ఏకతాళము.

ఏలాగుతాళుదు నేమి సేతురరామా ఈజాలిచేతను తాళఁజాలనురామా ఏలా.
దీనజనులకెల్లదిక్కు నీవెరామా మనమున నిన్ను నేమఱనోరామా ఏలా.
పావనమూర్తియో పట్టాభిరామా కావవే యీవేళఁ గౌసల్యరామా ఏలా.
శరణనినీమఱుఁగుఁజేరితిరారామా శరణంటె కాచేటి బిరుదరఘురామా ఏలా.
ఎన్నరానిప్రేమ నొందుదాతురరామ ఆపన్నరక్షక నాపాలిటిశ్రీరామా ఏలా.
నీసొమ్ము నేననుటనిజమెయోరామా నాదోసములన్నియుఁ దొలఁగించవేరామా ఏలా.
జాలికైనఁజమటరంజిల్లురారామ ఆలీరునీమనసునొందదురామా ఏలా.
యమబాధలొందలేననిజంకితిరరామ యమదండనలేకయెడబాపుమిరామా ఏలా.
వాసిగరామకీర్తనఁజేసితిరామ రామదాసునిమీఁదదయయుంచుమీరామా ఏలా.

గీ. దశరథసుతుండె తనపాలిదైవమనుచుఁ, బచనమొనరింపఁ బాయసపక్వమైన ద్విజకులోత్తంసుఁడిదిరామదేవుమహిమ, యనుచుసంతృప్తిభుజియించియలరుచున్న.

క తానీష యొక్కనాఁడు జవానులఁ బిలిపించి ఖైదిఁగ ర్తన లడుగక మానవనాథా ద్రవ్యము, తా నియ్యఁదలంపఁడతని దండింపఁదగున్.

క. అనినవిని మీఁరలిది మొద, లనుమానముమానిఁ దెబ్బలంటించుఁడునా ధన మెటులరాదో చూ చెదఁజని కార్యము నెరవుఁడనినఁజారులు వేగన్.

ద్విపద.

రామదాసునిభటుల్ ప్రాభవంబునను, సీమలోఁజనములు చింతిలిచూడ
ముప్పిరిప్రాకృను మొనసి కట్టులకుఁ, దెప్పునఁదగిలించి లేజంబుదూల

పురములోనిజనంబు లరయఁ ద్రిప్పుచును, కరముగానిదురుక్త బంధురోక్తి
నంబులరొప్పుల సార్భాటములను, యంభోధి మొఱయు చందంబునఁ జేసి
రోరి పాతకుఁడ నీయుబ్బణంచెదము, వేఱుబుద్ధులుమాని వినుమాపలుకులు
గొబ్బునఁజెల్లించు గోల్కొండదస్తు, నిబ్బరంబున నుండ నీయబ్బసొమ్మె
చెల్లించకున్నఁ జెచ్చెరఁగొనిపోయి, విచ్చలవిడిగాను వేధింతుమనుచు
మండలేంద్రునిముఖ మంటపంబునకు, దండతాడితుఁజేయఁ దగురీతిఁదెచ్చి
కట్టిరి చేతులు కాష్ఠకంభమున, కొట్టిరి కొరడాల కోయనియార్వఁ
బట్టేమిగానక భాగవతుండు, అట్టె మొరలిడఁబూనె హరినిఁదలంచి.

యమునాకల్యాణిరాగము - ఏకతాళము.

అబ్బబ్బబ్బ దెబ్బలకుఁ దాళలేరా జబ్బుసేయక మాయబ్బ రారా — అబ్బ.
అబ్బబ్బ మేనుబ్బడంగెగొబ్బుగొబ్బునరా వేమినిబ్బరముగఁబ్రోతువనియుబ్బుచుంటిరా — అ.
దబ్బరగాదుర యొకడబ్బైన నే నెఱుఁగనాయబ్బతోడుగ నాకీదెబ్బ లేలరా — అ.
శరణాగతత్రాణబిరుదెందుఁజొచ్చెనా తెరువుఁజూడవిదేమి తెఱఁగొరా — అ.
కొఱకొఱలాడుచుఁ జిఱజిఱఁజూచుచుఁ గొఱడాలచేఁగొట్టు ఘోరమేమిరా — అ.
హరిహరియనినిన్ను మఱిమఱివేఁడిన నరమరలేలభద్రగిరిధామా — అ.

వ. అని యివ్విధంబున మొఱలిడి భక్తియుక్తుండై స్తుతిసేయుచున్నారు.

శంకరాభరణరాగము - రూపకతాళము.

నారాయణ నారాయణ జయగోపాలహరే — నా.
శ్రీకౌస్తుభమణిభూష శృంగారమృదుభాష — నా.
నందనందనకుమార నవనీతదధిచోర — నా.
కమనీయశుభగాత్ర కంజాతదళనేత్ర — నా
కరుణాపారవార వరుణాలయగంభీర — నా.
మంజుళకుంజభూషా మాయామానుషవేష — నా.
అజభవనుతకంసారీ యచ్యుతకృష్ణ మురారీ — నా.
మురళీగానవినోదా వ్యత్యస్తాద్భుతపాదా — నా.
యమునాతీరవిహారా దృఢకౌస్తుభమణిహారా — నా.
వరభద్రాచలవాసా పాలితశ్రీరామదాసా — నా.

* తాళఁజాలననితల్లడమందెడి దాసునిదేహముఁజూడక
కూళులుకొట్టిన క్రూరపుదెబ్బలగుఱుతులె లేకుండెన్.

శా. అంత న్దాసుఁడు హా మురారి యిట నేనార్తుండనై యేడ్వ గో
రం తైనా కృపయుంచఁజూడ వయయో హా పాపసంహర్త శ్రీ
కాంతా యీఘనపాపకర్మములచేఁ గారింపఁగాఁ జేయుదే
సంతాపంబు హరింపఁ జేసి నను నీసాన్నిధ్యముం జేర్పవే.

బిలహరిరాగము - రూపకతాళము.

రక్షించెడొకవని నమ్మితి నన్ను శిక్షింపఁదప్పేమి సేసితి
రక్షించనీకంటె రాజులెవరున్నారు దాక్షిణ్యమింతైనఁదలఁపునుంచవు ర.
శ్రీపాద నీరసమ్మియుంటిని నమ్మఁగాఁ పాడేబిరుదు నీదంటిని
చేపట్టివిడనాడఁ జెల్లదు యింకనీవు దాపుదండయునీవె దైవముసాక్షిగ ర.
ఎంతో వేఁడిన నేలపల్కవు నే నెంతద్రోహినో దయఁజూడవు
యెంతేసివారల నేలేటికర్తవు అంతకంతకు నాపై యరమరజూచేవు ర.
భద్రాద్రివాస మీబంటను ఇతరపాపములేదు నావెంటను
అద్రిజసన్నుత యమరాదివందిత భద్రేభవరద నా పాలిటిదైవమ. ర.

బిలహరిరాగము - ఏకతాళము.

రావోయిరామన్నా రావయ్యా ఈవోయిసాయుజ్య మింపొందఁగాను
ఓసదయాపరనీ సేవకైనే నాసించియున్నాఁడ నార్తరక్ష వేగ రావో.
దేవరవారిది పావనబిరుదే నావంటిదీనునిఁ గావదిక్కేదే రా.
క్రూరకర్మములు నేరక సేసితి వేఱెప్రాపకులు లేరు సుమ్ము రామ రా.
మదనాంధకారము మది దెలియనీయదు వదలదు సంసారవాంఛయేమి సేతు రా.
మదిలోనయముఁ డంటె మఱిబెదరుచున్నది అది వెరవకుమని యభయమిమ్ము రామ రా.
పున్నమచంద్రుని బోలునీనగుమోము కన్నులఁజూపర కరుణాసముద్ర రా.
ఎన్నాళ్లదుర్బుద్ధు లేమందురానన్ను గన్నతండ్రి వేగ మన్నించరారామ రా.
నీవుభద్రాచలనిలయుండవైయుండి కావవయ్యరామదాసవిలాసా రా.

గీ. ఇవ్విధంబున మొరలిడ నినకులుండు, వజ్రతర దేహునిగఁ జేసివాఁడుదీర్చె
నంత తానీష యొకనాఁడువింత లేమి, వరలెగోపన చెఱననంబంటుఁ నిరి.
* కొట్టిన దెబ్బలు గుఱుతులుఁగానము గురుమాంత్రికుఁడతఁడు
మట్టుబెట్టకను మనపైకంబేమాత్ర మొసఁగఁడతఁడు
అనవినియిది మొదలాదుర్మార్గుని హస్తములకుకిట్టి
పెనఁగొనవేసి వధించుఁడుమీరలు ధనమువచ్చుగట్టి.

క. అనినంత కింకరులు వే, చని గోపనఁ బట్టితెచ్చి [illegible]
మనవచ్చు కిట్టికోలలఁ, గొని యొత్తిరి తాళలేక కుందుచు నార్వన్.

వ. అప్పుడు రామదాసుగారు భద్రాద్రినిలయునింగూర్చి యిట్లని విల
పించుచున్నారు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

ఏమిరా రామా నావల్ల నేర మేమిరా రామా
యేమి రామ యీలాగుకష్టము నీమహిమో నాప్రారబ్ధమో ఏమి.
కుండలిశయన వేదండరక్షకా ఖండతేజ నాయండనుండవే ఏమి.
పంకజలోచన శంకరనుత నా సంకటమూర్చవె పొంకముతోడను ఏమి.
మందరధర నీసుందరపదములు యిందిరేశ కనుఁగొందుఁ జూపవే ఏమి.
దినమొకయేఁడుగ ఘనముగగడపెద తనయునిమీఁదను దయలేదయయో ఏమి.
సదయహృదయ నీమృదుపదములునా హృదయకమలమున వదలకనిల్పెద ఏమి.
రామరామ భద్రాచలసీతా రామదాసుని ప్రేమతోనేలవే ఏమి.

శా. ధీరాగ్రేసర నందనందన హరీ దేవౌఘచూడామణీ
ఘోరాఘౌఘహరా ముకుంద నృహరీ గోవింద శ్రీకృష్ణ సం
సారాంభోనిధికర్ణధార కమలాక్షా శౌరి దామోదరా
శ్రీరామాచ్యుత జానకీరమణ ని న్సేవింతు నిష్టాప్తికిన్.

ముఖారిరాగము - చాపుతాళము.

ఏటికిదయరాదురా నాపైని నీ కేటికిదయరాదురా ఓరామా
ఏటికిదయరాదురా దిక్కేటికర్మమొగాని మాటిమాటికి వేఁడ నేటికి నాపైనీ కేటికి.
కన్నతండ్రియంటేఁగా నాపాలిటి పెన్నిధానమంటేఁగా
కన్నడసేయకుమని వేఁడుకొంటేఁగా కరుణాజలధే హేదాశరథే ఏటికి.
కుయ్యోమొఱ్ఱో యంటినే నాపదుపాట్లయ్యయో గనుమంటినే
వెయ్యారువిధముల వినుతిఁజేసిననన్ని య్యెడగృపజూచియ్యన బ్రోచుట కేటికి
పతితుఁడనేనంటేఁగా పతితపావనబిరుదు నీదంటేఁగా
గతినీవేయనినే మతినమ్మియుంటి నిరతమునీనామకీర్తనము చేసిననాపై యేటికి.
హరిహరిపరాకా నీవిటురాక అరమరలెందాక
శరణన్నజనులను బిరబిరఁబ్రోచెడి బిరుదుగల్గినయట్టి దొరవనిపిలిచిన నేటికి.
దోసిలొగ్గితినీకు ఓరామరామ దోసమెన్నఁబోకు
ఆసించియుంటి భద్రాచల శ్రీరామ దాసుఁడనంటి నాగాసిమాన్పమంటి. ఏటికి.

వ. అని మఱియు నిట్లని విలపించుచున్నారు.

ఆహిరిరాగము - అటతాళము.

రామహో సీతారామహో రామహో నే శరణన్న
నామొరాలించి కావవు ప్రేమలేదుగదర నాదుష్కృతమదేమో తెలియదాయె. [పుట్టి
మ్రొక్కినిన్ను వేడగా నాదిక్కుచూడవేమి సేతుజక్కనయ్యనీ నాసంద్యమొక్కడివైరము
ఎట్టకేలకైననిన్నుఁబట్టినోటఁ బిలువగాను పెట్టుపోతలుఁడిగినను పట్టిమాటలాడఁగరాద.
నన్నుసంరక్షించుటకు నెన్నరానిబరువదేమి మన్ననచేసి నేఁడునాకన్నులకెదురై వసించు.
దినముదినమునీచుట్టుదీనుఁడై నేతిరుగఁగాను కనికరమింతైనలేకకఠినమీలాగాయెఁగదర.
సారసారెకునినువేఁడి భారకుఁడవనుచునమ్మి కోరి పిలిచి తేనునన్నుఁదేరిచూడవేమిసేతు.
చాలగానమ్మితిరఘుస్వామిభద్రశైలవాసయేలుకొనుమురామదాసునెప్పుడు నేమరకుండ.

చ. ఇటులఁదలంప నాచిరత లేమియు సేయఁగ లేనివయ్యె నా
పటుతరభక్తమానసుని పాండురసాంద్రతరేందుజూటుఁడే
బటువగుమంత్రరాజము నుపాసన చేసి తరించె నట్టి ది
క్తటపరిపూర్ణమంత్రమును దా భజియించిన జెంద వాపదల్.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

గోపాలరామ భద్రాచల కోదండరామ.
మాపాలఁగలిగితి వాపదఁదొలఁగెను పాపములన్ని పటాపంచలైపోయెగోపాల.
ఏదినీమహిమముందుగజలనిధిలో నీఁదినాఁడవు శంకలేదు నీకింతైనా గోపాల.
సాటిగలరె నీతో పాటివారెరితాఁబేటివై కొండక్రిందాటలాడినచిన్ని గోపాల.
ముందు హేమాక్షునిక్రిందుపరచినభూమిక్రిందదూరినగోవిందమురాంతకగోపా.
గానకానితనపుత్రుఁడనకపోరినకనకకశిపునిద్రుంచిచక్కఁగనేలినముద్దు గోపాల.
వడుగవై ధరణిమూఁడడుగులఁదొడిగినబడలికేమనవచ్చుబడుగుబ్రహ్మచారిగోపా.
పావనమూర్తిని పాటివారెవరయ్య రావణకుంభకర్ణాదులద్రుంచిన గోపాల.
రారానీచేతికుఠారముచేతను శూరులనెల్లను శోషింపఁజేసిన గోపాల.
నీమహిమఁగనుఁగొనలే మెన్నటికిసుత్రామవందితబలరామపరాక్రమ గోపాల.
ఉద్ధృతరూప ప్రసిద్ధప్రతాపా మోదితరూప శ్రీబౌద్ధస్వరూపా గోపాల.
రంగైన మేటితురంగము నెక్కి చలంగుదువౌ నీచెలువమేమనవచ్చు గోపాల.
మీసాటిగలరెవిలాసమున భద్రాద్రివాసుఁడవై రామదాసునేలినతండ్రిగోపాల.

వ. అని యిట్లని స్తుతిచేయుచున్నారు.

సీ. ఇవ్విధంబున బాధ లెడపక చేయింపఁ బరితాప మొందుచు భాగవతుఁడు
హా రామ హా రామ హా రామ కావవే పరమదయానిధే పాపహరణ
యని వేఁడ సీతనియార్తనాదం బాలకించి యాపదఁ బాప కేశవుండు
కావలివారలఁ గనుఁగొని తానీష గోపనకార్య మేకొలఁది యనిన

తే. ద్రవ్యమియ్యఁగఁ దలఁపునఁ దలఁచఁడెపుడు
రాముఁడేవ్వఁడో రక్షించ రాఁగలఁడఁట
పాపములఁ బాప నాతఁడె భారకుఁడఁట
యిటులఁ బల్కును బాధింప నేమియనఁడు.
* అనవిని యాజ్యాహుతిచే వెలిఁగెడియగ్నివలెనుమండి
పెనఁగొని వీఁపున గుండు పెట్టి పురవీథుల ద్రిప్పుకరండి.

వ. ఇవ్విధంబునఁ దానీష చారుల కాజ్ఞయొసఁగిన.

ద్వి ప ద.

రాజాజ్ఞఁ గైకొని రయమున భటులు, భూజనంబులువినఁ బురినిసాటించి
తడయక జైల్ఖాన తలుపులు దెఱచి, జడునికైవడి ధరాస్థలిఁబడియున్న
బాఢము నేకాంత భక్తాగ్రగణ్యు, జాడఁ దెలియఁగలేక చారు లాఘనుని
యిరుకుసంకిలల నేపరపాదములును, కరములుబంధించి కరుణారహితులు
గ్రక్కుననుక్కుగుం డొక్కటిఁదెచ్చి, స్రుక్కుణంగఁగ భూసురోత్తముశిఖను
బట్టినేలకువంచి పదుగురుయెత్తి, పెట్టినవీఁపున పెనుభారమైన
మోయఁజాలక యోన్న మోరామయనఁగ, కావలివారలు ఖడ్గములూని
తనయిరుప్రక్కలఁ దరుముచురాఁగ, ఘనభారమగుటచేఁ గాళ్లువడఁకాడ
భూతలాధిపునాజ్ఞఁ బోరిపోరిభటులు, నీతిఁదప్పిన యట్టికూఁతలతోడ
గోల్కొండవీథులఁగొని త్రిప్పుచుండ, నాల్కయెండఁగరమానాథునిమదినిఁ
దలపోసి తలపోసి తలయూఁచి యూఁచి, విలపించె నిట్లని విశ్వేశుఁగూర్చి.

సావేరిరాగము - చాపుతాళము.

వంచనసేయక నన్ను రక్షించుమి వారిజదళలోచనా
స్వామి పంచబాణునిఁగన్న పరమపురుష నాపాలిటి శ్రీరామా వం.
బహుజన్మములెత్తి బాధఁజెందఁగలేను పరమపురుష రామ
నిన్ను పాహి యనివేఁడు భక్తులపాలిటి పారిజాతమ రామ వం.

కొంచపునరులను కొసరి వేడఁగలేను కోరిక దయసేయవే
నాపై యించుకైన నెనరుంచవుగద నేనేమిసేయుదురా వం.
దీనుఁడ నేనని మీనామకీర్తన మూని సేసితి రామ
సన్మానవముంచఁదలఁచు నానేర మెంచకుమనుకులాబ్ధిసోమ వం
ఈతాపత్రయముల నిడుమలఁబడఁజాల నినకులేశ రామ
నాదాతవు భ్రాతవు దైవము నీవని దలఁచియుంటిరామ వం.
రామ భద్రాచల రామదాసునిఁ బ్రోవ రఘుకులాబ్ధిసోమ రామ
సారసనయన నాస్వామివి నీవని సన్నుతించెదరామ వం.

వ. ఓరామభద్రా యీభారము నేను మోయఁజాల నీవె మోయవల
సినదని తానకర్తయై యిట్లనుచున్నారు.

భైరవిరాగము - ఆదితాళము.

భారములన్నిటికిని నీవేయనుచు నిర్భయుఁడనై యున్నానులే
దారిఁదప్పక నీవు దరిఁజేర్చెదవని ధైర్యముదోఁచిందిలే శ్రీరామ
అతిదుష్కృతములు నేనెన్నో చేసితి అయితే మరేమాయలే
పతితపావనబిరుదువహించినావనిప్రఖ్యాతిఁగొన్నావులే శ్రీరామభా.
ఏరీతినైననే నినునమ్మినాను నన్నేలుకొనుట కీర్తిలే
నేరుపునేరము లెంచిచూచుటకు నే నెంతవాఁడనులే శ్రీరామ భా.
మును నినుజేరి కృతార్థులైనవారి ముచ్చట విన్నానులే
వినివిననట్లున్నావేమని పలుమారు విన్నవించనేరలే శ్రీరామ భా.
శరణన్నవారి రక్షణసేయు బిరుదు నిశ్చయమైయున్నాదిలే
మరిపెముగా నన్నిటికినేబట్టింప మునగకొమ్మగాదులే శ్రీరామ భా.
బహువిధములనిన్ను బ్రస్తుతించుమని బ్రహ్మవ్రాసినాఁడు లే
విహితజనములలో నెవ్వఁడోయని వేఱుచేయలేవులే శ్రీరామభా.
వాసిగ భద్రాచలేశుఁడవని చాల వర్ణింపుచున్నానులే
భాసురముగ రామదాసునేలునట్టిభాగము గన్నానులే శ్రీరామభా.

వ. ఇవ్విధంబున వీఁపున గుండువెట్టి కాళ్లుసేతులకు సంకెలలు వేసి
పురవీథులం ద్రిప్పుచుండ.

శా. వింతల్జూడఁగవచ్చి పౌరులు బలోద్వేగంబుతోడ న్భటుల్
రంతుల్సేయుచు రాజవీథులను రా రామావనీభర్త శ్రీ

కాంతుఁ డా స్వాంతములోనఁ గొల్చునతనిం గారించుటల్జూచి వా
రంతంతఁ డా విధిఁ దూర పల్కుచును దుఃఖాక్రాంతులై కందఱున్.
* కొన్ని దినంబులు జరిగినపిమ్మట కుపితహృదయుఁ డగుచు
గ్రన్నన తానిష బంటుల నడిగెను కార్యము లేమనుచు
రాంజీయని యొకసాహుకారు భద్రనగరంబునఁ గలఁడు
కొంజక ద్రవ్యము దెచ్చియిచ్చి నాకొదవఁ దీర్చఁగలఁడు.
అని మాతో గోపన్న సెప్పినన హార్కారులఁజూచి
గోని యిచటికి భూసురునిఁ దెమ్మనిన చని తెచ్చినఁజూచి
ద్రవ్య మెచ్చటను దాఁచితి విప్పుడు దండింతును చెమ్మనినా
అవ్యయాత్మునకు నర్పించితి ధన మైనది కాని మ్మనినా.
కొట్టినఁ దిట్టినఁ గోపగించినను కుయికయి యనఁడితఁడు
పట్టుక గొని చన్ని యెండకునిల్పుఁడు బండమీఁద నేఁడు.
గీ. చిత్తమనుచు భటులు చెచ్చెరఁ గొనిచని
బ్రహ్మకులునిఁ బట్టి బండమీఁద
నిలిపి త్రాళ్ళతోడ నెరికాళ్ళు సేతులు
నంటఁగట్ట డస్సి హరినిఁ దలఁచె.

ముఖారిరాగము - చాపుతాళము.

అయ్యయ్యోనీవంటి అన్యాయదైవము నెయ్యెడఁగాననయ్యా
యియ్యెడనేనుకుయ్యిడిననాలకించ వయ్యయ్యోయేమందునయ్యయ్యోరామయ్య అ.
ఎంతనివేఁడుదు నెంతనిపాడుదు నెంతనిదూఱుదు నేమిసేతురరామ
సుంతైనఁగాని నీయంతరంగమదేమొ వింతాయెఱుగదు యెంతోనమ్మినందుకు అ.
శరణన్నజనముల బిరబిరఁబ్రోచేటి బిరుదుగలిగినయట్టి దొరవనినేసీ
మరుఁగుజొచ్చినందు కరమరఁజేయుట పరువేకరుణింపఁ బరువేహరిహరి అ.
కామితమందార కలుషవిదూరా తామసమిఁకనేల తాళఁజాలనురా
నీమోముఁజూపుము స్వామిభద్రాచల రామదాసునిఁబ్రేమ రయమున నేలుము అ.

వ. అని మఱల నిట్లని స్తుతిచేయుచున్నారు.

మధ్యమావతిరాగము - అటతాళము.

రామానన్నుబ్రోచితేకారాదా ననుఁగన్నసీతా భామామణికైనఁజాలిలేదా
నామీఁదనీకుఁ బ్రేమలేకుండుటమర్యాదా రక్షించేభార మేమైన మీకున్నాదాలేదా
భద్రాచల ధామా సుంతైననెనరు తలఁపుననుంచుటకాదా రామా.

నీలోనజగములుండుఁగాక జగములలోన లీలతోనీవుందువుగాక యీజాలిచేత
నేలాగుతాళుదునెందాక నన్నుఁబ్రోవలేక యీలాగునుండేవిపరాకా రామా.
నానాటికెంతో సులభానీవను పెన్నిధానముదొరికెను మాకుశానా నటులైననిన్ను
మానానాకన్నులయానాపరదైవాలకు మ్రొక్కనాజరగకవచ్చినా నీవాఁడనుగాన రా.
ఈసమయమునరామదాస పోషకచిద్విలాసా భద్రాచలవాసా తెలిసికృపఁజేసి
రక్షించేదిప్రయాస ఆసురదర్పనిరాసా గాసిమాన్పశ్రీనివాసగావకుండుటిదిబాసా రా.

వ. అని మఱియును నేనోరఘువీరా యని పిలచినపుడు మాఱుపలుక రాదా స్వామీ యనుచున్నారు.

మధ్యమావతిరాగము - ఆదితాళము.

ఓరఘువీరాయనినేఁ బిలిచితె యోహోయనరాదా
సారెకు మఱివేసారి యన్యముచేరదు నామదియేరాధీరా ఓరఘు.
నీటజిక్కి కరి మాటికివేసరి నాటకధరనీపాటలఁ బాడఁగ
మేటిమకరితలమీటికాచుదయ యేటికినాపై నేఁటికిరాదో ఓరఘు.
మున్నుసభను నాపన్నతసేయఁగ మిమ్ముఁగృష్ణయనియెన్నఁగ ద్రౌపది
కెన్నొవలువలిచ్చిమన్ననఁ బ్రోచిన వెన్నుఁడ నామొరవిన్నదొలేదొ ఓరఘు.
బంటనైతిననియుంటె పరాకున నంటివిడెనిసెముక్కంటివినుత నా
జంటఁబాయకను వెంటరమ్మని వేఁడుకొంటి భద్రగిరిరామదాసపోషక ఓరఘు.

గీ ఇవ్విధంబున రాముని నేకచిత్త
వృత్తిఁ గొల్వఁగఁ భక్తునిబాధఁ బాపె
తన్మయంబున నాతఁడు తనువు మరచి
చిత్రరూపంబుకైవడిఁ జేష్ట లుడిగి.

శా. సర్వేశు స్వహృదయాబ్జమధ్యమున నిష్ఠ న్నిల్పి సంతృప్తహృ
ద్గర్వప్రాభవుఁడై యచంచలమతిన్ కల్యాణురాముం బరున్
నిర్వాణస్థితిఁ గాంచి సాక్షినిలువ న్నిర్జీవుఁడే యంచు నా
దుర్వారోగ్రులు గోపనా యన నహో దుఃఖార్తు రక్షింపుమా.

క. అని రాముఁ బేర్కొనిన నా
తనిదేహం బెండకాకఁ దగులకయుండెన్
గనుఁగొని పౌరాజనులా
ఘను నడిగిరి యిట్టులనుచుఁ గలుషరహితులై.

*ఎంతటిబాధలు పెట్టిన భయపడ వెవరైనా నీకొఱకుఁ
జింతఁదీర్పఁగాఁ గలిగినవారలఁ జెప్పవలయు మాకు.
అన విని యట్లనె రక్షించుటకై యనఘుఁడు రాముఁడు గలఁడు
అనయము కంటికి ఱెప్పకై వడిని మనలఁ గావఁ గలఁడు.

ఆనందభైరవిరాగము - రూపకతాళము.

రామునివారమూ మాకేమీవిచారము
స్వామి నీదే భారమూ దాశరథే జీవాధారమూ
తెలిసియుం తెలియనేరము మా దేవునిదే యుపకారము
తలఁచినశరీరము మదిఁ బల కాంకురశృారమూ రాము.
ఘోరాంధకారము సంసారమె నిస్సారము
శ్రీరాములయవతారము మదిఁ జింతించుటె సారమూ రాము.
యెంతో విస్తారము ఆ వింతల యొయ్యారము
ఎంతో శృంగారము మా సీతేశునియవతారము రాము.
ఇతరసేవఁ గోరము రఘుపతినే నమ్మినారము
అతిరాజసులఁ జేరము మా కతఁడే మందారము రాము.
ఆమహిమ విన్నారము భద్రాద్రినిఁ గనుఁగొన్నారము
రామదాసుల మైనారము మది రంజిల్లుచున్నారము రాము.

వ. ఇట్టివాని పెనుప్రాపు గలిగియుండుటవలన.

మోహనరాగము - చాపుతాళము.

సామాన్యులచెంతఁ జేరము రామ నామమంత్రమె మాకు నీమము
సామగానలోలుసన్నుతించిన మాకేమి కొదవ సీతారాములె యున్నారు సా.
మూలకారణునిలీలఁ దెలియలేని మూఢులైనవారి నొల్లము
ఓలలాడుచు రామనామామృతము జిహ్వఁగీలుకొలుపనివారి నొల్లము
వాలాయముగను వారిజాక్షునికథలమే లెఱుఁగనిదారి నొల్లము
యేలనితరమైనపాలుమాలినజోలి రామమూర్తిపాదపద్మములె చాలు సా.
ధర్మశూన్యులైనదారుణకర్ములదరికిఁ జేర మే మొల్లము
కర్మాదులచేతఁ గట్టుపడినపాపకర్ములైనవారి నొల్లము
నిర్మలుఁడైనట్టి నిగమగోచరు నాత్మ నిలుపలేనివారి నొల్లము
మర్మమెఱిఁగినట్టి మదనజనకుఁడైన ధర్మమూర్తిరామ తారకమే చాలు సా.
తామసంబుచేతఁ దామెపెద్దలమని తత్త్వమెఱుఁగనివారి నొల్లము
కామాదులచేత గర్వమొందియున్న కలుషులైనవారి నొల్లము

నియమకర్మాదివినిష్ఠలేనిపరమ నీచులైనవారి నొల్లము
రామదాసునేలు రఘుకులాగ్రజునిఁ బ్రేమతో భద్రాద్రిధామునిఁ గొలువని   సా.

వ. ఇట్టిదుర్జనులపొత్తు వదలి సద్వృత్తులు గలభక్తులతోఁ జేరియుం దుము గావున.

నాదనామక్రియరాగము - చాపుతాళము.

రామునివారమైనాము యితరాదుల గణనసేయము
ఆమహామహుఁడు సహాయమై విభవముగామమ్ముఁ జేపట్టిగారవించినఁజాలు   రా.
యమకింకరుల జంకించేము పూని యమునైన ధిక్కరించెదము
అమరేంద్రవిభవము అదియెంతమాత్రము కమలజునైన లక్ష్యము సేయకున్నాము   రా.
గ్రహగతులకు వెఱవఁబోము మాకుఁ గలిగుండుదైవానుగ్రహము
ఇహాపరాదులకు మాకిక నెవ్వరడ్డాము మహిమరామబ్రహ్మమంత్ర మెపూనియున్నాము.
త్రిభువన దేవదేవుఁడు రామతీర్థాల దైవరాయుఁడు
శుభదాయియై చాల శుభములుదయచేసి విభవముగాఁ బ్రోచి ప్రభుఁడై రక్షించెడి   రా.

వ. ఇట్లు చెప్పిన గోపన్నగారిం జూచి భటులు వీరలందఱు కానివా రలుగాన నీకైనవాఁడైన యీరాముండు నీకేవిధంబున రక్షకుండయ్యె బంధుత్వం బేమైనగలదా యనిన భక్తాగ్రేసరుఁ డిట్లనుచున్నాఁడు.

ధన్యాసిరాగము - ఆదితాళము.

కోదండరాములు మమ్ము గన్నవారు ధరలో నాదరించి పెంచివిడనాడలేరు   కో.
మోదముతోఁగూడుక తమ్మునిజోడు ఖలులు బాధించువేళలో నాకుభక్తితోడు   కో.
సీతారామానామమే మాజిహ్వయందు యమునిదూతలబారదోలేటిదొడ్డమందు   కో.
పట్టాభిరాములఁజెయ్యిపట్టినాము మేము గట్టిగయమునికి నామమువెట్టినాము   కో.
ప్రేమతో భద్రగిరీశరావదేమి రామ దాసునిరక్షింపవేగరామస్వామి   కో.

వ. ఇవ్విధంబున రామునకును తనకునుగల బంధుత్వం బెఱుకపఱచి రామదాసుగారు మరల భటులఁజూచి యిట్లనుచున్నారు.

గీ. తాను బ్రదికినదినములఁ దథ్యముగను, రామచంద్రుని సర్వశరణ్యుఁ గొలిచి
పూర్వకర్మంబు లెల్లను బుచ్చివైచి, ధీరుఁడై భక్తిసలిపినదినమె దినము.

వ. అని యిట్లనుచున్నారు.

శ్లో. యద్దినం హరిసల్లాపకథాపీయూషవర్జితమ్,
తద్దినం దుర్దినం మన్యే మేఘచ్ఛన్నం న దుర్దినమ్.

వ. అనెడు నీశ్లోకముయొక్క ఫలీభూతార్థ మేమనిన, హరిని గీర్త
నము సేయుదినమే సుదిన మగుటవలన.

కాఫిరాగము - చాపుతాళము.

దినమే సుదినమూ రాముని గొల్చు దినమే సుదినము
ఘనమైనభక్తిచే బెనగొని యేవేళ మనమున శ్రీరాముని జింతించిన దిన.
రంగగునట్టి మృదంగ తాళములు చెలంగ దంబుర శ్రుతి సంగతి బొగడు దిన.
భక్తులతో ననురక్తినిగూడుక భక్తిమీఱగను భక్తవత్సలుని బొగడు దిన.
రారా నన్నుగైకోరా సెరనమ్మినారా నిను విడలేరా యనివేడు దిన.
దీనశరణ్యా మహానుభావ యో గానలోలనన్ను గరుణించుమని కొల్చు దిన.
వాసిగ శ్రీహరిదాసులగూడుక వేసుకగంతులు వాసుదేవుని బాడు దిన.
కరము వెలుంగుబంగరుపుష్పములచేత ధర భద్రగిరిరామదాసుడుపూజించు దిన.

ఉ. కావున సార్వకాల మవికారు భజించిన గామితార్థముల్
జేవదలిర్ప గా నొసగి చెచ్చెర బాపు మహాదవాళి నా
భావము గాంచి మీరలు కృపాకరు రాముని రామరామ శ్రీ
భావితరక్ష మా మనుచు బట్టుగ గొల్వ దలంపుడూన రే.

వ. ఏలననియెద రేలనేలె గోపాలబాలుం డాలస్త్రీల గిరినేల గేల
నెత్తి యాలోచనలేల బాలబుద్ధిచాలుం జాలు జాలమేల మేలుగలుగు
గానలోలయని ఫలంబులం దలంపులంగొనక యిటుల దలంపుడు.

* ఉ. తప్పు లెఱుంగలేక దురితంబులు సేసితినంటి నీవు మా
యప్పవు గావుమంటి నిక నన్యులకున్నుదు రంటనంటి నీ
కొప్పిదమైన దాసజను లొప్పిన బంటుకు బంటనంటి నా
తప్పుల కెల్ల నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ.

బిలహరిరాగము - ఏకతాళము.

రామునికొన్నమ్మితినిప్పుడు రవ్వపాలుసేయక రక్షించుమికనూ
సామగానలోలా మీసముఖమందుమిమ్మే సన్నుతిసేయలేనుగా
సాకేతవాసా కామజనక నాకన్నులనిండార ప్రేమమీఱ నీ మోముజూపరా రా.
అపరాధము లెన్నేని యలవిగాక చేసితిని కోపగించవద్దూ కోదండరామా
కాపానుగ్రహశక్తిమీపద్ద నపారమైయున్నది అయోధ్యవాసా
పాపాత్మునినన్ను కాపాడుమిరామ చేపట్టుమి మీచెంతజేరితిని రా.

---

* దాశరథీశతకమున దీనియర్థము గలదు.

పరసతులందు బుద్ధి పట్టుగానియ్యక నీ పరసజ్ఞానమె తెల్పుమీ సంగీతలోలా
సరసిజనుతనీ సమాను లెవ్వరు నరసిచూచినలేదుగా అయోధ్యవాసా
అరమరసేయక పరమహర్షమున కరివరుఁగాచిన కనకాంబరధర రా.
నీదయను దప్పలేదునా హృదయమందే తారకము వెదచల్లవలెఁగాక వేదాంతవేద్య
ముదముతో శ్రీభద్రాద్రిసదయ రామదాసుఁడను పదలకనన్నేలుమీ వారిధిశయనా
పడపడవణఁకుచు ముదిమి హెచ్చునా మదినిల్పుము నీమృదుపదములయందు రా.

గీ. జిహ్వగలఫలంబు శ్రీకృష్ణుఁ బొగడుండు, తనువుగలఫలం బతనికిఁగొలుండు
శిరముగలఫలంబు సిరివరునకుమ్రొక్కుఁ, డాత్మగలఫలంబు హరిఁదలఁపుఁడు.

వ. ఎట్లనిన.

కాఫిరాగము - ఆదితాళము.

ఏమయ్యా రామ యేమయ్యా
యేమయ్యాభద్రగిరీశపాలకా స్వామి మాకుసుప్రసన్నులేకాక
యీ మొఱఁబెట్టేది యిఁకనుయెందాక యేమిదయఁజూచిన నిప్పడెకాక యే.
కరిమొరవిని జీవగణములు రారా పరతంత్రులై సిగ్గుపడి మళ్ళిపోరా
అరసిచూచినమీరు సాధ్యులుగారా యిరవొందమముఁబ్రోవ నితరులున్నారా యే.
గత్యంతరము మీరెకాకలనైనా ప్రత్యక్షముగాకున్న బలిమిఁజేసైనా
నిత్యము మీకీర్తనము మరచేనా అత్యంతభయభక్తులమరకున్నానా యే.
ఇతరచింతమదినెఱుఁగను నేను హితవు ప్రసాదించేవని నమ్మినాను
మతిఁజక్కఁజేయుమేమరువాఁడఁగాను పతినీవేయని దృఢవ్రతుఁడనైనాను యే.
దూరితినని నాతోనలుకా గారవించితేనే బంగారుపలుకా
ఈరీతియమృతము లింతింతఁజిలుకా రా రామయ్య ముందర ముద్దుగులుకా యే.
నన్నాదరించేది న్యాయముగాదా నిన్నునమ్మియుంట నీమదిలేదా
మన్నింప నీయభిమానమే కాదా కన్నతండ్రి బిడ్డలఁ గడతేర్చరాదా యే.
వద్దువద్దనఁగానే వచ్చెనేముదిమి వర్ధి దురితములవలసిపోగదిమి
తద్దయుందయఁదాపత్రయములఁజిదిమి దిద్దుమీ చిత్తవృత్తికి రాకున్నసుమీ యే.
మామీఁదనుంచిన మముఁదాఁకుఫలము మా మొరాలకించ మీకదిఘనము
యీ మేనమిముఁగన్న నీ డేరుఫలము మోముఁజూపిన నాయమునిగెల్వఁగలము యే.
శ్రోత్రలేమైన యెక్కువలా డేనా భక్తిలేనిచోటబలిమిఁజేసేనా
మత్తుఁడనై మిమ్ముమరచియున్నానా సత్తుపగదాఁచి వంచనజేసేనా యే.
ఘనుపరచి మీపాదభక్తినిమ్మీఁదను యాదియుంచిమీదయతోఁజూడుమీ
కనుఁగొనవలెఁ బ్రత్యక్షముగానేమీ చనువీయవయ్యా విజయరామస్వామీ యే.
కరణత్రయమునందు గతినీవెకావా పరగనీపట్లను భక్తులఁబ్రోవా
గుఱుతుమీఱఁగ భద్రగిరి నుండుదేవా స్థిరరామదాసపోషకుఁ డనఁదగవా యే.

వ. రక్షకుండుగాఁ డనుశంకచే నుపేక్షింపక మోక్షాసక్తి నాలక్ష్మీపతి యక్షీణవిభవంబుల వేక్షం ద్రౌపదీమానరక్షా పాండవపక్షా యార్తజనసంరక్షా యని మొరలిడుండు. పక్షముంచు పక్షివాహనుండు.

గీ. తన్ను నెంగిలిడిన దన పేరువినకున్న, దొంగిలింప రోలితోడఁ గట్టఁ
ప్రేమ మెచ్చుశౌరివినుతిఁ జేసినశర, ణన్నఁ గాచుటేమి యద్భుతంబు.

వ. అని తనకావలిజనంబు లనువున మననంబుఁ జేయ రామనామంబును దన్మాహాత్మ్యంబును నుడువుచు నానందనృత్యంబు సలుపుచు మైమఱచి చిత్తంబు రామునందుఁ గీలించి యానందజలంబు నేత్రంబులం జిప్పిల తెప్పలనొప్పుగా నప్పళించుచు నుప్పతిల్లిన భక్తిరసంబున నిట్లని స్తుతియించె.

సారంగరాగము - చాపుతాళము.

రామయి దేమిర రాజసమా రఘు రామపరాకుగారాదుసుమా
నీమదికఱఁగించ నేనెంతవాఁడను నామొరాలకించి నీమహిమఁజూపవు రామ.
వేఁడిన వేయిమార్ల కేమనవు మమ్ము వేఁచేవుమామీఁదిజోలెన్నవు
నాఁడైతే విభీషణాదులేమిచ్చిరో నేఁడు నాదుమొర నీకు వినలేదో రామ.
కన్నదికానుపుకాదనకు ఆపన్నులఁ బ్రోచుటలేదనకు
యెన్నెన్నిజన్మాదులెత్తఁబాలుపడునో నన్ను రక్షించకయున్నదినీకబ్బు రామ.
ఓరామఅందుల కపరాధమా చేసినందుకు నాపై యనాదరమా
కూరిమితో నీదుగురిజూచెదనంటె చేరిదగ్గఱ దయజేసితీయరవరు రామ.
స్వామిభద్రాచలవాసుఁడవు మిమ్ముఁగామించితే కోర్కెలీఁజూడవు
రామతారకమంత్ర రామభజనసేతు రామదాసుఁడనని రక్షించువేగమె రామ.

వ. ఇట్లు స్తుతిచేయుచు.

గీ. తన్మయతనొందెఱుంగక తన్నుమఱచి, మరలఁ జెలిపొందిభటులతో మందలించెఁ
గ్రోలి చవిఁజూడరయ్య సద్గుణసమృద్ధి, నమరి చవిగల్గురామనామామృతంబు.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

ఓరామ నీనామమేమిరుచిరా రామ శ్రీరామ నీనామమేమిరుచిరా
మధురసములకంటె దధిఘృతములకంటె మధురసమగు నామమేమిరుచిరా ఓ.
ద్రాక్షఫలముకన్న నిక్షురసముకన్న పక్షివాహన నీనామమేమిరుచిరా ఓ.
అంజనీతనయుఁ హృత్కంజతలమునందు రంజిల్లు నీనామమేమిరుచిరా ఓ.
సదాశివుఁడు మదిసదాభజించెడి సదానందనామ మేమిరుచిరా ఓ.

సారములేని సంసారమునకు సంతారకమగు నామమేమిరుచిరా ఓ.
శరణన్నజనముల సరగునరక్షించే బిరుదుగల్గిన నామమేమిరుచిరా ఓ.
తుంబురునారదులు డంబుమీఱంగ గానంబుఁజేసెడి నామమేమిరుచిరా ఓ.
రామా భద్రాచలధామా రామదాసునిఁబ్రేమ నేలిననామమేమిర్చుచిరా ఓ.

గీ. అనుచు సంసారతారకంబైనరామ, నామమాహాత్మ్యమెఱిఁగింపనమ్రులగుచు
భక్తుఁడనియెంచవారిలోపాపయుతులు, గొందఱామోడ మొందకకుటిలులగుచు.
*రాజద్రోహముఁ జేసినవారల రాముఁడెట్లు బ్రోచు
యోచనలేక నీమాటలనమ్ముట యుక్తము కాదనుచు.
అనివేగంబున నాస్థానంబున కరుగుదెంచి యిట్లనిరి
మనవివినుఁడు గోపన్న ద్రవ్యమును మనకు నివ్వఁడనిరి.
విసుకుఁజెంది తానీష కోపమున వీరభటుల కిట్లనియెఁ
వెసకత్తుల కెరచేయుఁడు బాపనిఁ జాలుచాలు పదమనియెన్.

ద్వి ప ద.

ఆజ్ఞగైకొనివార లాగ్రహంబునను, ప్రాజ్ఞతలేకయ బ్రాహ్మణోత్తముని
కఠినాత్ములగుచు ముష్టాలొప్పఁగట్టి, శఠగోపునిర్మలు శాంతు శ్రీరామ
దాసునిఁగొలఁజేయుస్థలమునకపుడు, గాసిబెట్టుచుఁజుట్టు గగ్గోలుగాఁగ
విచ్చుకత్తులుపట్టి వెసఁగొనిపోవ, పచ్చితురకలనడుమ బ్రహ్మకులుండు
మర్కటంబులచేత మడియంగఁజిక్కు, కరోటకులవలె కడువడిఁజిక్కి
దిక్కుగానక పలుదీనతతోడఁ, గ్రుక్కిళ్లు మ్రింగుచుఁ గుందుచువెతల
చక్కనినాసామి సామజవరద, మక్కువఁజూడరా మన్మథజనక
శృంగారమానీకు సీతాకళత్ర, బంగారుతండ్రి పాపాత్ముఁడగాన
నీపాట్లుగలిగె నీవేమిసేయుదువు, కాపాడుభారము కాకుత్స్థతిలక
నీయందుఁగలదని నెఱనమ్మినాఁడ, నాయంద మీచంద మాయెనోయయ్య
పంకజనాభ నాపాలిసర్వేశ, యింకనెన్నఁడు బ్రోవ నెంచితో యెఱుఁగ.

బిలహరిరాగము - చాపుతాళము.

రావయ్య భద్రాచలరామా శ్రీరామ రమణీయ జగదభిరామ లలామ.
కేవలముగభక్తిశ్రీవిలసిల్లఁగ భావముదెలిసినదేవుఁడవైతె రా.
ప్రొద్దుప్రొద్దున నిన్నుఁబొగడుచునెల్లపుడు పద్దుమీరగాను భజనఁజేసేను
గద్దరితనమునఁ బ్రొద్దులఁపుచ్చుచు ముద్దులుకులుగుచు మునుపటివలెనిటు రా.
నాకన్నతండ్రీ నామదిలోనా నీకన్ననితరుల నేగొలిచేనా
శ్రీకరదివ్యప్రభాకరకులర త్నాకరపూర్ణ సుధాకరతేజ రా.

అంజలిసేయునినరమరలేని అడియెని నీవు కటాక్షముఁబూని
ముజ్జగములకును ముదమిడుపదముల గజ్జలుగదలఁగ ఘల్లుఘల్లుమన రా.
దోసములెంచని దొరవనినీకు దోసిలియొగ్గితి దొలుతపరాకు
దాసరితప్పులు దండముతోఁ దీఱ మీసముగలిగినరోసరివైతే రా.

కాంభోజిరాగము - ఆదితాళము.

ఇక్ష్వాకుకులచంద్ర యిట్టులుండుట మేర రామచంద్రా
నన్ను రక్షింపఁజూడవు రాజీవదళనేత్ర రామచంద్రా.
గోవిందుఁ డనినీకు గోపురమెత్తితి రామచంద్రా
మదిని భావింప గోపురము పదివేలవరహాలు రామచంద్రా.
ప్రాకారములుమూఁడు పటిమతోఁగట్టితి రామచంద్రా
ఆ ప్రాకారమొకటికిఁ బదివేలవరహాలు రామచంద్రా.
గరుడధ్వజుఁడవని గరుడస్తంభముఁ జేయ రామచంద్రా
నాకుఁ బరువడి పదివేలవరహాలు సెలవాయె రామచంద్రా.
మామనోహరనీకు మకుటముఁజేయింప రామచంద్రా
రామ స్వామీ పదివేలవరహాలు పట్టెను రామచంద్రా.
పాలింతువనినీకు పాలకిఁజేయింప రామచంద్రా
నాకు ఫలమేమి పదివేలవరహాలు సెలవాయె రామచంద్రా.
ఆభరణములనెల్ల నానాఁడె చేసితి రామచంద్రా
రామ ఆభరణ మొకటికి నార్వేలవరహాలు రామచంద్రా.
రథముఁ జేయించితి రాజరాజకుల రామచంద్రా
ఆ రథముగుంజుకపోయెఁ బదివేలవరహాలు రామచంద్రా.
సీతాదేవికి శృంగారగాత్రికి రామచంద్రా
లోకమాతకుఁ జేయిస్తి మకుటాంగదాదులు రామచంద్రా.
నీతమ్ములకునగలు నీతోఁబాటుగఁజేస్తి రామచంద్రా
యిం దేతప్పునకుఁగాను యీశిక్షఁజేయుట రామచంద్రా.
వాహనముల దగు వైఖరిఁ జేసితి రామచంద్రా.
జగన్మోహనదాసుని మోహమైనఁజూడవు రామచంద్రా.
దశరథుఁడదయుఁడై తరిమె రాజ్యము వెడల రామచంద్రా.
నీదెసఁజూడక మిథిలేశుఁ డూరకుండె రామచంద్రా.

ఇంతసౌమ్ముదిని యటులూరకున్నావు రామచంద్రా
హా యెంతవింతాయెను యెవరబ్బసొమ్మురా రామచంద్రా.
సర్వలోకశరణ్యా సర్వపూజిత శ్రీరామచంద్రా
నా దుర్వారదుఃఖము తుదముట్టదాయెను రామచంద్రా.
కుటిలాత్ముఁడై నీవు కులుకుచుఁదిరిగేవు రామచంద్రా
హా కటకటా యీపాపకర్ముని గతియేమి రామచంద్రా.
తిట్టితినని రామ పట్టుఁబట్టఁబోకు రామచంద్రా
నన్నుఁ గొట్టించితిరిగాన కోరిప్రార్థించెద రామచంద్రా.
తురకపైకము దెచ్చి త్వరలోఁజెల్లించవె రామచంద్రా
ఓ పరమాత్మ యీయప్పు భారమే మోనీకు రామచంద్రా.
స్వామిభద్రశైల రామసద్గుణధామ రామచంద్రా
శ్రీ రామదాసునిఁ బ్రోవ రావయ్య వేగమె రామచంద్రా ఇక్ష్వాకు.

వ. మఱియు నేమని మొరఁబెట్టుచున్నారు.

యదుకులకాంభోజిరాగము - ఆదితాళము.

పాహిమాం శ్రీరామాయంటె పలుకవైతివి నీస్నేహమెట్టిదనిసెప్పు
వోహోహోహోహోహోహో పాహి.

ఇబ్బందినొంది యాకరి బొబ్బబెట్టినంతలోనె గొబ్బునగాచితివఁట
జబ్బుసేయక నిబ్బరముగానేనెంతో కబ్బమిచ్చి వేఁడుకొన్న
తబ్బిబ్బుఁజేసేవురామా అబ్బబ్బబ్బబ్బబ్బబ్బా పాహి.
సన్నుతించేవారికెల్లా మున్నుదయతోఁ బ్రోచితివని
పన్నగశాయి నేవిని విన్నవించితి విన్నపమువినకయెంతో
కన్నడఁజేసేవురామ యెన్నటికినమ్మరాదు రన్నన్నన్నన్నన్నన్నా పాహి.
చయ్యనభద్రాద్రినిలయ స్వామివనినమ్మినేను
వేయాఱువిధముల వినుతిసేయసాగితి
యియ్యెడను రామదాసుని కుయ్యాలించి ప్రోవకున్న
నీయొయ్యారమేమనవచ్చు నయ్యయ్యయ్యయ్యయ్యయ్యా పాహి.

రాగము - యదుకులకాంభోజి - ఏకతాళము.

ఎన్నఁడు రక్షింతువనియున్నావోరామా
యెన్నతరముగాని యాపన్నుఁడనై యున్నన ఎన్న.
తరముగాని యటువంటి దైన్యసాగరములోన

వెలుపుమాలినే నందం దేలిరిగిలి నీలాగే
పరిగానక వేసారి తారినీ వేగలియని దురితభవన
నిన్ను గురివేసుకొనియున్న న నన్ను.
జ్ఞానముచాలక నేసజ్ఞాన పరవశుఁడనై
పూని నాకర్మముల ననుభవించినాఁడా
దీనుఁడని నీదయయుంచి దిక్కయ్యెవానీవున నన్ను.
కొద్దివారికెల్లఁ జేరికొలువ నాకేలచనువు
కద్దుర రామదాసాయని గారవించి నాపద్దు
నీడేర్చుటందుకు చేపట్టి రక్షించవలెగాక
ముద్దుగాభద్రాద్రీశుఁడవనియే ప్రొద్దుఁ బొగడుచున్నన నన్ను.

వ. ఇవ్విధంబున దాసుండు మొరలిడిన నుపకరింపక నామొరకులు కొలఁజేయుస్థలంబునకుం గొనిచని యచ్చట గూర్చుండం బెట్టి పట్టాకత్తులం దూసి ఝళిపించుసమయంబున రామదాసు నిశ్చలచిత్తుండై రామునిం బేర్కొనె నెట్లనిన.

కాఫిరాగము - ఆదితాళము.

చరణము లేనమ్మితి నీదివ్యచరణము లేనమ్మితి
వారధిఁగట్టిన వరభద్రాచల వరదా వరదా వరదా నీదివ్య చరణము.
ఆదిశేష నన్నరమర సేయకు మయ్యా అయ్యా అయ్యా నీదివ్య చరణము.
వనమున రాతిని వనితఁగ జేసిన చరణము చరణము చరణము నీదివ్య చరణము.
పాదారవిందమె యాధారమని నేను పడితీ పడితీ పడితీ నీదివ్య చరణము.
వెయ్యాఱువిధముల కుయ్యాలించి రావయ్యా అయ్యా అయ్యా నీదివ్య చరణము.
బాగుగ నన్నేలు భద్రాచలరామ దాసుఁడ దాసుఁడ దాసుఁడ నీదివ్య చరణము.

సౌరాష్ట్రరాగము - ఆదితాళము.

రామ నిన్నే నమ్మినానయ్య నన్ను రక్షింప సమయమిదేనయ్య
అక్షీణకరుణాకటాక్షముచే నాదుపక్షమైయుండుము పేక్ష సేయకుమయ్య రామ.
శరణన్న మోమెత్తి చూడవు కాపాడె బిరుదుకలవాఁడవు
కరిరాజుబాధచే మొరలిడ నాలించి వెఱవకుమని దానిఁ గరుణించినస్వామి రామ.
ఆపన్నుఁడ నేనంటేఁ గామాకు బ్రాపు మీకన్న లేరంటేఁగా
పాపాత్ములు చేరి పైపుట్టములొలువ ద్రౌపదియాపదఁ బాపినట్టిస్వామి రామ.
ఘాతకముమిము నుతియింపుచు నున్న సుతునిఁజూచి కోపింపుచు
దితినందనుఁడు తనసుతునిఁ జంపఁజూడ నలి వేగమున వాని నాదరించినస్వామి రామ.
మీ సేవమాకీవేళను వలయుఁజేసితె మాకంతెచాలును

. వాసిగభద్రగిరీశుఁడవై రామదాసుని నేలినట్టిదశరథనందన రామని న్నేనమ్మి.

గీ. రామచంద్రుని మది నిల్పి రామకీర్తనంబుఁ జేయుచునుండ గోపంబులోఁడ
భటులు విసరుచు కత్తులు భాగవతునిఁ, దీర నీవింతలెల్ల నీదినమె యనుచు.

వ. ఇట్లు కత్తులవిసరినప్పుడు భద్రాద్రినిలయుని హృత్పద్మంబున నిలిపి యిట్లనుచున్నారు.

ధన్యాసిరాగము - ఆదితాళము.

ఎంతయెంతకుమందలింతువే నయ్యయ్యో పంతగించేవుస్వామి పట్టాభిరామ.
వింతవాఁడగాను విడనాడకుమినన్ను
భ్రాంతిఁదీరమదిశాంతిఁజెంది విశ్రాంతినొందకను చింతఁదీర దిఁక యెంత.
ఏలుకొన్నవాఁడవూ మమ్మేలదయఁజూడవు తాళిరక్షింతునని దండమాటాడవు
యీలాగునున్నందుకు యేలాగుతాళుకొందు
పాలముంచుమఱి నీళ్లముంచు మాపాలిరామ భూపాలతిలక యిఁక యెంత.
నిన్నేనమ్మినారము నీవారమైనారము సన్నుతించ నేరము
స్వామినీ దేభారము ఆమాటకేమిగాని ఆమీఁద నెయిత్తుఁగాని
యేమరించి యముఁడేమిచేసునో జాముజామునకు మోముఁజూపుమిఁక యెంత.
పావనాద్రినాయకా భక్తిఫలదాయకా
దేవాదిదేవదివ్య భవ్యసత్యనాయకా రావేమహానుభావ రామదాసునిఁ బ్రోవ
వేవురించితిని గావరించితి సంతరించమని తీవరించితిని యెంత.

వ. అని మఱి న్నేమనుచున్నారు.

ముఖారిరాగము - ఆదితాళము.

రామరామ నీవేగతి సంరక్షణంబునేయ
యేమనందు హాదైవమ నీమనసింకఁ దరుగదాయె.
పుడమిలోన నావంటిదురాత్ముఁడు పుట్టఁడింకనంటి
విడువఁబోకుమయ్యా యని మున్నే విన్నవించుకొంటి.
ఎన్నివిధంబుల బిలిచినఁ బలుకవు యే మదృష్టమందు
నెన్నరాని వైవస్వతవేదన కెట్లు తాళుకొందు.
న్యాయమటయ్యా మ్రొక్కఁగ నామొర లాలకించిరావు
శ్రీయుతముగ నినునమ్మిన దాసులకోర్కెలొసఁగినావు.

స్వామి నేను నీవాఁడను సారెయెడఁ జలము సేయకయ్యా
ప్రేమఁదీర నినుకనుఁగొని యాడెద మోముఁ జూపవయ్యా.
నేమమొప్ప భద్రాచలమందిర నిన్ను నమ్మలేదా
ప్రేమఁజూచి నీబంటుగ శ్రీరామదాసు నేలరాదా. రామ.

వ. ఇవ్విధమ్మున రామ్ముని హృత్కమల కర్ణికాంతర్వర్తిగా ధ్యానింపుచుండ నాభక్తాగ్రగణ్యుని దేహంబు

గీ. వాలు సమ్మెట్లఁ గొట్టిన వజ్రమనఁగ, కాకలను వన్నె కెక్కిన కనకమనఁగ
రాహువితతికిఁ జెరలని రాజనంగ, తన్నుఁ జేయించు బాధలఁ దలఁకఁడయ్యె.

వ. అప్పుడు రామదాసుగారిది రామానుగ్రహంబని రాముని తారకనాముని భండనభీముని సద్గుణధాముని నెమ్మనంబున నిల్పి స్తుతిఁ జేయుచున్నారు.

జంఝూటిరాగము - ఏకతాళము.

రామసీతారామ రఘురామ జయరామా
రామ నామనవినివిని యేమంటివి రామా రామ.
అపరాధిని సెపమెన్నక కృపఁజూడుము రామా
జపతపములుచేసీగతి నుపమెఱుఁగనురామా రామ.
పాపాత్ముఁడ బహుబాధల పాలైతినిరామ
యేపారఁగఁ బెనుభూతము దాఁపాయెను రామా రామ.
కావరమునఁ బరస్త్రీలను కనుఁగొంటినిరామ
యేవిధమున దుష్కర్మము లెడఁబాపెదొరామా రామ.
ఇలసౌఖ్యం బధికంబని యెంచితిరా రామా
కలకాలం బొకరీతిని గడుపవుగదరామా రామ.
అనుదినమును నిను నెమ్మనమునఁ గనుఁగొంటినిరామా
ఘనకోపిని బహుపాపిని మనఁజాలనురామా రామ.
సురవందిత భద్రాచల పరనిలయుఁడరామా
కరుణగలిగి శ్రీరామదాసునిఁ గరుణించవేరామా రామ.

సీ. ఇవ్విధంబునఁగ బ్రతినుతుల్ వొత్తుగొనక, భజన సేయఁగ నాతని పటిమఁగాంచి
చింత చేయుచుండి తానీష సేవకులకుఁ, జెప్పెగారాగృహంబునఁ జేర్చుమనుచు
*కటిక చీఁకటులు గ్రమ్ముచునుండెడి కారాగృహమునను
కుటిలాత్ములు గోపన్నను వేసిరి ఘోరము గనుఁగొనను.

వ. ఇవ్విధంబున బాధలఁబరిచి ఫలంబులంగానక విఫలులై కారాగృహంబున వేసినఁ బదియు రెండేఁడులు నల్లులచే దోమలచే దేహంబు పీడం బొందుచుండినను తారకనామముండగు రామునిఁగూర్చి కబ్బంబులు నిబ్బరంబున చేయుచు స్తుతియింపుచు నాడుచు బాడుచు నుండె నెట్లన్నను.

ఆనందభైరవిరాగము - అటతాళము.

ఎటుఁబోతివో రామ యెటుబోతివో
యెటుఁబోతివో నిను నేవేఁడుకొనుచునుంటే
కటకటా నేఁడు నా కనులఁజూతామంటె ఎటు.

అంధకారమువంటి బందిఖానాలోనున్న
నిందలుయెడఁబాపు నీకు మ్రొక్కెనుస్వామి ఎటు.

పాపములన్నియెడఁ బాపేటిదొరవునీవు
ఆపదఁదీర్చ్చనన్నాదుకొమ్మంటిస్వామి ఎటు.

తానీషగారువచ్చి తరితీపుఁజేస్తున్నారు
పైకముఁబంపించివేగ బందీఖానావదలించక ఎటు.

అపరాధిననిచాల నలిఁజేసి మొరలిడఁగ
వెనుకటి నేరముల నెపముగ నెంచగ ఎటు.

అప్పులవారువచ్చి యరిగట్టుచున్నారు
ఒప్పుకోఁబడుననిచెప్పక డాఁగున్నావేమొ ఎటు.

నీవుభద్రాచల నిలయుఁడవై వేగఁ
బ్రోవవయ్యరామదాసు నేలెడిస్వామి ఎటు.

మ. హరినారాయణ వాసుదేవ మధుదైత్యారీ బలిధ్వంసి వి
ష్టరకర్ణా గరుడధ్వజా మురహరా చక్రీ హృషీకేశ శౌ
రి రమానాథ వసుంధరారమణ శార్ఙ్గి కేశవా యచ్యుతా
సరసీజాక్ష జనార్దనా యనుచు నాసర్వేశు వాక్రుచ్చెదన్.

వ. అని యిట్లనుచున్నారు.

శంకరాభరణరాగము - రూపకతాళము.

తగునయ్య దశరథరామచంద్ర దయదలఁచవేమి
నీకు తగవాఁదశా రెంటితో బతిమాలినఁగాని పల్కవేమి తగు.

నగుమోముఁజూపరా నాయన్ననినుఁ జాలనమ్మినాను
యింత అగడుగఁజూచితె ఆవలయెవరిపాలయ్యేనేను తగు.
పతితులకెల్ల పావనులఁజేయుదునని పలుక నేల
యిప్పు డతిఘోరఖలులమనుచు మమ్మును విడనాడ నేల తగు.
అన్నన్న కానరాకున్నావు ఓరామ నిన్ను మానా
నేనికెన్ని గానిపరుల సెన్నఁబోను నా కన్నులానా తగు.
పదపడిమిముఁ జేరఁబడినవారలనుఁ జేపట్టలేదా
నన్ను వదలితె మీవంటి వారికీ యపకీర్తివాదుగాదా తగు.
అనుదినము భద్రాద్రిధాముఁడవని నిన్నరసినాను
నేను వినయముతో రామదాసుఁడనని విన్నవించినాను తగు.

వ. ఇవ్విధంబున నన్ను సంరక్షింప రమ్మని పరమకరుణారసంబున రామునింబేర్కొని నిన్ను వర్ణింపఁ బ్రహ్మాదాదులకుఁ దరంబుగాదు నే నెంతవాఁడను స్వామీ యని సంకీర్తనముఁ జేయుచున్నారు.

* ఉ. తప్పు లెఱుంగ లేక దురితంబులు నేసితినంటి నీవు మా
యప్పవు గావుమంటి నిఁక నన్యులకున్న దురంటనంటి నీ
కొప్పిదమైనదాసజను లొప్పిన బంటుకుబంటనంటి నా
తప్పులకెల్ల నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ.

ముఖారిరాగము - ఆదితాళము.

ఏదయా నామీఁదయాదిలేదయా రాకుంటెనీదయా
నేఁజేసేదేమున్నాదయో కోదండపాణి యే.
మీరునాదైవమనినమ్మితి ఆమాట సారెసారెకు విన్నవించి వేసారితీ
రక్షించే భారకుండవని నిన్నెదూరితి మీప్రాపే కోరితీ
మీచరణాబ్జములె చేరితీ కోదండరామా యే.
ఎంచితి నీమహిమలువర్ణించితీ అయ్యొయ్యొ అకించనుఁడనని విన్నవించితీ
నేఁడేరేపంచుబహుకాలము వెళ్లించితీ నీలిరువుళ్ల మెంచితీ
నీకరుణకాసించితీ కోదండరామా యే.
వేసరా కెదురెదురే చూచితీ దాసానుదాసనుసంగతి జేరితి
భద్రాద్రివాసుఁడ నేననితలపోసితీ వే రామదాసుఁ డనని నేగంతులు వేసితీ
కోదండరామా యేదయా నామీఁదయాదిలేదయా యే.

వ. ఏమయ్యా భద్రాచలనిలయా యెల్లప్పుడు నిన్ను నమ్మి భజియింతును గాన నన్ను రక్షింపవయ్యా యనుచున్నారు.

---

* దీనియర్థము మాదాశరథిశతకములోఁ జూడఁదగు.

ఉ. శ్రీయుత జానకీరమణ చిన్మయరూప రమేశ రామ నా
రాయణ పాహి పాహి యని ప్రస్తుతిఁ జేసెద నామనంబున
న్బాయక కిల్బిషవ్రజవిపాటన మందఁగఁ జేసి సత్కృపా
దాయిఫలంబు నాకియవె దాశరథీ కరుణాపయోనిధీ.

ఆహిరిరాగము - ఆదితాళము.

రామరారా భద్రాచల ధామరారా
రామరార నీమోమిపుడె ప్రేమఁదీరఁజూతుగానీ
తామసమువలదు రామస్వామి తాళఁజాలనిఁకను. రామ.

ఎన్నఁడు నేనిన్నె నమ్మియున్న వాఁడనని యెంచి
కన్నులెత్తిచూచి నన్నుమన్ననతోఁ బ్రోవరార రామ.

మాటిమాటికి నీతోటి సాటివేల్పులు లేరని
చాటుచున్న నన్ను నీవీపాటుల బెట్ట నేటగునటరా రామ.

భద్రగిరిరామదాస పాలకుఁడవై నీవేల
ఛిద్రములెల్లఁదొలఁగించి భద్రముగా నన్నేలవేల రామ.

వ. అహో భద్రాద్రీశ్వరా యెన్నివిధంబులఁ బిలచినఁ బలుకవు నేను నిరుపాధికుఁడను గాన రక్షింపు మనుచున్నారు.

ఆనందభైరవిరాగము - రూపకతాళము.

పలుకే బంగారమాయెనా కోదండపాణి పలుకే బంగారమాయెనా.

పలుకే బంగారమాయె పిలచినఁ బలుకవేమి
కలలో నీనామస్మరణ మరువ చక్కనితండ్రి పలుకే.

ఇరవుగ నిసుకలోనఁ బొరలిన యుడుతభక్తికి
కరుణించి ప్రోచితివని నెరనమ్మితి నిన్నేతండ్రి పలుకే.

రాతినాతిగఁజేసి భూతలమునఁ బ్ర
ఖ్యాతిఁ జెందితివని ప్రీతితో నమ్మితితండ్రి పలుకే

ఎంతవేఁడినను నీకు సుంతైన దయరాదు
పంతము సేయ నే నెంతటివాఁడఁ దండ్రి పలుకే

శరణాగతత్రాణ బిరుదాంకుఁ డవుగావా
కరుణించు భద్రాచల వరరామదాసపోష పలుకే

వ. ఓదాశరథీ రమ్మని వేయివిధంబుల మొరలిడినను రాకున్నాఁ
నిను నేఁ బోనీయ ననుచున్నారు.

మధ్యమావతి - చాపుతాళము.

నిన్నుఁబోనిచ్చేనా సీతారామ నిన్నుఁబోనిచ్చేనా
నిన్నుఁబోనిచ్చేనా నన్నురక్షింపక యెన్నివిధములనాకన్నులానరామ నిన్ను.
రట్టుచేసి నిన్నరికట్టుదునింక దిక్కు గలిగితె మొరఁబెట్టుకోర రామ. నిన్ను.
గట్టిగనీపాదకమలములెప్పుడు పట్టినామదిలోఁగట్టివేతురామ నిన్ను.
బడిబడిమీ వెంటఁబడి తిరుగఁగ నెంతో జడియకనీవెందుజరిగేవురారామ నిన్ను.
తడయకనీతల్లితండ్రులొచ్చినఁగానీ విడిచిపెట్టితె నీకొడుకను రామ నిన్ను.
మావాఁడని మొగమోటములేకున్న సేవచేసి రవ్వచేతునురా రామ నిన్ను.
నీవుభద్రాచల నిలయుఁడవైనన్ను కావవయ్యా రామదాసవిలాస నిన్ను.

వ. పతితపావనా యీవిధి నిన్నహర్నిశంబు దలఁచినను దయరాదు గదా, నిన్ను నేను వర్ణించలేనురా నాబంగారు నాయనా నీవెరక్షించు మాయప్పా ఆపద ! అత్యాపద ! సత్యము ! సత్యము ! నీవేగతి యితర మేమియును నెఱుఁగనని రాముని వర్ణింపుచున్నారు.

శంకరాభరణరాగము - ఏకతాళము.

ఇతరము లెఱుఁగనయ్యా నాగతినీవేరామయ్యా
సతతము సీతాపతినీవేయని మతినమ్మితి సద్గతిఁ జెందింపుము ఇతరము.
కోపముసేయఁగవద్దు నా కోరికెలొసఁగు యీప్రొద్దు
ప్రొపుదాపునాప్రాణమునీవే యీపట్టునమిముఁబట్టుసళ్ళనీక ఇతరము.
తప్పులెన్నవద్దంటి నాతల్లితండ్రి నీవంటి
మాయొప్పులకుప్పవటంటీ మాయప్పవు నీవనుకొంటీ
అప్పటప్పటికిఁ దప్పకనీవే కోపములెన్నకను నేర్పననేలుమి ఇతరము.
నామీఁదను దయరాదా రామ నామనవిని వినరాదా
వేమరు నాతోవాదా నను వెఱపకుమీ యనరాదా
ప్రేమమీర మాభద్రాచలపురి ధాముఁడవై రామదాసునినేలుమి ఇతరము.

వ. భద్రగిరీశా యిటుల మొరలిడ నేమని మోమెత్తిచూడ వేమయా వైకుంఠవాసా యీయాపదఁ బాపుమా యనుచున్నారు.

ఆహిరిరాగము - ఏకతాళము.

ఇనకులతిలకా యేమయ్యారామయ్యా రామచంద్రా
వినివినకున్నావు వినరాదోనామొర రామచంద్రా

.కనకాంబరధర కపటమేలనయ్యా రామచంద్రా
జనకాత్మజారమణ జాగుసేయక ప్రోవు రామచంద్రా
దశరథసుతనాదశ జూడవయ్య శ్రీ రామచంద్రా
పశుపతినుతనామ ప్రార్థించిమ్రొక్కెద రామచంద్రా
నీవేగతియని నెరనమ్మియున్నాను రామచంద్రా
కావవెయీవేళ కాకుత్స్థకులతిలక రామచంద్రా
వైకుంఠవాసా వరబాధమాన్పవే రామచంద్రా
నీకంటెగతి లేరు నిర్దయఁజూడకు రామచంద్రా
రామభద్రశైల ధామ శ్రీరామ రామచంద్రా
వేమాఱు వేఁడెద రామదాసునిఁబ్రోవు రామచంద్రా.

యదుకులకాంభోజిరాగము - చాపుతాళము.

నిన్నేనమ్మినానయ్యరామయ్య నన్ను నిర్వహించసమయమయ్యరామయ్య ని.
కన్నతండ్రివినీవేసుమ్మిరామయ్య నా కష్టములీడేర్చుతండ్రిరామయ్య ని.
చిన్ననాఁటనుండి నేనురామయ్య యిట్టి చింతలెఱుఁగ నీసాక్షిగరామయ్య ని.
ఎన్ని పాటులుపడనున్నానో రామయ్య నాకెవ్వరుదిక్కయ్యెదరయ్యరామయ్యని.
మిన్ను మీఁదనొఱిగినట్లురామయ్య తోఁచ కున్నదిమునిఁగితినయ్యరామయ్యని.
పన్నగభద్రాచలవాసారామయ్య ఆపన్ననిరక్షించుతండ్రిరామయ్య ని.

వ. హే భద్రాద్రిపురవరనిలయా నినువినాగా మా కన్యము లేదు గనుక యెంతసేపు మందలింతును మోక్షమివ్వక విడువను స్వామీ కోదండదీక్షాగురూ యనుచున్నారు.

మధ్యమావతిరాగము - ఆదితాళము.

బిడియమేలనిఁక మోక్షమిచ్చి నీవడుగుదాఁటిపోరా
తడవాయెను నేనోర్వలేను దొరతనముదాఁచుకోరా బిడి.
మురియుచునిదురను జెప్పినట్టువిన ముచికుందుఁడగాను
అరుదుమీరదలయొగుఱవేయ నే హనుమంతుఁడగాను
పరగునమ్మిచ్చులమాటలువిన నే జాంబవంతుఁడనుగాను
బిరబిరమీవలలోపలఁబడనె విభీషణుండఁగాను మాను బిడి.
మాయచేతవంచింపఁబడను నే నామహేశుఁడనుగాను
న్యాయములేకనుయిటునటు దిరుగను నారదుఁడనుగాను

అయమునువిడిహరినరుఁడనికొలువను నర్జునుఁడనుగాను
దాయాదుండనిమదిలోమురియను దశరథుఁడనుగాను మాను విడి.
గరిమతోఁడమాసీతనుజూచి కాఁచితినిందాఁక పరగభద్రగిరిశిఖరనివాసా
పరబలసంహారచాపా నరహరిననురక్షింపుమి నారాయణరూపా
మరచినిదురలోనైననుమీపద సరసిజములుమరవా విడి.

వ. హే, భద్రాద్రిపురనిలయా యెంతెంతఁగా మనవిచేసికొన్నను నీమనంబు కరఁగదు అంబుజలోచనా ముదంబున గమనంబుంచి కాల విడంబంబుచేయక నీతిరువడిసంబంధుఁడని యెంచి యీనిర్బంధంబుఁ బాపి రక్షింపంబూన వికమీఁద తాళు వాఁడఁగానని నిష్ఠుర స్తుతి చేయుచున్నారు.

పంతువరాళిరాగము - అటతాళము.

దైవమనుచుమీరలేకా యింత తాళితిఁగాకపరాకా
దేవుఁడవనినిన్ను దీనతవేఁడితె కావలేనిబిరుదు కారణమేమయ్యా దైవ.
కొలువునిల్పిననాఁటిహోయీ నీవు తలఁచవేమిబడాయీ
నిలిచినజీతమీవోయి నీకు సీతాదేవిదురాయి
తెలుసుచునిరిగేపువెన్నిట నిలుపుదు అలచదురనీబంటనదారానత్నెఉఁగదా దైవ.
దొరవైనందుకుబైటచదురా మూల దూరుకతలఁజూపవేరా
నీసాటివారిలోనదురా పేదసాదలున్నారనిబెదురా
అబ్బురముగమూల దబ్బియ్యలేకను బొబ్బరించునోటి పెదవునుతడిపేవు దైవ.
కలిగుండినీకింతలండా అరిగట్టుదునాయెదురండ
చెలువమైనపూలదండా మెడఁజుట్టుదు రామకోదండా
ధరలోననొకరినిదరిఁజేర్చిసొమ్ముకు గురిజూపకుంటెనే గుండెత్తకనుమాన దైవ.
నామొరాలకించవేమయా ఓరానురామ నామొరాలకించవేమయా

వ. అని దూరుచు మరల నామొర యాలకించవు యిదిన్యాయమా యనుచున్నారు.

కేదారగౌళరాగము - చాపుతాళము.

నామొరాలకించవేమయా ఓరామరామ నామొరాలకించవేమయా
నామొరాలకించవేమి న్యాయమాప్రపంచమందు
స్వామినీకన్ననన్ను సంతరించువారలెవరు నా.
ఉన్నవిధమువిన్నవించితి నాహృదయమందు నిన్ను మరవకెప్పుడుంచితి
కన్నతండ్రివైననీకుఁ గఠినహృదయమైతెనేను
కన్నకన్నవారినెల్ల కాచికొల్వలేనుయిపుడు నా.

మ్రొక్కగానె మోడిసేతురా నాపాపమెల్ల నుక్కడించియూరకుందురా
దిక్కెవరు లేరు మీరె దిక్కటంచునమ్మినాను
యిక్కడికిని మీకటాక్ష మేల రాక నున్నదయయో నా.
చేతగానివాఁడవైతివో మున్ను నీవు నాతికభయమీయవైతివో
భూతలంబునందుఁ బ్రఖ్యాతిఁజెందినావునాడు
వ్రాతఫలమదేమొ తలఁచవైతివయ్యొ నెనరులేదో నా.
మదముచేతఁదెలియనైతిని పాపమంచుఁ బృథివియందు నెంచనైతిని
కదసి నేనుజేసినట్టి కర్మమనుభవించవలెను
యిదిగొ మీపాదములె గతియటంచునమ్మినాను నా.
నీసమానదైవమెవ్వరు యీలోకమందు నీసమానధీరులెవ్వరు
దాసుఁడనుచు భద్రశైల వాస వేఱుసేయఁబోకు
గాసిమాన్పుమిపుడురామ భూపవీరరాఘవేంద్ర నా.

వ. అహో భద్రకుధరవిహారా యేల నన్నురక్షించవు యేల నాపై కృపరాదుస్వామీ యని మొరఁబెట్టుచున్నారు

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

ఎందుకుకృపరాదు శ్రీరాములు నే నేమిసేసితినయ్య శ్రీరాములు ఎం.
గతినీవెయనుకొంటి శ్రీరాములు నావెతమాన్పవయ్యవేగ శ్రీరాములు ఎం.
చేపట్టిరక్షించవేల శ్రీరాములు ఆశ్రితజనాధారుఁడవె శ్రీరాములు ఎం.
అయ్యయొ నానేరమేమి శ్రీరాములు నాకుయ్యాలించ నెవరున్నారు శ్రీరాములు ఎం.
ఇంకానీదయరాకుంటె శ్రీరాములు నే నెవ్వరిపాలౌదునయ్య శ్రీరాములు ఎం.
యేండ్లుపన్నెండాయె శ్రీరాములు నీకండ్లకుఁ బండుగే శ్రీరాములు ఎం.
వాసియౌభద్రాద్రివాస శ్రీరాములు రామ దాసునివిడనాడఁబోకు శ్రీరాములు ఎం.

వ. రామభద్రా యిటుల మొరలిడినను కరుణింపవుగదా గుహుఁడు అక్రూరుఁడు విభీషణుఁడు సుగ్రీవుఁడు హనుమంతుఁడు మొదలైనవారినిఁ గావలేదా వారు నీకు నేమైనాబంధువులా నేను కానా యని కీర్తనముఁ జేయుచున్నారు.

మ. గుహుఁ డెల్లప్పుడు మీనిజాశ్రితుఁడో యక్రూరుండు భావింపఁగా
సహజన్ముండో విభీషణుం డరయ నక్రూరుండు సామీరితా
బహుకాలంబులబంటో వీరల దయ న్బాలించినా వంద్రు నేఁ
డహహా! తద్దయ నాపయిం గలుగదో శ్రీభావనారాయణా.

వ. వీరలఁ బ్రోచినటువలె నన్నును గాపాడుటకు రావయ్యా యని రాముని బేర్కొనుచున్నారు.

బిలహరిరాగము - ఆదితాళము.

రావయ్యా యభయమునీవయ్యా స్వామిపరాకు సేయకుమయ్యా
భావజజనక నాబాధలన్నియుమాన్పి యేవిధముననైన నేలేటిదొరవీవె రావయ్యా.
కావుకావుమని కాకాసురుఁడురాఁగఁ గాచిరక్షించిన ఘనుఁడవీవు కావె
దేవదేవోత్తమ దీనదయాపర కావవేయీవేళ కరుణాసాగర రావయ్యా.
అన్న నాపైని నీ నలుగుటేమి రామన్న రావన్న నామనవినివినుమన్న
అన్నన్న నానేర మెన్న నేమన్న నీ కన్నమన్నింప నెవరున్న వారెవరన్న రావయ్యా.
పతితులలోఁబరమపతితుఁడనంటినీ పతితపావనబిరుదే మదినమ్మియుంటీ
సరగునభద్రగిరిస్వామి ప్రోవుమంటి నితరుల వేఁడనా గతినీవెయనుకొంటి రావయ్యా.

వ. భద్రశైలవిహారా నీయందచంచలభక్తిచే నేనెంత మొరలిడి నను యింత నిర్దయఁజూచితివి నీవు ధరియించియుండు యాభరణాదులు నే నడుగలేదుగాని పూర్వికులగు భక్తులఁ బ్రోచినరీతిని నన్నుఁగాపాడుము లేకున్న నిన్నడుగుదాఁటనీయ ననుచున్నారు.

మోహనరాగము - చాపుతాళము.

అడుగుదాఁటి కదలనివ్వనూ నా కభయమివ్వక నిన్ను విడువనూ
గడియగడియకుఁ దిరిగితిరిగి యడిగితిని వేసరికి వచ్చెను
గడువు దప్పిన నేనునీఁకబహునుడుకుదనములు సేతునిన్ను అడుగు.
కుదురుగగూర్చుండనివ్వను నీకుఁ గోపమొచ్చినభయపడనూ
యిదిమదిని రోతిఁగుండుమిఁక మొగమోటమేమియులేదుగద నా
హృదయకమలమునందు నీమృదుపదములను బంధించివేతును అడుగు.
రేపుమాపనిజరిపితేను నే నాపుఁజేసెదువాఁడఁగాను
ప్రాపునీవనినమ్మికొలిచితె పాపములుయెడఁబాపిదయతోఁ
దేపతేపకు నీదుమోమిటు చూపకుండిన నోర్వనుమ్మీ అడుగు.
పతితపావనబిరుదులేదా నన్నుఁ బరిపాలనసేయరాదా
ప్రతిదినంబును దేవతలు భూపతివటంచును వేఁడినను నీ
హితవుజనములువచ్చినిన్ను బతిమెలాడినవిడువనిన్ను అడుగు.
రాక్షసాంతకసీతారమణా సార సాక్షసద్గుణభక్తాభరణా
యీక్షణంబునహీనజనుఁడని మోక్షమివ్వకయుంటివైనను
సాక్షిఁబెట్టి నేఁడు నేనొక దీక్షచేసాధింతునిన్ను అడుగు.

భూరిభద్రాచలవాసా రామ భుజగశయనభక్తపోషా
కూరిమితో నినువిడిచిపెట్టితె ధరణిలోభద్రాద్రిరాఘవ
రామదాసుఁడనేటినామము మారుపేరునబిలువునన్నూ అడుగు.

వ. అని పలుదెఱంగుల స్తుతియింప నెంతనిర్దయఁ జూచితిరి స్వామీ యనుచున్నారు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

అయ్యయ్యోరఘురామయ్యా నిర్దయఁజూచితివేమయ్యా
ప్రియమునఁ గరమునబిరుదువహించిన నయగుణనిధివనినమ్మితినామది అయ్య.
కనకకిరీటంబడిగితినా నీ కర్ణకుండలములడిగితినా
కనకభూషణములడిగితినా నీ కాంచనచేలం బడిగితినా
అనుపమబహువిధ అగణితసంవిదితాంగుళీయకములడిగితినా
ఘనవక్షస్థలిపై విలసిల్లెడి కౌస్తుభరత్నంబడిగితినా
యినశశిసాక్షిగ నేనీభక్తుఁడ కరుణనేలుమనియంటినిగాని అయ్య.
గళమున మెరయుచు నుండెడిమేలగు పతకముగొలుసుల నడిగితినా
పొలుపుగకోటి రవిప్రభఁదనరెడి భుజకీర్తులనడిగితినా
బళువుగజిగియురుసంచిటగట్టిన పచ్చలతాయతులడిగితినా
కలితహిరణ్మయచిత్రవిచిత్రపు గంటలమొలనూలడిగితినా
సలలితముగను ప్రసన్నుఁడవగుటయె వెలయగఁబది వేలంటినిగాని అయ్య.
శరశరాసనములడిగితినా నీ శంఖచక్రములనడిగితినా
అరయవిధీంద్రులకద్భుతమగుభాసురతూణీరంబడిగితినా
స్ఫురితాసురరిపుగజసింహంబగు కరధృతఖడ్గంబడిగితినా
వరరక్తోత్పల సదృశసముజ్జ్వల మైనకేతనంబడిగితినా
చిరతరకీర్తికుచేలునిఁబ్రోచిన కరుణనేలుమనియంటినిగాని అయ్య.
సురుచిరభారకకరమునఁబెనఁగొను మురుగులుమురళీలడిగితినా
నిరుపమవజ్రశలాకయినిలిచిన నిలువుటంగినేనడిగితినా
గుఱుతుగరంగుచెలంగెడి బంగరుకుచ్చులనే మేనడిగితినా
స్థిరముగఁజరణములందున మెరసెడియందెలుమువ్వలనడిగితినా
శరణుభద్రగిరిరామదాసుపై కరుణనిలుపుమనియంటినిగాని అయ్య.

వ. ఓ రామచంద్రా భూపాలతిలకా నన్ను ప్రేమఁజూచిన దారిద్ర్యము పరిహృతమగునని నేనింతగా వేఁడుకొన్నను యింత రాజసమేలచేసేవు మోముఁ జూపుము స్వామీ యనుచున్నారు.

హిందుస్థానికాఫిరాగము - ఏకతాళము.

రామయిదేరా రాజకుమారా ప్రేమతోఁజూచిన లేములుబాయును రామ.
భావజలీలా భాసురచేలా పాలితదాసజనావనలోలా రామ.
చేకొనవేరా నీ కిది మేలా శ్రీకుచకుంకుమ పంకితహారా రామ.
తండ్రివినీవే తలఁపఁగరావే దండిగనమ్మినదాసునిఁ బ్రోవవే రామ.
భద్రగిరీశా క్షుద్రవినాశా అద్రిజనుతకామితార్థలక్ష్మీశా రామ.
నరహరిరూపా సురుచిరచాపా నరవరు నేలిన నతజనభూపా రామ.

వ. దశరథరామా నన్నుఁ బ్రోవవేమా యనుచున్నారు.

ఆహిరిరాగము - ఆదితాళము.

శ్రీరామరామదయజూడవే రఘురామ వేగనన్నుఁ బ్రోవవే శ్రీరామ.
పరులవేఁడలేనంటిఁగా నీపదయుగములె నమ్మియుంటిఁగా
అరమరసేయవద్దంటిఁగా శ్రీ హరిహరి నీవాఁడనంటిగా శ్రీరామ.
వెఱవకుమని యభయమీయవా నా వెరపులెల్ల వేగఁదీర్చవా
కరుణామృతనిధిగావవా కన్నులకెదుట వసింపవా శ్రీరామ.
హరిహరి యింతపరాకా భద్రాచలసీతానాయకా
తరుణ మిదే భక్తపాలకా రామదాస మనోభీష్టదాయకా శ్రీరామ.

వ. హేరామ హేసీతాపతే సంబోధనరూపముగ స్తుతియింపుచున్నారు.

ఆహిరిరాగము - ఆదితాళము.

రామహో రఘురామహో హేసీతా రామహో రఘురామహో
రామహోభద్రశైలధామహోభక్తపాలనీమహోసీతాలోలస్వామిహోసత్యశీల రా.
అగణితగుణధామ అజభవనుతనామ నగధరమేఘశ్యామ నతజనాశ్రితకామ రా.
శరధిబంధనశౌర్య శత్రుసంహారధైర్యగురుజనకార్యధుర్య కోమలాంగసౌందర్య రా.
శరదిందునిభానన శతమన్మథసమాన నిరుపమానంవఘన నిజదాసావన రా.

వ. ఓభద్రశైలనిలయా యెన్నెన్ని యవతారముల నెత్తి నీభక్తుల నెన్నెన్ని విధముల రక్షించలేదు, అటులనే నన్నును నొక భక్తునిఁగా నెంచి నాకొఱకై యొకయవతారం బెత్తి రక్షింపరాదా స్వామీ యని సంకీర్తనము సేయుచున్నారు.

కాంభోజిరాగము - జంపెతాళము.

ఎన్నివిధముల నెన్నియవతారముల నెత్తి యెందఱిని కావలేదో ఓరామ
నన్నుఁబ్రోచుట కొక్కయవతారమునుదాల్చిగ్రన్ననను గావరాదో ఓరఘురామ ఎన్ని.

మత్స్యకూర్మవరాహ నారసింహములు వామన పరశురాములగుచు
నచ్చరిత్రులెల్ల నంతరించఁగలేద స్వామినీబిరుదేగదా అవియెల్ల ఎన్ని.
దశరథాత్మజుఁడవై దశకంఠుఁదునుమాడి ధరణిభారము మాన్పవే
పశుతుల్యుఁడనైన నేనెంత వేఁడిన నన్నుదయనేలకునికితగవేననుఁ బ్రోవఁగదవే ఎన్ని.
కోపమా సరసల్లాపమా నేఁజేయుపాపమా కువలయశ్యామా
పాపుమా యాపదల భద్రగిరిరామ దాసాపదోద్ధారరామ పావననామ ఎన్ని.

వ. అహో రామచంద్రప్రభో యింతకఠినమానసుఁడవగుట యెఱింగియుంటినేని నాజనని యగు సీతామహాదేవికైనను మనవిఁ జేసుకొందునుగదా యనుచున్నారు.

యదుకులకాంభోజిరాగము - రూపకతాళము.

రామయ్యనినునమ్మినజనుల నిరాకరించఁదగు నావినయముతో నినువేఁడితినని నీ
మనమునలేశంబైననుతోఁచదుకనికరంబులేకకఠినుఁడవై తేజననీజనకజకుమనవిసేతుగద.
వెలఁగుచుననిశముఁ దలఁచినజనులకు సులభుఁడవని నినుదలఁచెదనాపై
చలముననాసరివారలలోపల చులుకఁజేసినను పలుకరించవదె రా.
మఱియునుభద్రాచలమునవెలసిన దొరవనినినునే వరములువేఁడితి
కరుణమాలిసీతారామదాస కింకరునిఁబ్రోచుటకు దోఁచకపోయెనో రా.

వ. అహో రామభద్రా నన్ను రక్షించ నీచేతఁగాదుగదా స్వామీ యనుచున్నారు.

ఆనందభైరవిరాగము - రూపకతాళము.

రామానీచేతేమికాదుగా సీతా భామకైనఁజెప్పరాదుగా
సామాన్యులునన్ను సకలబాధలఁబెట్ట నామొరాలకించి మోమైనఁజూపవు రా.
శరచాపములశక్తిదప్పెనా నీశౌర్యముజలధిలోఁ జొచ్చెనా
కరుణమాలిపైకముదెమ్మని భక్తవరులబాధింపనీధైర్య మెక్కడబోయె రా.
శంఖచక్రాల్పట్టినందుకూ దాస జనులరక్షింపవదెందుకు
పంకజాక్షభక్తపరిపాలనలేని పొంకాములేగాని బింకాములేదయ్యా రా.
తల్లిదండ్రివనుకొంటినీ నాయుల్లములోనమ్మియుంటిని
కల్లరిజనములు కారుబారుసేయఁ జల్లనికృపనాపై చల్లవైతివిపుడు రా.
ఇంటివేలుపనుకొంటినీ నీకంటెదైవములేదంటినీ
కొంటిగాపైకమునొప్పించుమనియంటె వెంటనంటినా జంటరావైతివి రా.

ద్విపద.

అనియిట్లురామదా సారాటముననను, తనమదివిసికి యిట్లనితలపోసె
రామచంద్రునినమ్మి రవ్వపాలైతి, భూమిజకుదపద్మములకుమ్రొక్కులిడి
నాపాటులెఱిఁగింప నయముగానన్ను, కాపాడఁదలఁచుచు కన్నతల్లికిని

పుత్రునిపైబాళి పోలఁగ హెచ్చు, గాత్రముస్వాడిన కడుగుందుచుండ్రు
కావునమాయమ్మ కల్పకవల్లి, సేవింపరక్షించు సీతమ్మతల్లి
యనియెంచి సీతామహాదేవినపుడు, తనదుహృత్పద్మమందనువొందనిల్పి
యోమహామహారాణి యోమధురవాణి, యోమంజుభాషిణి యోపాపపురాణి
యోజగత్కారిణి యోరమారమణి, యోజగన్మోహిని యోజగజ్జనని
మక్కువమీఱశ్రీ మాత నన్నాడు, మ్రొక్కెదననియిట్లు మొరలిడఁదొడఁగె.

అసావేరిరాగము - ఆదితాళము.

కాకుత్స్థతిలకుఁడు కరుణించకున్నాఁడు కరుణించుమనిచెప్పవే
పాకటాక్ష విహీనుఁడితఁడనియెఱుఁగకపోలినకటా
యేకరణి దరియింతునాపద లీకరణి కఠినాత్ముఁడై తే కాకుత్స్థ.
మీరలేగతియనుచు దినమేమారకనుసుతిఁజేయసాగిన
సారసాక్షుఁడసారసాక్షుండై రయంబునఁజూడఁదలఁపఁడు కాకుత్స్థ.
దీనరక్షకుఁడీతఁడని యలదేవతలుఁగొలుతురని వినినే
బూనికొల్చిన ఫలముఁగంటిని పూజ్యముగ సరివారిలోపల కాకుత్స్థ.
ఏటపంటలువెట్టఁదలఁచిన మోటకాఁపుతలంపుకైవడి
మేటిదొరయనిపూనికొల్చినఁ బూట.బడిరక్షింపఁ డాయెను కాకుత్స్థ.
దశరథాత్మజుధర్మగుణము లధర్మయుక్తములై వెలింగెను
వశముగాదీబాధలోర్వఁగ వాసుదేవుని పాదమాన కాకుత్స్థ.
దిక్కుమాలినజనులకెల్లను దిక్కునేనని సకలదిక్కుల
నెక్కునఁగఁదనకీర్తి మక్కువదక్కినాదగు దిక్కుజూడఁడు కాకుత్స్థ.
దండధరుఁడై దానవులకడికండలుఁగ ఖండించితగ నా
ఖండలాదులఁ బ్రోచుమారియుద్దండుఁడై యిటుజూడఁడాయెను కాకుత్స్థ.
కుండలేంద్రశయానుఁడేగతి మండలేంద్రులకొల్వులోఁదమ
దండగోరినవారిఁ బ్రోవకయుండఁగాదగవౌనటమ్మ కాకుత్స్థ.
భద్రశైలనివాసుఁడటుదమభక్తవర్యుల బాధలుడుపఁడు
రుద్రవిహితుండగుట నాపైరౌద్రతయ సాధించెనమ్మ కాకుత్స్థతిలకుఁడు.

ద్విపద.

ఇవ్విధంబున రాముఁడేచెనోయమ్మ, పువ్వుబోఁణిరో కలుములనిచ్చుకొమ్మ
యలినీలవేణియో యంబుజపాణి, సలలిత కల్యాణి సౌందర్యశ్రేణి
మనవి నీనెద నాదుమనవాలకించి, మనుపనేర్చినయట్టి మాతవుగావె.

సావేరిరాగము - చాపుతాళము.

అమ్మానన్నుఁబ్రోవవె రఘురాముని కొమ్మానన్నుగావవే
అమ్మానన్నుఁబ్రోవుసమ్మతితోడ మా యమ్మవనుచునిన్ను నెమ్మదిఁగొలిచెద నమ్మా.
కన్నతల్లినీవుకనుఁగొని నాపాటు విన్నపమొనరించి విభునకువేవేగ నమ్మా.

ఉల్లములోన మీయుభయులనెరనమ్మి చల్లఁదనమ్మున వేఁడి వేసారితి   అమ్మా.
చలముమాని భద్రశైలరామదాసు నలసటబెట్టక యాదరణసేసి   యమ్మా నను.

ద్విపద.

చంద్రవంశమునందు జనియించితీవు, చంద్రునిగుణములు జనులుజూపఁగను
రామరాముఁడటంటె రవికులప్రభుఁడు, వేమఱు వేఁడిన వేఁడిమిజూపె
నాపైనికృపలేక నతజనయిత్రి, నీపాదపద్మము ల్నెరనమ్మినాఁడ
నేకరణినిసైన నెలమినీప్రియుని, చేకొనినన్ను చెచ్చెరబ్రోవుమనుచు
సెలవిచ్చివేగ రక్షించుమోయమ్మ, చలమేలరాముఁడు సాధించెనమ్మ.

శహానరాగము - చాపుతాళము.

రక్షించమనుమ్రొక్కెదా నీనాథుని వీక్షింపమనునాకథా
రక్షించమనవమ్మ రాజలలాముని శిక్షకుఁబాత్రుఁడు గాఁడని తెగదెల్పి   రక్షించ.
పక్షివాహనురాణీనీ పాలింపుకటాక్షముంచి జననీ
అక్షయవస్త్రముల్ ద్రౌపదికిచ్చి పక్షముసూపిన పరమదయాళుని   రక్షించ.
కమలమధ్యవాసినీ కరుణించు కుసుమబాణుని జననీ
కామజనకునితోడఁగరుణించుమనిచెప్పి కాకుత్స్థతిలకనీదాసునండజేర్చి   రక్షించ.
భద్రశైలనిలయే మామకయుపద్రవఘనవిలయే
సద్రమారమణీసద్రూపునకునూ ఛిద్రముఁదెలిపి చేఁజేతదాసునిజేసి   రక్షించ.

ద్విపద.

విన్నవించెద మనవినివినవమ్మ, కన్నతల్లివిగావె కరుణించవమ్మ
రక్షింపమనవమ్మ రాజీవనేత్రి, పక్షివాహానున కీపాటులుదెల్పి

కాంభోజిరాగము - ఆదితాళము.

మిథిలేశతనయనామితిలేనివెతల నీయధిపునకెఱిఁగింపవే   ఓజననీ
వ్యథజెందుచున్నాను బుధవినుతునినా కథవినరమ్మనవే   ఓజననీ   మిథి.
పండ్రెండేండ్లాయెను బందీఖానను జిక్కి బాధింపుచున్నారిటు   ఓజననీ
తండ్రికరుణమాని తల్లినీకృపయెట్లో వేంద్రమాయెబ్రతుకు   ఓజననీ   మిథి.
గదముద్గరాదులఁ గాసిపొందించిరి కరుణలేకభటులు   ఓజననీ
సదయాత్ముఁడీరీతి సావకాశముఁజేసె సంతోషమేమెనీకు   ఓజననీ   మిథి.
పరమపురుషుఁడని పతితపావనుఁడని పాండవపక్షుఁడని   ఓజననీ
కరిగాచినాఁడని కాంక్షించివేఁడితి కాలహరణముజేసెనే   ఓజననీ   మిథి.
కారాగృహంబున కనుగానరాకను కనీసశిక్షలబొందితీ   ఓజననీ
ఘోరకుఁడితఁడని పరిపరివిధముల బ్రణుతించివేసారితి   ఓజననీ   మిథి.
మందువేసఁగిని యెండలోనిలిపిరి గండుమీఱుభటులు   ఓజననీ
కొండంతబరువాయె మొండిజీవముపోదు దండయెవ్వరులేకే   ఓజననీ   మిథి.

ఉప్పుబియ్యము రెండు నుదకఁబెట్టుక తినియున్నాఁడ నీవిధమున ఓజననీ
అప్పనినుదప్పనన్యులులేరు దెప్పరములుదీర్పా ఓజననీ మిథి.
ఉదయమైనవెనుక నురగళయనునితోడుండఁజాలదసువులు ఓజననీ
సదయాత్మునిఁజంపి సంతరించితివైన సత్కీర్తిదక్కునమ్మా ఓజననీ మిథి.
తానిషపైకము తడలేక తెమ్మని తహాశీలు జేయించఁగా ఓజననీ
మానవాధముఁడనై మనియుండుటకన్న మరణము మేలమ్మా ఓజననీ మిథి.
అతిదుఃఖమునుబొంది యటసటచేఁగుంది యార్జించితివిషము ఓజననీ
పతితపావనునిపై భారము వేసి ప్రాణంబులవిడిచెదా ఓజననీ మిథి.
పరమపురుషునకుఁ బరికింపరాని యీపాపపు జన్మమేలా ఓజననీ
కరణత్రయంబులఁ ,గాకుత్స్థతిలకుని కంటెనన్యమెఱుఁగనే ఓజననీ మిథి.
ఎప్పుడైన మీదగు కృపఁజెందఁగలనని వప్పువుంచితీవరకు ఓజననీ
విపరీతముఁజూడఁగపటాత్ములైతిరి విఫలము నాబ్రతుకు ఓజననీ మిథి.
స్థిరముగ భద్రాద్రిశిఖరిని సద్భక్తశేఖరుఁడై వెలసి ఓజననీ
పరువడి రామదాసునిఁబ్రోవకున్నను పరువేలాగుదొరుకునే ఓజననీ మిథి.

ద్విపద.

ఎన్నివిధముల వేఁడ నేమనఁడమ్మ, మన్ననలేదుపొమ్మన్న మేలమ్మ
పొమ్మన్న నెక్కడ బోదునోయమ్మ, సమ్మతికాకుంటె చలమేలనమ్మ
మానవ్రతముఁబూనె మారాముఁడమ్మ, జానకీదేవి సన్నిధిజేర్పఁడమ్మ
తనకుఁగానట్టియీ తనువేలనమ్మ, మనవిఁజేసెదనీకు మాయమ్మరమ్మ.

జంఘూటిరాగము - ఏకతాళము.

అమ్మనాదు మనవి సీతమ్మ వినవమ్మా సమ్మతితో నీదు విభునిచరితలుఁగనవమ్మా అ.
ఎంతవేఁడుకొన్నఁబలుకఁడేమి సేతునమ్మా యింతజాలిమనసువానినెందుఁగాననమ్మ అ.
కన్నతండ్రి నామీఁదకరుణదప్పెనమ్మా కన్నతల్లినీవైనను గాచిబ్రోవవమ్మా అ.
దీనరక్షకుఁడఁటనాదిక్కుచూడఁడమ్మా కానిపనులనేనేమిగావించితినమ్మా అ.
శరణాగతరక్షకుఁడనుబిరుదఁటయోయమ్మా పరికింపఁగనాదయబట్టబయలాయెగదమ్మా
ప్రణతార్తిహరుఁడఁట భద్రాద్రివాసుఁడమ్మా గణనలేనిబాధలను గలుగఁజేసెనమ్మా అ.

కల్యాణిరాగము - ఆదితాళము.

ననుఁబ్రోవుమనిచెప్పవే సీతమ్మ ననుఁబ్రోవుమనిచెప్పవే
ననుఁబ్రోవుమనిచెప్పు నారీశిరోమణి జనకునికూఁతుర జననిజానకమ్మ నను.
ప్రక్కనచేరుక చెక్కిలినొక్కుచు చక్కఁగమరుకేళిఁజొక్కియుండెడువేళ నను.
లోకాంతరంగుఁడు శ్రీకాంతనినుఁగూడి యేకాంతమున నేకశయ్యనున్న వేళ నను.
అద్రిజవినుతుఁడు భద్రగిరీశుఁడు నిద్రమేల్కొను వేళ నలతఁదో బోధించి నను.

ద్విపద.

అనియిట్లురామదాసుండమరఁబలుక, వినిజానకీదేవి వేగంబలేచి
సద్రత్నఖచితమౌ భద్రపీఠమున, భద్రాచలంబునఁ బ్రౌఢిమీరంగ
భరతాదులుభయపార్శ్వంబులనిలిచి, గురుతరచ్ఛత్రచామరములుపూన
పరిపరివిధములవందులువొగడ, దరుచుగా భక్తసంతతిమోదమునను
తంబురల్చేఁబూని తానముల్పాడ, డంబుగాఁగొలువుననాటంబున్ననున్న
రాజేంద్రచంద్రుని రవికులతిలకు, నాజానుబాహు ననన్యసామాన్య
నిద్ధతేజోనిధి నిష్కృతదాయి, సిద్ధసంకల్పు నాశ్రితజనప్రియుని
భక్తపాలుని భవభయవిరహితుని, ముక్తసంగుని జగన్మోహనమూర్తి
శృంగారచరితుని శ్రీరామవిభుని, బొంగుచుఁజూచి భూపుత్రి యిట్లనియె
రామ పావననామ రవికులసోమ, భీమపరాక్రమవినుత సుత్రామ
రాజరాజార్చిత రాజలలామ, రాజితసద్గుణ రాజసుత్రామ
భవభయహరనామ భక్తప్రకామ, కవిజనప్రియ రామ కాకుత్స్థరామ
తారకనామ యో రఘుకులసోమ, ధారాధరశ్యామ దశరథరామ
సకలసద్గుణధామ జగదభిరామ, సకలజనస్తోమ సన్నుతనామ
భాగవతాచార్య పరమకైంకర్య, భాగ్యైకధుర్య ప్రభావార్యవర్య
సారుఁడుదారుఁడు సజ్జనప్రియుఁడు, ధీరుండకాముఁడు దివ్యమానసుఁడు
నీయాఖ్యగల్గిన నీదాసుఁడొకఁడు, పాయకనీవల్లబడరానిపాట్లు
బడి బందిఖానలోఁ బడియెను దీనఁ, జెడు నీదుకీర్తి చెచ్చెరఁబ్రోవకున్న.

బేగడరాగము - ఆదితాళము.

అని దాశరథిమోముఁగనుఁగొని యాసీత యతిమోదమునఁ బల్కెను
కనకాంబరధర కరుణింపఁగదె యీకారాగృహవాసిని అని.
కరిమకరిచేఁజిక్కిగాసిఁజెందఁగ నేఁగికాపాడఁదలఁచలేదా
యీపరమపావనుఁడైన భక్తశిఖామణిఁ బాలింపదయరాదా అని.
కృష్ణాయనిపిల్వఁ గృష్ణకువల్వలు కృపచే నొసంగలేదా
యీతృష్ణచల్లారిన సద్వైష్ణవునిఁ బ్రోవఁ దలఁపునఁ దోఁచలేదా అని.
పిడికెడటుకులుదిని వడికుచేలునకు దృఢసంపదలీయవా
రామ తడయకతనసొమ్ము ముడువకనీకిచ్చిన బడుగునుగావలేవా అని.
గంటచెవిగట్టుక గండుమీరియున్న ఘంటాకర్ణునిఁ బ్రోవవా
రామ వెంటనంటి నిన్ను వేవిధములఁగొల్చు విప్రునిరక్షింపలేవా అని.
భద్రగిరీశుఁడు భక్తులపాలిటి పారిజాతంబనుచు
భద్రాత్ముఁడైయున్నవాఁడు రామదాసుఁ బాలించెదవనుచు అని.

వ. అని మఱియు నేమనుచున్నది.

ఎదుకులకాంభోజిరాగము - ఏకతాళము.

నామనవివినవేగఁ బ్రాణనాథ రామ దాసునివదలించుమి ప్రాణనాథ నా.
పాచ్చాననేన్మెచ్చఁడు ప్రాణనాథ పుచ్చపుచ్చా వాక్యములాడె ప్రాణనాథ నా.
లక్షపైకముదెమ్మనుచు ప్రాణనాథ యెంతో శిక్ష జేయుచున్నారయ్య ప్రాణనాథ నా.
శరణన్నరక్షింతునని ప్రాణనాథ. శరణాగతబిరుదువహించు ప్రాణనాథ నా.
తురకపైకముచెల్లించను ప్రాణనాథ యెంతో త్వరితముగ వేంచేయుఁడి ప్రాణనాథ నా.

వ. సీతాదేవిపలుకులకుఁ జిత్తమందు రాములు సంతసించి వెడలె దమ్మునితో ముందు.

గీ. అనుచుఁ దృప్తి సనక నాజగన్నాయకు, దేవి మరల దేవదేవుమోము
నందుఁ జూడ్కినిల్పి యూరాటమునఁదన, భావమమరఁ దెలియఁబడఁగ ననియె.

ఆహిరిరాగము - చాపుతాళము.

వేరేయోచనలేటికే ముమ్మాటికి వేరేయోచనలేటికే ఓరామా
ఆపదోద్ధారకుండను మాటనిజమైతే యీప్రొద్దునీతనిఁ బ్రోచుటయేసాక్షి వేరే.
ధ్రువప్రహ్లాదాదుల ధ్రువముగ నేలినది ధ్రువమైననీతనిదిక్కుఁజూ మటేసాక్షి వేరే.
దీనజనపాలకుఁడనుమాటస్థిరమైతే మానకయీతని మన్నించుటయేసాక్షి వేరే.
ఆర్తత్రాణపరాయణబిరుదుగోరితె వీనియార్తిపోఁగదిమి నన్నాదరించుటెసాక్షి వేరే.
శరణన్నజనులనాక్షణమునఁబ్రోచేటి బిరుదునీకున్న నీతనిఁగాచుటెసాక్షి వేరే.
ఘనమైన భద్రనగరమునందుఁగలవేని తనరంగరామదాసుని నేలుటయెసాక్షి వేరే.

* అన విని రాముం డతిహర్షంబున జనకాత్మజతోడఁ
గొని తెత్తుము గోపన్న నిపుడు గోల్కొండకుఁ జని మాతోడన్.

గీ. అనుచుఁ బ్రియురాలి నర్మిలినాదరించి, తమ్ముఁగనుఁగొని రమ్ము పోదమ్మటంచు
లక్ష్మణునితోడ రాముఁ డాహ్లాదమొప్ప, వేసములు సేవకులరీతి వేసిరిట్లు.

మధ్యమావతిరాగము - ఆదితాళము.

జట్టీలాగులు దొడిగిరి రామలక్ష్మణులు
పట్టుదట్టీలు గట్టిరి రామలక్ష్మణులు
మోమునకాంతు లుట్టిపడఁ బొట్టుఁబెట్టిరి రామలక్ష్మణులు
పతాణిపాగ లట్టేశిరముఁనఁబెట్టిరి రామలక్ష్మణులు
గట్టుతోడ్త మన మిప్పట్టున గోలకొండతట్టునదృష్టియుంచి
గట్టిగఁ దానీష బిట్టడర నంతగపురంబున నట్టైజొరబడి రట్టుజేయుచు
గిట్టిపైకముఁబెట్టి దాసుని దిట్టముగ రక్షింతమనుచు జట్టీ.

పటాకత్తులుపట్టిరి రామలక్ష్మణులు
గట్టిగఁజేత దిట్టమౌడాలులు పట్టిరి రామలక్ష్మణులు
పసిఁడికతారిదట్టిలోఁ దట్టునజెక్కిరి రామలక్ష్మణులు
పైనపుట్టము లట్టే వలెవాటువేసిరి రామలక్ష్మణులు
యట్టిభక్తునిఁగాన మెట్టియుగములందుఁ
జుట్టితనకర్మముల నెట్టివిడిచెనుగాన
మట్టుమీఱినపుణ్యు మితనిది గట్టుగా మనమూరకున్నను
బెట్టుగాఁ బోసీయఁ డీతండిట్టిభక్తుని బ్రోవఁదగుననని జట్టీ.
జామా నీమాలుదొడిగిరి రామలక్ష్మణులు
సీతను గనుఁగొని ప్రేమ గనుఁగొనఁగ వెడలిరి రామలక్ష్మణులు
రామదాసుని క్షేమానఁదెత్తుమనిరి రామలక్ష్మణులు
చింతిలఁబోకు కామితమిత్తుమనిరి రామలక్ష్మణులు
కోమలాంగిరోనీవు కూర్మితో భక్తుఁడని
వేమాఱు తరిమిచెప్ప మేమాడకిపుడెచని
నీమమున నానామమెప్పుడు కామితార్థమటంచు దలఁచుచు
భామలకులోనగుచుఁ బేర్కొను రామదాసునిఁ బ్రోతుమనుచు జట్టీ.
కలికితురాయిచెక్కిరి రామలక్ష్మణులు
చెవులందు వజ్రముల యంటుజోళ్లు బెట్టిరి రామలక్ష్మణులు
పతకముల కాంతు లొలయహారములువేసిరి రామలక్ష్మణులు
చేతుల రత్నకలితకంకణములు బెట్టిరి రామలక్ష్మణులు
కలుములరాణి తమతలఁపుల మెలఁగ
భద్రాచల శృంగతటమున నిలఁబడిసిద్ధులు
వెలయఁగను శాంబరివిద్యాబలమునను జగమెల్ల వెలుఁగఁగ
మెలఁగురీతిని రామలక్ష్మణు లలరుచు గోల్కొండఁ జేరిరి జట్టీ.
ఘారాచౌకీలుదాఁటిరి రామలక్ష్మణులు
ప్రహరిగోడల మీఱఁగఁజౌకళించిరి రామలక్ష్మణులు
సంతోషరస మూరలోపలికిఁ జొచ్చిరి రామలక్ష్మణులు
రాజస మొప్ప జారీగఁ దలుపుదట్టిరి రామలక్ష్మణులు
ఘోరనరకమందు కారాగృహమునందు

జేరి వేదనఁ జెంది పారము ముట్టలేక
సారసాక్షు యటంచు పలుమఱు జీరి మొఱలిడు రామదాసుని
భారములు దొలఁగింపఁ దమమదిఁ గోరి రాజాంతఃపురముఁ జేరిరి జట్టీ.

వ. ఇవ్విధంబున సీతామహాదేవిచేత బోధింపఁబడి యార్తత్రాణ పరాయణుండగు శ్రీరామచంద్రప్రభుండు భక్తపరాధీనుండను బిరుదుఁ గాచికొనను పరమాంతరంగభక్తుండగు తనదాసుని చెర విడుదలఁ జేయింపఁదలంచి సర్దారులవలె వేషంబుల ధరించి గోల్కొండపురంబున రాజాంతఃపురంబునొచ్చి తానీషంజూచి మాటలాడఁగోరి వచ్చు సమయంబున రామదాసుగారు చెఱలో నేమిసేయుచున్నారనిన.

గీ. రాముఁ డీరేయి ననుఁ బ్రోవ రాక మసలె, నేని జీవంబుపైయాస మానుదునని
విషముగిన్నెను బెట్టుక విప్రవరుఁడు, మైమఱచి నిద్రఁ జెంద భూమండలపతి.
గీ. రయముమీఱఁగ రాజకార్యములు దీర్చి, భోజనముఁ జేసి మైభూతఁబూసివేడ్క భార్యతోఁగూడి లోపలిభవనమునను, గనులుమూసియు స్వప్నముఁగాంచి లేచి.

వ. ఆయవనభూపతి మేను చెమర్ప, మాటలు తొట్రుపడ, తత్తరంబున తనబిత్తరింజూచి, కంటినొకకల మత్స్యకంఠి నాకల నెఱింగించెద, వినుమని యిట్లనియె.

మోహనరాగము - ఆదితాళము.

కలకంఠి నేనొక్కకలఁగంటి వినవే
పలుకఁబోయిననీతో పలుకనోరాదదె జలరుహాక్షి మదిఝల్లుఝల్లుమనెనే కల.
ఇంతకుముందు నిరువురుజంటగ సంతసమలరఁగ సకియనాయెదురుగ
వింతలుగులుకఁగ వేవేగనిలువఁగ అంత నెవ్వరనఁగ నపుడిట్టులనిరిగ కల.
రామలక్ష్మణులట రఘుకులవరులఁట రామదాసుబంట్లఁట వారితలిదండ్రులఁట
రామదాసుపైకమఁటరశీదందఁబంపిరఁట తామియిచ్చిరశీదిట తడయక తెమ్మనినట్ల కల.
ఏమిహేతువొకాని యెన్నఁడిటులరాని యీమాయకలమాని నీమదికలఁగిన
రాముమహిమొకానియెఱుఁగనేరనుపూనిజాములోఁ దెలియునీజయాపజయములుఁగాని.

వ. ఈక్రమంబున స్వప్నంబుఁగంటినని తనస్వప్నవృత్తాంతంబు తానీష తనభార్యతో నుడువుచుండ శ్రీరామలక్ష్మణు లంతఃపురంబులోని కరిగి తానీష నిద్రించు శృంగారభవనకవాటంబు కరంబుల మీటి యిట్లనుచున్నారు.

గౌళిపంతురాగము - ఏకతాళము.

తలుపుఁ దీయుమయ్య తానీష నీదగు తలఁపు లీడేరెవయ్యా
అలనాఁ డభవుని యర్చించినఫల మఱచేతఁ గంటివయ్యా   త.
జాతినీతులేల భూతలమందు ప్రఖ్యాతిఁజెందితి లేవయ్యా
మాతలఁపున మిమ్ము మన్నింపఁ దలఁచిన మారుబల్కు వేమయ్యా   త.
మీచేతలెల్లను మేమెఱిఁగినారము మీకుఁ గోపమేలయ్యా
మాచేతనైనంత మాటాడవచ్చితె మర్యాద లేదేమయ్యా   త.
రామదాసునిఁదెచ్చి రచ్చలఁబెట్టేరు రాజస మేలనయ్యా
కామారివినుతుని కరుణకుఁ బాత్రునిఁ గష్టపెట్టఁగ రాదయ్యా   త.
పైకమిదిగో చూచి పరకామణిఁ జేసి పరువడి సెలవీవయ్యా
సాకల్యముగ భద్రాచలరామదాసునిఁ జయ్యనఁ బ్రోవవయ్యా   త.

ద్విపద.

అంతట తానీష యడలుచు లేచి, వింతగానున్న దీవిధముంచుఁదలఁచి
తొత్తరమందుచుఁ దరుణినిఁజూచి, యిత్తరియిచ్చోటి కెవరురాఁగలరె
కన్నట్టికల కిదికారణమేమొ, తిన్నఁగానే దలుపు దీసెదననుచు
దిగ్గునఁ బానుపుడిగ్గి తీవ్రంబు, తగ్గించి ధృతిచేతఁ దలుపోరఁజేసి
రత్నకాంతులతోడ రమణీయమైన, నూత్నాభరణము కాంతులుదిక్కులందు
ప్రబలఁబర్వగ ధరాపాలనశీలి, సభయుఁడై సరభససత్వరంబునను
తలుపుఁదీసినమించు తళతళమనిన, చెలువున దేహకాంతులు దీటుకొనఁగ
పటుతరంబుగ సింహబలులు తద్ద్వార, మటదాఁటి నిలఁబడ నర్కవంశజులఁ
గనుఁగొని తనమది కళవళమంది, యీనిశీథిని వీరలేయుపాయమున
పరువడివచ్చిరి ఘోరాలుదాఁటి, పురుషులే వీరలు పుణ్యులుగాక
యని మది వెఱఁగంది యంతనధైర్య, మును జెంది వారిమోములఁ జూడ్కినిలిపి
ఘనజాలములలోని గర్జనఁబోలు, ఘనతరోక్తుల నిట్టులనియెఁ దానీష

మధ్యమావతిరాగము - అటతాళము.

ఏదేశవాసులు రేకార్యమున మాయెడకువచ్చినవారలు
ఖేదమెంచఁబోక భీతియుడిగిఁజెప్పి మోదమందుఁడుమీరలు సర్దారులు   ఏదేశ.
సుందరాంగులగుచు సొంపొందుచున్నారు చూడఁజూడఁగవింతలు
మాగంధేభయానలఁగలసియుండుచోటఁగనియోర్వమీరంతులు నీవింతలు   ఏదేశ.
పోతుటీఁగనైనఁ బోనీయలేము మాపాలఁతులుండుగృహమునకు
మీరలాతప్పుపనిఁజేసివచ్చినదటులుండ వహ్వాయంతకఱుకునిజముగఁబలుకు   ఏదేశ.
సింగంబులఁగని సిబ్బిచూపువీరశేఖరులు మాభటులు
మీరు రంగుగఁబొంగుచు నంగవేయుచురాపొసంగిన దదియెటులు వీరిటులు   ఏదేశ.

హెచ్చుగవీరలు తెచ్చినద్రవ్యం బచ్చెరువాయెఁజూడ
యెంతోముచ్చటపడి మిమ్ము మెచ్చనేనడిగెద మోసితెచ్చినజాడ గన్గొనిచూడ ఏదేశ.
ఇంతద్రవ్యముమీర్మ లీయర్ధరాత్రిని నెందుకుఁదెచ్చితిరి
ఇంత సుంతప్రొద్దున్నది సూర్యోదయమైనచూతాములెమ్మనిరి కానిమ్మనిరి ఏదేశ.
పైకముదీసుక పలుమాటలాడక ఫారాలోపలికిఁబొండి
మమ్ము వేకువజామున వేధించుచున్నారు వెసనిద్రపోనియ్యండి వేగములెండి ఏదేశ.
గారడివిద్యలు ఘనముగమీయందుఁ గలదనిమదిఁదోఁచె
నేను కారుబారుజొచ్చి కచ్చేరిలో మీకార్యములెఱిఁగెదను పదపదమనెను ఏదేశ.

ద్విపద.

అనియిట్లుతానీష యాడినందులకు, ఘనమతిమంతులు కాకుత్స్థకులులు
కైతవంబునఁదమకార్యార్థమెల్ల, హితమతిఁదానీషకేర్పడఁజెప్ప
మదినెంచిరామలక్ష్మణులుమృదూక్తి, లదునుకుఁదగినటులాడిరిట్లనుచు.

మోహనరాగము - చాపుతాళము.

భద్రాద్రిపురము కాఁపురము సర్వోపద్రవహరము మాపురము
సద్రత్నస్థగితగోపురము బ్రహ్మ రుద్రాదులకగోచరము
భద్రమానసులై భజించిన రుద్రవినుతుఁడు భక్తులనునిరు
పద్రవంబునఁబ్రోతునని చిన్ముద్రచే నభినయముఁజూపెడు భద్రా.
పాయకభక్తవర్యులకుఁ దరణోపాయము గలిగేటికొఱకు
జాయతోదశరథుకొడుకు శుభదాయకుఁడై యుండుమనకు
కాయమస్థిరమనుచుఁ దెలియఁగ హేయ మగునిహసుఖములడఁగఁగ
జేయుతలఁపులొసంగి సులభోపాయమునఁ గడతేర్చునగము భద్రా.
తిరిగిపుట్టుక లేనియెడము పరమగురుఁడు దెల్పినమూలధనము
పరమాత్మునినామఘనము నిష్ఠాపరులకు నేకాంతస్థలము
విరివిగావ్రయమెంతఁజేసిన తరుగులేకను వృద్ధిఁబొందుచుఁ
బరమపురుషులఁ జేయుపురుషుని శిరమునను ధరియించునగము భద్రా.
శ్రీరామదాససంఘములు విశ్వాకారునికార్యసాధకులు
నారాయణాదినామములు వేడ్కఁగోరిన నొసఁగుబోధకులు
క్రూరబుద్ధిని రామదాసుని దారిఁదెలియక ఖయిదులో మీ
రూరకను బాధించుటలు విని వారిఁగనఁగావచ్చుభటులము భద్రా.
రామదాసులభక్తి దెలియకా యిట్లు బాములఁబెట్టుట మేలకా
భూమినిఁబుట్టుటయిందుకా నిన్నేమందును రాజ్యభారకా
కామివై కనుఁగానరాకను శ్రీమనోహరుకింకరులఁగూ
డీ మెయి నిగుడింపఁజెల్లునె రాముఁడే నినుఁబ్రోచుముందర భద్రా.

గోపన్నను బిలుపించు మా ప్రాపున నుండఁగఁబంచు
పాపరాధిననియెంచు సీతాపతినిమదినుంచు
యేపునను జగమెల్ల వెలుఁగఁగ గోపనను ప్రాపునను గొనియీ
శ్రీపురములోఁ జొచ్చితగ మాయాపురముబైటను వసింతుము భద్రా.

ద్విపద.

అనిన శ్రీరాములకామహాత్ముఁడు, మనముత్తల్లడమంద మతిఁగుందునిట్లనియె
ఆఱులక్షలపైకమాతఁడుబాకి, కారాగృహంబులఁ గనుఁగొనరాక
యీాతిబాధలఁబొంది యేగతిఁగానఁ, డాతనివిడువ మర్థము చెల్లకున్న
నన రామలక్ష్మణు లాతురుష్కునకు, భీకరాకారగంభీరులై యనిరి.

బిలహరిరాగము - ఆదితాళము.

ఇదిగోపైకముజూడండి భద్రాచలేశు లుదయానఁ బంపినారండి
సదయహృదయముతోడ మీరలు విదితముగ సమ్మతినిఁజూడుఁడు
కొదవలేకను పైకమంతయుఁ కుద్దుగాఁ జెల్లింపవచ్చితి మిదిగో.
కీడుమే లెఱుఁగంగనేరని బీడుదొరతనమాయె మిమ్ముల
జూడఁగానద్గుణములుండెడి జాడదోఁచెను నెమ్మనంబున నిదిగో.
మున్లెలెంచుక చెల్లుబెట్టుక చల్లనై మీాదైనయుల్లము
కల్లనింపఁగఁ గుల్లుమొత్తము చెల్లెననుచు రశీదొసంగుఁడు ఇదిగో.
రామదాసునితల్లితండ్రులు ప్రేమచేఁదమపుత్త్రుశుభగతు
లేమరక తెలిసికొనిరమ్మన భీమగతిమేమరుగుజెంచితి మిదిగో.
చెల్లిచెల్లములుండునని మీాయుల్లమునఁ దలపోయవలదు
పొల్లులాడము యట్టులుండినఁ జెల్లఁగట్టుద ముదయమైతే ఇదిగో.

గీ. అనిన మాటలఁదానీష యాలకించి, వీరలెవ్వరివారలో వివరముగను
దెలియనడిగెద నేనని తీవ్రమతిని, గపటవేషుల కిట్లనె ఘనతమీాఱ.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

ఎవరిసర్దారులు వహ్వా యెవరిపాలుకుమునవచ్చినారు
గోపన్న గారి సర్దార్లు మా ప్రాపునకోటినౌకర్లు
ఎందుకు నిటకువచ్చినారు మిమ్మెందులకైపంపినారు
తెల్లవారకముందు మీాకుఁ బాకి చెల్లఁగట్టె టందుకొఱకు
వహ్వా మీానామములేమి మీా వంగసమునకుఁబేరేమి
రామోజి లక్ష్మోజి నామం మాది రఘుకుల మనుకులనామం
కొల్వుఁగొల్చినవారుమీాకు మెచ్చి కూటికిచ్చుటఁదెల్పుమాకు
మూాఁడుతరములుగనున్నాము మమ్ముఁగాపాడి పెడుదురన్నము

కొలువుకొల్వఁగఫలమేమి యాకొల్వునవచ్చినదేమి
కొల్వఁ గొలుచుటలేలనయ్యా పొట్టకూటికే కాదఁటనయ్యా
మాపైకముఁ దెచ్చినారా బొల్లిమాటలాడఁగవచ్చినారా
మీపైకముఁదెచ్చినాము పొల్లుమాటలజాడ లెఱుఁగము
ఎంతపైకముఁదెచ్చినారు మీ రిపుడేమి చెప్పుచున్నారు
మీకెంతబాకీ చెప్పండి అది మీరిపుడె చెల్లించుకొండి
ఆఱులక్షలు యివ్వండి మీరాఁగల గోపనను జూడండి
ఆఱులక్షలు తేలేదండి మాకు అరువిచ్చేవారు లేరండి
మీరెంతఁదెచ్చినారండి మంచిపోరాటమాయెను లెండి
మూఁడులక్షలున్నవండి మీయెడ మాఱుపల్కు లేమండి
వేగఁదెచ్చినది యివ్వండి మీరోగముడిపెదను జూడండి
పదివేలు తెచ్చినామండి మీ పంతము మానమేలండి
మకురుగుణములు మీకు మెండు మా మర్జి ఫిరంగిలోగుండు
మర్జియెఱిఁగి నడవఁగలమా మనము విసర్జనఁ జేసిన ఫలమా
విడుదలఁగను తలఁపు లేదు మీయెడమాకుసంతృప్తిలేదు
జిడిగొన్న క్రోధమేలయ్యా మాకిడరానిదొకటిలేదయ్యా
బైరోయిచ్చుటసుంత మీబాటలనెఱిఁగెదనంత
భేటికొరకు వచ్చినాము మాబాటలెఱిఁగినవారిఁగనము
మీబాటలెఱుఁగ మాకేల వహ్వా శాబాసుయీమాటలేల
మాట లేల మీతోనింక మేము పూఁటబడక పోదుమింక
గోపన్నసర్దార్లుగసుకా మీ కేపట్లు ఖైదే గతిగాక
బాకీదార్లకు కద్దుఖైదు మేము బాకియేమాత్రములేదు
తెచ్చినపైకమివ్వండి మీ తెగులుమాన్పెదనుజూడండి
తెగులుమాన్పెడుదొరయుంటె నీకీ వగపేలవచ్చునుకంటె
మాయబ్బసొమ్ముకువగపా వద్దు మానుమనుచుజెప్ప నీవా
అబ్బబ్బలకు అబ్బలము మా శిబ్బందులందఱువినుము
తబ్బిబ్బుగాఁ బలికేరు మా డబ్బియగతిగానలేరు
గతిలేనివారలకెల్లా మేమె గతి యుల్లమునఁదేజరిల్లా
ఆర్లక్షులకుగతిలేదు మీ బోర్లఁబాటుగన్న చేఁదు

కోటిలక్షలు తేఁగలము యిట్టి చోటికేలవచ్చెదము
తగదనమీకింత తెగవా మా ధనమియ్యక యింతబిగువా
ధనము రాశిఁబోసివింత దంధనముఁ జేయఁదలఁచిరంత.

వ. ఇవ్విధంబున వాదించి రామమోహారీ లార్లక్షలు రాశిఁ బోసిన.

శంకరాభరణరాగము - ఏకతాళము.

రామమోహారీల రాశిఁజూచినంత తానిషాకును
శ్రీ రామచంద్రులకు రాజోపచారము జేయఁదోఁచెను రా.
రాజోపచారముల్ రక్తిజేయఁబూన రామునకును
యితఁడు రాజరాజనిమది రామచంద్రుఁడు రంజిల్లుచుండును రా.
ఆసనమిచ్చుట యర్హమనుచుఁదోఁచెఁ దానిషాకును
అతని మోసఁబుచ్చి పోవ మురియుచునుండెను రాముఁ డంతను రా.
పాద్యమిచ్చిన దోషపరిహారమనితోఁచె తానిషాకును
ఈ చోద్యముజరిపించి జుణుఁగఁదలచెను రామచంద్రుఁ డంతను రా.
అర్ఘ్యమిచ్చినఁ దనకనర్ఘ్యపదమనితోఁచెఁ దానిషాకును
శ్రీ భర్గుఁ డిచ్చినవరము దుర్ఘటమనితోఁచె రామునకును రా.
వరవస్త్రాభరణము ల్వాడి నివ్వఁదోఁచెను తానిషాకును
రఘువరుఁడు రసీదును వ్రాసి యియ్యమని వేగ లేచెను రా.
వేగిన రశీదు వెసనిత్తుపొమ్మనె యవనభూపతీ
మేము త్యాగమడుగ లేదు తక్షణమిమ్మనె రామభూపతీ రా.
కలందాను లే దేకరణినిత్తుననె యవనభూపతీ
నీవు కలఁత బెంచఁబోకు ఖండింతుననిపల్కె రామభూపతీ రా.
గడగడవడఁకుచు గతిమీ రెయనిపల్కె యవనభూపతీ
నీకు జడుపేల రసీదు వడిగనిమ్మనిపల్కె రామభూపతీ రా.
కలము లేదన తనకాండపుములికితో వ్రాయమనెను
తురక కలఁగి మశి లేదన్నఁ గరుణతోడ తమ్మపడిగఁజూపెను రా.
కాగితము లేదన్న వాక్యార్థమై మొలదట్టియిచ్చెను
నీవు జాగుసేయకుమిఁకఁ జనవలె రసీదు వ్రాయమనెను రా.
తానీష రసీదు తక్షణమిచ్చెను రామునకును
వేగ భానుకులేశులు బైలువెడలిరి రామదాసుఁజూడను రా.

వ. ఈప్రకారంబున తానీషకు రామలక్ష్మణులు పైకము చెల్లించి చెఱసాలలో నిడుమలం బడుచుండు రామదాసునకుం దామ తానీషచేం బుచ్చుకున్న రశీదును నియ్యందలంచి తానీషచందంబున రామలక్ష్మణులు రూపంబు దాల్చి చెరసాలం జేరవచ్చుసమయంబున రామదాసుగారు నిద్ర మేల్కని జాము ప్రొద్దుండుటంగాంచి యింకనైనా రక్షించరాదా జగన్నాయకా యనియు, రాముండు భద్రాచలంబున నున్నాండో లేండో యనియు స్తుతింపుచున్నారు.

సావేరిరాగము - చాపుతాళము.

ఉన్నాండో లేండో భద్రాద్రియం దున్నాండో లేండో
ఉన్నాండో లేండో యాపన్నరక్షకుండు యెన్నాళ్ళు వేండినం గన్నులకగపడం డు.
నన్నుంగన్నతండ్రి నాపెన్నిధానము పిన్నవాండయి తానెన్నండురాండాయె ను.
అంకొని నేనిపుడు చేకొనివేండితే రాకున్నాండయ్యయ్యో కాకుత్ స్థతిలకుండు ఉ.
వాటముగ భద్రాచలరామదాసుతో నాటలాడుటకు నాటకధారుండు ఉన్నా.

శా. రారా కృష్ణ యశోద ముద్దుతనయా రారా దయాంభోనిధీ
రారా దీనదయాపరా మురహరా రక్షించరా శ్రీధరా
రారా సారసనేత్ర కామజనకా రారా మునీంద్రస్తుతా
రారా భక్తపరాయణాచ్యుత హరీ రారా జగన్నాయకా.

వ ఈప్రకారంబున నున్నాండో లేండో యని విచారించి మరల 'రామాదన్య న్న కించన' యని దృఢనిశ్చయుండై సంబోధనం జేసి పరాకు చెప్పుచున్నారు

మ. అతికారిన్యుండ వీవు నిక్కముగ నిత్యాపన్నుండ న్నేను నీ
మతిలో నించుక జాలిపుట్ట దింక నే నేదేవుం జింతింతు నే
గతి యేత్రోవం జరింతు నన్య మెఱుంగ న్గాంక్షించి నీప్రాపుం జొ
చ్చితి నీచిత్తము యెట్లువచ్చిన సరే శ్రీభావనారాయణా.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

రామపరాకు రఘురామపరాకు స్వామిభద్రశైలధామ పరాకు
శ్రీవత్సకౌస్తుభసింహపరాకు శ్రీవల్లభాకారుణ్యపరాకు రామ.
అక్షయపాండవ పక్షపరాకు పక్షివాహన భక్తరక్షపరాకు రామ.
భద్రేభవరదానభద్రపరాకు చిద్రూపకరుణాసముద్ర పరాకు రామ.

హారమాణిక్యకేయూర పరాకు తారహారయశఃపూర్ణ పరాకు రామ.
కుంభనికుంభనిర్దంభపరాకు గంభీరసమర విజృంభపరాకు రామ.
ఖండాఖండయుద్దండ పరాకు చండప్రచండకోదండపరాకు రామ.
ప్రేమతోభద్రాద్రిధామపరాకు రామదాసపోషరామపరాకు రామపరాకు.

మ. వరదా యాదవవంశభూషణ హరీ వైకుంఠ దీనార్తిసం
హరణానంద ముకుంద మానిహృది బ్రహ్మానంద గోవింద శ్రీ
ధర నారాయణ శంఖచక్రధర రాధాలోల కృష్ణాచ్యుతా
మరసంసేవిత బర్హిపింఛయుత సన్మానీ జగన్నాయకా.

వ. ఇవ్విధంబున సంబోధించి పిలిచినం బలుకకున్న వెతనొంది మరల రాముని సెమ్మదిం జేర్చి పరాకుసేయక నామొఱ యాలకించవైతి వింక నైన నా కన్నులకుఁ గానుపించి ముచ్చటలాడవయ్యా స్వామీ యను చున్నారు.

శా. ఏరా జాలముసేయఁగాఁ దలఁచినా వేమోతలంపైనఁ గా
నీరా దీనులనేఁచ నీకు సరిగానే దోఁచెఁ గాఁబోలు నె
న్నో రూపంబుల సేయ నీమహిమ లేను న్వార్విగా మున్నె వి
న్నారా తాతయగారిముద్ర యెటులైనం దప్పదన్నట్లుగా
రారా నా కభయప్రదాన మియరా రామా మహీజాధిపా.

నాదనామక్రియరాగము - రూపకతాళము.

ముచ్చటైన నాడవేమిరా కోదండపాణి ముచ్చటైన నాడవేమిరా
ముచ్చటైన నాడవేమి ముదముతో మీపాదములు
మఱవకయెప్పుడు నామదిని విడువక దలంచెద నేను ముచ్చ.
ఎందాఁక నేవేఁడుకొందు నేమి సేయుదు నీవేళయందు
చెంతకుఁ జేరితినన్ను జేపట్టుమీఁక మ్రొక్కేను ముచ్చ.
పండ్రెండు యేండ్లాయె నేను బందిఖానలోనెయుండి
నల్లులు దోమలచేత నలుగుచున్నది దేహము ముచ్చ.
చైత్రవైశాఖములిపుడు చెప్పతరముగాదు యెంతో
తహశీలుసేయఁగ నాకు జామీనైన యెవ్వరులేరు ముచ్చ.
తానీషాగారువచ్చి తహసీల్ జేస్తున్నారు
కాసులుబంపించినన్ను కరుణచేఁ జెరవిడిపించు ముచ్చ.

నేనొక్కఁడను మీకు సుంతనాపై నెనరు లేదు
మాతల్లి సీతమ్మకైన మనవిఁ జెప్ప కెటుఁబోతివో ముచ్చ.
ఒంటరిగా నేనుంటె నింటిదగ్గిర యెవ్వరు లేరు
జంటాతో సీతాలక్ష్మణులు వెంట నెకూడి మీరొచ్చి ముచ్చ.
వేమారు శ్రీభద్రాచల రామస్వామి మీరిప్పుడు
రామదాసుని చేపట్టి రక్షించకున్న ముచ్చ.

వ. వేయివిధంబుల నిన్ను గొల్చినను గృపరాకపోయెఁగదా యిఁకను మాతల్లి సీతాముఖంబున నీసిగ్గుఁ దీసెద ననుచున్నారు.

కాంభోజిరాగము - జంపెతాళము.

శ్రీరామచంద్ర నీసిగ్గుఁదీతునుజూడు సీతమ్మ సమ్ముఖముగా
తారకుఁడవై భద్రధరణీధరమునందుఁ జేరినను బ్రోవకున్నారామన్నా శ్రీరామ.
కులగురునితో నెపుడు కలహమాడుచునుండు కుశికసుతు వెంటఁదగిలి
తలఁపనిష్ఠురమంత్రము నేర్చియంగనను తలధరణిడొల్ల నేసి
చెలఁగివాసవినొక్క చెట్టుమఱుఁగుననుండి చలపాఱిసమయఁ జేసి
తులలేని దుష్కీర్తికులమునకుఁ దెచ్చితివితులవదొరతనముఁ జేసి రామ శ్రీరామ.
కదలివనమున కేఁగి కందమూలాదులను కడువడిని దెచ్చియొసఁగి
ముదముననుగంటికినినిదుఁరదూరముఁ జేసివదలి యాహారవాంఛా
పదునాలు గేఁడులాపదనునోర్చి సదయుఁడై సేవఁ జేయా
తుదినొక్కనాఁడైన తోడనుచు మదినెంచి తోయమైనగొసంగి తేరామ శ్రీరా.
పరమపాతకవృత్తినురు కానలో సీతఁబరిపూర్ణ గర్భవతిని
సరగుననువిడుమన్నసుంచినీమది మెలఁగు తెఱఁగెఱిఁగిలక్ష్మణుండు
పరమపావనీ సీతవాల్మీకివనములోఁబరువడిని విడిచివచ్చి
పరమభక్తినినిన్ను భజియించువాని నెదురరాకురాకుపొమ్మంటివి లెమ్మంటివి శ్రీరా.

వ. ఇవ్విధంబున నిష్ఠురోక్తులాడియు రాముఁడు ప్రసన్నుఁడు గాకున్న నిన్నుఁ బరమభాగవతోత్తములగు ప్రహ్లాదాదు లెట్టుల భజించి కృతార్థులైరో యని నిందాస్తుతి సేయుచున్నారు.

కల్యాణిరాగము - రూపకతాళము.

ఆదరణలేని నీనామమంత్రపఠన మద్రి జేమని చేసెరా రామా.
అదెనీకు నామీఁదముద మెప్ప దయయుంటె మదిదెలిపిమాట్లాడరా రామా ఆదరణ.
పరమద్రోహిని నిన్ను పతితపావనుఁడనీ ప్రహ్లాదుఁడెట్లుతలఁచె
పరమపావని సీతనడవికంపిన పాపకర్ముసకుదయవచ్చునా రామా ఆదరణ.
పరబ్రహ్మమనుచునినుఁ బరమేష్ఠి యేరీతిఁ బ్రస్తుతియొనర్చి నమ్మె
పరసతులనక యిలను భంగపరచినవాని వరలక్ష్మియెటుమెచ్చె రామా ఆదరణ.

ఎన్నఁగాశబరియెంగిలి భక్షణముఁ జేసినట్టి వ్యభిచారి వీవో
నిన్ను నమ్మఁగరాదు నినుదైవమనరాదు నిజము యీమాటకును రామా ఆదరణ.
ఆదరణలేని నీనామమంత్రంబనుచు నాడిలిని నినుఁదూరితి
ముద్దుమాటలుగాని మూర్ఖవాదముగాదు మురహరా ననుఁగావు రామా ఆదరణ.
ముద్దుమోమిటుఁజూపి ముదమొప్పరక్షించు భద్రాద్రిపురిపాలకా
వద్దురా కృపనేలు రామదాసుతో నీకు వైరమా చలమా రామా ఆదరణలేని.

వ. రామదాసుగా రిప్వ్విధంబునఁ బండ్రెండు సంవత్సరంబు లా చెఱలో తానీషచేఁ బడరానిబాధలం బొందుచుండియు రామునికంటె రక్షకులు లేరని దృఢత్వంబు వహించి ఆడుచుఁ బాడుచు వినయంబున నిష్ఠురవాక్యంబుల నిందాస్తుతులఁ బలుదెఱంగుల స్తుతియించియు రాముండు తనకు ప్రసన్నుండు గాకుండుటకై వగచి సత్వతామసాహంకారంబున రామునిఁగూర్చి నన్ను రక్షింపకుంటివా నీగురుమాతృపితృభ్రాతృకళత్రంబులకుఁ దప్పినవాఁడ వగుదువని యానఁబెట్టుచున్నారు.

కాంభోజిరాగము - చాపుతాళము.

ఆర్తిఁజెందిన నన్నాదరింపకున్న యానబెట్టుదు
నీ మూర్తిఁజూపకున్న మొగసాలనిలఁబడి మొరలుబెట్టుదు.
ధ్రువునిభక్తికిమెచ్చి దృఢపదమిచ్చితి వల్లనాఁడు
అట్లు సవరణగా నన్ను సంతరింపుము సీతాదేవితోడు
నక్రూరుఁడైన యక్రూరునిఁ బ్రోచితి వల్లనాఁడు
అట్లు శక్రపూజితనాదు జాలిమాన్పుము వసిష్ఠుతోడు.
వడికుచేలునవారి సంపదలిచ్చితి వల్లనాఁడు
అట్లు జడుపుఁ దీర్చినన్ను సరసఁజేర్పుము నీతండ్రితోడు.
కాకాసురునిగృపఁ గైకొనికాచితి వల్లనాఁడు
అట్లు పాకారివినుత నాచెఱబాధ మాన్పు కౌసల్యతోడు.
పాంచాలిమొరవిని పక్షముంచితివీ వల్లనాఁడు
అట్లు వాంఛలీడేర్పుము వైకుంఠవాస లక్ష్మణునితోడు.
ప్రహ్లాదునిపరమభక్తినిఁ గాచితి వల్లనాఁడు
అట్టు లాహ్లాదమున నన్నాదరింపుము శత్రుఘ్నుతోడు.
శబరిభక్తికిమెచ్చి చవిగొంటివెంగిలి యల్లనాఁడు
అట్లు శుభమఁలొసఁగినన్ను సురనుతచేపట్టు భరతుతోడు.
బాధలఁబడఁజాల భద్రాద్రివాస నీతోడు
చలము సాధింపకువిభవము చవిఁగొందు నీదుపాదములతోడు.

మ. కరి నేలింది వాలికిక్క ద్రౌపదికిఁ గోక ల్మెచ్చి యిచ్చింది ద
బ్బర కాకాసురునిం గటాక్షమునఁ జేపట్టిం దబద్ధం బహో
శరణన్న న్బగవానితమ్మునికి రాజ్యం బిచ్చుట ల్గల్ల యి
త్తరి నన్నేలిన నిక్క మీకథ లనంతా భావనారాయణా.

వ. అని యివ్విధంబున సత్వాహంకారంబున రాముని పితృమాతృ గురుభ్రాతృలఁ గానలుపెట్టి మఱల స్వామీ యిట్టి స్వాతంత్ర్యంబు వహించి మహాపాతకంబునకు లోనైతినని యపరాధక్షమాపణంబుఁ జేసి పరమభక్తుం డగుట పెట్టిన యానలను దీర్చుచున్నారు.

కాంభోజిరాగము - చాపుతాళము.

అపరాధినై నేనానలుబెట్టితి నమరవందితా
యిదే నెపము జేసుకనన్ను కృపఁజూడమరువకు నిర్మలస్థితా అపరాధి.
గురునియానఁదీరె కరుణింపఁజూడుము కాకుత్ స్థాన్వయా
నన్ను సరగునఁ బ్రోవు కౌసల్యయానదీరె సజ్జనప్రియా అపరాధి.
ఈతప్పుఁగావు నీ తాతయానదీరె భూతనాయకా
రామ సీతయానదీరె శీఘ్రముకృపజూడు శేషతల్పకా అపరాధి.
భరతునానదీరె భారకుఁడవునీవె భక్తవత్సలా
అత్యాతురుఁడనుగావు శత్రుఘ్ను నానదీరె పరమనిర్మలా అపరాధి.
మీవాఁడఁబ్రోవు సౌమిత్రియానదీరె మేఘశ్యామలా
రామ యేవారిఁజూచిన నీవారలై నారు భావలోలా అపరాధి.
నీపై యానదీరె నిజముగ నన్నేలు నిగమసంస్తుతా
రామ నీపాదముల యానబా పెదనన్గావు భూపుత్రీయుతా అపరాధి.
వాసియౌభద్రాద్రి వాసుఁడవై రామదాసు నేలవా
నీకు దోసిలొగ్గినవాఁడఁ గాసిఁబొందితి శ్రీనివాసరాఘవా అపరాధి.

వ అని యివ్విధంబున యానలుదీర్చి వివేకదృష్టిచే నెన్ని దినంబులు బ్రతికియుండినను నొకదినంబున మరణంబు నిత్యంబై యుండ యేల నీ గతి జీవితాశఁగోరి విలపించుట యీవిషంబు గ్రోలి తనువు విడచి యవ్య యంబగురాముని నిలయంబుఁ జెందెదనని నిశ్చయించి యిట్టిసమయంబున సమస్తదుఃఖంబులం బరిత్యజించి యారాముని హృదయకమలకర్ణికయం దుంచి పూజింతుఁగాక యని దేహపరిత్యాగంబునందు దృఢనిశ్చ యుఁడై అహో భద్రశైలనివాసా నీకు మానసపూజ సేయ నుప క్రమించెద నను రక్షింపకున్నను నేఁజేయు పూజలనైనను గైకొనుమని రాముని సన్నిధానంబు కల్పించుకొని యిట్లనుచున్నారు.

శా. ప్రారబ్ధం బెటువంటిదో తెలియ దీపంచేంద్రియంబుల్ మహా
ఘోరం బైనవికారము ల్సలుపు నీగోష్ఠెట్టు నా కబ్బునో
కారుణ్యాకర దీనరక్షక నుతు ల్గావింతు నెట్లైన న
న్నేరందీసి యనుగ్రహించఁ గదవే స్వామీ జగన్నాయకా.

ద్విపద.

శ్రీరఘుకులసుధాసింధుసంపూర్ణ, తారకనాయకా తారకరామ
కౌసల్యగన్న చక్కనిముద్దురామ, భాసురమగు జగద్వ్యాపకరామ
పాషాణమైచట్టుపడినయహల్య, నతివఁజేసిన పావనాచార్యరామ
నిరతంబు దేహంబు నీడచందమునఁ, బరగసౌమిత్రినిఁ బాయని రామ
భరతుఁడు ప్రార్థింప పాదుకలొసఁగి, ధరణినేలించిన దశరథరామ
శత్రుఘ్నునందు వాత్సల్యంబుగలుగు, శత్రుభీకరరామ సర్వేశరామ
అనురక్తిసీతవామాంకపీఠమునఁ, బనుపడిరాణించుపట్టాభిరామ
మునులుమోహింప నవమోహనాకార, మునిగణనారదమునివంద్యరామ
ఆటోపమునవచ్చు తాటకిఁబట్టి, వేటలాడినరణవిజయాంకరామ
బాహుబలమునను సుబాహురాక్షసుని, మోహారంబణఁచిన మురవైరిరామ
ప్రాంజలీకృతహస్తుఁడై పాదములను, నాంజనేయుఁడుపట్ట నలరారురామ
శబరిభక్తికి మెచ్చి సాయుజ్యమొసఁగి, నిపుణకీర్తులచేత నెలకొన్నరామ
కాంచనహరిణము కాండమొక్కటను, పంచత్వమొందించి పరగినరామ
శరణుజొచ్చినవిభీషణునిఁజేపట్టి, యిరవొందఁగా లంక నిచ్చినరామ
జలరాశిగర్వభంజనముఁగావించి, తిలకించికోలకుఁ దెచ్చినరామ
పరగధర్మము నాల్గుపాదములనడువ, పరగంగరాజ్యంబు పాలించురామ
ధ్యానము సేతుచిత్తముననీమూర్తి, యానందమొంది నే నార్తితోరామ
ఆవాహనము సేతు నతిశీఘ్రముగను, రావయ్య నీలనీరదగాత్రరామ
నవరత్నసింహాసనము సమర్పింతు, నవిరళభక్తిచే నలరుచురామ
నిరుపమాంబువులచే నీకొసంగెదను, కరమర్థినర్ఘ్యముఁ గైకొమ్మురామ
ఘుమఘుమవాసించుపునుఁగు జవ్వాది, నగరు గంధము నీకు నర్పింతురామ
సన్నజాజులు మంచిసంపంగివిరుల, పున్నాగములనిన్నుఁ బూజింతురామ
క్రమమున నీకుఁ బ్రకాశింపఁజేతుఁ, దిమిరాపహార మగుదీపము రామ
సారంపురుచులచేఁ జతుర్విధాన్నములు, ఆరగించఁగనీకు నర్పింతురామ
కర్పూరసంయుక్త క్రముకపర్ణములు, నర్పింతు నీకు ప్రియంబుగరామ
కెంపురాజోతులఁగీలించి మించు, నింపుగనివ్వాళు లిచ్చెదరామ
మిసిమిదిక్కులమించు మీకిరీటమున, పొసఁగనిడుదును మంత్రపుష్పంబురామ
జడిగొనిముత్యాల జల్లులువెలయ, గొడుగు గైకొనుమిమ్ముఁ గొలిచెదరామ

అడపముగొని పండుటాకులుమడిచి, యెడనెడతాంబూల మిచ్చెదరామ
శృంగారముగను మీచెంగట నిలిచి, బంగారుపడిగము పట్టెద రామ
రంజిల్లుమీశరీరము సెగదీర, వింజామరల మీకు విసరెద రామ
ఉడుగుకెంపులను రాణించుపాదుకలఁ, దొడరిమీపాదములఁ దొడిగెదరామ
ప్రణుతియొనర్తు మీపదపద్మములకు, ఘనమతిసాష్టాంగనతులఁ శ్రీ రామ.

వ. ఈక్రమంబున రామదాసుగారు మానసధ్యానక్రమంబున రామసాన్నిధ్యంబుఁ గల్పించుకొని మానసపూజసేయ నారంభించుచున్నారు.

శంకరాభరణరాగము - చాపుతాళము.

ఆరాధయామి శ్రీ నారాయణానంత ఘోరసంసారవిదూరనిస్సారా.
ఆరాధయామి శ్రీరఘురామా అహ మారాధయామి శ్రీరఘురామా.
ఆవాహనాదిషోడశోపచారము సోఽహం బ్రహ్మమ్ముల దేహాభిమానముల
నావాహయామి శ్రీరఘురామ అహ మావాహయామి శ్రీరఘురామా.
భాసురమైనహృత్పద్మమునందు నివాసుఁడవైనట్టి వాసుదేవనీకు
ఆసనమిదిగో శ్రీరఘురామా సింహాసనమిదిగో శ్రీరఘురామా.
విద్యుత్ప్రకాశా విద్యానాశన శర్వబోధ్య వేద్యసంవేద్య చిద్రూపా
పాద్యములిదిగో శ్రీరఘురామా నీకు పాద్యములిదిగో శ్రీరఘురామా.
స్వర్గాదిభోగముల దుర్గతిగానెంచి సర్గప్రాణేంద్రియవర్గాదుల
నీ కర్ఘ్యములిదిగో శ్రీరఘురామా నీ కర్ఘ్యములిదిగో శ్రీరఘురామా.
వాచామగోచర యో చిదాత్మకసర్వ వాచ్యార్థములు మాని మీచెంతఁజేరుట
యాచమనము మీకు రఘురామా శుద్ధాచమనము మీకు రఘురామా.
పంచభూతోత్పన్నపంచేంద్రియ మనః పంచప్రాణముల నుంచుటమీయందుఁ
బంచామృతము నీకు రఘురామా నీకు పంచామృతము నీకు రఘురామా.
మానాభిమానములు మాని సువిజ్ఞానస్వానుభవమునందు మీనామామృతశుద్ధ
స్నానములిదిగో శ్రీరఘురామా శుద్ధస్నానములిదిగో శ్రీరఘురామా.
చిత్రవిచిత్రమాయాకల్పరహిత చిద్రూపతేజాకాశావస్తుఁడవగునీకు
వస్త్రములిదిగో శ్రీరఘురామా కాంచన వస్త్రములిదిగో శ్రీరఘు.
అజ్ఞాననాశన ప్రజ్ఞానఘన సర్వయజ్ఞపావకనీకు సుజ్ఞానసూత్రము
యజ్ఞోపవీతము రఘురామా సు యజ్ఞోపవీతము శ్రీరఘు.
అచలత్వామరత్వ అగణితానందాప్తి అచలత్వామరత్వ ఆద్యంతరహితత్వ
ఆభరణములొప్పు రఘురామా రత్నాభరణములొప్పు శ్రీరఘు.
బంధమోక్షములేక నందఱియందున్న సుందరరూపానందగోవింద శ్రీ
గంధమిదిగో నీకు రఘురామా శ్రీగంధమునిదిగో నీకు రఘు.
తెలివిమఱపులులేక కలకాలమందుండి తళుకుతళుకున సిరులొలుకుచిదానంద
తిలకములిదిగో శ్రీరఘురామా కస్తూరి తిలకములిదిగో శ్రీరఘు.

ఈక్షణంబున నీదీక్షనుగావించి పక్షివాహన నిన్నీక్షించుట యనెడి
యక్షత లివిగో శ్రీరఘురామా మంచి యక్షత లివిగో శ్రీరఘు.
దుష్ప్రజ్ఞలనుమాని సత్ప్రజ్ఞలను బూని నిష్ప్రపంచుఁడనీకు స్వస్వరూపజ్ఞాన
పుష్పములివిగో శ్రీరఘురామా స్వర్ణపుష్పములివిగో శ్రీరఘు.
నాపాలిదైవమ యోపరమేశా నీపాలఁ బడితిని కాపాడవేరామ
ధూపము లివిగో శ్రీ రఘురామా నీకు ధూపము లివిగో శ్రీరఘు.
పాపనాశన నామరూపరహిత సర్వవ్యాపక విజ్ఞానదీపమై 'వెలుఁగొందు
దీపములివిగో శ్రీరఘురామా నీకు దీపము లివిగో శ్రీరఘు.
దేవాదిదేవ సుపావనచారిత్ర జీవపరమాత్మైక్యభావభావాతీత
నైవేద్యము నీకు రఘురామా మహానైవేద్యము నీకు శ్రీరఘు.
దంభదర్పాద్యహంభావములుమాని శంభుపూజిత చిద్బింబమంచని యెంతు
తాంబూలమిదిగో శ్రీరఘురామా తాంబూలమిదిగో శ్రీరఘు.
దానవనాశన దామోదరానంత దీనపోషణ నీకు దానమిత్తు మనో
దక్షిణలిదిగో శ్రీరఘురామా మనోదక్షిణలిదిగో శ్రీరఘు.
నత్రసూర్యోభాసితచంద్రతారకా సత్యప్రకాశనిరంజన
నీరాజనంబులు శ్రీరఘురామా ఉత్తర నీరాజనంబులు శ్రీరఘు.
సంతసంబున నేకాంతభక్తిని నిరంతరంబును శుద్ధాంతఃకరణుఁడగు
మంత్రపుష్పములివిగో శ్రీరఘురామా నీకు మంత్రపుష్పములివిగో శ్రీరఘు.
వ్యష్టిసమష్ట్యాదిసృష్టి రహిత బ్రహ్మనిష్ఠతోఁదుత సంతుష్టుండగుటయె
సాష్టాంగనతులు శ్రీరఘురామా నీకు సాష్టాంగనతులు శ్రీరఘు.
స్వామిభద్రగిరిధామ పావననామ సోమసూర్యనేత్ర రామదాసుఁడనై
నీమముగఁ జేయుదు రఘురామా పూజ నీమముగఁ జేయుదు శ్రీరఘురామా.

వ. ఇవ్విధంబున మానసపూజఁ గావించి తన్మయంబున నిర్మలాంతఃకరణంబున రామునింగూర్చి రామభజన సేయుచున్నారు.

మ. ఖగరాడ్వాహన కైటభారి రిపుజిత్కంఠీర వానంత ప
న్నగరాట్తల్పశయాన వేణుమురళీనాదానుమోదాత్మ స
న్నిగమాంతస్తుత భక్తవత్సల హరీ నిత్యానుకంపానిధీ
నగరాడ్ధీర నృసింహ విష్ణుపరమానందా జగన్నాయకా.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

రామం రామం రామం శ్రీరఘు రామం రామం రామం.
నరహరి దేవ జనార్దన కేశవ నారాయణ కనకాంబరధారీ రామం.
రవికులాభరణ కపిసుతసఖ్యా రాక్షససంహార రాజసేవితా రామం.
పన్నగశయనా పతితపావనా కన్నతండ్రి యోకరుణాసాగర రామం.

కంతుజనక త్రిపురాంతక నరహరి సీతానాయక శ్రీరఘునాయక రామం.
సుందర శ్రీధర మందరోద్ధరా మకుటభూషణా మృద్భక్షక హరి రామం.
నందనందనానందముకుందా బృందావన గోబృంద విహారీ రామం.
వామన మాధవ వైకుంఠాధిప దేవావన ప్రాగ్దేవవిదారీ రామం.
పంకజలోచన పరమదయాళో శంకరనతనుత సర్వేశ్వర హరి రామం.
పుండరీకవర దాండజవాహన చండనిశాచర ఖండనధారీ రామం.
అంబరీషవర దాంబుజలోచన అంబుధిబంధన అమితపరాక్రమ రామం.
భానుకులేశా భవభయనాశా భాసురహాసా భద్రగిరీశా రామం.

వ. ఇవ్విధంబునఁ జెఱలో నత్యంతదుఃఖార్తుండై రామస్మరణ జేయుచు మైమరచియున్న దాసునిం గాంచి శ్రీరాముండు లక్ష్మణుం జూచియిట్లనియె.

*అన్న లక్ష్మణా చెఱలోనికి నీ వతిశీఘ్రంబునఁ జనుము
విన్నఁదనంబున దాసుఁ డున్నవాఁ డెన్నికతోఁ గనుము.
గిన్నె నున్న విషమంతయుఁ జల్లుము తిన్నఁదనముగాను
గ్రన్నన దాసునిఁ జూడవలయును వెన్నడి వచ్చెదను.
అని గోల్కొండనబాబు కైవడిని యాకారముఁ దాల్చి
వెనుకొని తనతమ్మునితో నడిచెను విబుధులెల్ల మెచ్చన్.

ఆ. త్వరగలక్ష్మణుండు చెఱసాలకరిగిన, రామదేవుఁడపుడురయముగాను
లోనికరిగి కాంచెదీనుఁడై పడియున్న, రామదాసుఁ బోలురామదాసు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

రామదాసునిఁజూచిరి రామలక్ష్మణులు రామదాసునిఁ జూచిరి
సీమమెప్పుఁదానీష పైకమును తాముచెల్లగట్టిన తక్షణమున రామ.
గనుఁగొన ఘోరముగాను పద కరముల శృంఖలములను
పెనఁగొని జడలమరగను మనమున దము మరవకను
యినకులతిలకా యిటు చేయుంట మగతనమే
యాశ్రితజనపాలకుఁ డనుఘనకీర్తిఁ గైకొనలేవైతివి
కనికరంబుగనుఁగొనఁ గలికమునకుఁ గనుబడదీక యేమనఁగల తండ్రీయని
మనమునఁదోఁచినదుఃఖంబునఁ గనుంగవ నశ్రువులుంచుక
మన్మథజనక నీవె గతియని మైమరచిన రామ.
నల్లులు దోమలు దేహము చిల్లులు చేయఁగను
తల్లడిల్లిపగను దాసుం డుల్ల మెఱియగాను
ముల్లోకంబున నెల్లజనులు శ్రీవల్లభుఁ డీతఁడు చల్లనివాఁడని
కొల్లగబాడఁగ నుల్లసిల్లి నాయుల్లంబును నీపల్లవపదముల
కిల్లుఁ జేసి నీవల్లకిఁ గైకొని యల్లదిఁ బాడినఁ గల్లలాడునీగొల్లబుద్ధి

నా కెల్లఁజూపి నన్నల్లరిచేసితి వొల్లప్రాణమును రామ.
రామరామయనుచు భక్తుని ప్రేమఁజూడుమనుచు
సామజవరదాయనుచు నా స్వామివినీవనుచుఁ
గామజనక నానీమము దప్పక రామరామ శ్రీరామరామ
యని వేమఱుపొగడుచుఁ గామ మోహముల కామించక
నీధామము చేరెద నీమహీతలములో మముఁ బ్రోవనీ
రామనామమును కామింపరు జనులో మహాత్మ యిది
నీమనముననిడి స్వామిభద్రగిరిధామ ప్రోవుమను రామ.

వ. ఇటులున్న దాసునిం గాంచి.

* కన్నులనీరిడి రామచంద్రుఁ డాపన్నునిఁ జూచుచునుండెన్
అన్నయాజ్ఞఁ గావించి లక్ష్మణుఁడు హాజరుగా నుండెన్.
రాముఁడు దాసుని కృపతోఁజూచుచు రంజిల్లుచు నిట్లనియెన్
రామదాస నీభక్తికిమెచ్చెను రాముఁడు లెమ్మనియెన్.
అనవినిదాసుఁడు కన్నులువిచ్చెను నానందాశ్రువులొలుకన్
ఘనవేగంబున లక్ష్మణుఁదోడుక కాకుత్స్థుఁడు జరిగెన్.
వింతయిదేమని వెదికెనుదాసుఁడు విషముంచినపాత్రమును
కంతుఁజనకుఁడీవింతఁ జేసెనని స్వాంతంబునఁ దలఁచుచును.

వ. లేచి నలుదిక్కులు గలయంజూచి తా నుంచినస్థలంబున విషంబును తత్పాత్రంబునుంగానక కారాగృహంబగుటపుడమింజేయిడితడవిన విషంబు మన్నునంగలసిబోరగిలంబడియున్న పాత్రంగాంచియిది రామునిమాయావిశేషంబని తలంచి అహో రామచంద్రప్రభో యేల యింత రాపుచేసెదు నీమహిమ లెటింగి వర్తింప నేర్చువార లెవ్వరు స్వామీ యనుచున్నారు.

సీ. భరతశాస్త్రముల దప్పనియాట లటుపెట్టి ధూర్తకోణంగిగంతులకు మెత్తు
మహిఁ దిరుమాముడిమంత్రంబు లటుపెట్టి నేరక నారన్న నెరయమెత్తు
వేదపారగుల వివేకంబు లటుపెట్టి వెలివాడదాసళ్లవిందు మెత్తు
దోమిచ్చునట్టిసాధులనేస్త మటుపెట్టి తెరవాటుగొట్టుతస్కరుల మెత్తు
తే. పూజ లటుపెట్టి యెరమట్టిపూజ మెత్తు, గిరులవనివారి నటుపెట్టి యెంరుత మెత్తు
బంధువర్గంబు లటుపెట్టి పరగమెత్తు, నీమహిమఁ దెలియుండు రెవ్వరో మహాత్మ.

కల్యాణిరాగము - రూపకము

ఏమయ్యా రామ బ్రహ్మేంద్రాదులకునైన నీమాయఁ దెలియవశమా
కామారివినుతగుణధామ కువలయదళశ్యామ ననుగన్నతండ్రి రామా ఏ.

సుతుఁడనుచు దశరథుఁడు హితుఁడనుచు సుగ్రీవుఁ డతిబలుం డనుచుఁ గపులూ
క్షితినాథుఁడనుచుభూపతులు గొలిచిరిగాని పతితపావనుఁడనుచు మతిఁదెలియలేరైరి ఏ.
చెలికాఁడనుచు పాండవులు విరోధిపటంచు నలజరాసంధాదులు
కలవాఁడవనికుచేలుండు నెఱిఁగిరిగాని జలజాక్షుఁడనినిన్ను సేవింపలేరైరి ఏ.
నరుఁడవనినరులు తమ దొరవనుచు యాదవులు వరుఁడనుచు గోపసతులు
కరివరద భద్రాద్రిపురనిలయ రామదాస పరమాత్ముఁడనినిన్ను భావింపలేరైరి ఏ.

వ. ఇవ్విధంబున రామదాసు చెఱలో శ్రీరామదేవుని మహిమాభి వర్ణనంబు సేయుచుండ తానీష యారేయి నంతఃపురంబున జరిగినవృత్తాంతంబున కాశ్చర్యమగ్నుండై భార్యాద్వితీయుండై యాలోచించుచు వేగుట్యయు తనముందు రాసిబోసియుండు రామమోహారీలం గాంచి తాఁ గన్నది కలగా దనియును యిది రామదేవుండుఁ జేసిన లీలలని యెఱింగి తనభార్యామణితో నిట్లనుచున్నాఁడు.

శహానరాగము - ఆదితాళము.

కలికిరో నేఁగన్న కలనిజమాయెనె కలకలకలికదీరనే.
కలకలస్థితులన్ని మేల్కనఁగలిగెనటులనె తెలియఁబలికెదఁ
దలఁపులిఁకనీ దేర మనకిఁక తలకవలవదు ధన్యులైతిమి కలికి.
రామలక్ష్మణమూర్తులే భద్రాచల ధాములైనవారలే
రామదాసుజవాన్లటంచును రామదాసుండనిపె ననుచును
రామదాసుని బాకిపైకమును తామిపుడె చెల్లించిపోయిరి కలికి.
భక్తపరాధీనులే శ్రీరాములు భవభయ పరిహారులే
భక్తశేఖరుఁడైన యలగోపన్న బందీఖాన బంధ
విముక్తునిఁగఁ జేయుటకుఁ దామనురక్తితో విచ్చేసిరిట్టుల కలికి.
కరుణారసమూర్తులే గరితరో వినవె పరికింపలేవైతివే
కరిమకరిచేఁజిక్కి హరిహరికరుణజూడు మటంచు మొఱలిడ
కరినిఁగాచినకరణి నాతని బిరబిరను కరుణించిచనిరి కలికి.
విపులశాంతమతులె సుందరులె కపటమానసయుతులే
కపటనాటకసూత్రధారులె కామితార్థ ఫలప్రదాతలె
అపరిమితకరుణాకటాక్షులె యార్తజనశరణైకదక్షులె కలికి.
పతితపావననాముఁడే శ్రీరాముఁడు నతభక్తజనపాలుఁడే
అతిపవిను శ్రీహరిమనం బేకాంతభక్తుం డెఱుఁగుఁగావున
నతనికతని కభేదమగుటను యతనిపని తనపనిగఁ జేసెను కలికి.
మున్నుఁజేసిన సుకృతఫలమున రామన్నను బొడఁగంటినే
కన్నుగానక పెద్దలకు నమకారములు నేఁ జేయునదిమది
యెన్నకను మన్నించి దర్శనమిచ్చిపైకముఁ గట్టిపోయిరి కలికి.

ఏమితోఁచకపోయెనే శ్రీరాముల మోముఁగన్గొనినంతనే
యేమితోఁచక పోవఁటేమో యేమహామహిమాయలేమో
రామలోభాత్ముఁడను నేనా స్వామి మహిమలు తెలియనేర్తునె   కలికి.
ఎంతకరుణఁజూడవే శ్రీరాములు వింతఁజేసెఁగదవె
చింతఁదీర్చును రామదాసుం డెంతభక్తుం డౌటనో భగ
వంతుఁడని నేనెఱుఁగనైతిని పంతగించితి తుచ్ఛమతినై   కలికి.

వ. ఇవ్విధంబున రామునకు తానపచారంబు జేసినవాఁనిఁగా భావించి మఱియు నేమని దుఃఖింపుచున్నాఁడు.

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

బిస్మల్లా ఇర్‌రహిమాన్ నిర్‌రహీమ్

బనామేజహాన్ దారే జాన్ ఆఫ్‌రీఇ, హాకీమే సఖున్ బర్ సుబా ఆఫ్‌రీఇ
ఖుదావన్ద్ బర్‌షీన్‌దయే దస్‌గీర్, కరీమేకతాబర్‌ష్ ఒపోసిష్ ఫిసీర్,
చెవున్‌ర్ ఆవరమ్ అన్‌నంగే తర్‌దామనీ, మగర్ ఇజ్‌న్ పేషావరం కయేకనీ
ఫకీరం బజుర్‌మే గునాహం మగీర్, గనీరాతఋహం బువద్ బర్‌ఫకీర్
బిన్ ఆల్ నయాపూర్ దం ఇల్లావుమీద్, ఖుదాయాసీ ఆఫ్ అం మకున్ నావుమీద్.

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

తెలియక నే మోసపోతినీ దేవదేవుఁడని తెలియనైతినీ.
నలినాక్షి వినవె కేవలమగు శ్రీభద్రాచలధాములైన
శ్రీరామలక్ష్మణుల నిశ్చలముగ వివరించనైతినిఁజాల నిసిలో
ద్వారమందున తలుపుఁగొట్టుచుఁబిల్వఁగా సామాన్యులనియెంచుకొంటిని   తెలి.
రక్షించుమనివేఁడనైతిని ద్రవ్యాపేక్షగల్గినవాఁడనైతిని
తత్క్షణమున నాయులక్షలవరహాల్నిర్లక్ష్యముగ నొసఁగిన సాక్షాత్కారులను
పక్షమున కరుణాకటాక్షావీక్షణాలంకార దానవ
శిక్షసజ్జన పక్ష భువనరక్ష నను రక్షించుమని నే   తెలి.
కనకాసనమియ్యనైతిని కస్తూరిగంధమ్ముఁ బూయనైతినీ
ధనముఁజూచి మోహమునఁ దబ్బిబ్బైతిని మనముననతఁడాదేవుఁడనుచు
భక్తివినయ పూర్వకముగను బొగడుచు వేగమున శ్రీపాదపద్మము
నెనరుమీరఁగఁ బట్టుకొని నన్నేలుకొమ్మని యడుగనైతిని   తెలి.
పసిఁడిశాలువఁ గప్పనైతిని మంచి పన్నీరునేఁ జిల్కనైతిని
విశదంబుగలంక వేగమెకృపతోను దశకంఠానుజునకు మసలకయొసఁగియు
శశిముఖి సీతతో భద్రాచలమునను వసియించివేఁడుక
వసుధలోపల రామదాసునిఁ బొసఁగనేలిన రామచంద్రుని   తెలియక.

వ. అని మఱియు నేమనుచున్నాఁడు.

కానడరాగము - ఏకతాళము.

కలనిజమాయనే ఓకలికిరో వినవే కలనిజమాయనే.
చూపుకుఁబాలులె సొగసైనరైనతులె రేపునరాగే ఓరాణిమహమ్మదులె కలనిజ.
రామదిలోన నరులనఁగారే ఈమహిలోనే తెలియఁగనివారలె కలనిజ.
పురుషులు చూడఁగ ఖురాణపురుషులే మర్యాదులే మహానుభావులె కలనిజ.
దాసజవానులే జాతికబీరులె వాసవినుతులే వారిజనేత్రులె కలనిజ.
భద్రాద్రివాసులె భవ్యయశోద్భానులె భద్రాత్మరామదాసపాలితచిద్విలాసులే కలనిజ.

* అతివేగంబున నాస్థానంబున కరుగుదెంచి మంత్రులను
హితమతిఁ గనుఁగొని యిట్లనిపల్కెను యీతత్క్షణమునను
బేడీలూడఁగఁ దీసిదాసుని గాడీలోపలనుంచి
వాడవాడజనులెల్ల మ్రొక్కులిడ నీడకుఁదెప్పించి.
మామందట నిడవలెననిపల్కిన మంచికాలమని యెంచి
మామలువేగమె యల్లునిదెచ్చిరి మర్యాదలు గావించి.
చూచెను దాసునిఘోరరూపమునుఁ జోద్యమంది తానీషా
యోచనఁ జేసెను యెంతఁ జేసితిని యుక్తముఁగానిమనీషా.
హరిదాసునితో మనవిఁ జేసుకొనె హైద్రాబాదునబాబు.
పరమపాపినగు నాభూమిని నిలు పదిదినములు బాబు
దీనుఁడ కృపణుఁడ క్రూరకర్ముఁడను దివ్యదృష్టిఁ జూడు
భూనుత భూసురవర్య మ్రొక్కెదను బ్రోవకవిడ నేఁడు.
కామమోహములఁ గట్టుబడని యాకరుణాకరుఁ డపుడు
భూమీశ్వరుతో నిట్లనె రాముఁడు ముదమందెను నేఁడు.

.వ. ఈప్రకారంబున రామదాసుగారు తానీషం జూచి రాముండు నినుఁ బ్రోవఁగలండని చెప్పిన విని తానీష యిట్లనుచున్నాఁడు.

ఉ. ఎవ్వఁడు సత్యశాంతధనుఁ డెవ్వఁడు దైవము తానయైనవాఁ
డెవ్వఁ డతిప్రతాపయశుఁ డెవ్వఁడు సాత్త్వికమూర్తి చెప్పఁడా
యెవ్వనినామముల్ నుడువ నెల్లభవంబులు వాయు నాత్మలో
నెవ్వనినిల్పు దవ్వరదుఁ డెవ్వఁడు గల్గు మదిష్టసిద్ధికిన్.

వ. అని మఱియును.

ఉ. పుట్టినవారిలోను నీకఁ బుట్టెడివారలలోనఁ జావునుం
బుట్టువులేనిమం దొసఁగు పుణ్యచరిత్రకుఁ డొక్కఁ డెందునుం

బుట్టఁడు తత్కథానుభవబుద్ధి మనంబునఁ బుట్టె నేఁడు నా
కట్టిమహాత్ముఁ డట్టిచరితార్థుఁడు గల్గినవానిఁ జెప్పవే.

వ. అనియడిగిన ప్రశ్నకు నమ్మహాత్ముండు హర్షించి యతండు యవన
జాతుండని యెంచక దివ్యదృష్టిఁజూచి యిట్లనియె.

గీ. విష్ణుదేవునంశమునను నావిర్భవించె, సత్యసంధుఁడు రణజయశాలి యొకఁడు
రామదేవుఁ డన్పట్టపురాజుగలఁడు, దేవుఁ డనుమాత్రమే దేవదేవుఁ డతఁడు.

వ కావున.

కళ్యాణిరాగము - చాపుతాళము.

రామరామయని నోట రవ్వంతసేపైన నీమముదప్పక
మంచినీతిలోఁ బలుకనివాఁడు మత్తుఁడు మూఢచిత్తుఁడు రామ.
దేహముశాశ్వతమని తెలియక దుర్బుద్ధిచేత సాహసమున
సాధుజనుల సంకటపెట్టేటివాఁడు పాతకీ బ్రహ్మఘాతకీ రామ.
కండలుపెంచుచు నేను దండివాఁడననుచుఁ జాల పెండితనములుగలిగి
పరులదండనఁ గోరేటివాఁడు నిక్కానా భువిలో దక్కానా రామ.
మన్ననతోఁ బిన్న పెద్దల కన్నులఁగానకను భాగ్యం బున్నదనిగర్వమున
నతిథుల కన్నముఁబెట్టనివాఁడు హీనుఁడు దుస్సంధానుఁడు రామ.
ధనమెంతో కలిగియున్న దానధర్మములేనివాఁడు హీనుఁడయ్యె
భూమిలోను యెన్నాళ్ళు బ్రతికిన యేటికీ ముమ్మాటికీ రామ.
పరిపాటి తెలియకను బరులద్రవ్య మపహరించి కరుణలేకను
పేదసాదల కష్టముఁబెట్టేటివాఁడు తట్టునా తుదముట్టునా రామ.
దూరభారముఁదెలియలేక దుర్బుద్ధితలపోసి మేరఁదప్పి
పరులసతుల మెల్లనపొందేటివానికి మోసము చాలాదోషము రామ.
స్నేహముఁజేసినవానికి ద్రోహముఁజేసినవాని కూహకమునయమునిదూతలు
కులిశమునను మెండుకత్తుల గోతురూ గొఱఁతవేతురూ రామ.
రామదాసునేలినట్టి ప్రేమతో శ్రీభద్రశైలధామ
సీతారామచంద్రుల కామించికొలువకున్న గొబ్బునమోక్ష మబ్బునా రామ.

వ. అట్లగుటం జేసి.

గీ. రామరామరామ రాఘవరామశ్రీ, రామరామరామ రామచంద్ర
రామరామరామ రామభద్రాయని, రామనామమే నిరతముఁ దలఁతు.

వ. ఇటుదలంతుఁ గావున నతం డాపద్బాంధవుండై రక్షించుచున్న
నతండు నీకేతీరు బంధుత్వంబనిన రామదాసుగారు యిట్లనుచున్నారు.

కాంభోజిరాగము - చాపుతాళము.

దినకరవంశపావనులైన శ్రీరామదేవుఁడే మాతండ్రి
అల్ల జనకుని పూర్వసంచితభాగ్యమునఁ గన్నజానకి మాతల్లిగా దిన.

కలువుబంగరుచాయగలలక్ష్మణుఁడుమాకు నక్కయ్యగావలెగా
అల్ల పరమభక్తినియన్న పాదుకలర్చించు భరతుఁడేమాబాబుగా దిన.
శత్రులనిర్జించుశత్రుఘ్నులు మాకుఁ జిట్టన్న కావలెగా
అల్ల క్షత్రధర్మమునందు సర్వజ్ఞులైన కుశలవులే యన్నలుగా దిన.
దశరథజనకభూధవులిద్దఱు మాకుఁ దాతలుగావలెగా
అల్ల విశదమ్ముగా వారివెలఁదులుమాకు ముత్తవతల్లులగుదురుగా దిన.
పవనతనయ జాంబవంతాది కపులెల్ల బలువైనబంధులుగా
వారి వికసిసేవించిన ఘనులెల్లను మాకు ఘనమైనయాప్తులుగా దిన.
వరభద్రగిరిరఘువరుని వంశజులెల్ల వసుధదాయాదులుగా
ఈధరను సీతారామదాసుఁడననిపించి దైవమీఁడేర్పఁగదా దిన.

వ. ఈప్రకారంబున రామదాసుగారు తనకు రామునకుంగలబంధుత్వం బెఱుకపరచి నేను కృతార్థుండనైతి ననిన తానీష నేను భాగవతాపచారంబు జేసినవాఁడ నేగతి యొందుఁజొత్తునని దుఃఖార్తుం డగుచుండ రామదాసుగారు ఇట్లనుచున్నారు.

కల్యాణిరాగము - చాపుతాళము.

దర్శనమిచ్చెను రాములునీకు దర్శనమిచ్చెను.
దర్శనమిచ్చెను దశరథతనయుఁడు పరమపావనిసీతా భామనేలినవాఁడు దర్శ.
శుభమనితనదగు విభవముగొనియాడు ప్రభులకుశాశ్వతశుభములిచ్చెడివాఁడు దర్శ.
దండములిడితనదండఁగోరినవారి దండిగఁబ్రోచేటియండజవాహనుఁడు దర్శ.
పరమభక్తులనెల్లపాలింతునని చాల కరుణచేఁగరమునబిరుదుదాల్చినవాఁడు దర్శ.
వాసిగభద్రగిరివాసుఁడైనదాసజనుల దోషములెంచక రామదాసునేలినవాఁడు దర్శ.
* దర్శనమిచ్చెను రాముఁడు గావున ధన్యుఁడ వీవనియోర్
పరమునిఁ దలఁచుచు పాలింపుము భువి ప్రాజ్ఞతతో నని యెన్.

వ. లోకైకశరణ్యుఁడగు రాముండు ముదంబు నొందుటచేత మీరు ధన్యాత్ములని రామదాసుగారు తానీషను స్తుతియింపఁ దానీషా మీరు లోకంబునఁ గలుగుపామరులఁ దరింపంజేయఁగలయాచార్యులని తానీషా గోపన్నగార్లు సంవాదము సేయుచున్నారు.

పంతువరాళిరాగము - ఏకతాళము.

గో. ధన్యుఁడైనావు తానీషారాజేంద్ర చంద్రధన్యుఁడైనావు తానీషాధన్యుఁడైనావు నేడు
దాశరథినిఁజూచినావు మాన్యులలో మాన్యుఁడగుచు మహిని వెలసినావు నీవు.
తా. గురుఁడవైనావుగోపన్నామాఁబోట్లకెల్లఁ బరము దెల్పినావుగావునాగురుఁడవైనావు
నీవు గుఱుతెఱిఁగి బ్రహ్మజనకు పరమపదముగాంచురీతిఁబరమసులభమను-ఘుఁదెలిపి.

గో. రాముఁ లేఁగుదెంచినారుగారా రాజేంద్రచంద్ర ప్రేమమోముఁ జూపినారుగా రాము లేగు
దెంచినారు ప్రేమ మోముఁ జూపినారు భూమిలోన నీవంటి పుణ్యమూర్తిఁ గాన నెందు.

తా. ఇంతవాఁడవనుచుఁ దెలియక ఓ భూసురేంద్ర పంతగించి బాధ పెడితిగా యింతవాఁ
డవనియెఱుఁగ కంతబాధపెడితి గత్యంతరంబు లేదు నాయంత పాపిగలఁడె భువిని.

గో. మేటిజన్మమగును భూపతి రాజేంద్రచంద్ర పాటవమున రాముఁ గాంచితీ మేటిజన్మ
మగును మీఁది పాటవమున రాముఁ గాంచి తేటిమాటవినుము నీసాటివారు లేరు జగతి.

తా. ధనము పుచ్చుకొనుడు వేగమె భూసురేంద్ర చనుఁడు భద్రగిరికి శీఘ్రమె ధనము పుచ్చు
కొనుఁడు వేచనుడు భద్రగిరికి నా మనవి వినుడు రామచంద్రు మహితభక్తి గొలువు డెపుడు.

గో. ఇటుల మీకు పలుకఁ బాడియె రాజేంద్రచంద్ర పటుధనంబుఁ గొనుట మేరయె యిటుల
బలుక రాదు మీ పటుధనంబు మాకేల జటిలులుండు భద్రగిరినికటమునందు నుండబనుపు.

తా. మీరలొల్లకున్న పైకము ఓ భూసురేంద్ర మారజనకు పూజకొసఁగుము
మీరలొల్లకున్న పైక మారమాపతికొసంగి మీరు ధర్మపాలనంబు కోరినడుపు చుండవలయు

గో. వింతతలఁపుగలిగె భూవరా రాజేంద్రచంద్ర వంతలెల్లఁ దీర్చె ధీవరా వింతతలఁపుగలిగె
నీవంతలెల్లఁ దీరనే నెంతో పుణ్యవంతుఁడైతి నింతకొలువు దొరికెగనుక.

తా. భద్రగిరిని జాగీరుగా ఓ భూసురేంద్ర రుద్రనుతున కిత్తుఁ బ్రీతిగా భద్రగిరిని జాగీరు
రుద్రనుతున కిత్తుఁ గాన ముద్రనిశానీలనంది భద్రముగను జనుడు మీరు.

గో. మేలు మేలు యవనభూపతీ రాజేంద్రచంద్ర చాలఁ జేయ నిన్ను సంస్తుతి
మేలు మేలు మెచ్చువచ్చెఁ జాలుచాలు భద్రశైల మేలు రామచంద్ర
భూపాలుఁ డెపుడు నిన్నుఁ బ్రోచు.

వ ఇవ్విధంబున రామదాసుగారును తానీషయును నిష్టాగోష్ఠీవినో
దంబులం బ్రొద్దుబుచ్చుచుఁ గతిపయదినంబులు గోల్కొండయందు వసి
యించియుండెనంత నక్కడ భద్రాచలంబునఁ దానీషా పైకము రామ
లక్ష్మణులు చెల్లించిన మరుసటిదిన ముదయంబున.

* తానమాడి వేకువను నర్చకులు తలుపుదీయు కాలములో
తానిష కగపడినట్టిరూపమునఁ దాముండిరి కోవెలలో.
చూచిరి రామునివింత వేషమునుఁ జోద్యమంది యర్చకులు
వేచని యముల్దారునితోఁ జెప్పిరి వెసనడిచినకథలు.
పతీవాహానునిఁ దట్టినిఁ దానిషబటువగు ముద్రనుగాంచి
తత్క్షణమున తానీషకనుపుటయె తనకు మంచిదనియెంచి.

క బేగీ రావులరమ్మని, వేగంబున గోలకొండవిభునికడకు మీ
రేఁగియొసంగుఁడు దట్టిని, యాగడమేమో యెఱుంగమనియతఁడనిపెన్,

వ. వార లతిత్వరితగతిం గోల్కొండకుఁ జనుదెంచి సమస్తజనసంపన్నంబును సకలవైభవకలితంబును నగు తానీషవేరోలగంబున నుండియును రామదాసుగారిం జెంతఁ గూర్చుండఁ బెట్టుకొనియుండ నాబేగీరావులు దట్టిఁ బ్రభువుంగలనిడఁ దానీష యిదేమనిన.

* రాజవర్య భద్రాద్రివెలయు శ్రీరామచంద్రునకును
బూజసేయ నేర్చకులు పోవఁగాఁ బొందుగదేవుని మొలను
ఏలినవారినిశానీతోడను నెసఁగుచున్న యీదట్టి
మూలముఁదెలియక తెచ్చితి మిట కనఁజాలవింతబుట్టి.

వ. ఆనాఁ డర్ధరాత్రియందు సర్దారులకుఁ దమ్మరసంబుచేఁ దానువ్రాసి మోహరుఁజేసి యిచ్చినది యిదియ గదాయని యాశ్చర్యంబున రామదాసుని భక్తివిశేషంబు రాముని కృపాప్రమేయంబునుం గొనియాడి తనదౌర్గత్యంబునకుఁ గుత్సించుచు రామదాసుగారితోనిట్లనుచున్నారు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

రామదాసుగారు రండీ రసీదందుకొండీ
రండీ మనవివినండీ కృపయుంచండీ రాములమహిమగనుండీ — రామ.
వచ్చినిల్చిరిందు రాతిరి వహ్వా యేమందు
వచ్చియిచట మీపైకంబంతయు నిచ్చిరశీదును పుచ్చుకవెళ్లిరి — రామ.
జట్టీ లాగులతో వారలు పట్టాకత్తులతో
నెట్టినమిమ్మాపట్టునమనుపగ యిట్టివేషముల నుట్టిపడిరి యిట — రామ.
యెంతశాంతనిధులో మీదగు స్వాంతంబదియెటులో
యింతకష్టముల కెట్లోర్చితిరో పంతగించితిని యంతరంగ మెఱుఁగక — రామ.
కృపఁణుఁడనేఁగనుకా మీపై కృపలేశములేకా
యపవాదంబున కాలయుఁడైతిని కృపతోఁజూడుము కేవలుఁడనకను — రామ.
తురకవాఁడనగుట నాకుఁ దుర్భాగణమెబాట
పరమపావనుని భద్రగిరీశుని స్థిరమతిఁదలఁచక చింతగుందెదను — రామ.

వ. ఇట్లు తానీష రామదాసుని స్తుతియించి భద్రాచలమును జాహగీరుగా ఫర్మానావ్రాసి రాముం డొసంగిపోయిన యార్లక్షులపైకంబును మఱియు ననేక రత్నాభరణంబుల నొసంగినం బుచ్చుకొని పరమానందంబున రామదాసుగారు రామభజనసేయుచు భద్రాచలంబునకుఁ బోవుచు సంతోషంబున భద్రాచలంబును వర్ణింపుచున్నారు.

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

కలియుగవైకుంఠము భద్రాచల నిలయము సేవింతము
అలివేణులార మీరానందముగ వేగ విలసితమైనట్టివేడుకఁజూడరె కలియుగ.
కాంచనసౌధములు వాటికిఁ గెంపుమించినదూలములు
వజ్రములు చెక్కించిన స్తంభములు బగడములభ్రమించినద్వారములు
అంచయానమణియెంచలేనుగదె మంచిపచ్చలుగూర్పించినవాఁకిళ్లు కలియుగ.
బంగారుగోపురములు కోవెలలు వెలుంగుమాణిక్యములు
భేరిమృదంగాదినాదములు భాగవతుల సంగీతకీర్తనలు
రంగైనకల్యాణరత్నమంటపములశృంగారమేమనిచెలియవిన్నవింతు కలియుగ.
తీరైనపురవీథులు సొగసైనకోనేర్లు సోపానములు
సకలఫల తరువులువనములు అందుల ఋషి గంధర్వనివసనములు
సరసిజాక్షివినవె సరిలేనిగోదావరిస్నానమునసంపత్కరమైయొప్పినది కలియుగ.
చక్కని స్త్రీపురుషులు పట్టణమందుఁ దిక్కటిల్లఁగవింతలు
బ్రాహ్మణులు మక్కువతోఁ బూజలు వేదశాస్త్రతార్కికవైష్ణవులు
గ్రక్కునవారినిఁగన్నులఁజూచితెయొక్కవైనపుణ్యమేమనిదెల్పుదు కలియుగ.
వామాక్షులాడఁగను సీతనుగూడి హేమపీఠమునందును
పూర్ణకళలు మోమునవెలుఁగఁగను పరివారములు ప్రేమతోఁగొలువగను
ప్రేమచేభద్రాద్రిరామదాసునేలుస్వామిశ్రీకోదండరాముని వాసము కలియుగ.

వ. ఇవ్విధంబున రాముని ధ్యానించుచు సపరివారుండై భద్రాచలంబునకుఁ బోవుచుండునపుడు రామదాసుగారి నిరభిమానంబు నెఱుంగ వేగ శ్రీరాముండు మేఘావరణంబును వర్షంబును నొకనాఁడు సంధ్యాసమయంబునఁ గలుగునటులం జేసి యనేకచోరు లతని కట్టెదుట పొడసూపునటుల నొకమాయ గావించిన నాథక్తాగ్రేసరుండు నాచోరులం గాంచి చింతచే రామకైంకర్యంబు సేయఁగఁగోరిన నన్నీ చోరులు దోఁచఁదలంచిరే నేనెంతదౌర్భాగ్యుండనని రాములఁగూర్చి ధ్యానము సేయుచున్నారు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

పాహిరామప్రభో పాహిరామప్రభో పాహిభద్రాద్రివైదేహి రామప్రభో
శ్రీమన్మహాగుణస్తోమాభిరామ మీనామకీర్తనలువర్ణింతు రామప్రభో
సుందరాకార మన్మందిరోద్ధార సీతేందిరాసంయుతానంద
ఇందిరాహృదయాఁర విందాధిరూఢ యిందింవిరాకార సానంద
ఎందునేఁజూడ మీసుందరానందముల్ కందునొకన్ను లింపొంద
పుణ్యచారిత్ర లావణ్య తారుణ్య కారుణ్య గాంభీర్య శ్రీరామచంద్రప్రభో.

కందర్పజనక నాయందు రంజిలి సదానందుండవై భూజలందు రామప్రభో.
విందుగాఁజెవులకు నివ్వందుగానీకథల్ గందుగామిమ్ముసొంపొంద
వందనముజేసి మునులందఱును ఘనులైరి విందవైనట్టిగోవింద
బృందారకాది సద్బృందార్చితపదారవింద సందర్శితానంద
తల్లివినీవే మాతండ్రివినీవే మాదాతవునీవే మాభ్రాతరామప్రభో.
పల్లవాధరులైన గొల్లభామలగూడి యుల్లమలరఁగనురంజిల్లు
మల్లరంగంబునందెల్ల మల్లులజీరి యల్లకంసునిజంపుమల్ల
కొల్లలుగ నీమాయ వెల్లివిరియఁగ చేయ సల్లాపమునఁ గ్రీడసల్పు రామప్రభో.
తమ్ముఁడునీవు పార్శ్వమ్ములంజేరి విల్లమ్ములెక్కిడినిల్చుటిమ్ము
కమ్ముకొనిశాత్రవులు హమ్మనుచువచ్చేరు వొమ్మైనబాణమ్ములిమ్ము
రమ్మునాకిమ్ముఅభయమ్ము నీపాదముల్నమ్మినానయ్య శ్రీరామచంద్రప్రభో.
కంటిమీ శంఖము గ్గంటిమీ చక్రము గ్గంటిమీ పాదము ల్గంటి
వింటిమీ మహిమ వెన్నంటితమ్ముఁడునీవు జంట రారయ్యానావెంట
మేము మీవారమైనాము రక్షించు మన్నాము జాగేల శ్రీరామచంద్రప్రభో.
నామనోవీథిపై ప్రేమతోనుండుమీ భూమిజాసహితజయరామచంద్ర
మీమహత్త్వంబువింటే మనస్పందుఁ బ్రేమంబువేమఱుబుట్టు స్వామీ
ఏమిరా యన్నమీ కేమి నేరమ్ముజేసేము కాకున్నదూరేము
శ్యామలం సుందరం కోమలం జానకీ కాముకత్వం భజే రామచంద్రప్రభో.
కామితార్థమ్ము లిచ్చేమహత్త్వమ్ము దిన్నా మొరాలించునాస్వామి
కామితప్రదుఁడవై ప్రేమతోరక్షించుస్వామి సాకేతపురిరామచంద్రప్రభో.
అన్న రావన్న నీకన్న నామీఁద నెనరున్నవారేరి నాయన్న
నిన్నె కానీ మఱియన్యులంగాన నల్ గన్నతండ్రివి మాయన్న
వెన్న దొంగిలి తిన్న కృష్ణమ్ము నిన్నెన్నఁగావశమె రాజన్య రామప్రభో.
ఎన్నెన్నొ జన్మమ్ములెత్తఁగాఁ జాలనిఁక నిన్నె నెమ్మదిని వర్ణింతు
ఎన్నివిధములనైన నిన్నెనమ్మినవారి మన్నించిదయసేయుం మన్న
పన్నగాధిపశాయి భావనాతీతసంపన్న నామనవి వినవన్న
ఏటివాక్యంబు మీసాటిదైవంబు ముమ్మాటికినిభువిలేరు మేటి
పాడుదును మిమ్ముఁగొనియాడుదును మోదమున వేఁడుదునునన్ను గాపాడు
వేఁడుకోఁగానె నీజోడుకాఁడునునీవు కూడిరారయ్యనాతోడ రామప్రభో.
నేఁడునాకోర్కెలీడేరఁగాఁజేసి కాపాడరాఁ గరినేలుజాడ
మూఁడుమూర్తుల కాత్మమూలమైచెన్నొందినాఁడవనిశ్రుతులవిన్నాఁడ
చూడుమీభక్తులను గూడుమీరిపుల గోరాడుమీరిక్లై గోవింద.

పుండరీకాక్ష మార్తాండవంశోద్భవా ఖండలస్తుత్య కోదండ
కుండలీశయన భూమండలోద్ధరణ పాషండజనహరణ కోదండరామప్రభో.
నిండుదయతోడ నాయందుఁ బాయకను నీవుండి కాపాడు కోదండ
జాతకౌతూహలం సేతుకృత్వారమాపూత సీతాపతేధాత
పాతకులలో మొదటిపాతకుఁడ నావంటిపాతకునిఁ గాచుటేఖ్యాతి
భూతనాథునివిల్లు ఖ్యాతిగా ఖండించి సీతఁ గైకొన్నవిఖ్యాత
పూతనాకల్మషోద్ధూతనాశత్రుసంఘాతనాసీతాసమేత
జాతినీతులులేక భూతలంబునఁదిరుగు ఘాతకులఁబరిమార్చు నేల రామప్రభో.
ఎప్పుడుం గంటికిని ఱెప్పవలెఁగాచి నన్నొప్పుగాఁగావుమాయప్ప
ఏదయా నీదయా యోదయాంభోనిధే యాదిలేదయ్య నామీఁద
వేదశాస్త్రపురాణవిఖ్యాతిచేమించు నాదస్వరూపమైనట్టి
ఘోరరాక్షసగర్వహార విశ్వంభరోద్ధారగుణసాంద్ర విస్తార
మోదమున నీవు నన్నాదుకోఁగదవయ్య గోదావరీతీర రామచంద్రప్రభో.
నీదుబాణంబులును నాదుశత్రులఁబెట్టు బాధింపకున్నావదేమి
ఆదిమధ్యాంతబహిరంతరాత్ముఁడవనుచు వాదింతు నేజగన్నాథ
చాలు నే మీపదాబ్జాతములతో సాటి పదునాల్గులోకములెల్లఁగనఁగ
ఏలయీలాగుజాగేలచేసేవు మమ్మేలుకోవయ్య మాపాలి
పాలువెన్నలు మ్రుచ్చిలించెనంచుయశోద రోలఁగట్టినమాయజాల రామప్రభో.
కొల్లలుగ ప్రేపల్లెపల్లవాధరులతో నల్లిబిల్లిగనురాజిల్లు
వాలినొక్కమ్మునను గూలనేసినశౌర్యశాలియానినుఁదలఁతుచాల
మేలోర్వలేకనుజాలిఁబడితిరుగు దుర్జాలమును భేదింపుమయ్య
సాలభంజికలనిర్మూలంబుఁజేయఁగాఁ జాలితివిగో పాలబాల
తాళవృక్షములొక్క కోలధరఁగూలంగఁదూలనేసిన బాహుశాలిరామప్రభో.
శిలలైనయాహల్య శ్రీపాదములుసోఁకి చెలఁతయైమిమ్ముమదిఁదలఁచె
వినవయామనవిఁగైకొనవయా తప్పులంగనరయా సమ్మతింగొనుచు
దానధర్మంబులుం దపజపంబులును నీనామకీర్తనకు సరిరావు
మానావమానములు మహిని నీకై యుండ నీయెడనుజింత మాకేల
జ్ఞానయోగాభ్యాసముననుండెడివారి కానందమయుఁడవై నావురామప్రభో.
భానువంశమునందు మానవాధిపుఁడవై దానవులఁబరిమార్చినావు
అణురేణుపూర్ణమవు మనోవాస నామనవి వినుదేవకీతనయ
మాన్యమైయాశ్రితవదాన్యమై సుజనసమ్మాన్యమై వెలుఁగు శ్రీరామచంద్రప్రభో.
నిత్యమైసత్యమైనిర్మలంబైనయాదిత్యవంశోత్తంసమైన రామప్రభో.

సేవ్యమై మీకథ ల్భావ్యమై సజ్జనశ్రావ్యమై యుండునో దివ్య రామప్రభో.
గట్టిగానీవు నాపట్టుగా విహితమానట్టుగా మమ్ముఁ జేపట్టు
దిట్టయగు తాటకినిఁగొట్టి వేగమె గాధిపట్టియాగముఁగాచినట్టి
చుట్టుకొని కాళింగుఁ డట్టహాసము సేయఁ బట్టుకొనితల లెక్కినట్టి
సంతతము నన్నురక్షింతువనినమ్మి మిమ్మెంతునో జానకీకాంత
యంతమున మీపాదచింతనము సేయ నావంతలన్నియుమాను టెంతరామప్రభో.
వింతగాదయ్య నేనింతవాఁడాదిగాఁ బంతమునమిమ్ము భావింతు
కాంతమూర్తివిరమాకాంతుండవనిచాల సంతసంబున నన్నుతింతు
అక్షయంబైననీకుక్షిలోలోకముల రక్షించితివిలక్ష్మీపక్ష
దంతివత్సల భక్తచింతామణివి విశ్వమంతయును నీవురక్షింతు
పక్షివాహన శత్రువిక్షేపణా నన్నురక్షించుమీక్షించి దాత రామప్రభో.
రక్షించు సజ్జనుల శిక్షించు దుర్జనుల వీక్షించు మము కటాక్షించు
రక్షకుఁడవై జగద్రక్షణము సేయఁగా రాక్షసులనీక్షించినావు
లక్ష్మీకటాక్ష వీక్షణ సుధావృష్టి మాకక్షయంబుగఁ గటాక్షించు
రావయా అభయంబులీవయా స్వామివౌనీవమాగతి దేవరాయ
కావుకావుమటంచు కాకాసురుఁడురాగ కాచిరక్షించినావయ్యరామప్రభో.
దేవదేవోత్తమా దేవేంద్రసన్నుతా కావవే నన్ను శ్రీరామచంద్ర
భావజజనక నాబాధలన్నియుమాన్పి యేవిధంబుననైన నేలు
శ్రీవైష్ణవులపాలి చింతామణివి చాల సేవఁగైకొని కరుణసేయు
భావమున మిము భక్తిసేవించుసుజనులకుఁగైవల్యమొసఁగు శ్రీరామచంద్ర.
గోపాలబాలురనుగూడి యావుల మేపు ఆపదోద్ధారకుఁడవైన
నాపాలి శ్రీరామ భూపాలకా నన్నుఁ గాపాడవయ్య గోపాల
సారమా శౌర్యవిస్తారమా సుందరాకార సద్భక్తమందార
శరణాంకితత్రాణబిరుదాంకితంబైన వరము నాకొసఁగు మేమరక
శ్రీరామరామేతిశిష్టమంత్రము సారెసారెకును గిరిజ దా జదివె
శ్రీరామనీనామ చింతనామృతపాన సారమే నాదుమదిగోరు రామప్రభో.
చేరిమీదపద్మారాధనము సేయఁగోరినానయ్య శ్రీరామచంద్ర
ఘోరరాక్షసగర్వహార విశ్వంభరా భూరిగుణసాంద్ర విస్తార
మారీచమాయానివారశరసంధాన ధారుణీతనయావిహార
పరిశవేదక్షయం పాత్రమాకొసఁగినన్నరసిపోషింపఁగదవయ్య
పరధనంబులఁ బరస్త్రీలనపేక్షించు నరులకబ్బునె మోక్షమరయ రామప్రభో.
కామాదిదుర్గుణస్తోమంబడంగమీ నామామృతమె దిక్కు స్వామి

దుష్టులగు దానవుల నష్టంబుఁ జేయఁగాఁ బుట్టితివి కౌసల్యపట్టి
కష్టపడలేనయ్య పట్టాభిరామ నాకిష్టసంపదలిచ్చి యేలు
కేశవాయనిన భవపాశముల్ద్రూలఁగు సర్వేశకోటిశశిప్రకాశ రామప్రభో.
నారాయణా నీదు నామామృతంబెపుడు పారణము సేయ దయసేయు
మాధవాయనుచు సమ్మోదమున మిముఁగొల్తు సాధుసజ్జనదయాంభోధి
గోవిందగోవిందగోపాలకృష్ణయని గోపికలుఁగొనియాడు గోః
విష్ణునా సర్వవర్ధిష్ణునా తత్వభూయిష్ణునా నిర్మితం కృష్ణ
శ్రీధరా శ్రీకరా శ్రీనారసింహ గంగాధరస్తోత్ర ఆనందరామ
మత్స్యమైజలధిలోఁ జొచ్చి సోమకుఁద్రుంచి తెచ్చి వేదము లజునకిచ్చు
కూర్మరూపమునొంది కొండమూఁపునఁ దాల్చి కూర్మితో నమృతంబుఁ గూర్చు
వారాహరూపమున వసుధ గొమ్మున నెత్తి సురలరక్షించు దాశరథి
శరణన్న ప్రహ్లాదుఁ గరుణించి రక్షింప నరసింహమూర్తివై నట్టి
వామనత్వమున భూదానమడిగియుం బలిని భూమిక్రిందనడంచి పోల్చు రామ
పరశురాముఁడనంగ నరపాలకులనెల్ల నరసి పోరిఁ గొన్న దాశరథి
శ్రీరామమూర్తివై యా రావణుని తలల్ ధారుణింబడ గూల్చినట్టి
హలధరుఁడవై ధరాస్థలి పాతకులనెల్లఁ బొలిపుచ్చి వెలుఁగుమా పాలి
సిద్ధసన్మునిమనోబద్ధుఁడవై నీవె బౌద్ధుండవయితి ప్రబుద్ధ
కలికిరూపముఁ దాల్చి కలియుగంబున నీవు వెలసితివి భద్రాద్రినిలయ
అవ్యయుఁడవైన నీయవతారములు దలఁచి దివ్యులై నారుమునులయ్య
శ్రీరామ నీనామమే వేళ స్మరియింతు స్వామి దయసేయుఁ సంపదలు
అప్ప శేషశయాన యెప్పుడును నినుమరువ నొప్పుగాఁ బ్రోవు వరదప్ప
దెప్పరంబులు దీర్చి యిప్పుడే మరకనర్ ద్రిప్పు పెట్టక గావుమప్ప
పట్టాభిరామ నిను ప్రభుఁడవని నమ్మితినిఁ గష్టపెట్టక నుచేపట్టు
పాహి శ్రీరామ నీపాదపద్మాశ్రయుఁడ పాలింపుమీ భద్రశైల
పాహిరామప్రభో పాహిరామప్రభో పాహిభద్రాద్రివైదేహిరామప్రభో.

వ. అని మరియు నిట్లని రామకీర్తనఁ జేయుచున్నాఁడు.

సావేరిరాగము - చాపుతాళము.

రామరామరామ కోదండపాణీ రామరామరామ.
పరమపురుషనే తెరువుఁ దప్పిరయే దరిగానక నీదండఁ గోరితిని — రామ.
మఱుఁగొనిగను మ్రొక్కఁదలఁచిరా చిక్కనినరులకుఁ జిక్కితిగనరా — రామ.
చోరులువచ్చి వారులు దీరిరి భారమెవరిదో భావజజనకా — రామ.

దాసులయెడఁగృపదయసేయర యిటుగాసిలఁబుట్టినదోసమెవరిదో రామ.
విల్లునంబులును పల్లవకరములఁ గొల్లగపట్టున గొబ్బునరావే రామ.
శత్రులఁబోరిఁగొని మిత్రులఁబ్రోచే పాత్రత్వముగల పాండవపక్షా రామ.
కమనీయాననకలుషసంహారా సుమనోహరనీసొంపుఁజూపరా రామ.
వాసిమీఱభద్రాచలరామా దాసుఁడఁగావున దండనిలువవే రామ.

వ. ఈక్రమంబునఁ జోరులువచ్చినను భీతిం జెందక రాముని గూర్చి ధ్యానంబు సేయుచు నృత్యంబు సలుపుచు మొనలిడ నారాముం డతని దృఢత్వంబునకు మెచ్చి యామాయ మాయించిన నిది రామానుగ్రహం బని సంతోషింపుచుఁ దనతోడం గూడివచ్చుపరివారజనంబులం గాంచి పరమకరుణార్ద్రహృదయుండై రామనామస్మరణ సేయువారల కాపదలు చెందవని నృత్యంబు సేయుచు నిట్లనుచున్నారు.

ధన్యాసిరాగము - చాపుతాళము.

రామసంకీర్తనఁ జేసినవారికి నరకాదులులేవు కామునిఁగన్న
శ్రీరామునిఁదలఁచితే కష్టముఁదీర్చి యభీష్టసంపదలిచ్చు ఓమనసా సా.
మన్నించియొకమాట వినవె యోమనసా మరువకె శ్రీరామ మంత్రము
యెన్నెన్నిజన్మము లెత్తినావో నీవుయెఱుఁగవు లోకతంత్రము
అనిసృష్టించెను బ్రహ్మవిచిత్రముహరిహరీ శ్రీరాముఁడొకఁడెనిరంతరము ఓమనసా సా.
యుక్తమైన శ్రీప్రణవరహస్యం ఓంకార మనువాక్యము
భక్తితో ధ్యానముఁజేసినవారల ఫలము దేవతాయోగ్యము
ముక్తిమార్గమునకెల్లహరికథలేశ్లాఘ్యముమురహరినిభజనజేసినవారిదేభాగ్యము ఓమనసా.
ద్రోహచింతలేక యుండేదే హరిసేవ దొరక దాణిముత్యము
దేహసాఫల్యముకైనట్టి రామునిఁ దెలుసుకొనుటే సత్యము
శ్రీహరిని వినాగాఁబ్రపంచమనిత్యము శ్రీభద్రాచలరామదాసునిదేనిత్యము ఓమనసాసా.

వ. ఈతీరున నారామదాసు రామనామాభివర్ణనంబుఁ జేయుచుఁ గతిపయదినంబులకు భద్రాచలంబుఁ జేరి నరుగుదెంచి మహోత్సాహంబున గౌతమీ నదియందుఁ గృతావగాహుండైన పరివారంబుతోడం గూడి కాలోచితక్రియలు నిర్వర్తించి మృదంగాది సాధనంబులం గొని రామునిం బాడుచుఁ బురప్రవేశంబుఁ జేయుచున్నారు.

యదుకులకాంభోజిరాగము - చాపుతాళము.

హరిహరిరామ రామరామ హరిహరిరామ
హరిరామయనిన నామొర యాలకింపవు కరాకేలనో పతితపావన హరి.

దేహాభిమానుఁడ మోహాతురుఁడ నతిసాహసుఁడను గరుడవాహన ననుఁబ్రోవు హరి.
ధరాతలంబునను దురాత్ముఁడను నే నరాధముండను పురాణపురుషా హరి.
కోపాభిరతుఁడను పాపకర్ముఁడననుఁ గాపాడి రక్షించ నీపాదములెగతి హరి.
లోభాతిశయమున నాభాసమొందితి భూభాగమునను నభోభాగమందున హరి.
వాసిగ భద్రాద్రివాసుఁడవై రామదాసు నేలుకొమ్ము దశరథనందన హరి.

వ. ఈక్రమంబున భజనసేయుచుఁ బురప్రవేశంబుఁజేయుకాలంబున నాభద్రాచలంబున నివసించియుండు భగవద్భక్తులందఱును రామదాసుగారు వచ్చుచున్నారను వర్తమానంబు విని గంధపుష్పాక్షతతాంబూలాదిద్రవ్యంబులంగైకొని యాభక్తునకెదురేఁగి ప్రదక్షిణనమస్కారంబులాచరించి గంధపుష్పంబుల నాభాగవతాలంకారు నలంకరించి యనేక తంబురలు మృదంగంబులు జాలరులు మొదలగువాద్యజాలంబులు మ్రోయ భక్తులందఱును నాభక్తవర్యు ముందిడుకొని రాముని పాడుచురాఁగా రామదాసుగారు తనస్వగృహంబు ప్రవేశించుటకు ముందు మద్హృదయ నివాసుండగు రామునింగాంచి పూజించి నేత్రోత్సవంబంది గృహంబున కేఁగుదుంగాక యని భద్రశైలం బెక్కుచు నిట్లని సంకీర్తనము సేయుచున్నారు.

కాంభోజిరాగము - ఆదితాళము.

బహుకాలమునకు శ్రీభద్రాచలేశునకుఁ బాదసేవకుఁడనైతీ అహహ
నాజన్మసఫలమాయె నేఁటికిని అనుమానములు దీరెనిఁకనూ తగను బహు.
తల్లిగర్భమునందు మలమూత్రములమునిఁగి ధరణిపైజన్మించితీ
కల్లలాడుచుఁ బాపకర్మములకొడిగట్టి కాపురుషులను జేరితి నీవేగతి బహు.
కోపుఁడను పాపుఁడను గుణహీనుఁడను నేను క్రూరుఁడను కుత్సితుఁడను
కాపు సేయకనన్ను రక్షించఁదలఁచ శ్రీరామచంద్రులకుభారము యిఁకను బహు.
అఖిలలోకంబులకు నాధారమైయున్న యాదిపురుషోత్తముండూ
సకియతోఁగూడున్న సమయమందునఁ జేరి సన్నుతులు సేయఁగలిగె చెలఁగె బహు.
రామదాసుని నేలుకొనుటకు శ్రీభద్రాద్రిధాములై యుందయించిరి
యేమికొదవలు మనకు నెఱుకఁగలుగఁగఁజేసె నేమ్యాంబులితరమెల్లా కల్లా బహు.

వ. ఇవ్విధంబున రామునింగూర్చి నుతియింపుచు భద్రశైలంబెక్కుచుండ నంతకుమున్నే యర్చకులు రామదాసుగారువచ్చుటయెఱింగియుండువారగుటంజేసి కోవెలబీగము ముద్రలుదీసి తిరుమంజనము సేయించి

దాసునకు దర్శనం బిప్పించుటకునై కాచియుండిరిగాన రామదాసునిం బహూకరించి లోనికిఁగొని చనుచుండ నాభక్తుఁడు ధ్వజస్తంభంబువద్ద సాగిలంబడి యిట్లని స్తుతిసేయుచున్నారు.

అసావేరిరాగము - ఏకతాళము.

రామా నీముద్దుమోముఁజూపరా సుందర రామా నీముద్దుమోముఁజూపరా
రామభద్రాచల ధామ తారకనామా రామా రామా.
నీముద్దుమోముగంటిగానిన్ను జాలసెరనమ్మియున్నానుగా నేనితరదైవముల వేడబోనుగా
విడువనిబిరుదు గట్టుకొన్ననిన్నే కాని ఒట్టుబెట్టుకొంటి యొప్పులకుప్పవంటి రామా.
మురిపెంపుకొప్పుబిగివీడఁగా ఆణిముత్యాలసరులల్లాడఁగా లేమికిరవైననడుమసియాడఁగా
అట్టెబిరబిరవచ్చిమీాపినతల్లి సుమిత్రస్థిరముగఁగస్తూరితిలకముదిద్దినట్టి రామా.
డాలైనపల్లెవాటుదుల్కఁగా నింద్రనీలాలగుంపు సొంపుగుల్కఁగా
నిట్లు హేలాద్రిబ్రహ్మానిపల్కఁగా చిన్నిబాలుఁడవైనట్టి జాబిల్లికూనవంటి రామా.
ముక్కునముత్యమింపుమీారఁగాను జెక్కుటద్దము ముద్దుగుల్కఁగా
చనుముక్కునపాలధార లొల్కఁగా
ప్రేమమిక్కుటముగవచ్చి మీాతల్లికౌసల్య అక్కునఁజేర్చి నెలబాలుఁ జూపినయట్టి రా.
ముద్దుగదురనింపొందఁగా మోదమందించుచు లాలింపఁగాముద్దులన్నారమ్మనిదీవింపఁగా
సురలువెన్నుఁడేరాముఁడనివినుతించిభద్రాద్రి వెన్నుఁడవైనట్టిచిన్నారిచూపుల రామా.

శ్లో. అచింత్య మవ్యక్త మనంతరూప మద్వైత మానంద మనాదిగమ్యం,
పుణ్యస్వరూపం పురుషోత్తమాఖ్యం రామం భజే రాఘవ రామచంద్రమ్.

వ. ఈతీరున నమస్కరించి లేచి యపరాధక్షమాపణంబుఁ జేసి రామకీర్తనంబుఁ జేయుచుఁ బ్రాకారప్రదక్షిణంబు సేయుచున్నారు.

ముఖారిరాగము - చాపుతాళము.

శ్రీరామరామరామా శ్రీతులపైయెంతోప్రేమా
భారమెంచకయేలుమా భద్రాచలసీతారామా శ్రీరామా.
శరణంటెరక్షించేనస్థిరమనినీలోఁజేర ఆరావణుతమ్ముఁడేయమరినసాక్షిగామాకు.
అకుచేలునికన్ననధికమైయున్నామన్న శ్రీకాకుళాధివాసచిత్తమందైనయుండ శ్రీ.
ఎక్కడఁజూచిననీవేపిక్కటిల్లియున్నావురచక్కనిభద్రాచలస్వామిసీతారామ శ్రీ.

వ. అని యివ్విధంబున రామునిం గొనియాడుచుఁ బ్రాకారప్రదక్షిణంబుఁ గావించి గర్భగృహంబులోనికిం జని కోదండధారుండును, సీతాలక్ష్మణసహితుండును, భద్రప్రదుండును, భద్రశైలవాసుండును నైన

శ్రీరామచంద్రదేవుం గాంచి పులకాంకితశరీరుండై నేత్రంబుల నానంద జలంబులొలుక తన్మూర్తియందు మనంబు లయింపఁ జేసి నిశ్చేష్టితుండై యుండ నర్చకులు తులసీదళంబుల నారామదేవునికి సహస్రార్చనంబుఁ గావించి కర్పూరదీపారాధనంబు సేయుతఱి రామదాసుగారిట్లని నమస్కారము సేయుచున్నారు.

శ్లో. అనర్ఘ్యమాణిక్యవిరాజమాన శ్రీపాదుకాలంకృతశోభనాభ్యాం,
అశేషబృందారకవందితాభ్యాం నమోనమో రాఘవపాదుకాభ్యామ్.

శ్లో. ధ్వజాంబుజచ్ఛత్రరథాంగశంఖ దంభోళిపాశాంకుశమత్స్యచిహ్నం,
బ్రహ్మేంద్రదేవాదికిరీటకోటి సంఘృష్టపాదాంబుజయుగ్మమీడే.

వ. ఈశ్లోకద్వయతాత్పర్యం బేమనిన.

చ. అనుపమనూత్నరత్ననిచయప్రచయోజ్జ్వల నవ్యపాదుకా
వనములు వారిజప్రభవ వాసవచంద్రదినేంద్రముఖ్య పా
వనమకుటాగ్రశోభిత సువర్ణమణీసమలంకృతంబులుఁ
వనజరథధ్వజాంబుశరపాకహలాంకుశపుండరీకలాం
ఛనములు రామచంద్రపదసారసము ల్మది నిల్పి కొల్చెదన్.

సురటరాగము - ఆదితాళము.

రామం వందేహంత్వామభిరామం రఘుకులకలశాంబుధిసోమం
వినుతభిరభినందితనామం పాలితముని సవనారామం పదపాలితగౌతమరామం
పటుబలజితభార్గవరామ మాసురస్తోమభీమ మభికోమలజలదశ్యామల మమరో
ద్దామధామ నిజనామ మనసు ప్రేమకరం క్షేమకరం దశరథ — రామం.
శరణం భవసురముని పూజితచరణం గురువచన ప్రణయాచరణం
యశమతిహితనిహితాదరణం నతవితతదయారసవరణ మఘనిచయహరణం
మాయామరణ మఖిలకారణ మతులగుణాభరణ మరుణజలరుహనిభనయనం
తరణిమణిస్ఫురణకనకధనుషం — రామం.
చండం తనురుహబిలవిలసదజాండం నయనీకృతశశిమార్తాండం
శుభఫలదాయక గుణషండం ఘనగమనవిజితవే
దండ మమలమణికుండల రుచిమయ గండస్థల మాహవమండల
దోర్దండకుండలీకృతకోదండం చండతరోద్దండశతకిరీటం — రామం.

వ. ఈగతి నమస్కారంబుఁ జేసి తీర్థప్రసాదంబు లంది పరమామో దంబునం దేలుచుండు రామదాసునకు నర్చకులు శ్రీగంధంబు మైనిండ

నలంది పుష్పదామంబు మెడనువైవ నమ్రుండై కైకొని కాళ్ళగజ్జెలు గట్టి చేతఁ జిటితాళంబును తంబురయునుఁ బట్టి రామునియెదుట నృత్యంబు సేయుచున్నారు.

కానడారాగము - ఏకతాళము.

రామరామసీతా రామరామ రామసీతా
యాదిలేదా నామీఁద నింకైననీదయరాద
పాదములకు మ్రొక్కెద పలుమాఱు విన్నవించెద రా.
తప్పులెంచఁబోతె నీకు గొప్పతనము చెల్లదు
యెప్పుడు నిన్నేనమ్మితి తప్పక నన్ను రక్షించు రా.
ఏల ప్రత్యక్షముకావయ్యా యేమిసేతునో రామయ్యా
జాలము సేయకుమయ్యా శరణంటిని గదయ్యా రా.
ఎంతబలమొ నీదుమాయ యెన్నటికిఁ దెలియదాయె
అంతరంగము తెలియదాయె ఆపదలు తొలఁగవాయె రా.
పతితపావన బిరుదు పాలించుకో మోసఁబోకు
యితరుల వేఁడ నీకు జగదీశ్వరా యేలపరాకు రా.
నమ్మనేర్తునిన్నే కాక నాచేతేమా నీకృపలేక
మిమ్ము నేవేఁడేదెందాఁక మీసొమ్మై నేనుపరాక రా.
ఇక్ష్వాకువంశమునఁబుట్టి యేమయ్యానన్నుఁజేపట్టి
రక్షించవిట్టిదియెట్టిన్యాయమో దశరథపట్టి రా.
భద్రగిరిధామరామ పాదభక్తినివదిలేమా
క్షుద్రదైవములఁగొలిచేమా చూడుమా మీదయ మరచేమా రామ రామరామ.

వ. ఇవ్విధంబున రాముని స్తుతియించి సెలవుఁ గైకొని భద్రగిరి రాజంబు డిగ్గి యనేక భక్తసమూహంబులు వెంటనంటి వచ్చుచుండ నత్యంతోత్సాహంబున భక్తులంగాంచి యిట్లనుచున్నారు.

పట్టాభిరాములఁబట్టుపట్టినాము యీపట్టున యమునికిబొమ్మఁబెట్టినాము పట్టాభి.
కోదండరాములయందేకోరినాము మాకోరికలిమ్మని మదిలోదూరినాము పట్టాభి.
కరిరాజవరదునికరుణకు గాచినాము దురితములెల్లను బారదోలినాము పట్టాభి.
ఇందిరారమణునిపొందె చెందినాము యీసుందరాకారు సెలవందినాము పట్టాభి.
తారకబ్రహ్మముమీరనితలఁచినాను సాకుదారిఁజూపే వెలుఁగనుచుఁ దలఁచినాను.
కోరిభద్రాచలరామునిఁ గూర్మితోను శ్రీరామదాసుఁడనుచుఁజేరినాను పట్టాభి.

వ. అని యివ్విధంబున నాడుచుం బాడుచు రాజవీథులం దిరుగుచు రామభజనసేయుచు స్వగృహంబునకువచ్చి ఓమనసా మరల సంసార సాగరంబున మునుఁగఁబోయెదవు సుమా యటుల మునిఁగితివేని చెడి పోయెదవని మానసనియమంబు సేయుచున్నారు.

నాదనామక్రియరాగము - ఏకతాళము.

చెడిపోయెదవుసుమీ మనసా చెడిపోయెదవుసుమీ
చెడిపోయెదవు చెడుగుణములచే యెడతెగకనుహరి యడుగు లేమరితే చెడి.
కుచ్ఛితములు పోను లోపలి మచ్చరములు మాను
హెచ్చుగరాముని విచ్చలవిడిగా లచ్చినాయకుని ముచ్చటవినకుంటె చెడి.
కాయము సతమనకు యిఁకనీ గాయక మేమరకు
పాయకరాముని పాదపూజనము సేయక మోహపుమాయలఁబడితే చెడి.
భావములోనమ్మి భద్రగిరీశు వేఁడుకొమ్మి
దేవదేవ రామదాసుఁడేనని కావుకావుమని కలకాలమునకుంటె చెడి.

వ. ఈతీరున మానసనియమంబుఁ జేసుకొని గృహంబులోనికిం జని దారాపుత్రాదులం గాంచి యానందించి శుద్ధసత్త్వగుణప్రధానుండై యహరహంబును సహస్రబ్రాహ్మణభోజనంబు సేయింపుచు భద్రశైలంబున శ్రీరామునకు నిత్యోత్సవమాసోత్సవపక్షోత్సవంబులునుం జేయుచు రాముని నేమరక ధ్యానింపుచుఁ బరమానందంబుననుండు భద్రగిరి యందు సీతాపిరాట్టి యొకనాఁటిరేయి రామునితోడఁ బ్రణయకలహంబాడుచుఁ బురుషులందఱును కఠినాత్ములు క్రూరులు నగుటకు సందియంబె? యెట్లన్న నీకుఁ బరమాంతరంగభక్తుండైన రామదాసుం డొక దినంబుననైన నినుమరువక భజియింపుచుండ దర్శనం బొసంగక పరమనీచుండై నీయందు భక్తితాత్పర్యంబులులేని మ్లేచ్ఛునకు సేవయొసంగితి రకృత్యంబనుబీజం బాదినుండి మీహృదయం బనుపాదియం దంకురించి వృద్ధింజెంది మహాలవాలంబై యున్నయది యిట్టికపటకృత్యంబున నీదాసులఁ గాసిల్లంజేసిన నీకైన లాభంబేమని ప్రశ్నసేయు సీతానాయికంజూచి రాముండు మునిమునినగవులు నగుచు నిట్లనుచున్నాఁడు

క. తరుణీ పూర్వభవంబున, కరమరుదుగఁజేసినంత కాచుక్ వేచక్
గుఱియుంచి వినుము తెలిపెదఁ, బరికింపఁగరాని వీరి పాపక్రియలన్.

గీ. కాశికాపురి కావల కామితార్థ, ఫలదుఁ డైనట్టిస్థాణునిభవన మొకటి
యలరు నొకయేఁడు విడక రుద్రాభిషేక, మెలమిఁ జేసిన నొసఁగు మహేంద్రపదవి.

క. అని తెలుపుస్థలపురాణము, విని యొకవిప్రుండు భక్తివివశుఁడగుచు నా
వనజభవనుతున కతులిత, ఘనమతితో పూజ సలుపఁగాను దొడంగెన్.

గీ. ఇటులనొకహాయనముభక్తిచటులతరమ,హోగ్రముగఁ జేసె కొఱఁతగా నొక్కదినము
కొఱఁతదినమ్మని యెఱుఁగక కుపితుఁడగుచు,పూర్ణఘటమునసీశానుఁ బొడిచె వినవె.

వ. ఇట్లు పొడిచిన ఘటంబు విచ్చి తద్ఘటజలం బాలింగమూర్తి శిరంబునం బడె నంత నావిప్రుం డంతర్గతంబున.

గీ. ఈశ్వరుండని నమ్మితి నింతకాల, మీశ్వరుండీడ లేఁడని యెఱుఁగనైతి
బుద్ధిజాడ్యంబు విప్రోత్తములకటంచు, పలుకుజనవాక్య మిపుడు ఫలించె ననుచు.

వ. ఇటులఁ దలంచుచుండు సమయంబున దశదిశావకాశపరిపూర్ణం బగు నొక్క తేజం బుద్భవించి తన్మధ్యంబునందు.

సీ. కటిభాగమునగంధకరటిరాట్చర్మంబు కపటంపుజిమ్మచీఁకట్లనీన
వక్షఃస్థలంబునఁ జక్షుశ్రవోభర్తతారహారము తేవఁ దళుకుఁజూపఁ
గేలుదామరయందు శూలముద్భటనటజ్జ్వలనకీలముల వసంతమాడ
జూటజూటమునందు సొబగులేఁజందురుఁ డకఠోరసారచంద్రికలుగాయ

తే. గుటిలనిర్ఘాతఘుర్ఘురఘోషఘోష, సరణి డమరుధ్వాన్నాదంబు పరిఢవిల్లఁ
ఖురనిశాటవిపాటనస్ఫుటవిహార, దుర్జయుం డగుహరుఁడు ప్రాదుర్భవించె.

వ. ఇవ్విధంబునఁ బ్రత్యక్షుం బై యాధూర్తశిఖామణిం గాంచియిట్లనియె.

క. తామస మతివై నా కీ, పీమార్గముగాఁగఁ బూజనిటు చెఱచితిఁగా
నేమందు యవనజాతికి, ఖామంబై రాజ్య మేలు కలికాలమునన్.

గీ. ఇంద్రపదవికి మాఱు రాజేంద్రపదవి, నొసఁగితిని యేలుమయ్యా మహోన్నతముగ
నాదుసేవావిశేషసంపత్తివలన, రామచంద్రుండు రక్షించ రాఁగలండు.

వ. అని వరంబొసంగి యంతర్హితుం డైన.

క. ఆతండు మ్లేచ్ఛజాతుం, డై తానీషయని సొగడి యభవునికరుణ
న్నితరమున నన్గాంచెను, సీతా ! తొలినోముఫలము సిద్ధి యొసఁగదే.

వ. ఇది కారణంబుగాఁ దానీషకు దర్శనం బొసంగితి నిఁక రామదాసుని పూర్వవృత్తాంతంబు వినుము.

సీ. పూర్వజన్మంబునం దుర్విలో నొకవిప్రవరునకుఁ బుత్త్రుఁడై వరుసఁబుట్టి
యతులితైశ్వర్యం బనాయాసమునఁ గూర్చి దారాసుతాదులఁ దగిలి ప్రీతి

క్రీడార్థముగ నొక్కకీరరాజంబునుఁ బంజరంబుననుంచి పామరమున
రామరామయటంచు రాచిల్కకేర్పడఁ జెప్పుచుఁ బ్రీతి రక్షింపుచుండి

తే. కాలపరిపక్వమైనను కాంతుచేత, రామచిల్కనుగని రామరామ యనుచు
జీవ మెడఁబాసిపుట్టె నీక్షితిని మరల, గుట్టెఱుఁగకున్న మెడఁజుట్టుకొనదె కర్మ

క. పుణ్యాపుణ్యఫలంబు ల,గణ్యాగుణాకరులనైన నలసటఁ బెట్టుక్
పుణ్యానికి నన్నేటికి, పుణ్యవతీ దూరదే యపూర్వగుణాఢ్యా.

గీ. రామరామయటంచు నక్ ర క్తిదలఁచెఁ, గాన మద్భక్తుఁడితఁడయ్యె కామజనని
చిలుకనిర్బంధపెట్టిన ఛిద్రమునను, బందిఖానను బడియుండె బాడబుండు.

వ. పూర్వజన్మకర్మవశంబున సుఖదుఃఖంబులం బొందుటయ్యె నేని నీనామస్మరణంబుననైనఫలం బేమనియెదవేనిం జెప్పెద వినుము.

గీ. నన్నుఁజేరంగఁదలఁచెడి నరులకెల్ల, కర్మశేషంబు గూడదుగాన నితని
కర్మమంతయుఁ దీరిన గాతునను చు, కాచియుండితి కర్మము ల్గడచి చనియె.

క. ఇప్పుడు మద్భక్తుండై, యొప్పె నిఁకను ముప్పులే దొసంగెద ముక్తిక్
దప్పను సత్యము సత్యం, బప్పని కిఁక నడ్డు సేయకే యబ్జముఖీ.

వ. అని గోపన్న తానీషలగారి పూర్వజన్మవృత్తాంతంబు రాముండు జెప్ప విని సీతాదేవి యానందించుచుండె నంత చైత్రశుద్ధప్రతిపదాదిగా శ్రీరామనవరాత్రి యాసన్నంబైన రామదాసుగారు ధ్వజారోహణంబు మొద లవభృథోత్సవంబుతుదగా బ్రహ్మోత్సవంబు సాంతంబుగావించి సీతాకల్యాణంబును పట్టాభిషేకోత్సవంబునుం గావించి కలశోద్వాహనంబుఁ జేయించి కృతకృత్యుండై యుండుతఱి నర్చకులు తీర్థప్రసాదశఠగోపంబులు నొసంగి ధర్మపరిపాలకుఁడగుట రాముని కలంకారంబుఁ జేసియున్న పుష్పధామములలో నొకదాని నతని యఱుతవైచి వాద్యఘోషంబులతోడ గృహంబున కనుపునపుడు రామదాసుగా రానందపరవశంబున రామునింగూర్చి నృత్యంబు సేయుచున్నారు.

నాదనామక్రియ రాగము - ఆదితాళము.

ఆనంద మానందమాయెను శ్రీ జానకీ రామస్మరణసేయను
నేఁడార్యులకృపమాకుఁగల్గెనుఇప్పుడిరువై యేడింటనున్న పరమాత్ముఁజూడఁగానే ఆనం.
పరమభక్తిశ్రద్ధగల్గెను బహు దురితజాలములెల్ల దొల్గెను
పటు రాగద్వేషములెల్లవీడెను అట్టెరాజయోగమందున్న రాజునుజూడఁగానే ఆనం.

పూర్వపుణ్యములొనగూడెను శ్రీ పార్వతిజపమంత్ర మీడేరెను
ఆ పూర్వకృతినిగనఁబడెను పరమపావనమైన శ్రీహరిసేవగల్గెనేఁడు ఆనం.
సామాన్యులచెంతఁజేరము పట్టి పామరజనులనింకఁగూడము
విషయకామబద్ధులఁజేరివేఁడముమాకుహరినామస్మరణఁజేసేపరమభాగవతులెదిక్కు ఆ.
రామభక్తులఁజేరఁగల్గెను ఇతర కామములెల్ల వీడఁగల్గెను
పరభామలపైని భ్రాంతిదొలఁగెను, మేముపరుల దోషములెన్న మొరు లెన్న నెదురాడము.
ఇతరచింతనకల్గిసేయము రామ యితరదైవాలఁగొనియాడము
ధరాపతులకుఁజిక్కిచింతచేయము యినకులచంద్రుఁడైన భద్రాచలరాముసేవ మానము.
భద్రాద్రిస్వామి మాకుదైవమూ వేఱె క్షుద్రదేవతలఁ దలఁపము
దారిద్ర్యములెల్లమదినెంచముభద్రగిరిరామదాసునేలినపరమదయాళుఁడుగల్గె నానంద

వ ఈప్రకారంబునఁ బరమానందంబునఁ బ్రతిసంవత్సరంబును శ్రీ రాములకు బ్రహ్మోత్సవంబు సేయుచు విప్రుల షడ్రసోపేతాన్నంబునఁ దృప్తులం జేయుచు దానధర్మపరోపకారంబులుం జేయుచు బహుహాయనంబులు వర్తింప నందలిజనులందఱతనిఁ బరమధర్మాత్ముండని కొనియాడ నొకకొంద ఱతండు రాజద్రోహియై ద్రవ్యం బపహరించెనని వాడవాడలం దూఱుచుండు దుర్జనులంజూచి సహింపఁజాలక భగవద్భక్తులగు కొందఱావర్తమానంబు రామదాసుగారితో విన్నవింప నిర్మలచిత్తుండు గావున కోపంబులేక వారలంగాంచి యిట్లనుచున్నాఁడు

కాంభోజిరాగము - చాపుతాళము.

తాఁజేసిన మేలుదైవమెఱుంగవలె తాఁజెప్పుకోవలెనా
వాసిగధర్మముఁ జేసుకున్నఁజాలు కాశికిఁబోవలెనా తాఁజేసిన.
కలకాలముతల్లి కరుణభోజనమిడు కాలమందుఁజూడండీ
తులుకుచుఁబెంచిన కొడుకులగుణముల కోడలొచ్చినఁజూడండీ తాఁజేసిన.
ప్రేమగల్గినట్టి పెండ్లాముగుణమెల్ల పేదరికమునఁ జూడండీ
కామించి బంధులకరుణారసంబెల్ల కలసిమెలసి చూడండీ తాఁజేసిన.
అలరుచుఁదిరిగేటి యన్నలగుణమెల్ల నవిభక్తులై చూడండీ
చెలఁగుచుతిరిగేటి చెలికానిగుణము లేములు గలుగఁగఁ జూడండీ తాఁజేసిన.
జన్మముగలిగి జన్మమునకుఁ దగుగుణముగల్గితె మంచిది
ధనముకలిగితేను ధనమునకుఁదగినట్టు ధర్మమున్ననుమంచిది తాఁజేసిన.
హరిదాసులనెల్ల నాదరించినట్టి యానందమిదె చూడండీ
వరరామదాసుని వాగ్వైఖరి విన్నవారలకే ఫలము తాఁజేసిన.

వ. కావున మీరలేల విచారంబునొందెద రెవ్వరేమనిన మనకే ముంపుల కొఱంతవడియెడి సర్వంబునకు రాముండె కర్తయగు నైనను నాజనులను రామునియందు బుద్ధినిల్పుండని యేను తెలుపుదుంగాక యని పురవీథుల మృదంగాది వాద్యంబులతోడ నృత్యంబు సేయుచుఁ బౌరులం గాంచి నిఖిలభవరోగహరంబగు నారామజోగిమందుఁగొనుం డని కీర్తనము సేయుచున్నారు.

జంఝూటిరాగము - ఆదితాళము.

రామజోగిమందుఁగొనరే పామరులారా రామజోగిమందుఁగొనరే.

రామజోగిమందు మీరుప్రేమతో భుజియించినపుడె
కామక్రోధములనెల్లఁ గడకుఁ బారదోలేమందు రామ.

మదమాత్సర్యలోభములను మాటలో నిలిపేటిమందు
గుదిగొన్నకర్మములను చూడఁగా నెడఁదోలేమందు రామ.

కాటుకకొండలవంటి కర్మము లెడఁబాపేమందు
సాటిలేదు జగములందు స్వామిరామజోగిమందు రామ.

కోటిధనములిచ్చేమని కొనఁబోయిన దొరకనిమందు
సాటిలేనిభాగవతులు స్మరణచేసి తలఁచేమందు రామ.

ముదముతో భద్రాద్రియందు ముక్తినొందించేటిమందు
సదయుఁడై శ్రీరామనామ సద్భక్తితోఁ గొలిచేమందు రామ.

వ. ఈక్రమంబున నాభద్రాచలంబున నందఱకును ముక్తిమార్గైక హేతుభూతంబగు రామనామస్మరణయం దభినివేశనంబుఁ గలుగ నుప దేశింపుచు ననేకహాయనంబులు గడపి ముదిమి సంప్రాప్తంబైన రామ దాసుగారు రామునిందలంచి యిట్లని వినుతిసేయుచున్నారు.

* సారరహితసంసారములోఁబడి తారితినో రామా
ఘోరనరకమని తోఁచెను సంసృతిఁ గుందఁజాలరామా.

సైంధవిరాగము - ఆదితాళము.

భళిరావైరాగ్యమెంతో బాగైయున్నది చంచలమైనమనసు నిశ్చలమైయున్నది . భళి.
అరిషడ్వర్గములునన్నంటకున్నవి శ్రీహరినామస్మరణజిహ్వ కనువైయున్నది భళి.
గురుధ్యానమందేమనసుకుదురైయున్నదిచిత్తమిరుపదియారింటిమీదనిరవైయున్నది భళి.
షడ్భుజధనములఁజూడఁ బెచ్చు పరగియున్నది అలపరభామలందు మాతృభావమున్నది భళి.

పరమశాంత మెన్నగాను బాగైయున్నది మాకుపరతత్త్వమంచెబుద్ధిపట్టైయున్నది భళి.
విరసము వేఱులేనివిభవమైయున్నది ప్రకృతిఁ దోఁబాసి మోక్షమునకు తెరువై యున్నది.
గురిభద్రాద్రీశునం దెగుఱుతైయున్నది యిప్పుడరలేక రామదాసుఁడనఁదగియున్నది. భళి.

* ఇహసుఖంబు లేనొల్లను నీదగు యేలుఁబడినిఁజూపు
అహరహంబునీమూర్తినిఁ జూచుచు విహరించఁగ నిలుపు.

వ. అని మోక్షాపేక్ష నిట్లని ప్రార్థింపుచున్నారు.

అసావేరిరాగము - చాపుతాళము.

వీరరాఘవ నిన్ను వేఁడినందుకునన్ను వెఱవకుమనరాదా
వారివీరిని వేఁడుకొనినను నోరునొచ్చునుగాని యిప్పుడు
కోరి మదిని గొల్చి మోక్షము కోరికొంటిని కొదవసేయకు వీర.
ఎన్నివిధముల విన్నవించిన నీకెందుకు దయరాదు నాకన్నతండ్రి వటంచునమ్మితిఁ
గరుణనీకింతైనలేక నెయున్న జాడలు తెలియదాయనుయుచితమా యిదిపతితపావన వీర.
నీకు నాపైదయ లేకయుండినఁగాని నాకెవ్వరును లేరురా లోకమెఱుఁగఁగ నాదుభాగ్యము
జోకతో యిపుడివ్వకుంటె నీకు బావనబిరుదుచెల్లదు నిజముగా నీజగమునందున వీర.
క్షాత్రకుఁడని యీపట్ల గాచుటకుఁ జేతగాదని యున్నావో ఘాతచేసినవాని తమ్ముఁడు
కావుమన్ననుగావలేదా జాతినాతిగఁ జేయలేదా రామదాసునిఁ బ్రోవరాదా వీర.

వ. ఈక్రమంబున స్తుతిసేయుచు తన్మయుండైయున్న రామదాసుని తాత్పర్యం బెఱింగి లోకైకనాయకుండగు రాముం డశరీరవాక్యంబుల నిట్లనియె.

* రామదాస నీభక్తికి మెచ్చితి రక్తినిత్తు మత్పదము
భూమిలోన నొకకొన్నిదినంబులు ముదముతోడ మనుము.
ఆమాటలువిని కన్నులువిచ్చెను ఆశ్చర్యము పెనఁగొనఁగ
ప్రేమతోడ నలుదిక్కులఁజూచెను నామరూపముల నెఱుఁగన్.
ఈగతిఁ బల్కినవార లెవ్వరని యెంతో యోచనఁజేసెఁ
భోగిశయనుఁడే బలికెననుచు నప్పుడు ధ్యానముసేసెన్.

ఆరభిరాగము - ఆదితాళము.

ఎక్కడఁజూచిన రాముఁ డక్కడనున్నాఁడు
తానొక్కఁడనంతరూపముల నొప్పియున్నాఁడు ఎక్క.
తాపసులహృదయములకు దీపమైనాఁడు
దివ్యరూపములకెల్ల నాదిరూపమైనాఁడు ఎక్క.

దండిగఁ జరాచరముల కాధారమైనాఁడు
అఖండమై బాహ్యాంతరముల నిండియున్నాఁడు ఎక్క.
మూఁడుమూర్తులకు న్నాదిమూలమైనాఁడు
భూసలోఁ ద్రాడువలెనే యంత టంతర్యామియైనాఁడు ఎక్క.
దాసుల పాలికి నిజావేశుఁడై నాఁడు
రామదాసు నేల భద్రగిరి నివాసుఁడైనాఁడు ఎక్క.

వ. అని మఱియు నిట్లు చింతింపుచు.

* రామాజ్ఞక్రమమున భువినిలిచెను రామదాసవర్యుండై
సోమసూర్యనేత్రా యనిసొక్కుచు సోలుచు ధీరుండై.

వ. ఇట్లని రామస్మరణ సేయుచునుండె నెట్లనిన.

మోహనరాగము - చాపుతాళము.

గోవింద సుందర మోహన దీనమందారగరుడవాహన
భవబంధాదిదుష్కర్మ దాహన భక్తవత్సల త్రైలోక్యపావన గో.
కలితులపై ప్రేమరోసితి సతతమునీపై భారము వేసితి
యది మిముఁ గనులఁజూడఁగ వాచితి మీదయ కెప్పు డెదు కెదుకెచూచితి గో.
చాలాదినములు మిము వేఁడితి కాలహరణము పేసి విడనాడితి
మేలా నీనామము పాడితి మెరసి ముందొక్కవిధమున వేఁడితి గో.
దీనరక్షకుఁడని విందును యేతీరున మీకృపఁ గందును
మానసమున నమ్మియుందును నామనవి చేకొనవేమనందును గో.
అధికుఁడవని నమ్మినందుకు ఆశ్రయించితె శ్రమపెట్టె దెందుకు
మిము వెదకి కొలిచే దెందుకు నాకిది పూర్వకృతము లనుటెందుకు గో.
దాపైవచ్చే వార్ధక్యము యిఁక ప్రాపేది బహుసామీప్యము
యెంతని వినుపింతును గోప్యము మీ కెపుడు చూపేరు సారూప్యము గో.
భద్రగిరిని నీవు లేవేమో ఉనికి నిజమైతె మొరవిని రావేమో
కరిని గాచిన శ్రీహరి కావేమో రామదాసుని మొర వినరావేమో

వ.ఇవ్విధంబున భగవంతుని ధ్యానంబు సేయుచున్నఁ గొన్ని దినంబులకు భద్రశైలం బెక్కుటకు శక్తిలేక ముదిమి సంప్రాప్తంబైన రామదాసు విచారగ్రస్తుండై కలకాలము నీసేవఁ జేసిన నాదౌర్బల్యంబు పాటించి యేల పలుకవు స్వామీ యని సంకీర్తనము సేయుచున్నారు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

రామమాటాడవ దేమిరా కోదండ సీతారామ మాటాడవ దేమిరా
స్వామీ నేనీనామస్మరణ కామించియున్న యప్పుడె
నీమోమైనఁ జూపవై తివయ్యయ్యో కోదండపాణి రామ.
పుట్టినది మొదలుకొని నీపాదములె గట్టిగ నే నమ్మితిని యింకనైనను జేపట్టి
రక్షించెదనని తలఁపునలేక యుట్టి వెతలఁబెట్టితేని యింకమీఁదు నేనెట్టులోర్తు
నాకింక నెవ్వరుగతి నాదు చేపట్టియుం విడుచుటనీకు పాడియె కోదండపాణి రామ.
పలుమాఱు వేఁడెదనని జడిసో నాలోనియార్గురి ఖలులఁద్రుంచేది నీకదిగడుసో
నా వ్రతమనేది జలమైనచతుర్థంబని తెలిసో దూరినఁగాని పలుకకుండేది నీమనసలసో
కలిమిబలిమినీవేనని పలుమాఱు వేఁడినగాని తెలిసియిట్లుదొలఁగియుండ న్యాయమా కో.
శరణాగతబిరుదునీదేసుమ్మీ భద్రాద్రిమందిర రామని న్నే చాలనమ్మియున్న వాఁడ నీ
కరుణనుంతైనరానిమ్మీ మత్తిల్లి సుందర రామదాసు నేలుకొమ్మి పరమేశ్వర
నీదాసుఁడనంటి పరునివలెనుజూచి యనాదరణచేసేది న్యాయముకాదురకోదండ.

వ. అని మఱియును కృష్ణపరంబుగా స్తుతినేయుచున్నారు.

యమునాకల్యాణిరాగము - ఆదితాళము.

పాహిపాహి కృష్ణమాం పరమదయాళో దేహిమేత్వయిభక్తిం దీనదయాళో పాహి.
కమలాధ్యక్షాకృష్ణా కరుణాకటాక్ష అమరసంరక్షా సురశిక్షాకమలాక్షా పాహి.
నందనందనాకృష్ణా నతజనాపనామందస్మితవదనా భక్తచందనచారులోచనా పాహి.
మంజుభాషణాకృష్ణా మహితభూషణా కుంజరపతిపోషణ గురుగోగణరూపధారణా
భద్రవినుత రామా మాంపాలయ పరంధామా భద్రగిరినివాసా
రామదాసాహృద్వాసా పాహి పాహి కృష్ణ మాం.

మ. నను జన్మింపఁగఁజేసి యింద్రియములన్ నాయందుఁ గల్పించి యా
పనులందే దిరిగించి పాపములు నాపైఁబెట్టి నేఁదేరకాఁ
డను చుంబోయెదొ సూత్రధారి వగునీ వాడించినట్టే నటిం
చిన కీల్బొమ్మను యెట్లు నేసినసరే శ్రీభావనారాయణా.

వ. అని యివ్విధంబునఁ గర్తృత్వాదిస్వాతంత్ర్యధర్మంబుల నీశ్వరా ర్పణంబుఁజేసి "సర్వధర్మాన్పరిత్యజ్య" యనుచరమశ్లోకార్థంబు దృఢంబుగ మనంబునఁ బాదుకొల్పి నిశ్చలుండై యుండ భద్రాచలరాముఁ డీప్సితఫల ప్రదాతయగుట రామదాసుకోరిన తెలంగునభక్తుని భద్రశైలంబునకుం

గొనిచని తనయందునవ్యయపదంబగు సాయుజ్యంబొసంగందలంచిరామ దాసునికడకు రా నుద్యోగించుసమయంబున గోపన్న లోకైకమాత యును కరుణాసముద్రయు నగుసీతాదేవినింగూర్చి యిట్లనుచున్నారు.

శా. శ్రీరంజిల్లఁగ నెల్లవాంఛితములన్ జేకూర్చి రక్షింప నా
ధారంబై వెలుఁగొందు నీయడుగులుత్సాహానురాగంబు లే
పారం బెంపుదలిర్ప నేర్పొదవ సెయ్యంబొప్ప నిత్యంబు నే
నారాధించెద భద్రశైలనిలయా యక్షీణసంపత్కరీ.

శహానరాగము - చాపుతాళము.

రమణిరో రాముని రమ్మనవే ప్రేమ మీఱఁగ నొకముద్దు యిమ్మనవే
అందమైన గజ్జలందియలు పాదద్వంద్వముల నింపొందఁగను రమణిరో.
కస్తూరితిలకము జాఱఁగను కనకకౌస్తుభహారము గుల్కఁగను రమణిరో.
మచ్చికచే ముచ్చటలాడుచును నాయిచ్చనుగల కోర్కెలియ్యఁగను రమణిరో.
ముదమునఁ జిరునగవులొత్తఁగను వానికడిసి కన్నులనిండఁజూచెదను రమణిరో.
ధర రామదాసుని వదలకను భద్రగిరివాసుని నేఁడు వేఁడగను రమణిరో.

శా రక్షించం గద వమ్మ దీక్షఁగొని ఘోరంబైన పాపంబులన్
శిక్షింపం గద వమ్మ యెల్లకలుషముల్ నేకూరఁగాఁ బ్రేమ న
న్వీక్షించం గద వమ్మ నమ్మితిని తల్లీ చల్లఁగాఁ బ్రోవు కం
జాక్షీ జానకి భద్రశైలనిలయా యక్షీణసంపత్కరీ.

వ. అని యివ్విధంబున నాజగజ్జననిం బ్రార్థింప నాయమ్మ నాథునికడ నిల్చి భక్తునిం బ్రోవుమా యని ప్రార్థింప రాముండు గరుత్మంతునిం బిలిచి యశ్వాకారుండవై నావెంట రమ్మనుమని ఖాసుదారీవానివలెఁ దా వేషంబుధరించి భక్తునికిఁ దపనతీక్ష్ణకిరణంబుల బడలకయుండుటకై లక్ష్మణుని ఛత్రధారునింగా నుండునటులఁ గఱపి భక్తకామదుండగు రాముండు సూర్యోదయాత్పూర్వంబున రామదాసుగారి గృహంబువాఁకిట నిలువంబడి యహోభద్రాచల రామదాసా భద్రగిరికిం గొని చని యెద రమ్మనిన నతం డిల్లువెడలి బైటవచ్చి యశ్వంబును ఖాస్తుదారి వానింగాంచి యెటులైనను రాముని దర్శింపంగలిగెఁగదా యని సమ్మతించి యశ్వంబునెక్కి సహచారిణి యగుభార్యంబిలచి రావే యనిన

స్నానంబుసేయుచున్నదాన నిదిగో వచ్చెద ననిన నీప్రాప్తం బింతయే యని ప్రయాణోన్ముఖుం డగుటయు నాయశ్వంబును ఖాసుదారీఛత్రధారులును ఖేచరమార్గంబున కెగసిపోవుచుండ రామదాసుగారు రాముని మానసంబున నిల్పి యెల్లవారు విన నిట్లని కీర్తనము చేయుచున్నారు.

పున్నాగరాగము - ఆదితాళము.

తర్లిపోతాము చాలాదయయుంచండి ఇఁకనుమళ్లీ జన్మాలకురామునుమదిలోనుంచండీ తర్లి.
బార్లుగట్టిభక్తవరులుభజనలుసేయఁగను మూఁడుయేర్లుగలసిన దారియెుఱిఁగివేగమున తర్లి.
సోఽహమనియేటికత్తిఁజేతనేఁబూని అట్లెమోహపాశముసెల్ల మొదటికేత్రుంచి తర్లి.
ఈషణత్రయముసెల్ల నిలలోనెడించి సంతోషసాగరమునందె సంచరించుచూ తర్లి.
తారకమంత్రౌషధధారలుగ్రోలీ యెుఘుమీరఁగాను మోక్షపదవి హెచ్చుగఁగాంచీ తర్లి.
ఆఱుకమలముల మీఁద నద్భుతమైన సహస్రారకమలమందుఁజేరి సంతసింపుచు తర్లి.
చక్కనిభద్రాద్రిరామస్వామికృపను పెంపెక్క రామదాసుఁడనెపేరుచేతను తర్లి.

వ. అని యెల్లవారికిం దెలిపి నిశ్చలంబైన చిత్తంబున రామభజన సేయుచుం బోవుచున్నారు.

అసావేరిరాగము - చాపుతాళము.

కోదండరామా భద్రాచల కోదండరామా.
కోదండరామ నీవేదండమాకు మరేదండయెుఱుఁగము మీదండతప్పను కోదండ.
ఎగుభుజములవెంట ధగధగనింపొందు నిగనిగలాడు తూణీరముగలిగిన కోదండ.
అంగరాగములై వజ్రాంగముదొడి సమరాంగణమున వెనకాగ వెరఘువీర కోదండ.
బలుఁడలక్ష్మణయని పలుకనడవిచెంత జలనిధిపటు నిర్జలభూమిఁజేసిన కోదండ.
బాణాగ్ర మెక్కడ పాథోధియెక్కడ నాణిముత్యముగశరాగ్రమందుంచిన కోదండ.
నందిగ్రామములోన విందారగించి మీరందఱుఁగూడియయోధ్యకేతెంచిన కోదండ.
అక్కడవెడలి భద్రాచలమందున గ్రక్కునవెలసిన రామదాసపోష కోదండరామా.

వ. ఇవ్విధంబునఁ గీర్తనంబుఁ జేయుచుంబోవ నాహాయరాజంబు భద్రశైలశిఖరంబునఁ గోదండరామస్వామి కోవెలకవాటంబు ముందు డిగ్గిన, కవాటంబులు బీగముద్రలైయుండఁ గని విచారంబున కవాటంబులు మూసియున్నయది రామా నీమూర్తినిఁ జూచుభాగ్యంబు కృప సేయుమని స్తుతిసేయుచున్నారు.

శ్లో. శ్రీమన్నిర్మలపుణ్యవైభవసుధాప్రాయామ్బుగోదావరీ
తీరే కల్పకకాననాంతరమహాభద్రాద్రికూటాన్తరే,
శోభాయుక్త విచిత్రరత్నఖచితే సింహాసనే సంస్థితం
శ్రీభద్రాచలరామచంద్ర మనిశం సీతాసమేతం భజే.
కింజల్కారుణవాససం కువలయశ్యామం సరోజేక్షణం
మాణిక్యాఙ్గవిభూషితాయతభుజం వజ్రోజ్జ్వలత్కఙ్కణమ్,
ముక్తాహారవిభూషితం మణిలసత్కాఞ్చీగుణాలఙ్కృతం
శ్రీభద్రాచలరామచంద్ర మనిశం సీతాసమేతం భజే.

సావేరిరాగము - ఆదితాళము.

కలయే గోపాలం కస్తూరీ తిలకసుఫాలం కుండలరుచి లలితకపోలం
జలదసన్నిభకాంతి కాంతం జగన్నాథపురనిశాంతం కలయే.
అనుపమరూపం మహితమణి కనకకలాపం విగతగోప వనితానుతాపం
మునిమనోనీరజతరణిం వనజసన్నిభ చారుచరణం కలయే.
అవితద్విజాతం కరాంభోజ నవనవనీతం కమలభవభవమునిగీతం
వివిధకుసుమాలంకారం విమలబృందావన విహారం కలయే.
భాసితభానుం భద్రాద్రినివాసనిదానం దివ్యానందభాసురగానం
రాసకేళివిరాజమానం రామదాసశ్రిత నిదానం కలయే.

వ. ఇవ్విధంబున నిర్మలచిత్తుం డై రాముని నిరామయస్వరూపంబు భావించి ధ్యానించుతఱి కవాటంబులు ఫెళఫెళార్భటులవిచ్చిన నాఖాసుదారియును యశ్వంబును ఛత్రధారుండును రామదాసుని డిగ్గనివ్వక రామాలయంబులోనికిఁ గొని చనునప్పుడు రామదాసుగారు రామమూర్తిని భావించి నేత్రంబుమొగిచి నిర్వికల్పమానసుం డై ధ్యానించి మరల కనుదమ్ములవిచ్చి యుదయకాలం బగుట భూపాళరాగంబున రామభూపాలునిఁ దనకు మోక్షం బొసంగుటకొఱకు మేలుకొను మని మేలుకొలుపులుఁ బాడుచున్నారు.

భూపాళరాగము - చాపుతాళము.

శ్రీమించుకౌసల్యగర్భరత్నాకర శ్రీరామమూర్తి మేలుకో.
సురలోకమానంద మొందనుదయించినసూర్యవంశాగ్రణి మేలుకో రామ మేలుకో.
భరతాలక్ష్మణ శత్రుఘ్నులతో వేదపఠన సేయవలె మేలుకో
గరడీలు దలిపేటి వస్తాదులెల్లను కాచియున్నారయ్య మేలుకో రామ.

శ్రమించు కౌశికయాగసంరక్షణా సేయంగఁబోవలె మేలుకో
కామించి గౌతమసతిశాపమోక్షము గావించఁబోవలె మేలుకో రామ.
వేమాఱుజగమెల్ల యెఱుఁగంగహరువిల్లు విరువంగఁబోవలె మేలుకో
ప్రేమతో జనకునియింటను జానకిఁబెండ్లాడఁబోవలె మేలుకో రామ.
పరశురామునిబాహుబలమెల్లనణఁపంగ పరువడిపోవలె మేలుకో
చిరపుణ్యుఁడగు దశరథరాజువాక్యము చెల్లించఁబోవలె మేలుకో రామ.
గరిమతో గుహుఁడాచరింపు సపర్యలు గైకొనఁబోవలె మేలుకో
ధీరుఁడుండు పంపాతీరమున వాయుసుతుఁగానఁబోవలె మేలుకో రామ.
ఖండించి ఖరదూషణాదుల విజయముఁ గైకొనఁబోవలె మేలుకో
మెండుచాయలుగల బంగారుమృగముకై వేటలాడవలె మేలుకో రామ.
చోరునిమాయొక్క కోలనువాలిని కూలవెయ్యవలె మేలుకో
కారుణ్యమున సుగ్రీవునిపట్టము కట్టించఁబోవలె మేలుకో రామ.
దిట్టయినహనుమంతుఁగని సీతక్షేమము తెప్పించఁబోవలె మేలుకో
నెట్టనజలరాశి ఘట్టించి వారధిఁ గట్టించఁబోవలె మేలుకో రామ.
నెట్టనరావణ కుంభకర్ణాదుల నిర్జించఁబోవలె మేలుకో
పట్టభద్రుఁడై ప్రబలువిభీషణుని పాలించఁబోవలె మేలుకో రామ.
లంకలోజానకి రక్షింపవలె శుభలక్షణగుణనిధి మేలుకో
పొంకముతో నగ్నిముఖమునభక్తినిబొగడంగఁబోవలె మేలుకో రామ.
శంకలేక పుష్పకమెక్కి వేడుక నగరికిఁ జనవలె మేలుకో
అంకెలువేయుచు భరతాదులఁగూడి రంజిల్లఁబోవలె మేలుకో రామ.
నందిగ్రామములోనఁ బాదుకారోహణ మందఁగఁబోవలె మేలుకో
అందఱుఁజూడంగ మదపుటేనుఁగునెక్కి యేతేరఁబోవలె మేలుకో రామ.
కమలసంభవుఁడాదిగావచ్చి ద్వారాన కాచియున్నారయ్య మేలుకో
క్రమముతోడుత మీమహిమలెల్లచాల పాడేరువినవయ్య మేలుకో రామ.
పొందుగనయోధ్య సింహాసనమెక్కి భూములేలవలె మేలుకో
సుందరిమణియైన జానకితోఁగూడి సుఖయించఁబోవలె మేలుకో రామ.
సమయమిదిగో రామదాసున కిప్పుడు సామ్రాజ్యమొసఁగుదు మేలుకో
క్రమమొప్పభద్రాద్రియందున నెలకొన్న కారుణ్యనిధివేగ మేలుకో రామ.
భక్తులపాలించవలె నిద్రచాలించు భక్తవత్సల యిఁక మేలుకో
వేమాఱుపనులింక చాలగా నున్నవి వారిజలోచన మేలుకో రామ మేలుకో.

వ అని మేలుకొల్పి తనకు మోక్షం బొసంగుటకొఱకు రాముల పదపద్మములకు నమస్కారము సేయుచు కీర్తనము సేయుచున్నారు.

చతుర్వింశతినామప్రతిపాదకమైన చూర్ణిక.

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండభాండతండోపతండకరండమండలకాంతోద్దీపిత సగుణనిర్గుణాతీతసచ్చిదానందపరాత్పరతారకబ్రహ్మాహ్వయ దశదిశప్రకాశం, సకల చరాచరాధీశం. కమలసంభవశచీధవప్రముఖనిఖిలబృందారకబృందవంద్యమానసందీప్త దివ్యచరణారవిందం, శ్రీముకుందం, దుష్టనిగ్రహ శిష్టపరిపాలనోత్కట కపటనాటక సూత్రచరిత్రాంచిత బహువిధావతారం, శ్రీరఘువీరం. కౌసల్యాదశరథమనోరథా మందానంద కందళితనిరూఢక్రీడావిలోలనశైశవం, శ్రీకేశవం. విశ్వామిత్రయజ్ఞవిఘ్న కారణోత్కట తాటకాసుర సుబాహుబాహుబలవిదళిన బాణప్రవీణపరాయణం, శ్రీమన్నారాయణం. నిజపాదజలజరజఃకణస్పర్శనీయశిలారూపశాపవిముక్త గౌతమసతీ వినుతమహీధవం, శ్రీమాధవం. ఖండేందుధరప్రచండకోదండ ఖండనోద్దండ దోర్దండ కౌశికలోచనోత్సవజనకచక్రేశ్వరసమర్పిత సీతావివాహోత్సవానందం, శ్రీగోవిందం. పరశురామభుజాఖర్వగర్వనిర్వాపణతానుగత రణవిజయధర్షిణం, శ్రీవిష్ణుం. పితృవాక్యపరిపాలనోత్కటజటావల్కలోపేత సీతాలక్ష్మణసహిత మహితరాజ్యాభిమత దృఢవ్రతకలిత ప్రయాణరంగద్గంగావతరణసాధనం, శ్రీమధుసూదనం. భరద్వాజోపచారనివారితశ్రమక్రమనిరాఘాటచిత్రకూటప్రవేశక్రమం, శ్రీత్రివిక్రమం. జనక వియోగశోకాకులిత భరతశత్రుఘ్న లాలనానుకూలబంధుపాదుకాప్రదాన సుధా నిర్మితాంతఃకరణ దుష్టచేష్టాయమానక్రూరకాకాసురగర్వోపశమనం, శ్రీవామనం. దండకాగమన నిరోధక్రోధవిరాధానలజ్వాలాజలధరం, శ్రీశ్రీధరం. శరభంగసుతీక్ష్ణాత్రి దర్శనాశీర్వాద నిర్వ్యాజ కుంభసంభవ కృపాలబ్ధ మహాదివ్యాస్త్రసముదయార్చితప్రకాశం, శ్రీహృషీకేశం. పంచవటీతటసంఘటిత విశాలపర్ణశాలాగతశూర్పణఖానాసికాచ్ఛేదన మానావబోధన మహాహవారంభ విజృంభణరావణనియోగమాయామృగసంహార కార్యార్థలాభం, శ్రీపద్మనాభం. రాత్రించరవర వంచనాపహృత సీతాన్వేషణరథ పక్తిరథక్షోభశిథిలీకృతపక్ష జటాయుమోక్ష బంధుప్రియావసాననిర్బంధితకబంధ వక్త్రోదరశరీరసిరోదరం, శ్రీదామోదరం. శబర్యుపదేశపంపాతటగమనహనుమత్సుగ్రీవ సంభాషణబంధురాద్భంధురదుందుభికళేబరోత్పతనసప్తసాలచ్ఛేదనవాలివిదారణప్రసన్న సుగ్రీవసామ్రాజ్య సుఖహర్షణం, శ్రీసంకర్షణం. సుగ్రీవాంగదనీలజాంబవత్పనస కేసరిప్రముఖ నిఖిల కపినాయకసేనాసముదయార్చితదేవం, శ్రీవాసుదేవం. నిజదత్తముద్రికా కాగ్రత్సమగ్రాంజనేయ వినయవచనరచనాంబుధిలంఘనోల్లంఘితలంకిణీ

ప్రాణోల్లంఘన జనకజాదర్శనాక్షకుమారహరణ లంకాపురీ దహన తత్ప్రతిష్ఠితసుఖ ప్రసంగధృష్టద్యుమ్నం, శ్రీప్రద్యుమ్నం. అగ్రజోదగ్ర మహోగ్ర నిగ్రహ పలాయమానావమాననీయ నిజశరణ్యాగణ్య పుణ్యోదయవిభీషణాభయప్రదానానిరుద్ధం, శ్రీమదనిరుద్ధం. అపారలవణ పారావారసముజ్జృంభితోత్కర్షణగర్వనిర్వాపణదీక్షా సమర్థ సేతునిర్మాణప్రవీణాఖిలతరుచరోత్తమం, శ్రీపురుషోత్తమం. నిస్తుల ప్రహస్తకుంభకర్ణేంద్రజిత్కుంభ నికుంభాగ్నివర్ణాతికాయ మహోదరమహాపార్శ్వాది దనుజతనుఖండనాయమానకోదండగుణాస్త్రవణశోషణహతాశేషరాక్షసవ్రజం, శ్రీఅధోక్షజం. అకుంఠితశరణోపకంఠ దశకంఠదనుజకంఠీరవకంఠలుంఠనాయమాన జయావహం, శ్రీనారసింహం. దశగ్రీవానుజపట్టభద్రత్వాశక్యవిభవలంకాపురీస్ఫురణసకలసామ్రాజ్యసుఖోజ్ఝితం, శ్రీమదచ్యుతం. సకలసురాసురాద్భుత ప్రజ్వలిత పావకముఖపూతాయమాన సీతాలక్ష్మణానుగత మహనీయ పుష్పకాధిరోహణ నందిగ్రామస్థిత భ్రాతృభిర్యుత జటావల్కల విసర్జనాంబరభూషణాలంకృతశ్రేయోవివర్ధనం, శ్రీజనార్దనం. అయోధ్యానగర పట్టాభిషేక విశేషమహోత్సవ నిరంతరదిగంతవిశ్రాంతహారహీరకర్పూర పయఃపారావార పారదపాణీకుందేందు మందాకినీ చందన సురధేను శరదంబుదాళీదర దంభోళిశతధారా ధావళ్య శుభకీర్తిచ్ఛటాంతరపాండురీభూతసభావిభ్రాజమాననిఖిలభువనైకయశస్సాంద్రం, శ్రీఉపేంద్రం. భక్తజనసంరక్షణదీక్షాకటాక్షశుభోదయసముజ్ఝరిం, శ్రీహరిం. కేశవాది చతుర్వింశతినామగర్భసందర్భితనిజకథాంగీకృత మేధావర్ధిష్ణుం, శ్రీకృష్ణం. సర్వసుపర్వ పార్వతీహృదయ కమలతారకబ్రహ్మనామం, సంపూర్ణకామం. భవతరణానుగుణసాంద్రం, భవజనితభయోచ్ఛేదచ్ఛిద్రమచ్ఛిద్రం, భక్తజన మనోరథోన్నిద్రం, భద్రాచల రామభద్రం, రామదాస ప్రసన్నం భజేఽహం భజేఽహం.

వ. ఇవ్విధంబున స్తుతిచేయుచుండ విశ్వాకారుండగు నాభద్రాచల రాముండు దశదిశావకాశాపరిపూర్ణంబగు దివ్యతేజఃపుంజంబును దుర్నిరీక్ష్యంబునునగు తనవిశ్వరూపంబుఁజూడ దాసునియశ్వంబును ఛత్రధారునిహాయచోదకునిం దనయందైక్యంబుఁజేసికొనుచునుండ రామదాసుగారు తనగురుండైన కబీరు తన కొసంగిన బ్రహ్మానందం బిదియకాయని సంకీర్తనముసేయుచు నావిశ్వరూపునియందైక్యముఁ జెందుచున్నారు.

నాదనామక్రియరాగము - ఆదితాళము.

ఇది గురువాక్యం బిది వేదాంతం బిది తారక మిది బ్రహ్మము

ఇది మొదలిది నడుమిది తుదనాదము వదలక తెలిసినవాఁడే వాఁడా ఇది.

నేఁడుచూచినను నీడచందమున తోడై యుండుట నీవేగా

నేఁడై నాఁడై నీడను నీడై నిండినవాఁడవు నీవేగా

ఆడుచు పాడుచుఁ దేటలమాటల నన్నిటికూటము నీవేగా
ఓడకుమని గురు డాడినలక్ష్యము జాడనిలుచుటయు నీవేగా ఇది.

అకారంబున యష్టాక్షరియై యాత్మకు ప్రణవము నీవేగా
ఉకారంబున నున్నతోన్నమిత మురుపోషకుఁడవు నీవేగా
మకారంబునను మఱిభవభయముల మడియఁజేయుంటలు నీవేగా
అకలంకతను నఖండరూపమై యలరెడు ప్రణవము నీవేగా. ఇది.

నాయకిగన నానాయకి కావల నాయికత్వంబీవేగా
పాయకచీఁకటిబయలఁగలపి భవభయములఁ ద్రుంచుట నీవేగా
కాయంబు నిరాకారంబును ధృతిఁ గలుగఁజేయుంటలు నీవేగా
మాయప్రపంచపు మాయలఁలోఁబడ వేయుంమాయకుఁడ వీవేగా ఇది.

కామమోహముల కట్టుఁబడకమముఁ గడతేర్చుటకును నీవేగా
తామసగోష్ఠినిఁ దగులనీకనీ తత్వము తెలుపుట నీవేగా
పామరత్వమునఁ బడనీయక చేపట్టిబ్రోచుటయుం నీవేగా
రామదాసగురురాయభద్రగిరి ధామసర్వమును నీవేగా ఇది.

వ. ఇవ్విధంబున రామదాసు విరాడ్విగ్రహుండగు రామునియం దైక్యభావంబునొందుచుండ నంతకుమున్న యర్చకులు ప్రాతఃకాలపూజ జరుప గౌతమీనదియందు కృతస్నానులై తిరుమంజనంబునకుఁ దీర్థంబు గొని భద్రశైలం బెక్కుచు నశ్వంబును భూసుదారిఛత్రధారునినాయ శ్వారోహకుండగు రామదాసునింగాంచి యత్యంతవ్యధ చే నెట్టిపాపకర్ము లైనను స్వామిసాన్నిధ్యంబున కీమెయిఁజేరరాఁగలరే అతివృద్ధుఁడగుట నితనిబుద్ధివికలత్వంబుఁజెందెనని యత్యంత కోపంబుతో రామాలయం బున కరుగుదెంచిచూడ తాము కాంచిన యశ్వాదులంగానక యాశ్చర్య మగ్నులై నిలచి, వేసినక వాటంబులు వేసినయటులుండుటయును,ఆలయం బులోపల భూపాలరాగంబున రామదాసుఁడు పాడుచుండుకీర్తనంబులు వినుచుఁ గవాటంబు దెరువంబోవరాకున్న నావర్తమానంబు బురంబు నెల్లెడలం దెలియ నందఱు గుమిగూడి భద్రశైలం బెక్కి కోవెలకు నలు ప్రక్కలం జేరి గగ్గోలుసేయుచుండిరంతట శ్రీరామదేవుం డంతర్గతంబున.

గీ. భూసురోత్తము నేలుట భూజనులకుఁ, దెలియ నిది యొకలీలయై వెలయు జగతి
ననుచు తనయందు వేగ నైక్యంబు నొందు, తురగఖురముల నిలిపెను గుఱుతుగాను.

సీ. అంతట నర్చకు లార్భాటములు సేసి తలుపులఁ బెకలింపఁ దలఁప నంత
ఫెళఫెళధ్వని దిశ ల్వీఁటలువారంగ విచ్చెను తలుపు లావింతఁ గాంచి

తిరుమంజనము సేయుచు తెరిదప్పి ననుచును దత్తరంబునను విప్రోత్తములును
గూడి గర్భగృహగోళంబులోఁ జొచ్చి కాంచిరి రాముసాకారమహిమ
తే. చిత్తమున భీతిబొడమఁగఁ జేతులార్చి, భీకరాకారుఁడై చూడ భీతిగలుగఁ
జేయుంతురగఖురంబులచే వెలుంగు, మోముగలవాని మురహరు మోహనాంగు.

వ. ఇట్లున్న రామదేవునిం గాంచి యర్చకులు రామదాసుగారి యఖండభక్తింగొనియాడి యిట్టియాకారంబుతో నున్న దేవునిం గాంచి సాష్టాంగనమస్కారంబులం జేసి ముకుళితహస్తులగుచు ఓదయానిధీ దాశరథీ ఈతీరుననే సేవయొసంగఁ దలంచితిరేని పామరులయిన మాబోంట్లు భీతింజెందుదు మట్లగుటంజేసి శాంతరూపంబుఁ గైకొని మమ్ముద్ధరింపు మోస్వామీ యని స్తుతిసేయుచున్నారు.

శ్లో. అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ,
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన.

వ. అని స్తుతియించి శాంతభావం బంగీకరించుటకై యావిశ్వాకారున కర్చకులు కర్పూరనీరాజనంబొసంగుచు మంగళంబులు పాడుచున్నారు

సురటిరాగము - మిశ్రజాతి - ఏకతాళము.

మంగళం మంగళం రఘువీర నీకు మంగళం మంగళం.
అంగజజనక భుజంగశయన నీకు మంగళం శుభమంగళం
మంగళకర భక్తమానసాంతరంగ మంగళం జయమంగళం.
దశరథపుత్ర సీతాకళత్ర నీకు మంగళం శుభమంగళం
దశముఖభంజన తాపసావన నీకు మంగళం శుభమంగళం.
భక్తమానసహంస భవభయహర నీకు మంగళం శుభమంగళం
ముక్తిదాయక సర్వమునిజననుత నీకు మంగళం శుభమంగళం.
భద్రావన రామ భద్రదయానిధే మంగళం శుభమంగళం
అద్రిజవినుత భద్రాద్రివాస నీకు మంగళం శుభమంగళం.

వ. ఇవ్విధంబు మంగళహారతు లొసంగి ప్రార్థించిన సర్వజనంబులు చూచుచుండ రాముని ముఖమంటపంబునఁ దోఁచిన యశ్వఖురంబులు గానరావయ్యె నంతట జనులు రామదాసచరితంబుఁ గొనియాడఁగ శ్రవణపరంపరల వృద్ధిఁజెంది భగవద్భక్తులగు సజ్జనులు కాలక్షేపంబు సేయ నుపయుక్తంబయ్యె నవ్వలివృత్తాంతం బెట్టులనిన.

సీ. రామచంద్రుండు శ్రీరామదాసునిఁ బిల్చి హయముపై నిడుకొని యరుగుచున్న
తఱి రామదాసుండు తనభార్యఁ బిలిచిన వచ్చెదననియు నావారిజాక్షి
కార్యవర్గంబులు కడువేగఁ గావించి తలవాఁకిటికి వచ్చి తనదువిభుని
గానక యెటఁబోయెఁ గానరే మీ రని పురజనంబుల నడుగఁ బుణ్యవతికి
గీ. వార లని రమ్మ దాసుఁడు వారువంబు, నెక్కి యాభద్రగిరిధాము నెలవుఁ జేరి
నిత్యసంతోషపదవిలో నిలిచెనమ్మ, యహహా యేమందు మాతని యెలఘుతపము.
క. ఆమాటలు చెవిసోఁకిన, రామా యని మూర్ఛజెంది రహిఁ ధరఁ బడి తా
జామునకు తెలివిఁ దెచ్చుక, నేమాయెను బ్రతుకటంచు నిటు చింతించెన్.
సీ. రామ రామాయింత రంతాయె నాబ్రతుకు సంభ్రమమా యిది సహజమేన
ఆశ్రయించినవారి నాదరించకయుంట న్యాయమా కీర్తికి హానిగాద
సార్వకాలము మాయసంసారమున ద్రోల్చి శ్రమల నొందించుటే జాణతనమ
పాపినైతే నేమి పాదాబ్జసేవలు సేయించుకొని చెంతచేర్పరాద
గీ. యింతకార్పణ్యమేలయా యినకులేంద్ర, యింక నెవ్వరివేఁడుదు నెందుఁ జొత్తు
నెవరుదిక్కు దయానిధి యీవెగాక, భద్రపురమున నీపదపద్మములను
భద్రగిరిధామ రఘురామ రామరామా.

వ అనుచు మఱియు నిట్లనుచున్నది.

అసావేరిరాగము - ఆదితాళము.

అయ్యయ్యో నే నేరనైతిని ఆదినారాయణుఁ దెలియనైతినీ
వెయ్యారుజన్మాల వెతలఁ జెందితిఁ గాని చయ్యన సద్గతి సాధించలేనైతి అ.
మోసమేమని తలఁచియుండు దోషవాసనలఁ దగిలి నేనిందు
ఆశాపాశములను అరసి త్రొంచితిముందు వాసిగ వైరాగ్యవాసనఁగననైతి అ.
మూఁడుమేలని నమ్మియుంటి యిరు మూఁడుశత్రులఁ గూడియుంటి
మూఁటి రెంటిఁగూర్చి మూఁటికెక్కువయైన కూటస్థునిఁగని కూడుండలేనైతి అ.
బంధనములు ద్రుంచివేసి భద్రగిరిరాఘవులలో నేఁగలిసి
సదయుఁడై నెలకొన్న శ్రీరామదాసు సుస్థిరముగఁ జేపట్టి పోషించమననైతి అ.

వ ఇవ్విధంబున విచారంబునొంది యొక్కింతసేపు విచారించి మేలు గాంచి భద్రగిరిరాముండు ననుమాత్రం బెటుగాపాడకుండు నట్టిభగవద్భక్తుని చెట్టఁబట్టిననాకుఁ జెట్టలేల కలుగునని ధైర్యం బవలంబించి భద్రశైలం బెక్కి రాముని ముఖమంటపంబునం గూరుచుండి నిరశన [illegible] సాకారుండై పొడచూపి నీవేల

వికారంబులొందెదు. నీవింకం గొన్ని దినంబు లీభువిని నిలిచి నీపుత్త్రుల నీధర్మపాలనంబు సేయునంతటి సమర్థులం జేయుము అంతపర్యంతం బీశైల శిఖరంబున తులసీవనకైంకర్యములు సేయుచు నుండుమని యాజ్ఞాపించి యంతర్హితుండైన రామాజ్ఞాప్రకారంబున నాయమ రామకైంకర్యంబు సేయుచు ఆగామిసంచితప్రారబ్ధంబులు విడనాడి యనంతరంబున యచ్యుతపదంబుం గాంచె.

మంగళహారతి.

రామచంద్రాయ జనకరాజ మామనోహరాయ మామకాభీష్టదాయ మహితమంగళం.
కౌసలేయాయ మందహాసదాసపోషణాయ వాసవాదివినుత సద్వరదమంగళం.
చారుకుంకుమోపేత చందనానుచర్చితాయ హారకటకశోభితాయ భూరిమంగళం.
లలితరత్నకుండలాయ తులసీవనమాలికాయ జలజసదృశదేహాయ చారుమంగళం.
దేవకీసుపుత్త్రాయ దేవదేవోత్తమాయ భావజగురువరాయ భవ్యమంగళం.
పుండరీకాక్షాయ పూర్ణచంద్రాననాయ అండజవాహనాయ యతులమంగళం.
విమలరూపాయ వివిధవేదాంతవేద్యాయ సుముఖచిత్తకామితాయ శుభదమంగళం.
రామదాసమృదులహృదయ తామరసనివాసాయ స్వామిభద్రగిరివరాయ సర్వమంగళం.

జోలపాట.

జోరవికులశుభాంగ జోసన్నుతాంగా కరుణారసాపాంగ కరుణాంతరంగా జో.
శ్రీవెలయు పాలవారిధి పవ్వళించ దేవబృందములెల్ల దివిసన్నుతించ
భావమెంచినవారి భక్తిపాలించ దైవరాయుండ మకుందరమెవర్ణించ జో.
గురుతరంబుగ ధర్మగుణము చేపట్టి దురితదానవకోటి దుఃరములోఁగొట్టి
శరణాగతత్రాణ బిరుదుచేపట్టి కరుణతోఁ గౌసల్యగర్భమునఁ బుట్టి జో.
కమలసంభవవినుత ఘనసుగుణసాంద్రా అమితదుష్టభుజంగ యహితుండికేంద్రా
విమలవైభవముల వెలయదేవేంద్రా రమణతో వెలసితి రఘురామచంద్రా జో.

హెచ్చరిక.

హెచ్చరిక శ్రీరామ హెచ్చరిక జయరామ హెచ్చరిక రఘురామ హెచ్చరిక.
బంగారుగిన్నియల పొంగుఁగీరినపాలు అంగనలు దెచ్చిరనఁగ హెచ్చరిక.
పచ్చకప్పురపువిడెము హెచ్చుగ సీతయందిచ్చుచున్నది రామదేవ హెచ్చరిక.
తళుకుబంగరు పిళ్ళగల చామరాలు భక్తవరు లేయుచున్నారు వరద హెచ్చరిక.

పరిమళద్రవ్యములు పన్నీరుఅత్తరు పరమదయఁగొను సార్వభౌమ హెచ్చరిక
బోటులిరువురు వీణెమీటి పాటలుపాడ నీటుగవినునట్టి మేటి హెచ్చరిక
వాసిగ నరసింహదాసపోషక శ్రీనివాస శ్రీభద్రాద్ర్యధీశ హెచ్చరిక

* తిరుకడయూరి కృష్ణదాసు హరిదివ్యకథారసము
విరచించెను గోపన్న చరితఁగా విబుధులొందఁ ముదము.
ఇక్కథ భువి నెవ్వారలు విన్నఁ బఠించిన వారల కెల్లన్
గ్రక్కున రాముఁడు కరుణనొసంగును కామితార్థములనెల్లన్
మంగళ మంగజజనక మురహరా మంగళ మార్తశరణ్యా
మంగళ మద్రిజవినుత భవహరా మంగళ మురుగుణగణ్యా.
శ్రీకరముగ శ్రీరామనామమును జింతించిన జనులు
ప్రాకటయశుఁడగు రామదాసువలెఁ బరముగందు రానఘలు.

క. పుడమిం గోపనచరితము, వెడఁదమనోహరముగా నవీనంబు తిరు
కడయూరి కృష్ణదాసుఁడ, నుడివితి నిది కృపను గైకొనుము శ్రీరామా.

క. భద్రాద్రిరామదాసుని, భద్రచరిత్రంబు వినిన భక్తిఁ బఠింపన్
భద్రేభవరద కృపచే, భద్రాత్ములఁ నగుచుఁ గంద్రు పరమపదంబున్.

శ్రీభద్రాద్రిరామదాసచరిత్రము

సంపూర్ణము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1936.